శ్రీరస్తు

నలచరిత్రము

ద్విపదకావ్యము

శ్రీ చక్రపురి రాఘవాచార్యకవి కృతము

V.R.N.M. LIBRARY
R NARLA
D P R I.
Acc. No.
11516

చెన్నపురి:

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే

ప్రకటితము

All Rights Reserved.

I

Printed at the
"Sri RAMA" PRESS
MADRAS 21—1957.

AOUA04B140

పీఠిక

శ్రీ వరకవి చక్రపురి రాఘవాచార్యకవి

ద్విపదకావ్య మగునీనలచరిత్రమును వ్రాసిన యీమహాకవి శ్రీవైష్ణవబ్రాహ్మణోత్తముఁడు తిరువేంగడాచార్యపుత్రుండు; దొడ్డయాచార్యుల పౌత్రుఁడు. ఇంటిపేరు చక్రపురివారు. వీరిగురువులు కందాడవంశజులు; వాధూలగోత్రులు. ఇతనితండ్రియుఁ దాతయుఁ బండితు లయి, సంగీతాదికళలయందును నేర్పరు లయినట్టును, నితని పెదతండ్రియగు రంగనామాత్యుఁడు సైతము సత్కవియయి విద్వల్లయం దనవద్యుఁ డయినట్టును నాశ్వాసాంత ములయం దీతఁడే చెప్పుకొని యున్నాఁడు. ఇతఁడు శివకేశవు లనుభేదమును బాటింపక మొదట గణేశుని, హరుని, పార్వతిని స్తుతించి పిమ్మట శ్రీవిష్ణ్వాదిదైవముల స్తుతించియున్నాఁడు.

నన్నయభట్టు ఆంధ్రమహాభారతంబున నాదియందు సంస్కృతశ్లోకంబుచే నిష్టదేవతాస్తుతిని నిర్వ ర్తించిన ట్లీతఁడును ద్విపదకావ్యమును వ్రాయఁ గోరి వ్రాయుచుఁ గందముచేఁ ద్రిమూర్తులను గణ పతిని స్తుతించినాఁడు. బ్రౌఁడొరగారిచే సంపా దిత మగు పొ త్తమునమాత్రము దేవతాస్తుత్యా దికముగాని, కందపద్యముగాని చేర్పలేదు. సామా న్యములగు ప్రాతప్రతులయం దన్నింటిలోను నియ్యవి కాన్పించుచున్నవి. ఈమహాకవి పీఠిక యందును, నాశ్వాసాంతములయందును, సత్క- వులకృపవలనఁ గవిత్వపటిమ గలిగిన దని చెప్పు కొనియుఁ గవులను స్తుతించుటలో

"వ్యాసవాల్మీకాది వరమునీశ్వరుల"

నను సూక్తిచే సంస్కృతకవివరులఁ దలంచి, యాంధ్రకవులపేరైనఁ దలపెట్టక

"కవినాయకులనెల్లఁ గ్రమమునఁ దలఁచి"

యను నేకవాక్యమునసే ముగించుటఁ జూడ గ్రంథ
విస్తృతిభయంబున నని తోఁచెడి. అయినను
నితఁడు తమమతాచార్యులగు రామానుజాచా
ర్యులను, భాష్యకారులను దమగురువులను నుతిం
చెను.

శ్రీఘటికాచలనిలయుఁ డగుశ్రీనృసింహస్వామి
కంకితముచేసి యీమహాకవి స్థిరయశంబు గడించె
ను. దీనింబట్టిచూడ ఘటికాచలనిలయుని యనుగ
హపాత్రుఁడగుట కించుకంతయు సందియంబులేదు.

"ద్విపదకావ్యంబు ముదికాంత దిడ్డికంత" అను
నట్టిద్విపదకావ్యమునందలి నైచ్యభావము నెటుల
రంగనాథుండు పోఁగొట్టి కీర్తిపాత్రుఁ డయ్యెనో
యితఁడును నటువలెఁ దనకావ్యమును నవరస
భరితంబుగఁ బ్రబంధలక్షణంబునకు లోటులేకుండ
నన్నివర్ణనలఁ జక్కఁగఁ జేసి మృదుమధురమగు పద
ములతో ద్రాక్షాపాకంబున రచియించెను. ఇక్కథ

శ్రీమన్మహాభారతంబు లోనిదైనను సత్ప్రకటన మునకై కొన్నిమార్పుల నొనర్చెను. అయ్యవి కథకేమియును భంగమును గల్పింపఁజాలవు. ఇతఁడు దటుచుగ దత్తమండలములందుఁ బ్రచార మున నుండుపదంబుల వాడుటవలనను, నీతని యింటిపేరు గలవారును, నితనిగురువంశ్యులును బెక్కురుండుటచేతను నీమహాకవి దత్తమండల వాసి యగునని యేబుధుండైనను దప్పక యొప్పు కొనును. నిర్దుష్టమయి యలంకారసమన్వితం బగు నీగ్రంథమున నచ్చటచ్చటఁ గొన్నివర్ణనములను నలంకారములను నీక్రింద మచ్చునకై చూపెద.

వర్ణనలు

పురవర్ణనము

నిరుపమగతి నొప్పునిషధాపురంబు ప్ర. 44

వసంతవర్ణనము

సంతతగతిని వసంతకాలంబు ప్ర. 122

సాయంకాలవర్ణనము

ఆకాశలక్ష్మీకర్ణావతంసంబు ప్ర. 946

చంద్రోదయవర్ణనము

సురరాజుదేవి భాసురలీలతోను ప్ర. 960

విప్రలంభవర్ణనము

అంతలో దమయంతి యది యోర్వలేక ప్ర. 968

ప్రాతఃకాల సూర్యోదయవర్ణనములు

పొలుపొంద రవివంశమునఁ బుట్టినట్టి ప్ర. 1048

పురశృంగారము

పురమువారెల్ల నప్పుడు వాడవాడఁ ప్ర. 1199

నలచక్రవర్తివర్ణనము

నలుని గన్గొనఁగఁ దన్నగరభామినులు ద్వి. 61

దమయంతి యలంకారవర్ణనము

చని దేటపన్నీట జలకంబు లార్చి ద్వి. 374

సంపద్వర్ణనము

జలజాక్షి! కలిమియే చక్కఁదనంబు తృ. 845

ఆశ్రమవర్ణనము

పనసపిప్పలనింబపాటలవకుళ చ. 428

మృగయావర్ణనము

వేఁటశృంగారంబు వెలయంగ మించి తృ. 198

అచ్చతెనుఁగుల పదములకూర్పు

తప్తితుపాకి కేందలిరాకువంకి ప్ర. 778

కుఱుచమీసమ్ములు గుజ్జురూపములు తృ. 215

సంస్కృతసమాసములు

భల్లాతకీపారిభద్రమధూక తృ. 265

జయపుండరీకాక్షి! జయరమావక్షి! పం. 993

శబ్దాలంకారములు

అనుప్రాసములు

భుగభుగనిగిడి నిప్పుల పొగలెగయ ద్వి. 634

అంత్యానుప్రాసములు

ఇది యేమినెలఁత ! నీ కిటువలె నలఁత ప్ర. 23

ముక్తపదగ్రస్తము

రామాభిరామ నిర్భరపుణ్యసీమ ద్వి. 812

లోకోక్తులు

తనుఁ గట్టుటకుఁ ద్రాళ్లు తాఁ దెచ్చుకొన్న
యనువున ప్ర. 1100
ఈఁతకుమించి వచ్చునే లోఁతు తృ. 1059
విసమెక్కునే తలవెండ్రుకల్ గడచి తృ. 1060
గిలిగింతలను బెట్టుఁ గెరలునే శిలలు చ. 339
నఱికినఁ ద్రొక్కిన నలియఁగొట్టినను
జెఱుకు తియ్యనగాని చే దౌనె నాథ! చ. 60

దత్తమండలపదములు

పంచ. తృ. 1009. గునుకక. తృ. 1090
వల్లె. తృ. 1101. కోక. తృ. 1234

కూర్కు. తృ. 1300. తొణుకు. చ. 490
నాగసరము. ప్ర. 1236. నులుము. తృ. 1203

సీతి

చుట్టములదగ్గఅకుఁజెడినపిమ్మటఁబోరాదు తృ. 1165
విధివ్రాత యనుభవింపకపోదు తృ. 1201

ఇట్లుదహరింప మొదలిడినఁ బుస్తకమంతయు నిట వ్రాసినరీతి యగును. కావున నింతటితో నీ విషయములు విరమించెద.

ఈమహాకవిధార యసమానమైనను, నక్కడక్కడ గొన్నిదోషములు కన్పట్టుచున్నవి. విసుఁగుఁ బుట్టించు నీద్విపదకావ్యరచనయం దీదోషములు లెక్కపెట్టఁదగినవి కావని కవులందఱుఁదలంపకపోరు. ర, ఱ, ల, ళ, ప్రాసముల లెక్కయంతగఁ గైకొనక విడిచిపెట్టినను నచ్చటచ్చట సీతనికవనంబున యతిభంగంబులు పెక్కుచోట్ల

గన్పట్టుచున్నవి. వాని నిటఁ పాఠకుల కగుపడఁ
జేసెద. వీనికి దైవమే శరణము

చెలువలవంకి వాసనలపూఁకొంకి ప్ర. 475
వలపులదొంతి సేమంతివ్రూబంతి ప్ర. 477
నఖములు దునిమి ఖడ్గములు ఛేదించి తృ. 303
నడుములు నఱికి మార్గంబు గావించి తృ. 305
మనప్రభురాణియే మొకొకానితెలియ పం. 129
పడఁతి నీవెట్టిబాధల పొందినావొ పం. 161
శంకించుచున్నావు సముఖత మేము
ప్రాకటంబుగ మిమ్ముఁ బ్రార్థించి తెలియ } ఈప్రాస
మెట్టిదో యొఱుఁగ దుస్సాధ్యము. పం. 815
నుగాగమంబు లేమికి:—ఒడబాటుకు. పాముకు

ఇత్యాదులు.

ఉత్త్వసంధి లేనందులకు: వరమిమ్ము అది నీకు.

ఇట్టిదోషము లక్కడక్కడఁ బ్రమాదవశంబున
నుండినను, సకలసద్గుణాలంకారయుతంబగు నీతని

కవనమునకుఁ జంద్రునకుఁ గళంకంబునలె దోషంబు
నాపాదింపఁ జాలదు. ఇందుఁ పాతివ్రత్యము,
పరదారాసక్తివలనఁ గలుగు ననిష్టములు, వ్యాస
నాభిలాషవలనఁ గలుగు కీడులు మొదలగు విష
ముయలు జక్కఁగఁ బొమరజనవేద్య మగునటుల
రచియించియున్నాఁడు. ఇట్టికవనము నలవరచు
కొన్నగణనీయు లగుట కేమియు సందియంబు
లేదు.

30-1-21
కడప

సుధీవిధేయుఁడు,
జనమంచి వేంకటసుబ్రహ్మణ్యశర్మ,
కావ్యతీర్థ,
సహాయాంధ్రపండితుఁడు, ఉన్నతపాఠశాల.

విషయసూచిక

విషయము.		పుట.
ప్రథమాశ్వాసము		
దేవతాస్తుత్యాదికము	...	1
ఉపోద్ఘాతము	...	3
బృహదశ్వుఁడు పాండవులదగ్గఱకు వచ్చుట	...	6
కథారంభము—నిషధవర్ణనము	...	7
నలుఁడు రాజ్యముచేయుట	...	20
గోవ్యాధుచరిత్రము-నలునిసత్యదర్శనము	...	22
వసంతవర్ణనము	...	25
అంచలపిండు నేల వ్రాలుట	...	30
నలుఁడు హంసలను బట్టుట	...	31
దమయంతీచరిత్రమును హంస నలునితోఁ జెప్పుట		37
హంస దమయంతికడ కేఁగుట	...	46
దమయంతి వనవిహారం బొనర్చుట	...	47
అంచలు వచ్చుట - దమయంతి అంచను పట్టుకొనుట		48

విషయము.		పుట
హంస దమయంతితో నలునిరూపగుణంబులఁ జెప్పుట		49
దమయంతి యంచతో దననిశ్చయము నెఱింగించుట		56
హంస నలునికి దమయంతిలావణ్యంబును నిశ్చయంబును దెల్పుట	...	62
నలవిరహము	...	69
దమయంతీవిరహము	...	71
సాయంకాలవర్ణనము	...	78
చంద్రోదయవర్ణనము	...	79
దమయంతీవిరహవర్ణనము	...	,,
ప్రాతఃకాలవర్ణనము	...	84
సూర్యోదయవర్ణనము	...	86
దమయంతిసఖులు భీమరాజుతో నామె వృత్తాంతంబుఁ జెప్పుట	...	88
భీమరాజుచింత	...	91
మంత్రులు దమయంతీస్వయంవరము నిశ్చయించుట		94
పురశృంగారము	...	95

విషయము.	పుట.
స్వయంవరమునకు నలమహారాజు వచ్చుట ...	97

ద్వితీయాశ్వాసము

నారదుఁ డింద్రాదులకు దమయంతీస్వయంవరవృత్తాం తమును దెలుపుట ...	100
నలునిరూపంబుఁ బురస్త్రీలు వర్ణించుట ...	104
నలునిదగ్గఱ కింద్రాదులు వచ్చి తమకోర్కిని దెలుపుట	105
నలుఁడు ఇంద్రాదులతో దూత్యమున కొప్పుకొనుట	111
నలుఁ డదృశ్యవిద్యాప్రభావంబున భీమరాజు నంతి పురంబుఁ బ్రవేశించుట ...	113
దమయంతిప్రత్యుత్తరము ...	117
నలుఁడు దేవతలతో దమయంతిచిత్తంబు దెల్పుట	122
దేవతలపలుకులు ...	122
భీముఁడు స్వయంవరమునకు దమయంతిని బిలిపించుట	123
వసుదేవుఁడు స్వయంవరాగతుల వేర్వే ఱ దమయంతితోఁ జెప్పుట. ...	129
పంచనళి ...	130

విషయము.		పుట.
దమయంతి జీవతల నుతించుట	...	131
దిక్పతులు వరంబు లిచ్చుట	...	134
వివాహము	...	136
కలి యింద్రసభ కేఁగుట	...	139
ఇంద్రుఁడు కలికి స్వయంవరవిధ మెఱిఁగించుట		141
కలిపురుషుని క్రోధము-ప్రతిజ్ఞ	...	142
కలి విదర్భ కేఁగుట	...	147
కలి రంధ్రాన్వేషణము చేయుట	...	,,
నలుఁడు భార్యతో నిషధ కేఁగుట కనుజ్ఞ నడుగుట		148
భీమరాజు కుమరితకు ధర్మము లుపదేశించుట		150
తల్లి కుమారితకు బుద్ధులు గఱపుట	...	152
నలుఁడు నిషధకు భార్యతోఁగూడ నేగుట	...	153
చారకాంతలు దమయంతిని చూచి వర్ణించుట		154
దమనుఁ డూరి కేఁగుట	...	156
నలదమయంతుల విహారము	...	157

విషయములు.		పుట.
తృతీయాశ్వాసము		
దమయంతికిఁ బుత్రజననము	...	162
కలి చింతించుట	...	164
దమయంతికి పుత్రిజననము	...	166
కలిమాయ	...	167
కలి మాయాకిరాతవేషంబున నలునిదగ్గఱకు వచ్చి వేఁటకు వచ్చుటకుఁ బుద్ధిఁ బుట్టించుట	...	169
నలుఁడు వేఁటకుఁ బోవుట	...	173
వేఁటకాండ్రయుత్సాహములు	...	177
నలుఁడు వేఁటాడుట	...	178
నలుఁడు పురమార్గమునఁ గొలను జూచుట	...	183
నలుఁడు కలఁ గనుట	...	185
కలి వృద్ధవిప్రుఁడై పుష్కరునిదగ్గఱి కేఁగుట	...	188
కలి నలునిమీఁదిక్రోధాగ్నిఁ బుష్కరునితోఁ జెప్పుట		191
నలునిదగ్గఱకుఁ బుష్కరుఁడు వచ్చుట	...	196
కలి నలునకు జూదమాడ బుద్ధిపుట్టించుట	...	194
నలుఁడు జూదమాడి యోడుట	...	197

విషయము.		పుట.
నలునిమంత్రి దమయంతికి నలుఁడు జూద మాడి పోఁడినవిధం బెఱిఁగించుట	...	201
దమయంతి చింతించుట	...	202
దమయంతి వార్ష్ణేయునివెంట బిడ్డలం బుట్టినింటి కనుపుట		203
పోరులు వగచుట	...	204
పోరులు రాజుతో జూద మాడవఁ దని చెప్పుట		206
పోరులమాట వినక జూదమాడి రాజ్యమంతయు నోడుట	...	207
నలుఁడు భార్యతో నరణ్యమున కేఁగుట	...	209
వసిష్ఠునిఁ గాంచుట	...	212
నలుఁడు దమయంతి నూరార్చుట	...	215
కలి కష్టంబులఁ బెట్టుట	...	220
పక్షులు వ్రాలుట	...	223
నలుఁ డాఁకలికై పక్షులఁ బట్ట నెంచుట	...	224
పక్షులు నలునివస్త్రంబు నెత్తికొనిపోవుట	...	226
నలుఁడు దమయంతు లేకవస్త్రంబు ధరించుట	...	231
కలి మాయావేషంబున నగపడి మార్గములు చెప్పుట		,,

విషయము.		పుట.
నలదమయంతులచింతలు	...	235
దమయంతి నిద్రింప నలుఁడు చింతించి చీరను సగంబు చించుకొని వెళ్లుట	...	241
కలిప్రేరణ నగ్ని విజృంభించుట	...	251
సర్పము నలుని సాయముఁ గోరుట	...	253
సర్పము నలుఁనిఁ గఱచి వికృతరూపుంజేయుట		255
నలునకు సర్పము శాపమోక్షణంబుఁ జెలుపుట		256

చతుర్థాశ్వాసము

దమయంతి మేల్కాంచి చింతించుట	...	263
దమయంతి నలుని వెదకుట	...	270
దమయంతిని పాము మ్రింగుట	...	272
కలిమాయచే బోయయొకఁడు వచ్చి సర్పంబును జంపుట		274
దమయంతి తనవృత్తాంతంబు చెప్పుట	...	275
బోయ దమయంతిని దనవెంట రమ్మని బలవంతపఱచుట		276
దమయంతి బోయకు ధర్మంబు చెప్పుట	...	279
బోయ కోపమున బలవంతపెట్టుట	...	282

విషయము.		పుట.
దమయంతిశాపమున బోయ చచ్చుట	...	284
దమయంతి నలుని వెదకుచుఁ బోవుట	...	285
దమయంతి మునియాశ్రమంబుఁ జూచుట	...	288
మునులు దమయంతి నూరార్చి భావిగతిఁ దెలుపుట		292
దమయంతి సుబాహుపురంబున కేగుచు నొకగుఁపునఁ జేరుట	...	297
చనుపవారి నడవియేగుఁగులు చీకాకుపఱచుట...		302
దమయంతి సైరంధ్రీవేషంబున సుబాహుపుఁ జొచ్చుట	...	304
రాజమాత దమయంతిం బిలిపించుట	...	306
రాజమాత దమయంతిని దనయొద్ద నుంచుకొనుట		309

పంచమాశ్వాసము

నలుఁడు ఋతుపర్ణపురంబున దమయంతిని దలంచి విలపించుట	...	311
భీమరాజల్లునిఁ గూఁతురుని వెదకుటకై వసుదేవునంపుట		315
వసుదేవుఁడు దమయంతిని గనుంగొనుట	...	317

విషయము.	పుట.
రాజమాత దమయంతిని గనుఁగొని దగిఱించుట	321
దమయంతి రాజమాతకుఁ దనవృత్తాంతముఁ జెప్పుట	322
దమయంతిని రాజమాత తండ్రియింటికిఁ బంపుట	325
తలిదండ్రులు దమయంతినిఁ జూచి వగచుట ...	326
దమయంతి తనబిడ్డలఁ జూచుట ...	328
భీమరాజు వసుదేవుని నలుని వెదుక నంపుట ..	329
బుతుపర్ణసభలో వసుదేవుఁడు దమయంతి బోధించిన మాటల నాడుట ...	331
బాహుకుని ప్రత్యుత్తరము ...	334
దమయంతితో వసుదేవుఁడు నలునిప్రత్యుత్తరంబుఁ దెలుపుట ...	335
దమయంతి తండ్రితో నలుని రప్పించు నుపాయంబుఁ దెలుపుట ...	337
భీమమంత్రులు బుతుపర్ణునితో దమయంతికి ద్వితీయ స్వయంవరం బని చెప్పుట ...	339
వార్ష్ణేయుఁడు విలపించుట ...	341
బుతుపర్ణ బాహుకులు పరస్పరము విద్యలఁ గొనుట	345

విషయము.	పుట.
కలి తప్పును నలునితోఁ జెప్పి ప్రసన్నుఁ డగుట	347
దమయంతి రథధ్వని విని నలునిదిగాఁ దలఁచి సంత సించుట ...	351
దమయంతి నలకరీక్షణమునకుఁ జెలుల నంపుట	353
దమయంతిచెలులు నలునితో మాటాడుట ...	354
నలుఁడు దమయంతిసఖులతో నలుఁడను గానని చెప్పుట ...	357
దమయంతి బాహుకునివంటకములఁ దే సఖులఁ బంపుట	360
దమయంతి బిడ్డల బాహుకునిదగ్గరకుఁ బంపుట	362
నలుఁడు సఖులతోఁ దగినమాటలు చెప్పి పంపుట	363
దమయంతి తండ్రితో బాహుకునిం బిలిపించు మని చెప్పుట ...	364
నలుఁడు దమయంతితో నిష్ఠురంబుల నాడుట	367
భీముఁడు ప్రార్థించుట ...	368
దమయంతి నలుని పాదంబులఁబడి యేడ్చుట ...	369
నలుఁడు దమయంతినిఁ బరీక్షించుట ...	370
దమయంతి యగ్నిఁ జొచ్చుట ...	371

విషయము		పుట.
దమయంతివృత్తికి మెచ్చి దేవతలు ప్రత్యక్ష మగుట		373
నలుఁడు శ్రీవిష్ణువు స్తుతించుట	...	374
భగవంతుఁడు నలునకుఁ గర్తవ్యముఁ దెలుపుట		376
భగవంతుఁడు వరం బొసఁగుట	...	378
నలుఁడు స్వరూపంబుఁ బొందుట	...	378
వసిష్ఠనియోపదేశము	...	380
ఋతుపర్ణుఁడు నలునిఁ బ్రార్థించుట	...	381
నలుఁడు నిషధ కరుగుట	...	383
పుష్కరుఁడు నలునితో జూదమాడి యోడుట		384
నలరాజు పట్టాభిషేకము	...	386

శ్రీరస్తు.

నలచరిత్రము

పూర్వభాగము - ప్రథమాశ్వాసము

దేవతాస్తుత్యాదికము

క. శ్రీగణపతిని మహోత్సుని
నాగమసం వేద్యులైన హరుని భవానిన్
భోగీశశయునిఁ[1] గమలను
బాగుగఁ బద్మజుని వాణిఁ బ్రస్తుతిసేతున్.

శ్రీశారదాధీశుఁ జిరకృపావేశు
వాసవనుతవేషు వరభక్తపోషుఁ
బరమదయాకల్పుఁ బన్నగతల్పుఁ

---

1 లక్ష్మిని.

గరిరాజరథు శ్రీకౌస్తుభవక్షుఁ
గౌరవకులశిక్షుఁ గంజదళాక్షుఁ
వారిజాసనసేవ్యు వర్ణితదివ్యుఁ
బరిపూర్ణశుభగాత్రుఁ బరమపవిత్రుఁ
బరమవైష్ణవహృద్య భవరోగవైద్య
[1]దివిజకులాధారు దీనమందారు
భవచాపహరణు భూభామినీరమణుఁ 10
బతగరాజతురంగు బద్మాంతరంగు
సతతసద్గుణలోలు సత్యసంశీలు
దానవసంహారు ధర్మసంచారు
మౌనిమానసదీప్తు మహితసజ్జనాప్తు
నిరుపమజయ బౌణు నిత్యకల్యాణుఁ
గరుణామనోల్లాసు ఘటకాద్రివాసు
దేవాదిదేవు సందీప్తప్రభావు
గోవిందనాథేంద్రుఁగొలిచి[2]వేడుకను
తీరాబ్ధివరపుత్రి శ్రీజనయిత్రి

---

1 దివిజకులాధీశు. 2 మహితప్రతాపు. 3 సేవించి.

సారసనిభ వేణి సైకతశ్రోణి
కామునితల్లి చక్కనికల్పవల్లి
రామాభిరామ నిర్భరపుణ్యధామ
అమితగుణోపేత యఖిలైకమాత
అమృతవల్లమ్మ మాయమ్మపూబొమ్మ
చరణారవిందముల్ సన్నుతిసేసి
ఇరవొంద భూతపురీశు యతీశు
శేషావతారు నంచితదయాకారుఁ
బాషండకులదూరుఁ బాపసంహారు
సరసనాసూరి కేశవగురుపుత్రుఁ
జిరకీర్తి గంభీరు శ్రీభాష్యకారు
మతిలోన నుతియించి [1]మఱి ప్రస్తుతించి
యతిభక్తితో మ్రొక్కి యర్చించి కొల్చి
శ్రితజనాధారు నంచితకీర్తిహారు
సతతసద్గుణలోలు సత్యసంశీలుఁ
గందర్పసంకాశుఁ గరుణానివేశుఁ

---

1 మమత నుతియించి.

గండాళగురుచంద్ర ఘనదయాసాంద్రుఁ
బరమదయాకారు భక్తమందారు
సురనగసమధీరు సుజనవిహారు
వరపుణ్యచారిత్రు వాధూలగోత్రు
చరితఖండనశౌర్యు దొడ్డయాచార్యు 40
మరువక సేవించి మదిఁ బ్రస్తుతించి
పరమయోగధ్యానపరులైనమౌని
[1]వరులకు నెల్లను వరుతోస మ్రొక్కి
కోరి పూర్వాచార్యకోటిఁ బూజించి
పరమవైష్ణవుల నేర్పడఁ బ్రస్తుతించి
సరసిజాసను రాణి జలజాతపాణి
సకలవిద్యలమాత సద్గుణోపేతఁ
బ్రకటితశారదాంబను బ్రస్తుతించి
వ్యాస వాల్మీ కాది వరమునీశ్వరుల
భాసురమతితోడఁ బ్రస్తుతిచేసి 50
కవినాయకులనెల్లఁ గ్రమమునఁ దలచిఁ

---

1 వరులకెల్లను నేను.

దివిజపాలునకు సుస్థిరదయాళునకుఁ
గమలవల్లభునకుఁ గమలనేత్రునకుఁ
నమరారిహారునకు నాదిదేవునకు
జలధివంద్యునకు భూజనసేవితునకు
నలువగు ఘటికాద్రినారసింహునకు
నంకింతంబుగఁ జేసి యవనిలోపలను
గొంకక యీకథఁ గోరిక సభల
వెలయఁ బ్రఖ్యాతిగా వేడ్క చెన్నొంద
[1]సలలితసారాంధ్రశబ్దసంగతులఁ 60
దెలిపెద నీకథ ద్వీపదకావ్యమున
వలనొప్ప నలచక్రవర్తిచరిత్ర
విరచింతు నానేర్పు విధమెల్లఁ దెలియఁ
గర మొప్పఁ దత్కథాక్రమ మెట్టి దనిన:—

ఉపోద్ఘాతము

పరమపావనుఁడైన పాండునందనుఁడు
ధరనెల్లఁ గల్గజూదంబున నోడి

---

1 సలలితమతితోడ సజ్జనగోష్ఠిఁ.

కారవాగ్రజుపాలుఁ గావించి దైవ్రత
ఘోరాటవులకుఁ బొక్కుచు నేఁగి యచటఁ
దనతమ్ములును దాను దనకూర్మిసతియు
మునివేషములఁ దాల్చి మోదంబు దక్కి
విహరించుచుండిరి విధివశంబునను.

బృహదశ్వుఁడు పాండవులదగ్గఱకు వచ్చుట

మహిమతోడను భూతి మై నిండ నలఁది
యరు దైనరుద్రాక్ష హారము ల్వేసి
యురవు కెంజడ లెల్ల నొగిఁ జుట్టి కట్టి
పరఁగఁ గృష్ణాజినాంబరము ధరించి
కరమునఁ జెక్కొందఁగాఁ గమండలువు
ధరియించి జప మెన్నుదండఁ జేనుంచి
పరువడి వరయోగపట్టి ధరించి
ఘనతరంబుగఁ బాదుకలు వేడ్క [2]మెట్టి
మునినాథు లిరుపార్శ్వములఁ గొల్చి రాఁగ
నరుదార బృహదశ్వుఁ డనుమునీశ్వరుఁడు

---

1 హారముల్ దాల్చి. ఁ 2 దొడిగి.

కరుణతో వేంచేయఁగాఁ జూచి పాండు
తనయుండు దమ్ములు దానును వేగ
చనుదెంచి యెదురుగా సంయమీశ్వరుని
చరణాంబుజములకుఁ జయ్యన మ్రొక్కి
యరుదుగా నర్ఘ్యపాద్యాదిసత్కార్య
వితతులఁ బూజించి వినతులు సేసి
యతిభక్తిఁ గొనివచ్చి యర్హాసనమున
నునిచి చేతులు మోడ్చి యురుతరభక్తి
ననియె నమ్మునితోడ నారాజసింధుఁడు.— 10
"పరమయోగధ్యాన [1]పావనజ్ఞాన!
చిరదయానిధి! మీకు నేమమే" యనిన
విని మునీంద్రుఁడు ధరావిభున కిట్లనియె—
"జననాథ! నీవంటిసత్యసంధుండు
గలుగుట నేమంబు గలుగును గాక
యిల శ్రమమ్ములు మించి యేటికి వచ్చు?
ధరణీతలేశ! నీతమ్ములు నీవుఁ

---

1 పావనస్థాన.

బరిణామమే" యని పరికించి యడుగ
మనమునఁ జింతించి మఱి పాండుసుతుఁడు
తనమది మెచ్చి యత్తపసి కిట్లనియె.— 100
"దేవ! దయాసాంద్ర! దేవేంద్రవంద్య!
యీ వేళ మాసౌఖ్య [1]మే మన వినుము
కపటజూదంబునఁ గౌరవేంద్రునకు
విపులసంపదలెల్ల విడువంగఁ గలిగె
అది యాదిగాఁగ నీ యారణ్యభూమి
ముదమెల్లఁ దక్కి యీ ముదితతోఁ గూడి
తమ్ములు నేనును దపసివేషంబు
నిమ్ముల ధరియించి యిట్లుండఁ గలిగె
నాఁకటి వేళకు నన్నంబు లేక
యాఁకులఁ గాయల నరసి భక్షించి 110
దిన మొక్క యేఁడుగా దీనత నొంది
[2]యెనసి యీ యాయడవిలో నిట్లుండఁ గలిగెఁ
పఱతెంచి యష్టదిక్పతులను నైన

---

1 మీమందు. 2 యొనర నీయడవిలో నుండంగఁగల్గె

ధరలోన సాధింపఁ దగినసోదరులు
శూరత్వమును [1]మాని సుఖముల డించి
ఘోరాటవులలోనఁ గూర్చుండ [2]వలసె.
ద్రుపదనందన యిట్టిదుర్దశ నొంది
విపులశోకంబున వేఁగింపఁ గలిగె
చిత్రశయ్యాలయందుఁ జెలఁగి నిద్రించి
పత్రశయ్యాలయంబుఁ బవళింపఁ గలిగె. 120
సంగీతవాద్యఘోషంబు లాలించి
సింగపుఁగూఁతకుఁ జెవి యొగ్గఁ గలిగె.
నలు వైనసింహాసనమునఁ గూర్చుండి
కొలఁది కెక్కఁగ ఱాలఁ గూర్చుండఁగలిగె
ఆరామసీమల నలరి వర్తించి
యారణ్యసీమల నడలంగఁ గలిగె.
ఇరవైనబంగారపిండ్లలో నుండి
గిరిగహ్వారంబులఁ గ్రీడింపఁగలిగె
హితమంత్రి జనపురోహితులతో నుండి

---

1 ఱించి. 2 ఁగలిగె.

మితిలేని మృగముల మెలగంగఁ గలిగె. 130
వెలలేనికపురంపు వీడెముల్ చేసి
నలపి యాకులువేళ్ళు నములంగఁగలిగె.
జాతిగంధము మేన సవితోఁ బూసి
పూతిగంధము మేనఁ బూయంగఁ గలిగె.
ఇటువంటిసుఖముల కిరవైతి మయ్య
కటకటా ! దయ లేక కారవాగ్రజుఁడు
ఎట్టఁగక యిటు చేసె నేమనవచ్చుఁ
బరమయోగీంద్ర [1]నాభాగ్య మిట్లుండెఁ
బుట్టిపోయినవారు పుట్టినవారు
పుట్టఁబోయెడివారు భూలోకమునను. 140
దాయాదివారిచే ధరనెల్ల నోడి
పోయె మావలె వనభూమిలో నిట్లు
పొంది యీవెతలను బొందినవార
లెందైనఁ గలరె మీ రెఱిఁగినయెడల ?"
ననవుడు మునిచంద్రుఁ డారాజుఁ జూచి

---

1 మాభాగ్య.

ఘనకృపారస మొలుకంగ నిట్లనియె.—
"ఇది యేమి జననాథ! యింతగా నీవు
మదిలోన నిట్లాడ మఱచితే నీతిఁ
బో పొమ్ము మఱి యేమి బుద్ధులు మీకుఁ
బ్రాపించెఁ జింతింపఁ బని లేదు వినుము. 150
తొల్లిఁ జేసిన యట్టిదుష్ట కర్మముల
నెల్లఁ బొందక విధి యేలఁ బో నిచ్చుఁ
కమలారిధరునకుఁ గమలగర్భునకుఁ
గమలేశునకు శతక్రతునకుఁ నైనఁ
గొన్నాళ్లు దుఃఖంబు గొన్నాళ్లు సుఖము
కొన్నాళ్లు లేమియుఁ గొన్నాళ్లు కలిమి
వసుమతి సమముగా వర్తించుచుండు.
వసుమతీశ్వర! యింత వగ పేల నీకు?
అదిగాక యే దుఃఖమందితి రిలను?
ముప మొప్ప మూవంటిమునులు మీకడకుఁ. 160
జనుదెంచి నిత్యము సకలశాస్త్రములు

వినిపించెదరు మీకు వేర్వేఱ [1]నింకఁ
దమ్ములఁ బాసితో? తరుణి బాసితివో?
సమ్మతి కానివేషమును జెందితివో?
కరిపురంబున నీవు గ్రమముతో నున్న
వరుసతో నిచటికి వత్తుము మేము.
పుణ్యవేళలయందుఁ బుణ్యతీర్థములఁ
బుణ్యుఁడై క్రుంకుచుఁ బుణ్యముల్ సేసి,
పిత్రవేళలందును [2]బిత్రకార్యములను
నతిభక్తితోఁ జేసి యఘముల ద్రోచి. 170
యిటువంటిసుఖముల కిరవుగా నుండి,
కటకటా! నీకు శోకముఁ జెంద దగునె?

వసుధ నాపదఁ బడ్డవారలలోనఁ
బొసఁగ నే యాపదఁ బడ్డవారలలోనఁ
బొసఁగ నే యాపదఁ బొందితి విపుడు?
జగనాథ! నీకింత సంతాప మేల?
వినుము చెప్పెద నీకు విశదంబుగాను.

---

1 గతులఁ 2. బిత్రపూజనముల.

అవనిలో నలనాముఁ డగుమహారాజు
ప్రవిమలసత్యసంపన్నుండు ఘనుఁడు
వినుతికెక్కినబాహువిక్రమోన్నతుఁడు
వినయభూషణుఁ డతివిమలమానసుఁడు
గురుభక్తినిరతుండు గుణవిశారదుఁడు
కరుణాపయోనిధి గాంభీర్యఘనుఁడు
ధరణి షోడశమహాదానవినోది
యరుదైన సకలశాస్త్రార్థకోవిదుఁడు
చిరపుణ్యమతి వీరసేనునిసుతుఁడు
తరణివంశజుఁడు కందర్పసన్నిభుఁడు
నిరుపమవిజయుండు నిషధేశ్వరుండు
పరమపావనుఁడు శ్రీపతిభక్తియుతుఁడు
సురరాజనిభుఁడు భూసురవర్ణనీయుఁ
[1]డరిబలగహనమహానలుం [2]డగుచు

---

1 'అరిబలగహనమహానలుం డరయ' ననునీపంక్తికిఁ గ్రింద గొన్నిప్రతులయందు యధికపాఠము గన్పట్టుచున్నది. చూ. ప్రక్కపుట యడుగున. 2 డరయ.

నిల నేడుదీవుల నేలెడురాజు
వల నొప్ప పుష్కర వసుధీశుతోడ
నవనీశ ! నీవలె నన్యాయ్యజూద
మవిరళంబుగ నాడి యట మోసపోయి
పురవరం బెడఁబాసి భూములఁ బాసి
తురగంబులను బాసి దొరలను బాసి
ఘనరథంబులఁ బాసి గజములఁ బాసి
ధనములఁ బాసి ప్రధానులఁ బాసి
వరపుత్రులను బాసి వనితను బాసి
పరమాప్తులను బాసి భటకోటిఁ బాసి 200

నలునిపట్టపురాణి నలినాయతాక్షి
యలివేణి దమయంతి యనియొడియింతి
పరమపతివ్రత బహుగుణాభరణ
కరిరాజగమన చక్కని చంద్రవదన
తనయుండు వంశవర్ధనుఁ డొక్కఁడుండు
మనుజేశ్వరునకుఁ గొమార్తయు నొకతె.

[1]సకలబంధులఁ బాసి సకలంబుఁ బాసి
చకితాటవుల కేఁగి చానతోఁ గూడి
కట్టఁ బుట్టము లేక కాంతపైకొంగుఁ
గట్టుక నడవిలోఁ గడు దుగిఖ మంది
యాఁకటిచేఁ జాల నలజడిఁ బడుచు
నాకులు కాయలు నలము భక్షించి
కలిరాజు పన్నినఘనమైనమాయఁ
దెలియ కిద్దఱు రెండు తెరవులఁ బట్టి
తరళాక్షి నెడఁబాసి ధరణీశుఁ డడల
ధరణీశు నెడబాసి తరళాక్షి యడలఁ 210
దమ్ముఁ గొల్చినవారిఁ దాము సేవించి
యిమ్ముల నుండిరి యిలఁ గొంత కాల
మరిగినపిదప నాహారికృపచేత
నురురాజ్యసుఖమున నుండిరి తొల్లి.
అందు సహస్రాంశమైనను గలదె?

---

1 ప్రియబంధువులఁ బాసి బిడ్డలఁ బాసి
భయదాటవులకేఁగి భామతోఁ గూడి.

యిందువంశజ! నీకు నెనసినకష్ట"
మనవు డత్యాశ్చర్య మంది యా రాజు
ఘనభ క్తి మునిరాజుఁ గనుఁగొని పలికెఁ:—
"వరమునినాథ! [1]నావలె నలాధిపుఁడు
ధరనెల్ల గల్లజూదంబున నోడి 220
యిటువంటి యడవికి నెబ్భంగిఁ బోయె?
దటుకున నిట్టి జూదంబులు మున్ను
గలిగి యుండుటఁ బూనెఁ గౌరవాధిపుఁడు
తలఁచి పల్కుఁ దూరఁ దగ డింక నలుని
చారిత్రమంతయు సాంగంబుగాను
గారవంబున వినఁ గడు వేడ్క పుట్టె
వినిపింపు" మనిన భూవిభుఁ జూచి మౌని
తనమదిలో బృహదశ్వమహర్షి
యానందమును బొంది యండఁద మేచ్చి
థ్యానించి నలుని సత్కథఁ జెప్ప దొణఁగె. 230

---

1 మావలె.

ప్రథమాశ్వాసము

కథారంభము

"కరోటకస్య నాగస్య దమయంత్యాశ్చ నలస్య చ,
ఋతుపర్ణస్య రాజర్షేః కీర్తనం కలినాశనమ్."

నిషధవర్ణనము

నిరుపమగతి నొప్పు నిషధాపురంబు
అరయంగ నుతి కెక్కినట్టిపట్టణము
శ్రీకరనవహేమచిత్ర గేహాములు
ప్రాకారగోపుర ప్రాసాదతతులు
కనకంపు మేడలు ఘనమంటపములు
వినుతింప దగినట్టివిపణీమార్గములు
కోటలయట్టళ్లు కొలుపుకూటములు
నాటకశాలలు నళినదీర్ఘికలు
కేళికావనములు గృహ్యకాచలములు

బొలానిలంబులు బహుపుష్ప[1]ములును
మహనీయ దేవతా[2]మండపంబులును
బహుచిత్రగతులచే బరగుహర్మ్యములు
శృంగారవనములు చెలికుఁదోఁటలును
సంగీతనిలయముల్ సరసులు మఱియు
రంగు మీఱినయట్టి రజతశైలములు
చెంగావిచెక్కెమ్ముల్ చిత్రశాలలును
కొమరారు ముత్యాల గొడుగులు మఱియుఁ
గమనీయవజ్రసంగతకవాటములు
వారణశాలలు వాజిశాలలును
మేరుశైలముకన్న మించుతేరులును
పచ్చతోరణములు బహువిలాసములు
వచ్చుగా గొప్పమత్స్యముల మ్రుగ్గులును
విమల భూషణములు విహరించుహారులు
నమరభూజములతో నమరినతరులు

---

1 తతులు. 2 మందిరంబులును.
3 కొలువుకూటములుఁ. 4 లక్షణములవిలసిల్లుహారులు

వారాశి[1]కిరవై నవరతటాకములు
చారురత్నంబుల సౌధవాటికలు
వేదశాస్త్రపురాణవిద్య లన్నిటికి
నాది యై వర్తించునట్టిభూసురులు
రాజులు బలపరాక్రములు రాహుతులు
భూజననుతు లైనబుధులు బొంధవులు
ధనదునిపురినైన ధరయెల్లఁ జూఱ
కొని దాఁచఁ గలవైశ్యకోటి చెన్నొంద
హరిభక్తియుతు లైనయట్టి [2]శూద్రులును
సరసులు సత్కవీశ్వరులు పాఠకులు
గాముకులును వారకాంతాజనంబు
గామితార్థము లెల్లఁ గలుగునంగళ్లు
నానావినోదముల్ నడుపునాటకులు
మానితపతిభక్తియుతు లైనసతులు
మదమున మించినమగలును మిగుల
మదగజంబుల నిల్పువల్లులుఁ గలిగి

---

1 కెనయైన. 2 పాదజులు.

పురుహూతుఁ డేలినపుర మొకో యనఁగ
ధరణిదేవికి ముఖదర్పణం బనఁగఁ
బురములఁ కెల్లను భూషణం బగుచు
నిరుపమగతి నొప్పు నిషధాపురంబు

నలుఁడు రాజ్యముచేయుట

ఆపురాధీశ్వరుం డమలమానసుఁడు
భూపాలచంద్రుండు భుజబలోన్నతుఁడు
గర్వితరిపుగజకంఠీరవుండు
నాకేశనుతకీ ర్తి నలచక్ర వ ర్తి
యేకచక్రంబుగా[1]నేలుచు నుండె.
వారక నెల మూఁడు వర్షముల్ గురియు
జారులు లే రనాచారులు లేరు
విరసంపుదిరిపెంబు వెతకిన లేదు
వరుసతోఁ గలహించువారును లేరు
అంగహీనులును లే ఱరసి చూడఁగను
అంగజుకైవడి నమరి యుండుచుఱు

---

1 నిల నేలుచుండె.

నూఱు మూడలకు మున్నుగ రూక వడ్డి
యేఱు కిర్వదినాలు గెడ్డలు దున్ను
పదిపాళ్లు కొకపాలు పార్థివేంద్రునకుఁ
గొదవ తొమ్మిదిపాళ్లు కొనుఁ బంటకాఁపు
లొలయుచుఁ బుట్టికి నొకరూక పన్ను
గలిగి వర్తించు నాకాలంబునందు
ఇల నవగ్రహదోష మెన్నఁడు లేదు
పలుమాఱు దున్నక పండు సస్యములు
గోవులు పితుకక కురియుచు నుండు
నేవేళ భూమి పాలేరులు గలిగి
కూర్మి సస్యంబులఁ గూడి రహించు
ధర్మము నాల్గుపాదమ్ముల నడుచు
హరిహర[1] బ్రహ్మలు నద్భుతం బంద
హరువుగా నేఁబదియూఱు దేశముల
ధరణీశ్వరులచేతఁ దగినకప్పముల
నిరవొందఁ గైకొని యిల నేడు దీవు

---

1 బ్రహ్మాదు లద్భుతం.

లెఱుఁగ గాయకపురోహితులు నాశ్రితులు
పరమపావను లైనబ్రాహ్మణోత్తములు
మతిమంతు లైనట్టి మంత్రిపుంగవులు
నతిభక్తితోఁ గొల్వ నావిష్ణుచక్ర
మరయుచుఁ బంపు సేయఁగ నలాధిపుఁడు
చిరలీల రాజ్యంబుఁ జేయుచు నుండె.

గోవ్యాఘ్రచరిత్రము నలునిసత్యదర్శనము

అంతట నాదేశమం దొక్కయెద్ది
వింతగా నడవిలో విహరించుచుండఁ 80
గనుఁగొని యొక్కవ్యాఘ్రం బోర్వ లేక
మనమునఁ గోపంబు మల్లడిగొనఁగఁ
బలికె "నోహో! యింత భయమును లేక
వెలయ నాయడవిలో విహరించు టెట్లు?
చెలరేఁగి యేను గర్జించితి నేని
యిల మృగసంఘంబు లెల్ల భీతిల్లు
నీబాహుబల మెంత? నీవార లెంత?

నాబాహుబలిమికి నరు [1]లెంతవారు?
కలఁగక న న్నింత గైకొన కీవు
నలరెదు [2]బలిమిమై యందుల కేమి ?
థారుణి నలునిమి త్తంబునఁ గాదె
యీరీతి గర్వించి తిది యెంత నాకు ?
నలరాజుసత్య మెన్నాళ్లఁ వర్ధిల్లు ?
నిల నిట్టిరాజేంద్రు లెందఱో తొల్లి
ఏలి పోయినవార లీనలుఁ డెంత
కాలంబు రాజ్యభోగమున వర్ధించు ?
ఏవిధంబున నైన నే నిన్నుఁ బట్టి
వావిరి నాగోళ్లఁ వడి డొక్కఁ జించి
గొబ్బునఁ గుత్తుకఁ గొఱికి రక్తంబు
నుబ్బుచు మఱిఁ గ్రొలకున్న నేఁ బులికిఁ
బుట్టినవాఁడనే పొందుగా నీకుఁ
బుట్టినవాఁడ నమ్ముము మహోక్షమ్ము!"
అని యిట్లు పులి వల్క నంతలోపలను

---

1 లైన నెంత. 2 బలివై తె.

ఘనగిరు లదర దిక్కు లెల్ల బెదర
సుర లరుదంద రక్షోతతి గుంద
నరులు చింతిల్లఁ గిన్నరులు భీతిల్ల
దివిజులు వెరఁగంది దివినుండి చూడ
భువియెల్లఁ గదల నంబుధు లెల్లఁ గలఁగఁ
బెనుపర్వతోడ గంభీరంబుతోడ
వినువీథిఁ బఱతెంచి విస్మయంబుగను
సరగున నావిష్ణుచక్రంబు తొల్లి
కరిఁ గాచి నక్రంబు ఖండించినట్లు
తక్కక వ్యాఘ్రింబు తలఁద్రుంచి వైచి
గ్రక్కునఁ గమలాక్షుకడకు నేతెంచె.
అటుగాన నారాజు నతులసత్యమునఁ
బటుగతి దోషముల్ ప్రబలంగ నీక
యతివేడ్క రాజసూయాశ్వమేధాది
క్రతువులు చేసియుఁ గమలాసనాది
దేవత లెల్లఁ గీర్తింప శోభిల్లి
యీవిధంబున జగం బేలుచు నుండె.

వసంతవర్ణనము

అంతటఁ గొన్నాళ్ల కతిచిత్రముగను
సంతతగతిని వసంతకాలంబు
సనుదెంచె మందారజంబీరములును
పనసపిప్పలనింబపారిభద్రములుఁ
జందనపున్నాగసహకారములును
కుందకురంటకకోవిదారములు
లుంగలవంగమాలూరవృక్షములు
సుంగతఖరూరచంపకంబులును
సురపొన్నలును మంచిచూతపోతములు
కురవకంబులు గేవఁగులు నశోకములు
పుల్లమామిళ్లు కర్పూరభూజములు
నల్లని యరఁటులు నారికేళములు
నారదపాటలీనాగ[1]తిం తిణులు
గోరింట లరఁటులు కుటజభూరుహము
లాదిగాఁ గలిగిన యారామభూమి

---

1 సాలములు.

పాదుగ నప్పు డేర్పఱుపంగ నాకు
రాలి యొక్కట నతిరమ్యమై యుండి
యాలోనఁ జిగురించె నంతలోఁగానే
పూచి ఫలించెఁ బుప్పొడి చల్లగాలి
వీచె నేలను వ్రాలె వింతేవింతగను. 140
పలుమాఱుఁ బలుమాఱు పంచవన్నియల
చిలుకలు తేనియల్ చిందఁ బల్కుచును
గోరి కోకిలలెల్ల గుమిగూడి ముద్దు
గార వివిధములఁ గలయఁ గూయుచును
నళులు జుమ్మనుచు నెయ్యమున మ్రోయుచును
నలరులతేనియ లంది క్రోలుచును
శారికల్గుమిగూడి సామగానమును
దీరుగా నందంద దెల్పియఁ బల్కుచును
[1]జెలువొంది చూడ విచిత్రమై యిట్టు
వెలసిన నారామవీథి వినోద. 150
మంతయుఁ జూడ నాయవనీశ్వరుండు

---

1 జెలువొప్పఁ జూడ.

సంతసంబున మంత్రిజనులు బాంధవులు
హితులు గాయకపురోహితులు నాశ్రితులు
హితబుద్ధిఁ గొల్వంగ నేతెంచివనము
కలయంగఁ గనుఁగొని కలకలధ్వనులఁ
బలికెడి రాచిల్కపల్కు లాలించి
కలకంఠ వర శారికాక్రౌంచులాది
గలపక్షిసంతతిఁ గనుఁగొని మెచ్చి
[1]విరులు కొండలగతి విలసిల్లుపుష్ప
తరుల కేఁగెడితుమ్మెదల[2]వింతఁ జూచి. 160
కన్నులపండువుగా నొక్కపొన్న
పన్నుగాఁ జలువపూఁబొన్నైనరీతి
వినసిల్లఁగాఁ జూచి విభుఁడు మోదించి
యలరంగఁ బూపాను పచట వేయించి
చనుదెంచి కూర్చుండఁ జయ్యన నంత
మనమున సంతోషమహిమ శోభిల్ల
మలయమారుతరాజు మఱి నలరాజు

---

1 విరులతేనెలరతి విలసిల్లిపుష్ప. 2 నంత.

వలనొప్పఁ బొడఁగన వచ్చెనో యనఁగ
మందంబుగా వీచె మహిఁ జల్లగాలి
చందంబు చూచి యాజననాయకుండు
తనమంత్రివరునితో దయతోడఁ బలికెఁ
"గనుఁగొంటివే యిందుఁ గలవిశేషముల
ననుర క్తితోఁ జూడ వాశ్చర్యమాయెఁ
బుడమి వసంతునిపూజ గావింపఁ
గడువేడ్క పుట్టె నిక్కంబ నామదికి"
ననవుడు విని మంత్రి యారాజుఁ జూచి,
"జననాథ ! నీవు వసంతోత్సవంబు
చేయఁ దలంచితే [1]జేయుద మనుచుఁ
బాయ కక్కడఁ జల్వాపందిరి వైచి
పచ్చతోరణములు బొగుగాఁ గట్టి.
చెచ్చెరఁ బన్నీరు చిలికించి మంచి
కస్తూజవ్వాదిచేఁ గలయంగ నలికి
సమ్మతిఁ బుప్పొడి చల్లి నిండార

---

1 జేసెద.

గచ్చుగా నాణిము త్తెపుమ్ముగ్గు దీర్చి
పచ్చకప్పురదిన్నెఁ బరపించి జిలుగు
చెంగావిఁ బుక్కిలి చెలువొందఁ గట్టి
సంగతిఁ గదళికా స్తంభముల్ నిలిపి
కరమొప్పఁగా మేలుకట్లు గట్టించి
విరిసరంబుల నిండ వ్రేలాడవిడిచి
కుదురుగాఁ బట్టుచుంగులు చుట్టుఁ గట్టి. 190
ముదురు కెందామర మొగలు గట్టి
కమ్మనిపన్నీటఁ గలిపి కస్తూరి
బొమ్మ వసంతునిపోలికఁ జేసి
నిలిపి కుంకుమపువ్వు నీటమేదించి
తిలకంబు చక్కఁగా దిద్ది చేమంతి
నిరిసరంబులు నిండ వింతగా వైచి
పరిమళద్రవ్యసంపదలచే నించి
పరిలేని రత్నభూషణములఁ బెట్టి
పరువడి ధూపదీపములఁ బూజించి
మారాజవల్లభుఁ డామంత్రినాథుఁ 200

డారయ నై వేద్యమప్పు [1]డిప్పించి
భూసురావళి భ క్తిఁ బూజించి వారి
యాసలు దీర మహాదాన మొసఁగి
సవితో నిట్లు వసంతునిపూజ
లరుదుగాఁ జేసి యాయవనీశ్వరుండు
సచివునితో నిష్టసంభాషణంబు
లుచితో క్తితోఁ బల్కుచున్న యావేళఁ

అంచలపిండు నేల వ్రాలుట

బవడంపుఁజాయఁ జొప్పడునాసికములు
నవహేమమయ మగునవ్యపక్ష్ములు
విమలస్వగంబును విమలనేత్రములు. 210
నమరంగ ధవళమయ్యం బగుమేను
నరుదుగాఁ గల్గి యా యవనీశ్వరుండు
సరసతఁ జేయువసంతునిపూజఁ
గడువేడ్కతోఁ జూడఁగా వచ్చె ననఁగ
నుడుతతి దివి నుండ నొల్లక యిపుడు

---

1 డర్పించి.

వసుమతిపై నుండ వచ్చెనో యనఁగఁ
బొసఁగ నంబరలక్ష్మి పూనుమ త్యాల
హారంబు జాఱెనో యవనికి ననఁగ
క్షీరాబ్ధితరఁగల చెన్నువహించి
యాకాశముననుండి హంసలపిండు. 220
భూకాంతుముందరఁ బొదలుచు వ్రాలె
వ్రాలినఁ జూచి భూవరుఁడు హర్షాబ్ధిఁ
దేలుచు నపుడు మంత్రికి నిట్టు లనియె—

నలుఁడు హంసలను బట్టుట

"నెందుండి వచ్చెనో యీ రాజహంస
లందంబుఁ జూచిన నతివేడ్క పుట్టె
నొకయుంచఁ బట్టుక నూరక మనము
నకలంకగతిని ముదాముద" మనుచు
నతివేడ్క లేచి యయ్యంచలకడకుఁ
గుతలేశుఁ డేగిన గొబ్బున నెగసి
యవ్వల వ్రాలిన నపుడు పోనీక 230
"యెవ్విధంబున నైన నేఁ బట్టెద" నని

కదిసి మిక్కిలి కుతుకం బుల్లసిల్లఁ
బొదలినమతిఁ బొంచి పొంచి పోవంగఁ
గని పశు లన్నియుఁ గడు భీతి నొంది
చనియొక వ్రానిపైఁ జయ్యన వ్రాలె.
వానిసంగతిఁ జూచి వసుధేశ్వరుండు
"వీనిఁ బట్టఁగ నేది వెర వింక మనకు?
తలఁకక తొలఁగక తనరెడునేర్పు
దొలఁగక వ్రానెక్కితోలుము నీవు
పనుపడ నే నట్టె పట్టెద" ననుచు
ననిన నాసచివుండు నాభూజ మెక్కి
యనుర క్తిఁ బశుల నదలింప నవియు
మనమున బెదరుచు మహిమీఁద వ్రాలె.
వ్రాలినఁ గనుఁగొని వసుమతీశ్వరుఁడు
పాలించి తనమంత్రిపతిమోమునఁ జూచి
"దిగి వచ్చి నీ వొకదిక్కు-ననుండి
తగిలినపులుఁగుల దయతోడఁ బట్టు"
మనవు డాభూరుహం మాతండు డిగ్గి

గొనకొని యొక్కదిక్కుననుండి [1]దండి
ననురక్తిఁ బఱుల కడ్డమై నిలువ
మనుజేశ్వరుఁడు వాని మఱి పోవనీక
అల్లనల్లన మహి కరుదెంచి పొంచి
మెల్లనె యొకదానిమెడఁ బట్టుకొనియె
కడువేగమున లేచి కడమరాయంచ
లడలుచు నొకభూరుహాంబున వ్రాలె
చెలువొంద నలరాజుచేఁ జిక్కువడ్డ
పులుఁగులరాజు సొం పుడిగి భీతిల్లి
పలుమాఱు దలపోసి భావంబులోనఁ
గలఁగుచు "మేము నిక్కడికి నేతెంచి
కటకున వీనిచేఁ దగులంగఁ గలిగె
కటకటా! యీరీతిగాఁ జేసినట్టి
బలువైన నా వ్రాతఫలము నేమందు?
జలమున ననుఁ రాజసంబున నృపతి
యే మేమి సేయునో యెఱుఁగంగ రాదు

---

1 తాను.

ఏమైన మే లింక నే మనవచ్చు?"
అని హంస చింతచే నడలఁగా నాతఁ
డనుర కితో రాజహంసను జూచి
కొనగోర దువ్వి మక్కువ ముద్దువెట్టి
యొనరంగఁ గన్నుల నొత్తి లాలించి
యక్కునఁ జేర్చి తియ్యనిమాట లాడి 27(
చెక్కిలి నొక్కి మచ్చిక సేయు చుండఁ
గనుఁగొని సంతోషకర మగునట్లు
[1]మనుజేశుతో వచోమధురతఁ బలికె.
"అవనీశ! దమయంతి యనియెడు [2]కాంత
నువిదఁ జేసెద నీకు నొగి నన్ను విడువు
దగు నీకు దమయంతి దమయంతి కీవు
దగుదువు నామాట దబ్బరగాదు
సారసభవుఁడు నీ సౌందర్యమునకు
బోరన భువి దానిఁ బుట్టించె మున్నె
ఏ గతి నైన నా యింతినిఁ జేరి 28

---

1 మనుజేశ్వరునితోడ మఱి హంస పలికె. 2 నింతి.

భోగదేవేంద్ర! నీపాలఁతిఁ జేసెదను
తలకొని [1]యీవేళఁ దగినట్టిమాటఁ
బలికి పోఁ జూచెడి పక్షిని గాను
ఈ పక్షిచేత నీ వే మౌ నటించు
భూపాలచంద్ర! నీ బుద్ధి నుంచకుము
నీ చక్కఁదనమును నీ విలాసమును
నా చకోరాక్షికి నమరు భూనాథ!
నా మాట నిజముగా నమ్ముము మదిని
గామిని నీ సొమ్ముగాఁ జేయ నేర్తు
దమయంతి నీ చక్కఁదనమును దలఁచి
సుమబాణవేదన స్రుక్కి [2]యుండియును
నీపాదపద్మముల్ నిరతంబుఁ గొలువ
నా పద్మగంధిని నతివఁ జేసెదను
కమలాక్షునాన నా కన్నులయాన
దమయంతి నీయింతి తప్ప దీమాట."
నావుడు ముదమంది నరలోకనాథుఁ

---

1 వేళకుఁ దగినట్టిమాట. 2 యున్నదియుఁ.

డావేళ నాశ్చర్య మంది యా పక్షి
నతివేగ విడిచి నెయ్యమున ని ట్లనియె—
"నతివేడ్క తోడ నీ వాడినమాట
వినఁగ నా చెవులకు విం దయ్యె నేఁడు
నెనయ నా దమయంతి నేగతి నీవు
నెఱుఁగుదు విలలోన నేరాజపుత్రి
లెఱుఁగొప్ప నవనిలోఁ దిరిగెదు మీరు
రాజకన్యకల వర్తన మెఱుంగుదురె?
రాజహంసో త్తమ! రమణీలలామ
నెలమి నా యింతిగా నెట్లు చేసెదవు?
తెలియంగఁ జెప్పుమా లెఱుఁగెల్లమాకు
హంసరూపంబున నరుదెంచి మున్ను
కంసారి జలజాక్షిఁ గరుణించినట్లు
హంసరూపంబున నతివేడ్క నాకు
హంసయానను గూర్ప నరుగుదెంచితివో!
పాలును నీరు నేర్పఱుపంగ నేర్పు
చాలిన పక్షిరాజవు గావె నీవు.

మనుజభాషలరీతి మహిలోనఁ బఱపు
లెనయంగఁ బలుకునే యెచ్చట నైన ?
పక్షివి గావు నాపాలిదేవతవో
యీ క్షితిలోన నా యెలనాఁగ జనన
మంతయు నెఱిఁగింపు" మనవుడుఁ బక్షి
వింతగా నాధరాజవిభున కి ట్లనియె—

—అ దమయంతీచరిత్రమును హంస కలునితోఁ జెప్పుట ల—

"ధరణీశ ! వినుము విదర్భపురంబు 320
కరమర్థి జగతిఁ బ్రఖ్యాత మై యుండు
ఆపురాధీశ్వరుఁ డమలమానసుఁడు
భూపాలచంద్రు[1]ండు పుణ్య వర్తనుఁడు
సమభూపాలుఁ డభేద్యుఁ డుత్తమునుఁడు
శ్రీమించ రాజ్యంబు సేయుచునుండె
ధరణీశ్వరునకు సంతానంబు లేక
ధరణీసురార్చనఁ దప్పక చేసి
తపములు, జపములు దగినదానములు

---

1 డద్భుతచరిత్రుండు.

నుపవాసములు పెక్కులొనరించి యలసి
కడ లేని దుఃఖసాగరమున మునిఁగి
పుడమిఁ జేఁ డాస్థానమున[1]కు నేతెంచి
అరుదైనరత్నసింహాస[2]నోపరిని
నిరవందఁ గూర్చుండి హితపురోహితుల
గాయకవందిమాగధమంత్రివరుల
నాయతమతిఁ జూచి యప్పు డి ట్లనియె.—
"వినుఁడు సంతాన మేపిధమునఁ గలుగు"
నని భూసురావళి నఖిలదానముల
నొనరించితిని మఱి యుచితమార్గమునఁ
దనరి యొందులను సంతతి లేకపోయె
ఇరవంద సంతానహీనుఁ డైనట్టి
నరునకు దూర మీ నాకేశపదవి
సుతులను బడసినఁ జూచి యందందఁ
బిత్రుదేవతలును సంప్రీతిఁ బొందెదరు
వసుధ నీతనువు నెవ్వారు నమ్మినారు

---

1 కేగుదెంచి. 2 నంబునను.

పొసఁగిన యీరాజ్యభోగంబు లేల?
మనమారఁ దనయులమధురవాక్యముల
వినఁగ నేర్చినయట్టివిమలాత్ములకును
వీణామృదంగాదివివిధస్వరములు
వేణునాదము లైన విన నింపు గావు
[1]విడువ కిప్పుడు మునివేషంబు దాల్చి
తడయక యిప్పుడు సంతానార్థి నగుచుఁ
దరుణితోఁ గూడుక తపమున కరిగి
పరగంగఁ బుత్రులఁ బడసి వచ్చెదను
మంత్రకోవిదులార; మహిమ నారాజ్య
తంత్రంబు నడపుఁడు తగ నేను వచ్చు
నందాఁక" యని పల్కి యపుడు భూసురుల

---

1 సంపదలడుగరు సరగునమ్ము

ఇంపారఁగా బిడ్డ లెంద రటుంచు
నడుగుదు రటుగాన నాలస్యమ్ముడిగి
విడువ కిప్పుడు మునివేషంబు దాల్చి
తరుణితోఁ గూడుక తపమున కరిగి

నందఱి రావించి యతిభ క్తి మ్రొక్కి
భటపరిచారక ప్రకరంబులకును
దటుకునఁ దనదువృత్తాంతంబుఁ జెప్పి
పుడమిఁ గాపులకు నేర్పడ బుద్ధి సెప్పి
పడతియుఁ దానును బరమహర్ష మునఁ
జెలువు మీఱఁగ నారచీరలు గట్టి
తెలిభూతి మైనిండఁ దిరముగా నలఁది
కురు లెల్ల జడలుగాఁ గూడంగఁ జేసి
పురమువా రెల్ల గుంపులు గట్టి చూచి
యాహా! యనంగ ఘోరారణ్యమునకు
ధారుణీభర్త మోదంబున నరిగె
ఫలములు దళములు భక్షించి కొండ
బిలముల విలసిల్లి భీతిల్ల కిట్లు
కొన్ని దినంబులు ఘోరాటవులను
గ్రన్నన విహరింపఁగా నొక్కనాఁడు
తనశిష్యులును దాను దమనమునీంద్రుఁ
డనుర క్తి మీఱఁగా నచటికి వచ్చె

వచ్చినమునిఁ గాంచి వసుమతీనాథుఁ
డచ్చుగా సాష్టాంగ మప్పు డర్పించి
పలుమాఱు మునినాథుఁ బ్రస్తుతిసేయఁ
దలపున మెచ్చి యాతపసి యిట్లనియె—
"ఎక్కడ విహరింతు రెప్పుడు మిమ్ము
నిక్కొనంబున నెన్నఁడుఁ గానఁ
దలపోసి చూచినఁ దాపసవృత్తి
గలిగియున్నది రాజకళలు మీయందు
నమరియున్నవి మీర లడవిలో నిట్లు
క్రమమున విహరింపఁగా నేల మీర
కెవ్వరో" యనిన భూమీశుఁ డాతపసి
స్వాధంబంతయు నటఁ జెప్పఁదొణఁగె—
'తాపసవర్య! విదర్భపురంబు
నేపార మీదయ నేలెడువాఁడ
ఈపద్మగంధి నా యింతి యై మెలఁగు
నాపేరు ధర భీమనరనాథుఁ డంచు
నఁగ సంతానసంపద లేక నాకు

ధరణిఁ బాలింపఁగఁ దగదటు గానఁ
'దపసివేషముఁ దాల్చి తరుణితోఁ గూడఁ
దపము సేయఁగ మదిఁ దలఁచి వచ్చితిని"
నావుడు విని మునినాథుఁ డా భీమ
భూవల్లభుని జూచి పాలుపొందఁ బలికె—
"భూమీశ ! మావనంబునకు నేతెమ్ము
తామసింపక నేను తపముఁ గావించి
వనజాసనాదిదేవతలచే వరము
గొనివచ్చి యిచ్చెదఁ గొదువలేకుండ
ధరణీశ ! యంత సంతానంబు వడసి
యిరవొందఁ బురమున కేఁగుదు గాక"
అని తోడుకొనుచు నిజాశ్రమభూమి
కనురక్తిఁ జనుదెంచి యతిఘోరతపము
గావింపఁగా మెచ్చి [1]కంజాతగర్భుఁ
డావేళఁ దనకుఁ బ్రత్యక్ష మై నిలువ
[2]మునికులచంద్రుండు ముదమంది బ్రహ్మఁ

1 కమలాసనుండు, ఆవేళఁ. 2 మునిరాజచంద్రుండు.

గని సన్నుతులు సేయఁ గమలజుఁ డనియె—
'నిదియేమి మునినాథ ! యింతగా నీవు
పదపడి ఘోరతపంబు గావింప ?
నేమి కార్యము వచ్చె నెఱిఁగింపు" మన్న
"[1]భీమనామముం డనఁ బ్రియశిష్యుఁ డొకఁడు
లోకేశ ! కలఁడు భూలోకనాయకుఁడు.

ప్రాకటం బైనసంపద లెల్లఁ బాసి
సంతతి లేనివిచారంబుతోడ
నింతియుఁ దాను మాయెడ కేఁగుదెంచె
అతనికి సంతాన మర్థితో నిచ్చి
యతివేడ్క- రక్షింపు" మనవుడు బ్రహ్మ
'పొలుపు మీఱఁగ నొక్క- పుత్రి పుత్రుండు
గల" రంచుఁ [2]జెప్పి వేగంబున నరిగె
నంతట దమనమహామునీశ్వరుఁడు
నింతగా భీమభూవిభుని వీక్షించి
'కుతలేంద్ర ! నీకొక్క-కూఁతురు కొడుకు

---

1 భీముఁ డనంగనాప్రియశిష్యుఁ డొకఁడు. 2 బల్క.

నతివేడ్క గల్గుదు రరుగుము పురికి"
అనవుడు సంతోష మంది యారాజు
మునినాథునకు వేడ్క మ్రొక్కి యిట్లనియె—
"దమనమునీంద్ర ! నీదయచేత నాకుఁ
గ్రమమున సంతతికలిమియుఁ గలిగె"
నని సన్నుతులు చేసి యవనీశ్వరుండు
తనసతితోఁ గూడఁ దనపురి కరిగి
ధర యేలుచున్న నాతదనంతరమున 430
బరువడి నారాజపత్ని గర్భంబు
ధరియించి ముందఱఁ దనయుని గాంచెఁ
దెఱఁ గొప్ప మఱికొన్ని దినములవెనుక
తనయను గాంచె నా తరలాయతాక్షి
జననాథచంద్రుండు సంతోష మంది
దమనాఖ్యఁ దను పేరు తనయుని కొసఁగి
దమయంతి యనుపేరు తనయకు నొసఁగి
కొడుకుకన్నను ముద్దుకూఁతురుమీఁద
పుడమీశుఁ డతివేడ్కఁ బొలుపొందుచుండె

ఈ రాజికన్నియ చెలువందినట్లు
మీఁదే భూధరపుత్రి మెలఁగుచున్నట్లు
తరుణి వర్ణించె సౌందర్యసంపదను
ధరణీశ ! యిబ్భంగి దమయంతిపుట్టు
వెఱుఁగుడు మున్న నే నేగతి నైన
నిరవంద దాని నీయింతిఁ జేసెదను
మానవాధీశ ! యీమగువ నీసొమ్ము,
నే నాడు మాటల నిజ మని నము"
మని యంచ పలికిన నంతయు రాజు
విని మనంబునఁ జాల విస్మయం బంది
బలువిడి నానంద బాష్పముల్ చాలఁ
బలుమాఱు దొఱఁగ నప్పటివల్లభునిఁ
జేకొని కౌగిఁటిఁ జేర్చి ముద్దాడి
భూకాంతుఁ డప్పుడాపాలఁతి [1]చెంగటకు
నతివేగ పోయి రమ్మని వీడుకొలుప

---

1 దగ్గఱకు.

హంస దమయంతికడ కేగుట

శతపత్రములఁ గ్రీడ సల్పుహంసలను
రయమున నాహంసరాజు గూడికొని
పయన మై యాత్రోవఁ బైనంబు నిలుపు
సేయక నలుని కా చెలిఁ గూర్చుతలఁపుఁ
ద్రోయక భూమికాంతునిమీఁది భక్తి,
బాయక యాఁకటఁబడి తమ్మితూండ్లు 460
మేయక నీడల మెలఁగక వేగ
భూవలయంబునఁ బొలుపొందునట్టి
యావిదర్భపురికి నరుగుచు నుండ
నచ్చట దమయంతి యతివలుఁ డాను
విచ్చలవిడి వనవీథికి వచ్చి

దమయంతి వనవిహారం బొనర్చుట

కలయంగ శుకశారికలు మయూరములు
పలుకుచుండఁగ వానిపలుకులు వినుచుఁ
బూచి కాచినమంచిపుష్పవృక్షములఁ
జూచి యింతులకును జూపి నవ్వుచును

అలరులతేనియ లంది క్రోలుచును
అలరుపూఁజిగురుల నరసి నవ్వుచును
చల్లనిగాలికి సంతోషపడుచుఁ
బల్లవంబుల నెల్లఁ బరికించికొనెడు
చెలులలోన మిటారి చికిలికటారి

చెలువులవంకి వాసనలపూకొంకి
చెలియల మేల్బంతి చిత్తజుదంతి
వలపులదొంతి సేమంతిపూబంతి
మరునిపట్టపుఁజిల్క మరువంపుమొల్క
అరుదుపుప్పొడితిన్నె యమృతంపుగిన్నె
మ్మతావులతావు కళలకు నెలవు 480
మ్మతేనియబావి కపురంపుఁగ్రోవి
సొగసువజ్రపుఁదళుక్క సొబగులబెళుక్క
పగడంపులతకూన పన్నీటిసోన
ొకలకొల్కి యాచిగురాకుమల్కి

పులకు ముద్దులగుమ్మ గొజ్జంగిరెమ్మ
మని చాలఁ గొనియాడ నన్నిటఁ దగిన

వనజాక్షీ శృంగారవనములోపలను
గదిసి కెంపులు రవల్ కాంతులఁ జిమ్ము
నుదుటిబంగరుసొమ్ము లొడలందు మెఱయ
జలజలోచన లగుసఖులును గొలువ
నలరుచు దమయంతి యతివేడ్కఁ మేను
తెలియనిగతి వినోదించుచు నుండ
కలహంస లపుడు వేగంబున వచ్చి

అంచలువచ్చుట-దమయంతి అంచను బట్టుకొనుట

రమణులతోడ సంభ్రమకేళి నుండు
దమయంతియెదుట నందము మీఱ వ్రాలె
నెలఁతచే నడకలు నేర్చుకోఁ దలఁచి
కలహంస లీరీతిఁ గదిసెనో యనఁగ
వ్రాలినయంచల వలనొప్పఁ జూచి
మేలని దమయంతి మెలఁతలుఁ దాను
నప్పుడు కనుఁగొని యాశ్చర్యమంది
యొప్పులకుప్పలై యొప్పి చెలంగు
నా రాజహంసల నపుడు పోనీక

బోరనఁ దరుమక పోయి యందందఁ
బొలఁతులందఱుఁ బొంచి పొంచి పోనీక
చలమున నన్నియంచలఁ బట్టి రంత
ఆరాజనందన యారాజరాజు

కోరిపట్టినయంచ గొబ్బునఁ బట్టి
యక్కునఁ గదియించి యాదల నిమిరి
చెక్కిలి నొక్కి మచ్చిక ముద్దువెట్టి
మెల్లన దువ్వుచు మృదులోక్తులాడ
నల్లనఁ గనుఁగొని యాయంచ పలికె
మానవభాషల మధుర మై యలర—

{ హంసము దమయంతితో నలుని
రూపగుణంబులఁ జెప్పుట }

"మానిని ! నీ కొక్కమాటఁ జెప్పెదను
విడువుము ననుఁ నీకు వేడుక గలుగుఁ
బడఁతి నీరూపసంపదఁ జూచి నాకు
కడువేడ్క పుట్టె నిక్కముగ నామదికి
నుడుగక వినుము నీ కొకటి చెప్పెదను

రం గైననిషధపురం బేలురాజు
శృంగారవంతుఁ డూర్జితసత్త్వధనుఁడు
నరలోకనుతకీ ర్తి నలచక్ర వ ర్తి
కర మొప్ప విష్ణుచక్రము పంపుసేయ
నిలనేడుదీవుల. నేలెడురాజు

నలకూబరునికన్న ననవిల్తుకన్న
సరసిజభవుకన్న జలజాప్తుకన్న
హరుకన్న బరదైత్యహరుకన్నమించి
ధరణిఁ జెన్నొందును దరళాక్షి ! నీకు
సరియైనవాఁ డమ్మ సౌందర్యరేఖ
రమణ నేఁ జూడని రాజులు లేరు
రమణిరో ! యటువంటిరాజును గానఁ
గలకంఠి ! నీవంటికామినీమణికి
వెలయంగ నలరాజు విభుఁడు గావలెను
నాకుఁ జూడంగ నో నలినాయతాక్షి !
చేకొను నలుని నీచెలువుఁడు గాఁగ
నలునికన్నను మంచినాథుండు లేఁడు

నలు వలరఁగఁ బదునాల్గులోకముల
వనిత! దబ్బర లాడువాఁడము గాము
కని వచ్చి తిటకు నా కన్నులయాన
[1]వానికిఁ దగు దీవు వర్ణింప నేల?
మానిని! నీరూపమహిమకుఁ దగిన
వాఁడు గావున నిట్లు వర్ణింపవలసె
నేఁడు [2]నీసన్నిధి నెలఁతరో! వానిఁ
బొసఁగినబంగారుబొమ్మను దెచ్చి
మసిపాత గట్టుట మాకు సమ్మతమె
ధరలోన నోములు తగిన దానములు
చిరభక్తిఁ [3]బూజలు సేతురు మంచి
పతులు గావలె నంచు భామినీమణులు
అతివరో! నీదు భాగ్యమ్మున కేమి
కొదువ నీనాథుఁ డీకువలయాధీశుఁ
డది గాక విను మమ్ము యవనిలోపలను
వలరాజు చక్కనివాఁ డంద్రు జనులు

---

1 వాని నీగతి మాకు. 2 నీదగ్గఱ. 3 వెలయంగ.

చెలి! యీయనంగు మించినవాఁడు నలుఁడు
కలికి! మీరుఁడు నీటుకాఁ డనుటింతె
తలఁపులోపల వానిఁ దలఁచి చూచినను
దురితకర్ముఁడు శివద్రోహి దుర్జనుఁడు
హరికుమారుఁడు గాన నతనికిఁ జెల్లు
నదిగాక విను మమ్మ యీవహీశ్వరుఁడు
పదపడి హరిహర బ్రహ్మాదిసురలు
దీవింప నిల నేడు దీవులు నేలుఁ
గావున వానిచక్కఁదనంబుఁ దెలుప
నా పంక[1]రుహాయోని కైన శక్యంబె 560
యో[2]పద్మనయన ! నీకొప్పు నాఘనుఁడు
పతిఁ గోరి యతివరూపమున జన్మించు
సతిఁ వానిఁ బొందనిజన్మ మేమిటికి ?
ఆరాజవరున కిలాలవె తేని
యీరాజవదన! నీ యునికికిఁ దగును.
అలివేణి! యేగతి నైనను నలుని

---

1 జాసను. 2 పంకజాక్షి.

వెలయంగ నీప్రాణవిభునిగాఁ [1]జేయు"
మని యివ్విధంబున నా నలాధిపుని
వెనుకొన్నభక్తితో వేవేల గతులఁ
దలపోసి వర్ణింపఁ దమయంతి యంచ
పలుకుల కానంద పరవశ యగుచు
కన్నుల బాష్పాంబుకణములు పొడమి
చన్నుగుబ్బలమీఁద జలజల దొరుఁగఁ
దనమేను పులకింపఁ దలయూఁచి [2]యొంచి
ననురక్తి [3]వీడి నెయ్యమున నిట్లనియె.—
"రా యంచరాజ! యీరాజదేవేంద్రుఁ
డేయెడ నుండు నీ వెళ్లి[4]యుంగుదువు?
పులుఁగులరాజవు భూపాలుఁ డతఁడు
తలపోయ నీకు నాతనికిఁ జుట్టుఱిక
మేగతిఁ గలిగె నాకింతయుఁ దెలియ
వేగంబె [5]చెప్పుమా వీనులు దనియ"

---

1 జేతు, నని. 2 అంచ. 3 విడిచి. 4 ఱింగితివి.
5 తెల్పవే.

ననవుడు రాయంచ యూహాంసగమనఁ
గనుఁగొని సంతోషకలిత య్యై పలికె—
"విను మమ్మ చెప్పెద [1]విశదంబుగాను.
జనలోకనుతుఁడు సజ్జనలోకహితుఁడు
భానువంశంబున [2]బలియైనవీర
సేనున కుపయించి చిరకీర్తి వెలయ
రమణతో నిషధాపురంబున నుండి
కమలాయతాక్షుచక్రము పంపు సేయ
నెనయ దీవుల నేడి కేలుచు నుండి 590
మనుజేశుఁ డొకనాఁడు మంత్రులుఁ దాను
వరుసతో శృంగారవనములోపలను
జరియించు చుండ నాసఖులును నేను
భూమీశు[3]చెంతకుఁ బోయి వ్రాలితిమి.
ఆమోద మమునఁ జూచి యాచక్రవర్తి
కరుణారసము [4]నిండఁగా నన్నుఁ బట్టి

---

1 వివరంబుగాను. 2 బలుఁడైనవీర. 3 దగ్గఱఁ.
4 చిందఁగా.

కర మొప్ప లాలింపఁగా నామహీశు
చక్కఁదనంబును జవ్వనం బతని
మక్కువ సుగుణసంప త్తిభాగ్యమును
జూచి నా మనమున శుభము రెట్టింప
నీ చక్కఁదనమున కిల్లాలు వలయు
ననుచు నీరాజున కనుకూల యైన
వనితఁ దెచ్చెద నంచు వసుధపై నొప్పు
తరుణీమణుల చక్కఁదన మెల్లఁ జూచి
సరిపోవ కిచటికిఁ జనుదెంచి నీదు
వరరూపవిభవలావణ్యసంపదలు
సరవిఁ జూడఁగ మాకు సంతోషమాయె
[1]అది గాన నలునివృత్తాంతంబు నెల్ల
విదితంబుగా నీకు వివరించి తిపుడు
నెలఁత! యే ట్లున్నదో [2]నీచిత్తవృత్తి
తెలియఁగ రా దమ్మ దేవసన్నిభుని

---

1 అటుగాన నారాజు నందంబు నేను, వటఫలాధర!

నీకు వర్ణించినాను. 2 నీచిత్తమునకు.

నలుని వరించి మన్నన గాంచి తేని
నలరును దావియు నలరినట్లుండు.
నరలోకమందు నా నరనాథునంటి
నరనాయకులు లేరు నరనాథపుత్రి
కల్లలు పలుక నా కన్నులయాన
పల్లవపాణి! నీపాదంబు లాన
సత్యంబు నామాట సత్యంబు సుమ్ము
సత్యమే జయ మని సకలయత్నములఁ
బలుకుదు రిలలోనఁ బొవనమతులు 620
దలపోసి చూడు మోతరలాయతాక్షి!"
యనవుడు మదిరాక్షి యాపక్షిరాజుఁ
గని విస్మయానందకలిత యై పలికె.—

{ దమయంతి యంచతోఁ దననిశ్చయము
నెఱిఁగించుట. }

"ఓపక్షిరాజేంద్ర! యోదయాసాంద్ర!
నాపాలిశ్రీరామనాథుండ వీవు

[1]రక్షింపఁగఁ దలంచి రయమున వచ్చి
యాక్షితీశ్వరుని నరశ్మకులాధిపుని
నలరాజచంద్రుని నానాథుఁ గాఁగఁ
జెలు వొందఁ జేసి రక్షింపవే నన్ను
నిర వొంద నీ మాట నేజవ దాఁట 630.
నరుదార నా రూప మంతయు రాజ
వరునితోఁ బలుమాఱు వర్ణించి చెప్పి
[2]సరస నీవిచటికిఁ జనుదెమ్ము పొమ్ము
చెలఁగి నీ వింతగాఁ జెప్పుచుండఁగను
తలపోసి [3]యేను నింతకు నొడంబడితి.
ఇఁక నొకమాట నీ కెఱిఁగింతు వినుము
ప్రకటితగతి నేను బ్రతిన నొనర్చి
నలునకు మను వొండె నలుఁ డొల్లననిన
వెలయ నీ ప్రాణంబు విడుఁమంట యొండె
ఘనతరబుద్ధిఁ ద్రికరణంబుగాను 640

---

1 రక్షింపఁగా నెంచి. 2 సరగున నిచటికిఁ. 3 నేను కాం
దనుదానగాన్ను.

బనిఁ బూని పలికితి పడఁతి నామాట
పూనికతో నన్యభూముల నేలు
మానవాధిపుఁ గూడి మనుదానఁ గానె
యింతేసి పనులకు నెడము గానీక
కంతునిశరముల గాసిల్ల నీక
కుసుమాస్త్రకేళికిఁ గుందంగ నీక
వసుమతీపతికి నావర్తమానంబు
తేటతెల్లంబుగాఁ దెలియంగఁ బలికి
మాటలు నీతిగా మఱి కొన్ని చెప్పి
యేవిధి నైన [1]నాయినకులాధిపుని. 650
వేవేగ నా ప్రాణవిభునిఁ గాఁ జేయు."
మని ప్రియవాక్యంబు లందంద బలుక
వనితను జూచి యవ్వలఁ బక్షి పలికె.—
"కలకంఠి నీవింతగాఁ బల్క నేల
తలఁప నీ కార్యమంతయు నాది కాదె
వల నొప్ప నలచక్రవర్తికిఁ దగిన

---

1 నాయిలతలాధిపుని.

కలికి నెన్నఁడు చూడఁ గలుగునో యనుచు
దలఁచుచు నుందు నో తరలాయతాక్షి!
పలుమాఱు నినుఁ జూడ భాగ్యంబు గలిగె.
[1]నటుగానఁ బలుమాఱు నడల నేమిటికి? 660
తటుకున నలుని నీధవునిఁ జేసెదను.
ఒద్దిక మీకార్య మొనఁగూఁర్చు దనుక
నిద్దుర యేడదే నెలఁతరో! నాకు
వనిత! మే మటువంటివార మగాము
మనమునఁ గుందకు మనుజేశుఁ గూర్తు"
నని చెప్పి తనవారి నంపంద విడువు
మని "నీవు విరహాగ్ని నడలంగ వలదు
చనుదెంతు మరల నిచ్చటి" కంచుఁ దెలిపి,
వినువీథి నరిగె నా విహగేంద్రుఁ డచట
ధరణీశ్వరుఁడు భీమతనయను దలఁచి
విరులవిల్తుని యంపవేవన కులికి

---

1 నటుగాన నీవేల నడల పల్తారు.

[1]విరహాగ్ని చేఁ గుంది వేసట నొంది
సురపొన్న నీడ భాసురముగా నొక్క
చలువపూపందిలి సరగ వేయించి
పొలుపొందఁ బచ్చకర్పూరంపుఁదిన్నె
పఱపించి దానిపైఁ బన్నీరు సల్లి
పఱపుగా చిగురాకుపాన్పు గావించి
క్రొత్తకస్తురి పున్నుగూర్చినమంచి
మెత్తనిగంధంబు మెయి నిండఁ బూసి
తావిఁ గ్రొన్నీటను దడిసినపచ్చ
సేవంతిపూసరుల్ చెచ్చెరఁ బూని
మరువేధ కోర్వక మఱిమఱి కలఁగి
పఱతెంచి యా పాన్పుపైఁ బవ్వళించి
తను వెల్లఁ బొగుల చింతావార్ధి మునిఁగి
తసలోన నిట్లని తలపోయఁ దొణఁగు.—
"అంచలు పోయిన యంతనుండియును
బంచబాణుఁడు నాకుఁ బగదాయ యయ్యె

---

1 విరహవేదనబొంది వెస నంతఁ గుంది.

నేమి నేయుదు నింక నిటమీఁద నాకు
వామాక్షికడకు నెవ్వరిఁ బంపువాఁడ
జలజారి భ్రమియింపఁ జాలినముద్దు
నలినాక్షిముఖము నెన్నఁడు చూడఁ గల్గు!
నుడుగక తేనియ లొలుకంగఁ బలుకు
పడఁతితో నెన్నఁడు భాషింపఁగలుగు
నలివేణితియ్యనియధరామృతంబు
నలఁత దీరఁగ నెన్నఁ డానంగఁ గలుగు.
ముద మొప్ప మదిలోని ముచ్చట దీర
ముదిత యెన్నఁడు నాకు ముద్దిడఁ గలదు
అలర నాచేతులయాసలు దీర
పాలఁతిపాలిండ్లఁ నెప్పుడు పట్టఁ గలుగు
కవఁ గూడి రతికేళిఁ గాంక్ష లుప్పొంగ
నువిద కౌఁగిట నెన్నఁ డుండంగఁ గలుగు?
శ్రీనాథ" యని యిట్లు క్షితినాయకుండు
మానక యడలి గ్రమ్మర నంచ దలఁచి

---

1 గల్గు.

పొరలుచు "నెక్కడఁ బోయెనో యంచ
సరసులఁ గాంచనాబ్జంబులఁ గాంచి
మరగి యంతట నన్ను మదిలోన మఱచి
యొరసి భక్షించుచు నున్నదో యంచ
యమరంగ తా మేఁగునట్టిత్రోవలను
దమవారిఁ గని నన్నుఁ దలఁపదో యంచ
తొయ్యలితో నేర్పుతోడ భాషించి 710
యొయ్యన వచ్చుచు నున్నదో యంచ
తరమిడి నామీఁద దయ నేఁగుచుండి
పరువడ యడివిలో బడలెనో యంచ
యేమియుఁ దెలియరా దిందాఁకఁ బట్టి
యేమరి యిచటికి నేల రాకుండు"
అని వెచ్చ నూర్చుచు "హా రమానాథ!"
యని తలంచుచు నుండ నప్పు డాయంచ

{ హంస నలునికి దమయంతిలావణ్యంబును
నిశ్చయంబును దెల్పుట }

చనుదెంచి సఖులతోఁ జయ్యన వ్రాలి

ఘనభక్తి నలరాజుఁ గనుఁగొని పలికె.—
"నమర నీ యానతి నచ్చోటి కేఁగి
దమయంతి [1]గనుఁగొని తరలి వచ్చితిని
దానిచక్కఁదనంబుఁ దలఁప నచ్చెరువు
భూనాథ ! వినుము నేర్పున విన్న వింతు
మెఱుఁగు నీలపుసరుల్ మించినకురులు
పరిపూర్ణ [2]కళసోము బడలించుమోము
తిలపుష్పముల కెక్కుఁ దెగడెడుముక్కు
నలినాస్త్రవిలుహాయల్ నవ్వుకన్నొమలు
హరిణంబుల జయించు నటులసంచు
మెఱుఁగుటద్దముఁబోలు మించుచెక్కిళ్లు
నలరుబింబముఁదీవి నణఁగించుమోవి
చెలువు [3]శ్రీకరములు చెలియకర్ణములు
ఘన మైనశంఖంబుఁ గవయుకంఠంబు
కనకంపుఁదీఁగెల గడపుబాహువులు
మృదుపల్లవంబుల మిగులుహస్తములు

---

1 నమ్మరించి. 2 సోమని. 3 శ్రీకారముల్.

కుదురుకల్వాల మీఁటు గోరులతీరు
వలుదబంగరుచెండు వనితపాలిండు
చెలువైనసీలంపుఁజికిలిరజంపు
నురవడితోఁ జోరు నువిదనూఁగారు
ధరఁ బొన్నపూశోభితము సుమీ నాభి
వసుధ సింగమఁతోను వాదించుఁ గౌను
నిసుకదిబ్బలపొందు నెసఁగుపిఱుందు
లరఁటికంబంబుల నడఁగించుతొడలు
మరునినిషంగసామ్యములు జంఘికలు
కెందమ్మిరేకులఁ గేరుపాదములు
నందంబు తాఁబేళ్ల నడఁచుమీఁగాళ్లు
వనితకు నిదియెల్ల వర్ణనగాదు
మనుజేశ ! నేఁ గొంతమాత్ర మెంచితిని
నీరాజతేజంబు నీపతాపంబు
నీరూపవిభవంబు నీవిలాసంబు
నామదిరాక్షికి నామదవతికి
నామోహనాంగికి నాసఖీమణికి

నాపద్మగంధికి నాపుణ్యవతికి
నాపువ్వుబోఁడికి నాగుణవతికి
నాదమయంతికి నందంద యేను
మాదించి మదిలోని ముచ్చట దీర
వరుస వేవిధములఁ వర్ణించి చెప్పి
తరుణికి నీమీఁదఁ దలఁపుఁ బుట్టించి
చెలిని నీ సొమ్ముగాఁ జేసి వచ్చితిని.
[1]నెలమి రాజేంద్ర! నీ కిఁక జింతవలదు
నీకుఁ గావలె నంచు [2]నీరజయోని
యాకంజలోచన నవనిఁ బుట్టించె
[3]నింతయు నిజ మని యెంచి భూనాథ!
సంతోష మలర రాజ్యము సేయు" మనుచుఁ
బలికి హంసము విదర్భకుఁ బోవుతఱిని
దలఁపున నప్పు డా దమయంతి కన్య

---

1 ఇలతలాధీశ! 2 నీరజాసనుఁడు.
3 నీమాటనిజముగా నెంచు భూనాథ!

పలుమాఱు నలమహీపాలునిఁ దలఁచి
యలరువిల్తునిపువ్వుటమ్ముల కులికి
ఘన మైనమోహసాగరమున మునిఁగి
తనప్రాణసఖులను దప్పక చూచి
"రాయంచ యేలకో [1]రాఁ దడవాయె
నాయవనీశుఁ డే మనియెనో కాక.
[2]పాయక తమజాతిపక్షులఁ గూడి

---

1 రాక తాఁ దఢసె.

2 "ఎక్కడిశైనను నేగెనో లేక
తక్కక నాచేత తగిలి యెట్లైన
తప్పించుకొనిపోవఁ దలఁచి యీరీతి
తప్పుమాటలు వల్క తరలెనో లేక
తప్పక నాచక్కఁదనమెల్ల నిప్పు
డప్పుడమీశుతో నందంద చెప్పి.
వగియించుమని పల్క వచ్చునో లేక
సరసులలో నున్న సరసిజంబులను
నొరసి భక్షించుచు నున్నదో లేక
కరుణ నే నంపిన కార్యంబు మఱచి
యుపవనంబులలోన నున్నదో" యంచుఁ

పోయెనో కొలఁకులఁ బొండెనో లేక
యుపవనంబులలోన నున్నదో" యంచుఁ
జపలాక్షి యిట్లు విచారంబు నొంద
నిది మంచిసమయ మీయింతి నీ వేళఁ
గదిసి నా పగఁ దీర్తుఁ గడువడి ననుచుఁ
దుష్మితుపాకి కెందలిరాకువంకి
కమ్మనివిల్లు చెంగల్వనేజయును
జాజిపూబాకు గొజ్జఁగిపెద్దక త్తి
రాజిల్లు చిలుకలరథముపై నెక్కి
యలరుతుమ్మెదలసైన్యము మున్నెనడుపఁ
బలుమాఱు పంతముల్ పలుకు కోవెలలు
పటిపు మీఱఁ జకోరబలములు గొలువ
మరుఁడు దండెత్తి యా మానినిమీఁదఁ
జలమునఁ జనుదెంచి సరగునఁ గదిసి
యలరువింటను పువ్వుటలుగు లెక్కించి
కరమునఁ దెగఁ దీసి కలికిపాలింద్లు
గుఱిచేసి వడినేసి కో యని యార్చ

నప్పు డా పూఁబోఁడి యంతరంగమున
ముప్పిరికొనుతాపమున కోర్వ లేక
ధృతిఁ దూలి [1]మిగులఁ గుందెడితఱి నంచ
యతిరయంబున వచ్చి యతివ కిట్లనియె.—
"ఓ రాజవదన! యూ యుర్వీశుకడకు
బోరనఁ బోయి నేర్పున నీగుణంబు
భావంబు రూపంబు భక్తియుఁ బ్రియము
వావిరి వర్ణించి వర్ణించి వాని
మనమున దయఁపుట్ట మాటలఁ జెప్పి
వనిత! నీపై మేలువానిఁ గావించి
[2]వచ్చితి నీవింక వరియింపు మతని
మచ్చిక సకలసామ్రాజ్యవైభవము
లనుభవించుచు నుండు మతివేడ్కతోడ
వనిత! మే మిఁక పోయి వచ్చెద మమ్మ
మఱువక దయనుంచు మామీఁద" ననుచు
బరువడి పలికి యూ పక్షులు చనియె.

---

1 వంత నొందెడితఱి. 2 వచ్చితి మిఁకనీవు వరియించియతని.

నలవిరహము

వంత నక్కడ నలుం డతివను దలఁచి
తుని శరములఁ గాసిల్లి యులికి
మాహార ముడిగి నిద్రాపేక్ష మాని
మా హారిఁ బొడుచు హా హారీ యనుచుఁ
వనలోన దమయంతి దమయంతి యింతి 081
మనుచుఁ బల్కుచు వెఱఁగంది చూచుచును
యంత్రులఁ జూడక మహనీయరాజ్య
ంత్రంబు నడుపక తనరెడుకొల్వు
కూటంబునకు రాక కూర్మిఁ జెన్నొందు
టకరత్నసింహాసనోపరిని
ర్మిఁ గూర్చుండక కొలుచువారలకుఁ
ర్మిసంబళము లిప్పింపక జనుల
నవులు వినక బ్రాహ్మణులకు ధర్మ
మునరింపక ననుంగు లొసఁగుకప్రంపు
డియంబు చేయక వేఁటకై నగరు 820
డలక సంగీతవీణామృదంగ

నినదముల్ వినక చిన్నెలవేశ్యలాడు
ఘన మగునాట్యసంగతిఁ జూడ కాత్త
దమయంతియతులసౌందర్యంబు దలఁచి
సముచితగతి నా ప్తజనులతో ముచ్చ
టాడక విరహతాపంబున నలుఁడు
దిన మొక యేడుగా దీనత నొంది
యొనర వ ర్తించుచు నుండ నవ్వేళ
సచివో తముఁడు మానసమునఁ జింతించి 83(
[1]యుచితవాక్కుల విభు నూరార్చి పలికె.—
"[2]నలధారుణీతలనాథ ! నీవిపుడు
తలఁపున దమయంతి దమయంతి యనుచుఁ
బలుమాఱు విరహతాపమునఁ గుందినను
[3]నలిరేఁగి భూజనుల్ నవ్వరే నిన్ను

---

1 యుఁచితవాక్యంబుల నుర్వీశుకనియె.—
2 నిలతలాధీశ ! నీ విది యేమి యిప్రుడు
3 నలిరేఁగె నని జనుల్ నవ్వరే నిన్ను

నరనాథ! సామాన్యనరునికైవడిని
వరలాక్షి బలుమాఱు [1]తలఁపఁగాఁ దగునె?
నుము నీవంటి భూవిభునకు నిట్లు
నితకై ధైర్యంబు వచలింపఁ దగునె?
మదిలోన నీబుద్ధి మఱచి యీరీతి
సుదతికై పలుమాఱు శోకింపఁ దగునె?
యిది యెంతకార్య మే నిప్పు డిచ్చోటు
దలి భీమన్నృపాలుకడ కేఁగి యతని
డిగి యాదమయంతి ననుకూలపఱచి
డువేగ వచ్చెదఁ గలఁగకు మింక.
చ్చికతో సభామంటపంబునకు
చ్చేయు" మని వేఁడి విభుని దోడ్కొనుచు
ంతసం బడర నాస్థానంబుఁ జేరె.
ంత నక్కడ రాజహంసలు చనిన

◆ దమయంతీవిరహము ◆

పంతనుండియును భీమావనీశ్వరుని

---

1 తలపంగఁ.

సంతతిపుత్రి భూజననుతగాత్రి
దమయంతి మదనవేదనఁ జెంది కుంది
శమియింప నేరక సంతాప మంది
నలరాజచంద్రుని నరలోకవిభునిఁ
బలుమాఱు పలుమాఱు భావంబులోనఁ
దలపోసి తలపోసి తల యూఁచి మేను
పులకించి పులకించి [1]పొలఁతి మోదించి
తిలకించి తిలకించి తెలియ వర్ణించి
చెలరేఁగి చెలరేఁగి చెలియ వే నోళ్లఁ
బినుతించి వినుతించి వెలఁదులఁ జూచి.— 8(
"వనజాక్షులార! నావల్లభుఁ డిటకు
రాఁడొకో మీరైన రయమునఁ బోయి
వేఁడుకో రాదె నావిధ మెల్లఁ జెప్పి
తోడుక రారాదె [2]దోసమా మీకు
వేడుక గాదె నా విభుఁడును నేను
జోఁడుఁ బాయక యుండి సురతసౌఖ్యములఁ

---

1 భూని మోహించి. 2 దోసమె.

గూడి యుండఁగఁ గనుంగొన లేరె మీరు
'టకటా! నే నింత గాసిఁ జెందంగ
ుులఁ జూచెదరు మీ రెంత నిర్దయులె?
పసిబాల నిటు సేయఁ బాడి గా' దంచుఁ 870
గుసుమబాణుని వేఁడుకొనరమ్మ మీర
ళ్ళులకుఁ జెప్పరే యలివేణులార!
కిలఁత నీ గతిఁ జేయ నీతి కా దంచు
ల నొప్పఁ జెప్పరే వడిఁ గోయిలలకుఁ
లకంతి ని ల్లేచఁగా రా దటంచుఁ
డఁతి నీ గతిఁ జేయుఁ బాడియే యనుచు
ిఁ జకోరా ప్తుని వారించరమ్మ.
కి నీ వైఖరిఁ గాఱీంప కనుచుఁ
ెలుత వసంతునితోఁ జెప్పరమ్మ"

---

1 గుసుమబాణుని వేఁడుకొనరమ్మ మీరు
మెలఁత నీగతిఁ జేయ మేరగాదంచుఁ
గులుకుచిలుకల వేఁడుకొనరమ్మ మీరు
పొలఁతి నీగతిఁజేయ బుద్ధిగాదంచు
నళులకుఁ జెప్పరే యలివేణులార!

అని పల్కి; "హానాథ!" యని మూర్ఛవోయి
మనమునఁ దెలిసి "మన్నథుఁడు నామీఁద
నిటు సేయఁ దనకు నే నేమి చేసితిని?
కటకటా!" అని లేచుఁ గన్నీరు నించు
చలిగాలి విసరినఁ జూల వడంకు
నలరులు రాలిన నందంద వెఱచుఁ
గడువేగ లేచి యాకామినీమణుల
తొడలపైఁ బవళించి దుఃఖంబుఁ బెంచు
"పతి రాక యిపుడు నాప్రాణంబు లుండ
వతివలారా!" అని యవని మూర్ఛిల్లి
యొకకొంత ప్రొద్దున కొయ్యనఁ దెలిసి
యొకచోటుఁ గోరి వే ఱొకచోటఁ జేరు
నొకచెలిపేర వే ఱొకచెలిఁ [1]బిలుచు
నొకపని కనుచు వే ఱొకపనిఁ దలఁచు
నొకమాట యాడి వే ఱొకమాట లాడు
నొకచెలిఁ బట్టు వే ఱొకచెలిఁ దిట్టు

---

1 జీరు.

నొకపరిఁ దెగడు వే ఱొకపరిఁ బెగడు
నొకపరి వెఱఁగందు నొకపరిఁ గుందుఁ
లులను జూచి "యో చెలులార! [1]చెఱకు
ఎలుకాఁ డదిగొ నన్ను వేయు చున్నాఁడు
మీర లందఱుఁ గూడి మెల్ల నేపొంచి
పారిపోవఁగనీక పట్టి గట్టిగను
ఎఱచి కట్టుక [2]రండు వేగమె పొండు
నెఱిచినవారల వెఱపింతు [3]రుర్వి
నుమాట నిజ మాయెఁ నతనునివలన".
ని యిట్లు భ్రమ మాట లాడంగఁ జెలులు
ఱఁగంది దిగులొంది వేదనఁబొంది
మని దూషించి క్రమ్మఱ వివేకించి
మరు నన నేల తామరతూఁడ్లఁ మెసఁగ
దెంచి కాంచి రాయంచ లీరీతి
ఱుడు నలుం డని నయముగాఁ జెప్పి
లతి నీగతిఁ జేసి పోయి యుండంగ

---

1 విరుల. 2 తెండు వెఱపక. 3 రిలమ.

నేమి సేయుద మింక నిటమీఁద మగువ
కేమిటవమానునో యీ మరుతాప"
మని చాలఁ జింతించి యలివేణిఁ గాంచి
గొనకొని చెంగటఁ గూర్చుండి కలికి
కన్నుల నిండారఁ గాఁబెడునీరు
మన్ననఁ దుడిచి యామదిరాక్షి గుబ్బ
చన్నులపైఁ గొంగు చక్కఁగా వైచి
వెన్నున కందంద విరిసి [1]చిక్కైన
నెరికురుల్ కొప్పుగా నిగుడించి తొడల 92
మురువున నిడి ముద్దుమోమున మోముఁ
గదియించి లాలించి కౌఁగిట నుంచి
"యిది యేమి నెలఁత! నీ కిటువలె నలఁత
యిది యేమి చెలియ! నీ కిటువలె సొలయ
నిది యేమి లలన! నీ కిటువలెఁ జలన
మిది యేమి మగువ! నీ కిటువలె వగవ
నిది యేమి తెఱఁగు నీ కిటువలె మఱుఁగ

---

1 తూఁగాడు.

నిది యేమి వింత నీకిటువలెఁ జింత
యిది యేమి యబల! నీ కిటువలె బడల
నిది యేమి కన్నె! నీ కిటువలెఁ జిన్నె
యిది యేమి పొలఁతి! నీ కిటువలెఁ నలఁతి
యిది యేమి భామ! నీ కిటువలెఁ బ్రేమ
యిది యేమి కొమ్మ! నీ కిటువలె నమ్మ
యిది యేమి తరలాక్షి! యింత నీ మదికి
నిది యేమి మమత నీ కిటువలె [1]నలఁత
యిది యేమి మదిరాక్షి! యింత బాలార్చి
యిది యేమి యింతి! నీ కింత విభ్రాంతి
వెఱవకు మావంటి వెలఁదు లుండఁగను
తరలాక్షి నీ కింత తాపంబు దగునె?
యని యూరడించి తియ్యనిమాటలాడి
కనుఁగవనీహారకణములఁ దుడిచి
చలువపన్నీట జలకంబులార్చి
కలికిగుబ్బలమీఁదఁ గప్పాడి బూసి

---

1 గలఁత.

V.R.NARLA D.P.R.I. Acc. No.

యొనరంగ నిట్లు శైతోష్ణోపచారముల
నొనరించి యుండిరి యువిదకు నంత.

సాయంకాలవర్ణనము

నాకాశలక్ష్మి [1]కర్ణావతంసంబు
ప్రాకటంబుగఁ[2]జాఱి పడినచందమున
నరుణమాకిరణంబు లల్పంబు లగుచు
తరణి పశ్చిమపర్వతంబున కరిగెఁ
గ్రమమున సాంధ్యరాగము దశదిశల 950
రమణ శోభిలెఁ దామరలు ముకుళించె
కలువలు చెలఁగెఁ జీఁకటి విస్తరిల్లె
బలవైరి నితోష్ణోత్సవమున శైదువలు
చిలికించు ముత్యాలసేసలో యనఁగఁ
దిలకించి తారలు దివినుండి చెలఁగెఁ
గవఁ బాసి చక్రవాకంబులు కలఁగె
దివిరి గేహాంబుల దీపముల్ సెలఁగెఁ
గోరి చకోరపక్షులు సంతసిల్లె

---

1 బంత్యాదుచుండఁగను. 2 దప్పి.

జారచోరులు సంతసము నొంది రంత.

చంద్రోదయవర్ణనము

సురరాజుదేవి భాసురలీలతోను
ధరియించుకర్పూరతాటంక మునఁగ
గలువలు నవ్వ జక్కవలు చింతింపఁ
[1]దలఁచుచు విరహులు తల్లడంబంద
ఘనతతోఁ బూర్వదిగ్వామాకి నొందఁ
జనుదెంచెనో యనఁ జంద్రుండు [2]పొడిచె.
జాడనెల్లెడఁ బిండి చల్లినయట్లు
వేడుకతో మంచివెన్నెల గాయ

దమయంతీవిరహవర్ణనము

నంతలో దమయంతి యది యోర్వ లేక
చింతించి మదనాగ్నిశిఖలు చెనొందఁ
బలుమాఱు వెన్నెలబయటి కేతెంచి
నెలచల్వతిపై నెలఁత గూర్చుండి
తలయెత్తి ద్విజరాజుఁ దప్పక చూచి

---

1 దలఁపున. 2 వొడమెఁ.

నలరాజుఁ దలఁచితే [1]ననబోఁడి రాజు
ననుఁబట్టి యీరీతి నలినలి సేయఁ
దన కిప్పు డే నేమి తప్పు జేసితిని ?
వల దంచు మీ రైన వారింప రాదె
అలరువిల్కాఁడు నీ కల్లుఁడుగాదె
వేవేలగతుల మావెలఁదులు నేను
భావించి పలుమాఱుఁ బ్రస్తుతి చేయఁ
దనజాడ మానఁడు ధర్మమే తనకు 980
నొనరంగ మఱి యెతఁ డొక్కఁడు గాఁడు
తులలేని యల వసంతుండు కోకిలలు
మలయమారుతము కోమలశారికలును
చిలుకలు మొదలుగాఁ జేరి న న్నింత
గలఁచు చుండఁగఁ దాళఁ [2]గలదె యీమేను
మగువ గదా! యని మనసున లేక
పగ [3]ఁ బూనె దేపాటిపౌరుషం బోయి"
అని పల్కుచుండంగ నంత కంతకును

---

1 ననవింటిరాజు. 2 గలనె. 3 చాటెదేపాటి; సేయుటేపాటి.

వనజారివేఁడిమి వడి మూర్ఛఁ బోయి
తెలిసి దిగ్గున లేచి దివిరాజుఁ జూచి
కలఁగుచు [1]మఱి దయ గలవాఁడ వనుచు
"నలరువిల్తునిసేత లన్నియు నీకుఁ
దెలుప[2]వచ్చిన మంచి తెఱఁగు చేసితివి!
నీ వొక్కఁడవె కాదు నీవార లెల్ల
నీ విధమే కాదె యెంచి చూచినను
వేషములు చూచిన వేడుక పుట్టు
దోషకారులు గురు ద్రోహులు ఖలులు
దురితకర్తలు శివద్రోహులు వావి
వరుస లెంచనిదుష్టవర్తను లంగ
హీనులు మఱి కాంతిహీనులు చెడిన
మేనులు గలిగి యి మ్మేదినిలోన
[3]విరహిణులకుఁ జాల వెఱపు గూర్చుచును
గరుణయు లేక తేగాములవ లెను
దిరుగుదు రిది మహాధీరత్వ మనుచు

---

1 మది. 2 వచ్చితె. 3 విరహిణీస్త్రీలను వెఱిపించుకొనుచు.

వరుసతో నవ్వోడివారల నెఱుఁగ.
రని పల్కి, వీరి నొయ్యనఁ జూచినపుడె
[1]ఘనతరంబుగఁ బౌతకమ్ము సిద్ధించు."
నని తనతల వంచి యతివలఁ గాంచి,
"వనజాక్షులార! నా వల్లభు నింక
నెవరు దోడుకవత్తు రేమి సేయుదును 1010
భువి నేను జేసినపుణ్య మి ట్లుండె."
అని కొంత గుంది హా! యని దుఃఖ మొంది
మనమున భ్రమఁయుఁ గ్రమ్మఱి నంతఁ దెలియు
నలుని దలంచుఁ గ్రన్నన సంతసించుఁ
జెలులను బిలుచు రాచిల్కలఁ దలఁచుఁ
గిలకిలఁ దెగడుఁ గోకిలలకు బెగడుఁ
[2]గలఁకలఁ బలుకు భృంగములకు నలుకు
ముట్టదు వీణియ ముదిత సొమ్ములను
బెట్టదు విరిబంతిఁ బెంపారు శ్రేలఁ

---

1 ఘనతరం బగుపాత్రకము సంభవించు.

2 గలకలఁ బల్కుకోకములకు బెగడు.

బట్టదు తొడుగదు పాటించి త్రైకఁ 1020
గట్టదు చక్కఁగాఁ గాంచనాంబరముఁ
బూయదు పరిమళంబులు మేనఁ వేడ్కఁ
జేయదు విడియంబు చింతతోఁ గన్ను
మూయదు చెలులతో మున్నటిరీతిఁ
జేయదు చన విట్లు చింతచే నుదుటఁ
దీర్చదు తిలకంబుఁ దెఱఁగొప్ప గోటఁ
గూర్చదు జలకేళిఁ గూడఁగా సఖులఁ
దీర్చదు చెలులు వాదించినఁ దగవు
పేర్చినవనకేళి విహరింపఁ జనదు
ముడువదు కురులు క్రొమ్ముడి మోద మలర. 1030
[1]విడువదు చెక్కిలి పేసనాను కరము
నొడువదు నలుని నెన్నుటదక్క నొరునిఁ
దుడువదు కన్నీరుఁ దొరఁగు కేమియును
ఆడదు సరసంబు లబలలతోడ
వీడదు మనమున విభుమీఁదిచింతఁ

---

1 విడువక.

బొడదు తా నేర్చుపాటలు [1]మదిని
జూడదు తెరవలతోడ మాటాడ
[2]నీ విధంబున నున్న యింతి నీక్షించి
వే వేగ భీమభూవిభున కీకార్య
మెఱిఁగింప కుండిన నిది లెస్స గాదు 1010
సవగున నలరాజచంద్రుఁ డిచ్చటికి
[3]దరియ వచ్చినఁ గాని దమయంతి నిపుడు
విరిశరంబుల నేయు వెడవిల్తుఁ డాత్మ
ధను వెక్కుఁడింపఁడు తరలాక్షులార !
అనవ్రుడు మన కేల యని యిందువదన
లప్పుడు గొనివచ్చి యంతఃపుకమున
నొప్పుగా విరిశయ్య నుంచి రయ్యెడను

ప్రాతఃకాలవర్ణనము

పొలు పొంద [4]రవివంశమునఁ బుట్టినట్టి

---

1 మనసు, తోడను దెఱువలతో మాటలాడ.

2 దీవిధంబున. 3 ధరణి. 4 తనవంశమునఁ

[1]నలుని గోరినభీమనందనవిరహా
వేదన నుడిగింప వేవేగ నినుఁడు
రాఁదలించినరీతి ప్రాగ్గిరిగాకాంత
యనువుముంగరము త్తియంబో యనంగఁ
గనుపట్టుఁ బ్రాచిఁ జక్కని వేగుఁజుక్క
మెల్లనె చంద్రుఁడు మెఱుఁగెల్లఁ దక్క
తెల్లనై పడమటిదెస కేఁగుచుండెఁ
దార లభ్రమున నెంతయుఁ గాంతి మాసె
జారతోరసమూహాసంచార ముడిగె
వలరాజు తనవింటి వడి నెక్కుఁడించి
పొలుపొంద బాణముల్ పొదిలోన [2]నుంచెఁ
[3]గదిసి యుండినయట్టికాంతలు పురుషు

---

1 నలునిఁ గోరె నటంచు నలినబాంధవుఁడు

తనమది మెచ్చి యాదమయంతి కపుడు
ఘనతతో పూర్వదిగ్వామాక్షిచేత
ననుపు ముంగరమ్ము త్తియంబో యనంగఁ
గనుపట్టె తూర్పుచక్కటి వేగుఁజుక్క.

2 జేర్చెఁ 3 కలసి,

[1]లదిమినకొఁగిళ్ళు లందంద వదలెఁ
గలువలు చింతించెఁ గమలముల్ మించె
నిలఁ బుష్పజాలంబు లెల్లను [2]వెలసె
సరగున[3]సర్పసంచారంబు లుడిగి
యిరవులలోఁజేరె నింపు సొంపారఁ
గోకిల లందందఁ గూయఁగఁ దొణఁగె
మూఁకలై పులుగు లిమ్ముల మేఁత కరిగె
తిమిరముల్ దా మున్న దిశల[4]కే పోయెఁ
[5]గొమరొప్పనాల్గు దిక్కులు దెల్లఁబాఱె

సూర్యోదయవర్ణనము

తనయుని పెండ్లికి ధరణీధరారి
ఘనతఁ గట్టిన మేలుకట్టో యనంగ
నిందీవరాక్షితో నెలమి జయంతుఁ
డంది వసంతంబు లాడెనో యనఁగ

---

1 లలమి పట్టినకొఁగి లందంద వదలెఁ.
2 విరిసె. 3 సర్పముల్ చారంబు లుడిగి. 4 కే తెంచె.
5 గొమరొందఁ...దెల్లవాఱె.

నిలధరేంద్రములతో నింద్రుండు పోరి
జలజల రక్తంబు చల్లెనో యనఁగ
నరుణోదయం బయ్యె నంతలోపలను
వరవైభవంబున వాసవుఁ డిడిన
కొలువులో జగజంపుగొడుగో యనంగఁ
[1]జెలువొప్పఁ బూర్వాద్రిశిఖరంబుమీఁదఁ
జలమున హరి [2]వేయుచక్రమో యనఁగ 1080
జలరాశిపట్టంపుసతి ధరియించు
పొలుపొందు పాపటబొట్టో యనంగ
బలభేది మెడ నున్నపతకమో యనఁగ
నటనతో నింద్రునినాతిపై నున్న
పటు వైనచెంగల్వబంతియో యనఁగ
భానుఁ డప్పుడు తూర్పుపర్వతంబునకు
మానుగాఁ జనుదెంచె మహియెల్లఁ బొగడ
నంతట దమయంతి యనుఁగువయస్య

---

1 నిల చీఁకటనెడు జై త్యేంద్రునిమీఁదఁ. 2 యేయు.

{ దమయంతిసఖులుభీమరాజుత్రోనామె వృత్తాంత్రంబుఁ జెప్పుట }

లంతగిపురంబున కరిగి యాభీమ
ధరణీశ్వరునిఁ గాంచి దమయంతి తెఱఁగుఁ 1090
బరువడిఁ దగ విన్నపము[1]నిట్లుచేసి
"రో! రాజదేవేంద్ర! [2]యోదయాసాంద్ర!
వారక నీ పుత్రి [3]వార్త లాలింపు
ఒకనాఁడు దమయంతి యుద్యాన[4]వాటి
సకియలతోఁ గ్రీడ సల్పుచు నుండ
వనమున కెంచుండి వచ్చెనో యెఱుఁగ
మనుర క్తితోడ రాఁయంచ లెన్నేని
చనుదెంచి దమయంతిసంగడి వ్రాలెఁ
దనుఁ గట్టుటకుఁ గ్రాళ్లు తాఁ దెచ్చుకొన్న
యనువున నొకయంచ నందందఁ బట్టి 1100
కొని పోవునంత నీకూఁతురుఁ జూచి

---

1 చేసిరపుడు, "ఓ. 2 యోరాజచంద్ర! 3 వర్తన వినుము, ఒక. 4 వీథి, నకలంకమతితోడ నాడుచుండఁగను.

పలుమాఱు మానవభాష నయ్యంచ
నలునిరూపము తద్గుణములసంప త్తి
[1]యలఘుత నసమంబు లనుచు వర్ణించి
వలపుఁ బుట్టింప భావజుఁడు గోపించి
విరహంబుఁ బుట్టించి వేవేగ పోయెఁ
దరుణి యంతటనుండి ధరణీశ ! నలునిఁ
దలఁచి చింతించు మోదంబున నెంచుఁ
బలుమాఱు దిగులొందుఁ బరితాపమందు
మముఁ జూచి జీరు నమ్మదనుని దూఱుఁ
గమలారిఁ దిట్టుఁ దక్కక మమ్ముఁ గొట్టు
హా ! యని మతిఁ దూలు నవనిపై వ్రాలుఁ
బాయక మూర్ఛిల్లుఁ బడి నేలఁ బొర్లు
మనుజేశ ! యిటువంటి మదనతాపంబుఁ
గని విని యెఱుఁగ మెక్కడ నైన మేము

---

1 వరుసతో వర్ణించి వర్ణించి చెప్పి
మరులు పుట్టించి యమ్మరుని కొప్పించి
విరహంబుఁ బుట్టించి వేవేగఁ బోయెఁ

మరుబాణవేదన మానునో యంచు
సరసతఁ జేసినశైతోప్యపచార
మంత యిం తని చెప్ప నలవియుఁ గాదు
వింతలు సుమ్మవి వివరింతు మన్ని
యిగురుపానుపుమీఁద నింతిని జేర్పఁ 1120
జిగురాకు లన్నియుఁ జెచ్చెరఁ గమలెఁ
దలఁచి తామరపూలతల్పంబుసందుఁ
బొలఁతుక నుంచినఁ బొగలుగా నెగసెఁ
జల్లనినీటిలో సకియ నుంచినను
గల్ల గా దది వెచ్చఁగా నాయె జలము
ముత్తెపుసరములు ముదితకు నిడినఁ
గ్రొత్తనీలము లాయెఁ గుసుమాస్త్రవహ్నిఁ
జందనం బలఁదిన జలజాక్షిమేనఁ
గంది యాక్షణమునఁ గస్తూరి యయ్యెఁ
బన్నీరు కడవలఁ బట్టి తెప్పించి 1130
వెన్నునఁ బోసిన వెలఁది శోషించు
మాచేతఁ గా దింక మగువఁ బోషింప

నా చెలి బ్రతుకనీఁ డా మన్మథుండు
ఎలనాఁగ సంగతి నీక దాఁచ నేల
వలనొప్పఁ బుత్రి గావలసియుండినను
నలుని రప్పింపుమా నలుఁడు రాకున్న
జలజాక్షి బ్రతుకదు సత్య మీమాట
ఇన్నినా ల్లీ తెఱఁ గేర్పడ మీకు
విన్నపం బొనరింప వెఱచి యుండితిమి
జాగు సేయఁగ నింకఁ జనదు భూనాథ ! 1140
వేగమే నలమహీవిభుని రప్పింపు"
మనవుడు తలయూఁచి యతివలఁ జూచి

ఈ భీమరాజుచింత ఈ

మనమునఁ జింతించి మనుజేశుఁ డనియె,—
"నాఁడుబిడ్డల గన్న యట్టిమానవుని
పాడిపంతంబులు పౌరుషంబులును
జెడు నంచుఁ బెద్దలు సెప్పినమాట
[1]తడయక నిజ మాయె దమయంతివలన.

---

1 తడయక నిజనూయె దమయంతివలన.

ఏమి సేయుదు నింక నిటమీఁద నేను
నామహీపతిఁ బిల్వనంపుట గొట్టు
లారాజుఁ బిల్వంగ నలవియే నాకు
నా రాజుఁ బిలిచిన నతఁ డేల వచ్చు?
నలుఁ డనఁగా నుర్వి నారాయణుండు
నలుని రప్పింపఁగా నాచేత నౌనె?
బలవంతమున నీయఁ బాడి గా దిగును
బలవంతు రప్పింప బలిమియు లేదు
నలమహీశుని గోర నాతికిఁ దగునె?
బలువిడి మఱి మహీపాలురు లేరె"
అని తలపోయుచు నాత్మజకడకుఁ
జనుదెంచి సుత యున్నచందంబు చూచి

మగువలఁ గోరెడిమగవారు గలరు
మగవారిఁ గోరెడిమగువలు గలరె?
వలనొప్ప నాసరివారలలోన
తలవంపులయ్యె నీదమయంతికలన.
ఏమి సేయుదు నింక నిటమీఁద నేను 1 తొవిన్న.

వెఱగంది యప్పుడు వేవేగ వచ్చి
వెఱవొప్ప సంధ్యాదివిధు లెల్లఁ దీర్చి
కొలువుచావడికి గ్రక్కున నేఁగుదెంచి
నలు వైనసింహాస[1]నమునఁ గూర్చుండి
హితుల గాయకపురోహితమంత్రివరుల
నతివేగ రప్పించి యప్పు డి ట్లనియె—
"మనదమయంతి కోమలులతోఁ గూడి
యొనరంగ నొక్కనా డుద్యానవనిని
వేడుక ననరంగ విహరించు చుండ
నాడకు రాయంచ లరుదెంచి నలుని
వరరూప[3]లావణ్యవైభవస్ఫురణ
వరుసతో వర్ణించి [4]వదరుచుఁ బోయె
నంతటినుండి తొయ్యలి దమయంతి
చింతించి నలునిపైఁ జిత్తంబుఁ జేర్చి
కంతునిచేఁ జాలఁ గాసిల్లె ననుచు

---

1 నంబుపైనుండి. 2 మునను. 3 విభవలావణ్యసంపదలు.
4 వడివడిఁ.

నింతులు చెప్పిరి యిందు కే" మనిన
విని [1]సభవా రెల్ల విభుని వీక్షించి
త్రినుంత్రులుదమయంతీస్వయంవరము నిశ్చయించుటయు
"జననాథ ! యిందుకు సంతాప మంద
నేల మే మొకకార్య మెఱిఁగింతు మిపుడు.
భూలోకమున నున్న భూనాయకులకు
వనరుహాక్షికి స్వయంవరమహోత్సవము 1180
అని చెప్పి [2]పంపిన నప్పు డానలుఁడు
చనుదెంచు సకలరాజన్యులు [3]వత్తు"
రన విని యిది కార్య మూ నని [4]చెప్పి
రయమునఁ జారుల రప్పించి [5]చూచి
ప్రియము రెట్టింపంగ భీముఁ డిట్లనియె.—
"నరుదార నిషధేశుఁ డాదిగాఁ గల్గు
ధరణీశ్వరుల నెల్లఁ దప్పక కాంచి
కలకంఠి దమయంతి [6]కన్యక కిపుడు

---

1 సభవారు భూవిభుఁ. 2 పంచిన యప్పుడె నలుఁడు.
3 గొలువ, నవ. 4 మెచ్చి. 5 యటకు. 6 కన్యక కెల్లఁ.

వలనుమీఱఁగ స్వయంవర మని చెప్పి
చనుదెండు పొం" డని జనపతి పలుక 1190
విని వార లప్పుడు వేవేగఁ జనిరి
[1]భూమీశుఁ డప్పు డా పురవరం బెల్లఁ
బ్రేమ మీఱ నలంకరింపుఁ డటుంచుఁ
దలవరులకుఁ జెప్పి తగఁ జాటఁ బనిచెఁ
దలవరు లప్పు డాధరణీశుమీఁద
నానఁ బెట్టుచుఁ బురం బటు వీథివీథిఁ
బూనుక తమ్మటంబులు వేసికొనుచు
సరగున హో! యని చాటించి రంతఁ

పురశృంగారము

బురమువా రెల్ల నప్పుడు వాడవాడఁ
గస్తూనికస్తూరిఁ గలిపి పన్నీటఁ
గస్తూని వాసింపఁ గలయంపి చల్లి
పచ్చతోరణములు బొగుగాఁ గట్టి

---

1 పుడమీశుఁ డప్పు డాపురవరం బెల్ల
కడువేడ్కమీఱ శృంగారింపుఁ డనుచు

మెచ్చి బంగరువ్రాత మేల్కట్లు గట్టి
కదలికా స్తంభముల్ గడువేడ్క నిలిపి
ముదమొప్ప ముత్యాలమ్రుగ్గులు [1]పెట్టి
చెంగావిచెక్కెముల్ చేర్చి యింటింట
సంగతి [2]గెందమ్మిసరములు విడిచి
కుంకుమపన్నీట గోడలు పూసి
పొంకంబుగాఁ [3]జిత్రముల నిండ వ్రాసి
[4]చెలువ మందినయట్లు చిత్రవైఖరులు 1210
గలుగ నప్పురము శృంగారించుచుండి
రంతలోపలఁ జూచు లా నలాధిపుని
సంతసంబునఁ గాంచి సద్భక్తి మ్రొక్కి
"ధరణీతలేశ! విదర్భావనీశు
వరనందనకు స్వయంవరమహోత్సవము
గావున దమయంతికల్యాణమునకు
వేవేగ దేవర వేంచేయవలయు"

---

1 దీర్చి. 2. దెలిదమ్మిసరములు. 3 జిత్రపుత్రికల్.
4 చెలువంద నిట్లు విచిత్రవైఖరులు.

నని చెప్పి సకల[1]లో కాధీశ్వరులకు
[2]వినిపించి యా భీమవిభుపురి కరిగి

స్వయంవరమునకు నలమహారాజు వచ్చుట

రంతట నిషధేశుఁ డానందమంది 1220
కుంతల బర్బర కోసల పాండ్య
చూళవ ద్రవి ళాంధ్ర మగధ కాశ్మీ ర
కాళింగ కాంభోజ కర్ణాట లాట
మరహాట కరహాట మత్స్య సౌరాష్ట్ర(ట్ర)
కురు సింధు ఘుర్జర కుకుర సౌవీర
గౌళ నేపాళ బంగాళ పాంచాల
గోళాధినాథులు సుముఖు లై కొలువ
నాదిత్య[3]రథసమం బైనతే రెక్కి
భూదేవసచివా ప్తబుధులతోఁ గూడి

---

1 జేశాధీశ్వరులకు. 2 వినిపించి భీమునివీటికే జనిరి, అంతట. 3 సమతేజ మగురథం బెక్కి.

[1]బహుగజహయరథభటచతురంగ 1230
సహితుఁడై యెదుట వేశ్యతాళమాన
సంగీతనాట్యఘోషంబులు చెలఁగ
మంగళవాద్యసమ్మర్దంబు గలిగి
మహితాతపత్రచామరములు మించు
వహి పచ్చవన్నెపావడలు రంజిల్ల
గంచుకొమ్ములు బూరగలు నాగసరము

---

1 దంతిరథాశ్వపదాతి సేవింప
వంతుకెక్కినజనావళి గొల్చిరాగ
వందిమాగధకవివర్గంబు పొగడ
క్రందుగా కటికవారలు హెచ్చరింప
వారక భటులు కైవారంబు సేయ
వారకాంతలు ప్రాభవంబున నడువ
సంగీతవాద్యఘోషంబులు చెలఁగి
మంగళపాఠక మద్దెళల్ మెఱయ
మహనీయచత్రచామరములు వీవ
వహి పచ్చవన్నెపావడలు రంజిల్ల

లంచితపటహ కాహళములు నమర
భేరీమృదంగగంభీరవాద్యములు
ఘోరు కల్లఁగ మ్రోసె భూనభోంతరము
[1]నలుఁ డీగతి విదర్భనగరమార్గమునఁ
బొలు పొంద మెల్లనఁ బోవుచు నుండె. 1240

ఇది ప్రథమాశ్వాసము

---

1 వేవేగ నలమహీవిభుఁ డివ్విధమున
నావిదర్భాపురి కరుదెంచు నెడను.

ద్వితీయాశ్వాసము

{నారదుఁ డింద్రాదులకు దమయంతీ
స్వయంవర వృత్తాంతములు దెలుపుట}

పరమపావనుఁడు శ్రీపతిభక్తియుతుఁడు
సురమునీశ్వరుఁడు భాసురగుణోజ్జ్వలుఁడు
తలనిండ కెంజడల్ దళముగాఁ జుట్టి
నలువందు కృష్ణాజినము చంకఁ బెట్టి
రహి ద్వాదశోర్ధ్వపుండ్రములను బెట్టి
మహితి మూఁపునఁ జేర్చి మానసవేగ
యోగవాహము లెక్కి యొగి నారదుండు
బాగుగా శ్రీపతిఁ బాడి సొక్కుచును
[1]ధరణిఁ జరించుచు దమయంతిచంద
మెఱిఁగి యా వృత్తాంత మెల్ల వేవేగ

---

1 నరలోకమునసుండి నాకలోకమునకు
సరగున దమయంతిచందమంతయును

ప్రభుహరాతునకుఁ జెప్ప [1]బోరన దివికి
రిగిన మౌని నల్లంతటఁ జూచి
రగంధర్వఖేచరగరుడ
న్నగదేవదిక్పాలకుల్ గొలువ
లరి నృత్యంబు రంభాదభ్యప్సరసలు
ుప బంగరుగద్దెఁ జయ్యన డిగ్గి
ుదురేఁగి భక్తి దేవేంద్రుండు మౌని
దముల కెఱఁగి శుభప్రాప్తి కర్ఘ్యి
ాద్యంబు లొసఁగి క్రొంబసిఁడిపీఠమున
ద్యానిధిని యోగివిభు నుంచి భక్తిఁ 20
ాజించి చేతులు మొగిచినయింద్ర
ుజటేంద్రుఁడు చూచి యపు డిట్లు లనియె.—
ురనాథ! విను మొకశుభవార్త నిపుడు
కలోన నొకవిచిత్రము పుట్టె [2]వినుము
ుభూపాలుఁ డభేద్యవిక్రముఁడు
మార్కనిభుఁడు భాసురగుణోజ్జ్వలుఁడు

---

1 బోరున నరిగె. 2 వినవె.

నిల విదర్భపురంబు నేలెడురాజు
వలనొప్ప నతనికి వరపుత్రి యైన
యలివేణి దమయంతి యనుకన్య గలదు
తలఁపున దానిసౌందర్యసంపదలు
వనజాసనుఁ డైన వర్ణింపరాదు
వినుము నేఁ జూడనివెలఁదులు లేరు
చూచితిఁ బార్వతిఁ జూచితి లక్ష్మిఁ
జూచితి భారతిఁ జూచితి రతిని
జూచితి తారను జూచితి శచిని
జూచితి మేనకఁ జూచితి రంభ
నొక్కఁడఁ గని విని యెఱుఁగ మెన్నండు
నక్కమలాక్షి నలావనీశ్వరుని
మదిలోనఁ గోరి [1]మన్మథబాణవేధ
[2]బెదరి కృశింపఁగాఁ భీమభూవిభుఁడు
నలునిఁ దెచ్చుటకు భూనాథుల నెల్ల

---

1 యన్మదనబాణముల.

2 నదరియుండఁగ భీమావనీశ్వరుఁడు.

లదమయంతీస్వయంవరంబునకు
ండని భటులచే రావింప నిషధ
ుండలాధిపుఁ డాదిమానవేశ్వరులు
ాయకుంజరస్యందనారూఢు లగుచు
యమున నావిదర్భపురంబుఁ జేరఁ
ోవుచున్నా రదె భూలోకవార్త.
కేంద్ర! నీకు నేఁ దెలుప వచ్చితిని
గు నీకు దమయంతి తగ దన్యులకును
గభేది!" యని చెప్పి నారదుం డరిగె. 50

రనాథుఁ డధికతేజోమూర్తు లైన
ణక్కృతాంతపావకుల మువ్వురను
ుఁగొని సంతోషకలితుఁ డై పలికె.
పనము నల్వురము నెమ్మది మర్త్యమునకుఁ
యి యందు విదర్భపుర మర్థిఁ జొచ్చి
ాయింతిఁ గనుఁగొంద" మని పల్కి వారు
తెంచి నలువు రప్పట్టణోపరిని
లక్ష్మీవైభవంబును జూచు చుండ

నరపతుల్ గొలువ సేనలు చుట్టు నిలువ
నరుదెంచి పురవీథి నరుగు చున్నట్టి

నలునిరూపంబుఁ బురస్త్రీలు వర్ణించుట

నలుని గన్గొనఁగఁ దన్నగరభామినులు
బొలుపొందుప్రాసాదముల గోపురములఁ
దలవాకిళుల సున్నతంపుమిద్దియల
నిలిచి యన్నలధారుణీవిభుఁ జూచి
కొమరొంద నందంద గుంపులు గూడి
ప్రమద లొండొరులతో భాషించి రిట్లు—
"చూడరె యీరాజు సొంపును బెంపు
వేడుక లయ్యెడు వెసఁ జూడఁజూడఁ
దనియ దీతనిచక్కఁదనము యౌవనము
తనరారె నిట్టి యందంబు చందంబు
పొలుపొందునే యెందు భువియందు నవియు
కలవె లోకముల నెక్కడ విచారింపఁ
గంతుఁడో శ్రీరమాకాంతుఁడో అల జ
యంతుఁడో కాక మోహనవసంతుండొ

ుమను జేశ్వరుం డినుఁడో చంద్రుండో
ుూమమహామహాుఁడు దేవేంద్రుఁడో హరుఁడో
ిల్లు పుష్పబాణము లుండెనేని
ుసిజుఁ డని వీని మదిఁ జెప్పవచ్చు
ుల శంఖచక్రము లుండెనేని
ుగ నీతని రమాపతి యనవచ్చు 80
ుడుకన్నులు [1]ముఖంబునఁ గల్గెనేని
ుకఁ బార్వతీవిభుఁ డనవచ్చు
ుకన్నులు మేన విలసిల్లె నేని
ాయమరాధిపుఁ డని చెప్పవచ్చు
ుతర్కింప భీమావనీవిభుఁడు
ుతింపఁ దగినట్టివిడిదిఁ జూపుటయు
ఁ డందు విడిసి యందఱు నప్పు డన్ని
పుల విడియుఱచి నిష్ఠ నున్నంత.

ునిదగ్గఱ కింద్రాదులు వచ్చి తమకోర్కిని దెలుపుట

హాయాదులు తమయభిదంబు లన్యు

---

[1] మొగంబున నుండెనేని

లెఱుఁగకుండఁగఁ నొక్కయిక్కను దాఁచి
పొలుపొంద నిజరూపములతోడ వచ్చి
నలరాజు నెదుటఁ గ్రన్నన వచ్చి నిలువఁ
గనుఁగొని నలమహీకాంతుఁడు దివిజు
లనుచు దిగ్గున లేచి యతిభక్తితోడ
నెదురుగాఁ జనుదెంచి యిలఁ జూఁగి మ్రొక్కి
ముదమంది వేవిధస్తులఁ బ్రస్తుతించి
యనురక్తిఁ గొనివచ్చి [1]హైమాసనముల
నునిచి చేతులు మోడ్చి యురుభక్తిఁ బలికే.—
"నమఁరేశ శిఖిశమనాంబువులార !
గొమరొప్ప నాల్గుదిక్కులయందు నిలిచి
కరమర్థి సకలలోకముల రక్షించు
పరమాత్ములార ! నాభాగ్యమూలమునఁ
జనుదెంచినారు మీసందర్శనమున
ఘనపుణ్యమతి నైతిఁ గాదె లోకములఁ
[2]గరుణ మీ రిటకు నిక్కము వచ్చినట్టి

---

1 యర్హాసనములు. 2 కరుణతో మీరు నాకడకు విచ్చే

తెఱఁ గెఱిఁగింపుఁడు తెలియంగ నేఁడు
ఘనమూ ర్తులార! మీ కార్య మంతయును
కూల మొనరింతు" ననుఁడు వాసవుఁడు
ని నలోర్వీశుని వీక్షించి పలికె
జననాథచంద్ర! నీ సత్యశీలంబు 110
ుగతి సకలభూభాగంబు నిండె
ంగాన నినుఁ జూడ నభిలాష పుట్టి
ను దెంచినాము నీ చంద మంతయును
ుఁగొన సంతోషకర మయ్యె మాకుఁ
ళాయతాక్షికి దమయంతికన్య
ఁ స్వయంవర మన విని నేఁడు
వుర మరుదెంచినా మింతఁ గోరి
వాప్తకులజ! యీనాతిదగ్గఱకుఁ
వేడ్క నీమది సరిపోవురీతి
కూలపఱచి చయ్యన రమ్ము పొమ్ము. 120

అనువొంద నాకార్యమంతయు మీకు
ననుకూలపఱుచెద" ననుఁడు వాసవుఁడు.

చనువిధం బెట్లని జాలి నొందకుము
మనుజేశ! నీకన్న మఱి లేరు మాకు
వసుధేశు లెందఱో వచ్చి యున్నారు
పొసఁగ నీసరి చేయఁబోలునే వారి ?
మాకార్య మంతయు మనుకులాధీశ !
నీకార్య మని చూడ నేర్తువు గాన
నీకు నేఁ జెప్పితి నిషధేశ నీవు !
పోకున్న నిపుడు మాబుద్ధియుఁ గలఁగు"
నావుడు చిఱునవ్వు నవ్వి భూవిభుఁడు
దేవేంద్రుఁ గనుఁగొని ధీరుఁ డై పలికె. 1
"నిది యేమి దేవ! నీ కిటువంటిమాట
యదయునివలె నిట్టు లాడంగఁ దగునె?
యందంద భూనాథు లందఱు వచ్చు
చందాన నేనును చనుదెంచినాఁడ
నా కంజలోచన ననుకూల పఱుప
నాకుఁ జెప్పఁగ నీకు న్యాయమా దేవ!
ముందఱి వెనుకను ముదితను గాంచి

చెంపినవేడ్క- భాషించి యున్నా నె?
పొలుపొంద నక్లినఁ బోయి [1]వచ్చినను
వెలఁదుక నామాట వినునె కా దనక ? 140
పన్నుగా నిటువంటి పనులకుఁ బోవఁ
గన్నది విన్నది కలడె మీ రిలను
పాయక యిటువంటి పనులు నాచేతఁ
జేయుట గాదు మీసేవఁ [2]గావింతు
నింతియ కాని యాయింతిని మీకు
సంతసంబున బుద్ధి చాలదు కూర్పఁ
జేరి యాపనులు నేర్చినవారిఁ బనిచి
సారమణీమణిఁ నర్థి వరింపుఁ"
నవుడుఁ బురుహూతుఁ డాదాజుఁ జూచి
ఘనకృపారస మొల్కఁగా నిట్టు లనియె.—150
'నినకులాధీశ! నీ వేకార్యమైన
నుకూలపఱచెద నంటివి యిపుడు
నివడి మే మొక్కపనికిఁ బొమ్మనిన

---

1 చెప్పినను. 2 జేసెదను.

వినయముల్ పల్కుచు వెలఁదుకకడకు
పోలేక [1]యిప్పుడే బొంకితి వనినఁ
బోలించి యే మనఁ బోయెద మింక ?
పరువడి సత్యసంపన్నుండ వనుచు
సురలు నెప్పుఁగ నిన్నుఁ జూడ వచ్చితిమి.
కరమొప్ప దబ్బరకాఁడ వటంచు
నెఱిఁగితే మే మేల యిందు వచ్చెదము? 160
జగతి నిక్ష్వాకువంశజు లెల్ల [2]మున్ను
పొగడినకీ రులు బొందిరి తొల్లి
అట్టివారలవంశమందున నీవు
పుట్టి దబ్బరలకుఁ బుట్టిల్ల వైతి
వీమేలు చేసిన నెన్నఁటికైన
మామనంబుల నిన్ను మఱువంగ లేము
నలరాజు సురరాజునకుఁ బెండి చేసె
నలివేణి దమయంతి నని రమ్మనాథుఁ

---

1 యింతలో బొంకితే యనినఁ.

2 మమ్ము, పొగడి సత్కీర్తులు.

డెఁజఁగిన నిను మెచ్చు టిది పెద్ద గాదె?
ధరణీతలేశ! యీ దనుజారి యైన
మాకార్య మనిన తామస మింత లేక
కరుణతోఁ జేసి రక్షించు
ణిశ! మామీఁద దయ లేదు మీఁద
నెఱిఁగెద విందుల కేమి కానిమ్ము
చనియెద మిఁక" నని చర్చించి పలుక
ఆ నలుఁడుఖిన్నాద్రులతో దూత్యమునకొప్పుకొనుట లి
చాల మదిలోన వెల్వోలఁ బొరి
రములు ముకుళించి ఘనభ క్తి మీఱ
రణీశుఁ డాపురంధరున కిట్లనియె—
ోనర నీబంటనై యిండెడివాఁడ
నఘాత్త! నామీఁద నత్యంతకరుణ
గలిగి వచ్చితి వటుగాన నే నిపుడు

---

1 ఆని నయంబును భయం బలరంగఁ బలుక
విని వెలవెలబోఁతి వేదనఁబొంది.
2 గలిగి విచ్చేసితి గాన నే ఘనుఁడ

నెలమిని నాదమయంతిదగ్గఱకు
నరయ నే నేగతి నరుగుదు ననుఁగూ
గరుణాసముద్ర! యీగతిని బల్కితిని.
అకట! యీసమయంతియంతగపురంబు
నకుఁ బోతుటీఁగ యైనను బొందరాదు.
కావున నిప్పు డీకార్య మేరీతిఁ
గావింతు నీమాట కపటంబు గాదు
తడయక దానియంతగపురంబునకు
నడువ నుపాయంబు నా కెఱిఁగింపుఁ" 190
డన విని శైలారి యాత్మ మోదించి
మనుజేశ్వరునిఁ జూచి మఱియు ని ట్లనియె.—
"దమయంతికన్యకు దానియింతులకుఁ
గ్రమమున నీరూపు గనుపించుఁ గాక
యితరుల కెవ్వరి కెఱుఁగంగ రాక
సతితోన భాషించి చనుదెంచుదనుక"
నని యొప్ప వర మిచ్చి యరుగు మటంచుఁ

{ నలుఁ డదృశ్యవిద్యాప్రభావంబున భీమ రాజు నంతిపురంబుఁ బ్రవేశించుట }

బనిచిన వారికి భక్తితో మ్రొక్కి
చనిచని యాభీమజనవాయకుండు
పెనుపొంద హితులతోఁ బేరోలగమున 200
నాయెడఁ గూర్చుండి యాలోచనంబు
సేయఁగ నొకకొంతసే పుండి చూచి
యరుదైనకనకహార్మ్యంబులు గడచి
మెఱసెడి బంగారుమేడలు గడచి
[1]సరసఁ జిత్తరువులచవికులు గడచి
వరుసతోఁ బగడంపువాకిళ్లు గడచి
యక్కడక్కడ నిల్చి యంతఃపురంబు
నక్కజంబుగ దాఁటి యాదమయంతి

---

1 సరసఁ జిత్తరువులచావళ్లు గడచి
తరుచైన వజ్రాలతలుపులు గడచి
సరిలేనియాయుధశాలలు గడచి.
వరుసతోఁ బగడంపువాకిళ్లు గడచి.

[1]యువిదతోఁ గూడుక నొనరంగ నొక్క—
నవరత్నమయ మైననగరిలో నుండఁ
గనుఁగొని దానిదగ్గఱఁ బోయి [2]నిలువ
వనజాక్షుఁ జూచి భావజుఁ డంచు బెదరి
భ్రమ నొంది ధరమీఁదఁ బడి మూర్ఛపోయి.
కమలాక్షి యంతలో గ్రక్కునఁ దెలిసి
కనుఁగొని నలరాజు గాఁబో లటంచు
మనమునఁ దెలిసి హేమ స్తంభ మొకటి
చాటుగా నిలిని యచ్చట నున్న తనదు
చేటిని సైగచేసిన నది వేడ్క—
జననాథుఁ గని పల్క— సరసవాక్యముల.—
"నొనరంగ నెక్క—డనుండి వచ్చితివి ?
నీ వెవ్వాఁడవు ? మఱి నీకు పే రేమి ?
యేవిధంబున వచ్చి తిటకు ? నీకార్య
మెఱిఁగింపు నీపురం బెయ్యది ? నీవు

---

1 యువిదలతోఁ గూడి యొనరంగ. 2 నిలిచె.

విరలపిల్తునిరీతి [1]వెలయుచున్నాఁడ"
వనవుడు రాజేంద్రుఁ డాదమయంతిఁ
గనుఁగొని సంతోషకలితుఁడై పలికె—
"రమణ నే నిషధపురం బేలువాఁడ
నమర నలాధిపుఁ డనుపేరివాఁడ
సరసత నిటకు నిర్జరదూత నగుచుఁ
బఱతెంచినాఁడ నాపని యెల్ల వినుము
అమరాధిపతియును ననలుండు మఱియు
శమనుండు వరుణుండు సరసత వీరు
నలువురు నినుఁ గోరి నాకడఁ జేరి
[2]తలఁపులెఱింగించి తమలోన నొకని
కనుకూలపఱచి రమ్మని పంచినారు
వనజాక్షీ ! యిట్టిదేవతలకు నీవు
[3]తెలివిచేఁ బట్టపుదేవిగా నుండఁ
గలిగెను నీదుభాగ్యము సెంచఁ దగియె

---

1 వెలుఁగొందువాఁడ. 2 యొలయుచుఁ దమలోన నొకరికి నిన్ను, ననుకూల. 3 తెలిఁగొందఁ.

వారిజానన! యేను వరుసతో నిపుడు
వారి[1] ప్రభావంబు వర్ణింతు వినుము
బలభేది సకలసామ్రాజ్యసంపదలఁ
దెలివినొందిన తూర్పుదిశ నేలురాజు
మఱువక జముఁడు ధర్మము విచారించి
తిరముగా దక్షిణదిశ నేలురాజు
భూవలయంబునఁ బొలుపొంద వరుణ
దేవుఁడు పశ్చిమదిశ నేలురాజు
కేళిమై యగ్ని యాగ్నేయపుదిక్కు
నేలినవాఁడు యజ్ఞేశ్వరాహ్వయుఁడు
వారు పుణ్యాత్ములు వార లుత్తములు
వారు శ్రీమంతులు వారు పావనులు
వార లభేద్యులు వా రనిమిషులు
వారలు నినుఁ గోరి వచ్చినయపుడె
యలివేణి! యెంతభాగ్యముఁ జేసినావొ?
తెలియంగఁ దరమె యాదివిజవల్లభుల

---

1. ప్రభావముల్.

నలువురిలోన మానస మేరియందు
నిలుచునో నీవు వాని వరించితేని
యనిమిషనాయకు లహీవరుల్ నరులు
మునులును ఋషులును ముదమందఁగాను
గరుడఖేచరయక్షగంధర్వవరులు
హరిహరబ్రహ్మాదు లందఱు నిన్ను
నరసి ప్రస్తుతి సేతు రది మేలు కాదె?
నరకామినివి నీవు నాకులు వారు
వనజాక్షి యెవ్వారి వరియించె దీవు?
వినిపింపు వీనుల విందుగా నాకు
ననుర క్షి డేవత లంప వచ్చితిని
ననుఁ జిన్నబుచ్చుట న్యాయంబు గాదు."
అనవుడు దమయంతి యామాటలెల్ల
విని నవ్వి యారాజవిభున కిట్లనియే.—

దమయంతి ప్రత్యుత్తరము

"1నవునోయి మంచికార్యము చేసినావు

---

1 అవునయ్య.

కువలయేశ్వర ! నిన్నుఁ గోరినందులకుఁ
బురుషులు గోరుట పుడమిలోఁ దగును
తరుణులు గోరుట తగ దనుమాట
నిజ మయ్యె నామిఁదినేరంబు గాదె
యజుఁడును సరివార లందఱిలోన
నగుఁబాటు జేసెనే నరనాథ ! నేఁడు
మిగుల మాటలఁ బల్క మీ కెట్లు చెల్లు
రాయంచపులుగులు రయమున వచ్చి
పాయక మదసునిబారిని ద్రోచి
యరిగినవెనుక ని న్నన నేల నాకుఁ
బరువడి నార్వ్రాఁతఫల మిట్టు లుండ ?
నమరాధిపతు లేడ నకట ! నే నేడ
తముఁ గోరు మని చెప్పఁ [1]దగునెవారలకు ?
వారికి బిడ్డ నై వర్తింతు నిటను
వారికి వరియింప వచ్చు దోషంబు
కుతలేశ ! నిను మున్ను గోరినవెనుక

---

1 దగునయ్య తమకు.

మతిలోన వేఱొక్కమగనిఁ గోరుదునె
నీవె వరింపుము నీవు కా దనిన
వేవేగ ప్రాణముల్ విడుతు నంతటనె
వారును నీవును వరుస మెచ్చెదరు
ధారుణీవల్లభ ! తప్ప దీమాట" 290
నావుడు చిఱునవ్వు నవ్వి భూవిభుఁడు
వావిరి భీమభూవరపుత్రి కనియెఁ—
"సురనాయకులు [1]గూడి సుందరి ! నిన్ను
వరియింప వచ్చిన వారిఁ గా దనుచు
నగుని వరించిన నగరె లోకముల ?
ధరలోన నోములు తగినదానములు
నుపవాసములు పెక్కు లొనరంగఁ జేసి
[2]యెపుడును గందు రాయింద్రపదంబు
నాసించి యుండుమహాత్ముల కైన
వాసవ[3]లోకనివాసమే నరుదు 300

---

1 గోరి. 2 యెపుడు గల్గునో యంచు నింద్రపదంబు.
3 లోకంబు వనజాక్షి యరుదు.

వగుసతో నీపుణ్యవశమున సుకలు
వరియింప [1]వచ్చిరి వరవైభవమున
నట్టివారల నొల్ల నని నీవు నన్ను
నెట్టు పెండ్లాడెద విది బుద్ధి కాదు
వనిత ! వారలు గోరి వచ్చినవెనుక
నిను వరింపక నాకు నీతి గా దింక
ఇనవంశజుఁడఁ గాని యితరుఁడఁ గాను
పని బూని వారలబంటనై వచ్చి
వెలఁది ! నిన్ను వరింప వెఱతు నే" ననిన
నెలుఁగెత్తి హా ! యని యేడ్చి "భూనాథ ! 310
నీవు రావలె నంచు నిఖిలభూవిభుల
రావించె మాతండ్రి రయమున [2]మీకు
పంతమా యిటువంటి పలుకులు పలుక
సంతసంబున విను జననాథచంద్ర !
బలసూదనుం డైనఁ బావకుం డైన
జలదేవుఁ డైనను సమవర్తియైన

---

1 వచ్చిన. 2 నీకు

జలజసంభవుఁడైన జలజాప్తుఁ డైన
జలజారి యైనను జలజాక్షుఁ డైన
వరియింపనొల్లనోవసుధేశ ! నన్ను
వెరవున వరియింప వెఱచితివేని
సన్నుతి వాకలసన్నిధి నుండి
నిన్ను నే వరియింతు నీకేల భయము ?
కా దని యారీతిగాఁ జేయ కున్న
మేదినీశ్వర ! నీవు మెచ్చకు నన్ను."
అని పల్కఁ-చుండ నయ్యమరవల్లభులు
[1]చని యదృశ్యత నిల్చి జనపతిపలుకు
లాలించి మెచ్చుచు నరిగిరి [2]మున్ను
భూలోకవిభుఁ డంత పొలఁతిచిత్తంబుఁ
దెలిసి వేగమె చనుదెంచి దేవతల
నలరుచుఁ జూచి సాష్టాంగ మర్పించి
కరములు ముకుళించి కడుభక్తిఁ బలికె.—

---

1 చనుదెంచి మాయఁగా జనపతిపల్కఁ. 2 మున్నె.

నలుఁడు దేవతలతో దమయంతిచిత్తంబు దెల్పుట

"[1]నరిగితి భీమరాజాత్మజకడకు
నెలయంగ మీ రానతిచ్చినక్రమము
వినిపించితిని మిమ్ము [2]వినుతిఁ జేసితిని
పరమపావనులార ! భవదూరులార !
వరరూపవతి మిమ్ము వరియింప ననియె"

దేవతలపలుకులు

ననవుడు దేవేంద్రుఁ డారాజచంద్రుఁ
గనుఁగొని "మామాట కాదనలేక
వేడుకతోఁ బోయి వెలఁదితో మాట
లాడి వచ్చితివిగా యవనీతలేశ ! 340
నీయంతగుణశాలి నిఖిలంబులోన
నేయెడఁ గని విని యెఱుఁగ మెన్నండు
నిట్టి సత్యవ్రత మిట్టి గాంభీర్య
మిట్టి యౌదార్యంబు నిట్టిసద్గుణము
గలిగినవాఁడ వొక్కఁడవె లోకముల

---

1 అరిగి యా భీమ. 2 వినతులుచేసి.

నలమహీనాథ ! యానలినాక్షి నిప్పు
డతివేడ్క-తోఁ బెండ్లియాడుము నీవు
మతిలోన నీమేలు మఱువ మెన్నండు"
ననిపల్క- యా నల్వ రచ్చోటు వాసి
ఘనమాయఁ దర్లి చక్క-ఁగ నొక్క-చోట 350
[1]సురుతరమూర్తు లన్యులకు నెవ్వరికి
గురుతిడ రాకుండఁ గూర్చుండి రంత.

{ భీముఁడు స్వయంవరమునకుఁ దమయంతిని
బిలిపించుట }

అంతట భీమగోత్రాధిపుఁ డలరి
వింతగాఁ దనమంత్రివిభుల భూవిభుల
హితుల మంత్రులఁ బురోహితులసమ్మతిని
నతివేడ్క- శుభలగ్న మటు నిశ్చయించి
నలుఁ డాదిగాఁ గల్గు నరనాథవరులఁ
బిలిపించి వారికిఁ బ్రియము పుట్టించి
సరసతోఁ దన కొల్వుచావడి కెడసి

---

1 నరయంగఁ దమరూపు లన్య లెవ్వరికి.

[1]బరు వైనచలువచప్పరముల నునిచి
తనపుత్రి యున్న యంతఃపురంబునకు
[2]జననాథచంద్రుండు సమ్మతి నరిగె
నప్పుడు దేవత లానంద మొంది
యెప్పుడు నరులకు నెఱుఁగ రాకుండ
నలునిరూపంబులు నలువురు దాల్చి
కొలువున నలుచెంతఁ గూర్చుండి రంత.
భీముండు దానులఁ బిలిచి "మీ రింక
కామిని దమయంతికన్యకామణినిఁ
గడు వేడ్క మీరు శృంగారించి వరము
లడుగంగ దేవాలయంబున కరిగి

---

1 బఱవైన.

2 జననాథుఁ డరిగె నిర్జరులంతలోన
నలునిరూపంబున నలువురు వచ్చి
నలరాజుదగ్గఱ నలువుమీరంగ
నరుదుగాఁ దమరూపు లన్యు లెవ్వరికి
గురుతిడరాకుండ కూర్చుండి రంత.
భీముండు దానులఁ బిలిచి "మీరింక

శ్రీరమాపతిని బూజింపంగఁ జేసి
కోరి చయ్యనఁ దోడు[1]కొనుచు రావలయు"
ననుటయు దమయంతి కాయిందుముఖులు
సని తేటపన్నీట జలకంబులార్చి
మెరువడి జిలుఁగుతో మెయిఁ దడి యొత్తి
కుప లార్చి వింతఁగాఁ గొప్పుగీలించి
వరచంద్ర కావిపావడమీఁద మించి
వరలు సన్నపుఁజల్వవలువ బాగొప్ప
గట్టి గుబ్బలమీఁదఁ గనకంపుఁబూల
పట్టుకంచుకమును బాగుఁగాఁ దొడిగి
తీరుగా మృగనాభితిలకంబుఁ దీర్చి
కోరి జవ్వాజితోఁ గూర్చినమంచి
హరిచందనము మేన నందందఁ బూసి
విరిసరుల్ గొప్పున వింతగాఁ దురిమి
పటుసూక్ష్మచంద్రుల పాపటబొట్టు
నిటలంబుపై వ్రాల నిలిపి కర్ణములఁ

---

1 కొనిరండు పొండు", అనుటయా.

గర మొప్ప బంగారుకమ్మలు వెట్టి
కరముల వజ్రాలకడియముల్ పెట్టి
నీలంపుముంగర నీటుగాఁ బెట్టి
లాలితంబుగను బిళ్లలనూ లమర్చి
కరముల ముద్దుటుంగరములు వెట్టి
మెఱయుహారంబులు మెడనిండ నుంచి
తెలిదమ్మిరేకులఁ దెగడెడుముద్దు
కలికికన్నుల మించికాటుకఁ బెట్టి
ఘనతరనవరత్న కాంతులచేతఁ
దనరినజిగిసందిదండలు వెట్టి
పల్లేరుపువ్వులు పసిఁడితీఁగెయును
మొల్లమిగాజులు ముంగామురుగులు
తిలకంబు పసిఁడియందియ లాదిగాఁగ
గలభూషణంబులు కన్యకామణికి
ధరియింపఁ జేసి శ్రీధరుమందిరమున
కరుదందఁ దోడ్కొని యరిగిన నింతి

కరములు ముకుళించి [1]కన్యాలలామ
పరమాత్ముఁ డైన శ్రీపతిని దర్శించి
భయభక్తిమీఱ నేర్పునఁ బ్రస్తుతించె.—
"జయ భక్తమందార! జయ మహోద్ధార!
జయ నిత్యకల్యాణ! జయజగత్రాణ!
[2]జయ పద్మదళనేత్ర! జయ నీలగాత్ర!
జయ కరుణాపాంగ! జయకీ [3]ర్తితాంగ!
జయ పాపసంహార! జయ శుభాకార! 410
[4]జయ బాహుబలధుర్య! జయ దేవవర్య!
[5]జయ భోగసుత్రామ! జయ గుణోద్ధామ!
జయ రమాహృదయేశ! జయ చిత్ప్రకాశ!
జయ పరమానంద! జయ పుణ్యబృంద!
[6]యని నినుఁ గొనియాడ నలవియే నాకు
ననుఁ గరుణింపుము నాకాధిపతులు

---

1 కాంతాలలామ. 2 జయశ్రీరమావక్ష జయ దైత్యశిక్ష
3 సంగ! 4 జయ బాహుబలలీల! జయ దీనపాల!
5 జయ నుతసుత్రామ! 6 నినుగొనియాడంగ నేర్తునే నేను

నలుగురు చనుదెంచి నను గేలిచేయఁ
దలఁచి యున్నారు నాధవునిగా నలుని
జేసి రక్షింపుము శ్రీనాథ!" యనుచు
భాసురమతితోడఁ [1]బ్రస్తుతించుచును
జనుదెంచె దమయంతి సఖులతోఁగూడి
తనతండ్రికడకు నాధరణీశ్వరుండు
పఱపైనపచ్చలపల్లకిలోన
వరపుత్త్రి నునిచి వే వసుధామరులను
గనుఁగొని "మీరు భూకాంతుల నెల్ల
వినుతవాక్యంబుల వేర్వేఱఁ జూపుఁ"
డని పుత్త్రిఁ గనుఁగొని "యమ్మ! మాయమ్మ!
యనుర క్తి రాజుల నందఱఁ జూచి
మనమునఁ దలఁచిన మను జేశుకంఠ
మున బుష్పమాలిక ముదమున వైవు"
మని చెప్పి ధరణీశుఁ డంత నైదువుల
ననుపమగతిఁ గూర్చి యతివలకెల్ల

420 430

---

1 బ్రస్తుతిఁ జేసి.

హెచ్చరికలు చెప్పి యేతేరఁ బనిచి
యచ్చుగా సకలసైన్యంబులు గొలువఁ
సనకుమారుని నొక్కతావున నునిచి
మనరంగఁ బదిలు లై యుండుఁ డటంచు
బలముల నలుగడ బలువిడి నునిచి
యలరుచు సకలాయుధాన్వితుఁ డగుచు
నియుఁ డై తా నుండెఁ బౌరివేశ్వరుఁడు
లివేణి దమయంతి నపుడు తోడ్కొనుచు 440
దెలిక త్తె లిర్వ్యడ చేఁబూని రాఁగ

{ వసుదేవుఁడు స్వయంవరాగతుల వేర్వే
దమయంతితోఁ జెప్పుట }

కొప్ప నారాజవరుల వేర్వే
యుచు వసుదేవుఁ డనువిప్రవరుఁడు
కుచిరమతితోడఁ జూపంగఁ దొడఁగె.

లకంఠి ! యీతఁడు గౌళభూనాథుఁ
లివేణి యితఁడు మహారాష్ట్ర విభుఁడు

---

1 యఁవడ; యలఘుఁడు.

లలన ! యీ ఘనుఁడు మాలవమహీశ్వరుఁడు
నెలఁత ! యీ నరపతి నేపాళవిభుఁడు
కలికి ! యీ శూరుండు కరహాటధవుఁడు
వెలఁది ! యీ రాజు ద్రావిడదేశభర్త
కొమ్మ యీ నాథుఁడు కుకురథాత్రీశుఁ
డమ్మ ! యీ రాజేంద్రుఁ డంగభూవరుఁడు
మదిరాక్షి ! యీ తండు మత్స్యవల్లభుఁడు
సుదతి ! యీ నృపమౌళి చోళదేశేశుఁ
డెలనాఁగ కుకుధరాధీశుఁ డీనృపతి
మెలఁత ! యీ తండు కాశ్మీరరాజన్యుఁ
[1]డలరుఁబోడి ! కుంతలాధిపుఁ డితఁడు
చెలియ ! యీ ధీరుండు సింధుభూనాథుఁ"
[2]డని యిట్లు రాజుల నందఱఁ జూపి
వనితతో నిషధభూవరుఁ [3]జేరఁ జోయి

నలరాజు దగ్గఱ నలువు మీఱంగ

---

1 డలరుఁబోడి ! యితండు నంగభూవిభుఁడు.
2 డని వాఁడు రాజుల. 3 బోవ.

నలునిరూపంబున నలువు రుండగను
బుణంచి చూచి యా భూసురుం డపుడు
[1]నరు దెంచి యేమియు నన కూరకుండె.
ది చూచి దమయంతి యతివలఁ జూచి
"యిది దేవతలమాయ యిందు కేమందు!
నేవురు నిషధేశు లెం దైనఁ గలరె? •
 వావట్టివేషంబు లేల వీరలకు
నక్కటా! యే నొల్ల నని పల్కుచుండ
తక్కక యిటు సేయఁ దగునె [3]వీరలకు! 470
తమవంటివారికిఁ దగుదునే యేను?
తమకులాంగనల నెంతటిరూపుదాన?
రుణ యింతయు లేక కటకటా! వీరు
పరసత నామోదఁ జలపోరఁ దగునె?"

దమయంతి దేవతల నుతించుట

యనుచుపల్లకి డిగ్గి యమరేశ్వరులకు
మునుకొని చెయ్యెత్తి మ్రొక్కి యిట్లనియె.—

---

1 నరుదంది. 2 యే నోప. 3 నామోద.

"సిదియేల నయ్య ! మీ కిటువంటిపనులు
కొదుకక చేయ మీకూఁతురఁ గానె ?
[1]నై జ రూపముఁ దాల్చి నరు లంద తెఱుఁగ
రాజిల్లి నను గృపారస మొల్కఁ గాంచి 4
నాకాధిపతులార ! నలునికి నన్ను
వే కూర్చి పెండ్లి గావించి యీవేళఁ
గన్నులారఁగఁ జూచి కరుణతో నలుని
నన్ను దీవించి మన్ననఁ జేసి మీరు
వేంచేయరయ్య ! నావెఱుపెల్ల మాన్పి
యంచు వేఁడిన మెచ్చి యతిదయానుతిని
ప్రముదితచిత్తు లై బలభేది వహ్ని
జముఁడును వగుణుండు సత్కారంబునను
తమతమరూపముల్ తప్పక తాల్చి

---

1 మీరూపు చేకొని మేదిని యెఱుఁగ
కారుణ్యరసమొల్కఁగా నన్ను బ్రోచి
నాకాధిపతులార ! నలునికి నన్ను
చేకూర్చి మఱి పెండ్లిచేసి యీవేడ్క

యమరంగఁ గనుపడి రందఱు కప్పు 490
డాలోన నలుని నొయ్యనఁ జేరి పుష్ప
[1]మాలిక మెడవేసె మగువ పొంగుచును
దివినుండి ఘూోషించె దేవదుందుభులు

భువిమీాదఁ గురిసెను బువ్వులవాన
పాడిరి గంధర్వపతులు మోదమున
నాడిరి యెదుర రంభాదికామినులు
నిర్ఋతి వాయు కుబేర నీలగశాది
హరిదధీశులు నిఖిలామరుల్ దివిని
వాసవానలయమవరుణులు భువిని
కాసి కెక్కిన నలావనినాథుఁ బొగడి 500
లఘుసద్భక్తి భీమావనీశ్వరుఁడు
లుని గీర్తించె నున్నతి మీఱు నపుడు
వెలయంగ దేశాధివిభు లెల్ల వచ్చి
కలమహీశ్వరునకు నయముగా మ్రొక్కి
కాలుపొందఁ దమపురంబుల కేగి రంత.

---

1 మాలిక ధరియించె మగువ కంఠమున.

దిక్పతులు వరంబు లిచ్చుట

నలరుచు దమయంతి నాత్మలో నెన్ని
పాకశాసనుఁడు దిక్పతులతో వచ్చి
చేకొని నలరాజు శేఖరు నపుడు
గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి కువలయాధీశ !
యచ్చుగా నీవు మాయాప్తుఁడ విలను
చిరభక్తితో నీవు చేయు జన్నంబు
కరుణ మాఱఁగ నేను గైకొనువాఁడ
మటువకు మామీఁద మక్కువ లనుచు
[1]ధరణీతలంబు నెంతయుఁ జిరకాల
మనురక్తి బాలింపు”మని యానతిచ్చి
ననలుఁ డంతట వచ్చి “యవనీతలేశ !
నీవు నన్నెయ్యఁడ నెమ్మిఁ బ్రార్థింప
నావంక నిలిచెద”నని వరం బిచ్చి
జమువఁ డంత నేతెంచి “జననాథచంద్ర !
రమణ నీ వెంతధర్మము సేయఁ దలఁతు

---

1 వరమిచ్చి చిరలీల వసుధయొంకయును, ననురక్తిఁ

వారూఢి నే నిత్తు" నని వరంబిచ్చె
నైరృతి యటు వచ్చి "నరలోకనాథ!
విరుపమశౌర్యంబు నీకొర్కి కొలఁది
నరయంగ నే నిత్తు" నని వరం బిచ్చె
వరుణుఁ డంతట వచ్చి "వసుధాత[1]లేంద్ర!
[2]చిరకాల మేలు మీ" నంచుఁ బలికె
వాయుదేవుఁడు వచ్చి "వసుధేశ! నీకు
నాయతగతి వేగ మబ్బు [3]నీ" కనియె
ధనపతి వచ్చి "యో ధరణీశ! నీవు
ధన మెంతఁ గోరినఁ దా నిత్తు" ననియె 530

---

1 లేశ!

2 కరమర్థి జలము లెక్కడనైన దలఁతు
వసుపమగతి నిత్తు నని వరంబిచ్చె.
అనిలుఁ డంతట వచ్చి యవనీశచంద్ర!
ఘనలీలవాయు వెక్కడ నీవు దలఁతు
నతుర్తి నే నిత్తు ననివరం బిచ్చె.

3 గా" కనియె.

మృడుఁ డరుదెంచి "యో మేదినీనాథ !
యడిగినమహి నిత్తు" నని వరం బిచ్చె
నప్పుడు ముద మంది యమ్మహీశ్వరుఁడు
తప్పక వారికి దండముల్ పెట్టి
వినుతింప వారలు వినువీథి కెగసి
జనిరి వేగమున నిర్జరలోకమునకు
నల్లుని గూఁతురు నటఁ దోడుకొనుచు
మెల్లన నగరికి మేదినీశ్వరుఁడు

వివాహము

తిర మైనపెండ్లిపందిరి కేఁగుదెంచి
కర మొప్ప నవరత్నఖచిత మైనట్టి 54
బంగారుపీటలపై వధూవరుల
నంగన లటు నిల్పి హారతు లొసఁగ
నవనీసురాంగన లతివేడ్కతోడ
ధవళముల్ పాడంగ దండివాద్యములు
పటహధ్వనులు నభోభాగంబు నిండఁ
దటుకున భేరీమృదంగగంభీర

రవమున ధారాధరములు ఘూర్ణిల్ల
గవఁగూడి వందిమాగధులు గీర్తింప
సంగతిగా నాగసరములు పాడ
సంగీతవాద్యఘోషంబులు చెలఁగ
బూరగల్ గంచుకొమ్ములు కాహళములు
భోరుక్కల్లుటను నంబుధు లెల్లఁ గల్గ
హోత్తలై హోమముల్ వేల్పించి భూసు
రోత్తము లక్షత లొసఁగి దీవింప
నెలమి వారాంగనల్ నృత్తములు సలుప
చెలఁగి పుణ్యస్త్రీలు సేసలు సల్లి
ము తెఱంగులను శోభనములు పాడ
లువంద బెద్ద లాశీర్వాద మొసఁగ
రలాయతాక్షిని దమయంతి నపుడు
కపతి నలరాజునకు థార వోసె
రుఁడు పార్వతియును నమరినయట్లు
సిజాక్షుఁడు రమాజలజాక్షియట్లు
సిజాసనుఁడును శారదయట్లు

నెఱి శశాంకుఁడు రోహిణీదేవియట్లు
క్షితిధరాహితుఁడు శచీదేవియట్లు
అతివిభవరవియు ఛాయాదేవియట్లు
తిలకించి రట పెండ్లిదినములు గడపి
వలనొప్పఁ బెండ్లికి వచ్చినవారి
భోజనంబులఁ దృప్తిఁ బొందించి మిగుల
రాజిల్లునవహేమరజతాంబరములఁ
దనరుభూషణములఁ దనిపి వీడ్కొలిపి
ఘనలీల వందిమాగధకవీంద్రులకు
దొడవ్రులు మాడలు దొరలవస్త్రములు
తడయక బహురత్నతతుల నొసంగి
వేడుక మీఱి నివ్విధమునఁ బెండ్లిఁ
[1]బోడిమి జను లెన్నఁ బొలుపొందఁ జేసి

---

1 పోడిమి దేవతల్ పొగడంగఁ జేసె

నరనాథ విభుఁడగు నళనాథుఁ డంఁత
దరళాక్షితోఁ గూడి ధారుణీశ్వరుఁడు
విరులవిల్తునికేళి వేడ్కసల్పుచును
నురుతరసుఖలీల నుండె నంతటను.

నిరుపమానానూననిత్యసంప త్తి
నురుతరసుఖలీల నుండి రంతటను

లకంతి దమయంతికన్యకామణికి
ల నొప్ప [1]మను స్వయంవర మనువా ర్త 580

కలి యింద్రసభ కేగుట

ని కలి నా బాపవిభుఁడు వేవేగ
నేలోన నతుల [2]సంతాపంబు నొంది
మపుడు పెండ్లాడఁగా నాత్తలోఁ గోరి
పరీతబుద్ధులు వివరించుకొనుచుఁ
లవెండ్రుకలు వీడఁ [3]ద త్తరిల్లుచును
జల మని ఘర్మజలబిందు లుకలఁ
మవున నేతెంచి బలసి దిక్పతులు
సుడఖేచరయక్షగంధర్వసిద్ధ
సవిద్యాధరచారణసాధ్య
కయటిపన్నగుల్ చుట్టును గొలువఁ 590
లువున్న యింద్రుని గొబ్బునఁ గదిసి

---

1 నిల. 2 సంతసమంది చొక్కి. 3 దత్తరించుచును.

"బలవైరి! మా కొక్కపని గల దదియు
వినుము చెప్పెద ధరావిభుపుత్రి యొకతె
వనజాయతాక్షి భావజుమేటిదంతి
దమయంతి యనియెడుతరళాక్షి గలదు
క్రమమొప్ప దానికి గడువేడ్కతోడ
నరయ స్వయంవర మని వింటి నేఁడు
ధరయందు దానిసౌందర్యసంపదకు
సరి కారు రంభాదిసౌరకామినులు
తరము గా దాచక్కఁదనము వర్ణింప
సరగునఁ జనియేను సఖిని వరించి
తిరిగి రావలయు నేతెఱఁగున నైన
వనిత కెప్పుడు స్వయంవర మొకో యనుచు
దినము లెంచుక యేను [1]దిరుగు చున్నాఁడ
నేఁడు మీధర్మాన నెఱవేఱఁ గలిగె
వాఁడిచేఁ బెండ్లాడి వచ్చెద" ననుచుఁ
"గడఁగి దుశ్శకునముల్ గనిపింప నిటకు

---

1 దిరిగి తిన్నాళ్లు.

నడచిలి నటుగాన నావివాహమున
కేకీడు పుట్టునో యెఱుఁగంగ రాదు
నాకేశ! నీతోడ [1]నయ మలరఁంగ 610
లిచి మా టాడంగ నేఁడు నామనసు
గొలుపదు నీకేమికోపమో యెఱుఁగఁ
ర మర్థి దమయంతికన్నియ నిటకు
ఱియించి తెత్తునో హాసవ! నాకుఁ
రుణతో నొకయుపకారంబు చేయు
మరసి సురేశ నీ కది విన్నవింతు
ందనవనములో నలినాక్షుఁ గూడి
ందిక రతికేళి భోగింపవలయు"

అ ఇంద్రుఁడు కలికి స్వయంవరవిధ మెఱిఁగించుట

నవుడు దేవేంద్రుఁ డపుడు దిక్పతులఁ
ుఁగొని నవ్వి[2]యాకలి కిట్టు లనియె.— 620
టికీ మహికిఁ బోయెదు తద్విధంబు

---

1 నలువుమీఱఁగఁ 2 సురనాథ! యది నీకు సొరిది
పెదను. 3 నన విని. 4 యా కలిరాజుఁ బల్కెఁ.

తేట తెల్లంబుగాఁ దెలిపెద నోయి
యాదమయంతీస్వయంవర క్రమము
నాదిని విని యీహుతాశన శమన
వరుణులఁ గూడి నే వసుధకు డిగ్గి
గతితచిత్తం బెన్నిగతులనో యరయ
మమ్మెల్లఁ దండ్రులమాఱుగా నెన్ని
సమ్మతి నలుఁ బ్రాణసఖుగా వరించెఁ
గావున నాసలఁ గడఁజేసి మఱల
దేవలోకమున కేతెంచితి మీవు 630
పొలుపొందఁ నట కేలఁ బోయెద" ననినఁ
గలఁగి వితర్కిం-చి కలిపురుషుండు

కలిపురుషనిక్రోధము - ప్రతిజ్ఞ

మొగమునఁ జేవురు మురువు నటింప
భుగ భుగ నిగిడి నిప్పులపొగ లెగయ
జొట జొట చెమటలు సోన లై కురియ
తటతట మని ఱొమ్ము తడఁబడు చుండ
కటకటా! యని యఱచుఁ గఱచి కన్నులను

దొట దొట నిప్పులు దొణఁగ హుమ్మసుచు
కాలాగ్నిరుద్రుఁడో కాలభైరవుఁడో
కాలసూర్యుఁడో లయకాలుఁడో యనఁగ
ర్జించి భీషణాకారుఁ డై యపుడు
నిర్జరుల్ వణకంగ నిలిచి యి ట్లనియె.—
"నిన్నాళ్లనుండి మాయెలనాఁగఁ గోరి
యున్న నే నుండంగ నూరక తాను
నన్నుఁ గా దని 1వచ్చి నలుఁ డెంతవాఁడు
క్రన్నన నాయింతిఁ గైకొని పోవ
నాకేశ! నీవేగునాఁ డొక్కమాట
నాకుఁ జెప్పక పోవ న్యాయమా నీకుఁ?
పోయినవా రెల్లఁ బొలఁతి వరించి
యాయెడ కేతెఱ కేట్లు వచ్చితిరి?
రులలో సుకలమానము గోలుపుచ్చి
రియింప వచ్చినవాఁ డానలుండు
మరులు వచ్చినా రని తాను బోక

---

1 యూర! 2 బోయినచోట నాపొలఁతి.

దమయంతి వరియింపఁ దా నెంత ఘనుఁడొ
మంచి దందుల కేమి మదిరాక్షిఁ గూడి
యెంచి తాఁ గాఁపురం బెట్టు చేసెడినొ
చూచెద" ననపుడు సురరాజు పలికె—
"భూచక్ర మెల్ల నేర్పున విష్ణుచక్ర
మెలమితోఁ బని సేయ నేలెడుబలియుఁ
డిల వానిసత్య మీరేడులోకముల
నారూఢి నెంతయు నాక్రమించినది
యారాజవరునిపై నలుగంగ వలదు
మహిలోన నతఁడు సామాన్యుఁడు కాఁడు
మిహిరకులాగ్రని? మేదినీశ్వరుఁడు
సంతతశ్రీమూర్తి సరససత్కీర్తి
మంతుండు నాచారవంతుండు ఘనుఁడు
వానిసత్య మేఁకొంగి వచ్చితి మిటకు
నానరనాయకుం డవనిలోపలను
నీకు సాధ్యుఁడు గాఁడు నీ కసాధ్యుండె

యోకలిరాజ! [1]నీపూరక యింకఁ
గోపంబువానిపైఁ గూడ దాఘాట
పాపంబు వచ్చు నీపని సేయఁ గూడ"
దన విని మఱియు రౌద్రాకారుఁ డగుచు
ననిమిషపతితోడ ననియె నాతండు
కనలి—"యీ రేడులోకముల నాకన్న
ఘనుఁ డెవ్వఁ డున్నాఁడు కంటివే నీవు
వెరవొప్ప నాపేరు విన్నమాత్రమున
హరిహర బ్రహ్మాదు లంతటివారు
వెఱచి చుట్టును రాక [2]వెఱచి యుండుదురు
గరుడ ఖేచర యక్ష గంధర్వ ఖచర
వర లైన నామాయ వర్ణింపలేరు
సురనాథ! నానేర్పుఁ జూచెద వింక
నలుఁ డనియొడియొకనరుఁడు నాయొద
నిలిచి యుండునె చూడు నీవు మెచ్చెదవు
దమయంతి నాచేతఁ దాఁ బడుపాటు

---

1 నీ వూఱుడు మింకఁ. 2 వెఱచి పాఱుదురు.

రమణి యెవ్వాతె పడు రాజ్యంబులోన
నేను గోరినయట్టినెలతను [1]వచ్చి
తాను గైకొని పోవఁ దానెంతఘనుఁడొ !
వానితోఁ జలపోరి వాని నేఁ బట్టి
పూని జూదం బాడ బుద్ధిఁ బుట్టించి
మాయలు చేసి యామఘిఁ నెడఁబాపి
పాయక పై నున్నబట్ట పోఁ జేసి
గారించి యిల గోఁచిగానిఁ గావించి
యారణ్యభూముల నలయంగఁ జేసి
మానిని నెడఁబాపి మనసు నొప్పించి
దీనత నొందించి తెలివిఁ దప్పించి
మాఱురూపము చేసి మహిమఁ దప్పించి
[2]కాఱించి యమితదుఃఖముల నొందించి
కుండఁగోఁకరిఁ జేసి కువలయేశులకు
వండి పెట్టఁగఁ జేసి వాని నీరీతి
చీకాకుపడ మాయ చేయక యున్న

---

1 మెచ్చి. 2 భూరిదుఃఖంబులఁ బొందంగఁ జేసి

నాకేశ ! వినుము నే నలునికి బంట
నౌదుఁ దర్కింపఁగా నందాఁకఁ గలిని
గా" దని యీరీతిగా మహాప్రతినఁ

కలి విదర్భకేగుట

బలికి యింద్రునితోడ బరువున నపుడు
నిలిచినచోటను నిలువంగలేక
ప్రాకటంబుగ విదర్భపురంబుఁ జొచ్చి
యాకోపమున నిషధాధీశుఁ డైనఁ
నలరాజచంద్రుని నయముగాఁ జూచి

కలి రంధ్రాన్వేషణముచేయుట

కలి యెంతమాత్రముఁ గదియఁ బోవెఱచి
యాతనిసత్యంబు నాతనిశౌచ
మాతనియాకార మంతయుఁ దెలిసి
కుతలాధిపుని జేరఁ గూడఁ దటించు
నతఁ డెందుఁ దిరిగిన నది యెల్లఁ గనుచు
నక్కడక్కడఁ గూడి యందంద తిరిగి

---

1 కలిరాజు నలరాజుఁ గదియరా ధనుచు.

కక్కసపడుచు శోకముఁ జెందు చుండె
నంతటఁ గొన్ని నాళ్లరిగిన నలుఁడు
ఆ నలుఁడు భార్యతో నివధకేగుట కనుజ్ఞనడుగుట ఇ
సంతసంబున భీమజననాథుఁ గాంచి
"'యిఁక మాపురంబున కేగంగవలయు
నకలంక ! నీపుత్రి నంపింపు" మనిన 720
"నటువలెఁ జేయుదు మవనీశతిలక!
కుటిలకుంతలఁ దోడుకొని పోవ కిచట
నుండు మన్నను మీర లుందురే" యనుచు
వెండియుఁ బలికి భూవిభుఁడు కుమారి
నాయెడఁ బొడగాంచి [2]యంత ని ట్లనియె.—
"నోయమ్మ ! [3]నీమగఁ డొగిఁ బురంబునకుఁ
బోవలె ననె నీవు పోయి ర" మ్మనిన

---

1 పుడమీశ ! పురమునకుఁ బోవంగవలయు.
2 యప్పు డి ట్లనియె.—
3 నీవిభుఁ డొగిఁ.

[1]వావిరి దమయంతి వగచుచు నపుడు
తల్లియొద్దకు వచ్చి తనమానసమునఁ
దల్లడించుచుఁ బల్కెఁ "దండ్రి న న్నిపుడు
తనయల్లుఁ డూరికిఁ దర్లిపోఁ దలఁచి
నను వెంట నంపుమన్నాఁ డదిగాన
నాతనివెనువెంట నంపుదు ననుచు
నాతోడ నెఱిఁగించినాఁడె యోయమ్మ!"
యనపుడు తనపుత్రి నతివ కౌఁగిటను
నునిచి హా! యని యేడ్చి "యోయమ్మ!" యనుచు

---

1 వావిరి హా! యని వా విచ్చి యేడ్చి
యొయ్యన తమతల్లియొద్దకు వచ్చి
యయ్యోడ నేడ్చుచు నతివ యిట్లనియె.—
'ఓతల్లి! యిపుడు మాయూరికిఁ బోవ
నాతఁడు నన్ను రమ్మని చెప్పె ననుచు
నాతండ్రి చనుదెంచి నన్ను బొమ్మనుచు
నాతోడ నెఱిఁగించినాఁడె యోయమ్మ!"
యనపుడు తనపుత్రి నపుడు కౌఁగిటను

"నను బాసి పోయెదే [1]నాముద్దుచిలుక!"
యని తల్లి పుత్త్రియు నందంద యేడ్వ
దమయంతిదాదులు దాసజనంబు
గుమిగూడి యందఱు కో యని యేడ్వ 740

భీమరాజు కుమరితకు ధర్మము లుపదేశించుట

జనుదెంచి భీమభూజనానాయకుండు
తనపుత్త్రి నూరార్చి తనయింతిఁ దెలిపి
దాదుల వారించి దమయంతిఁ జూచి
యాదరంబునఁ బల్కె "నది యేమె తల్లి!
యేల యేడ్చెదవు నీ కేమిటఁ గొదువ
లాలితసౌందర్య[2]లక్షణాఢ్యుఁడు
ఇల నేడుదీవుల నేలెడురాజు
నలరాజచంద్రుఁడు నరలోకనాథుఁ
డట్టిభూనాయకుఁ [3]డతివరో! నిన్ను
నెట్టనఁ జేపట్టు నీ కేల వగవ 750

---

1 నాముద్దులాడి.

2 లక్షణాన్వితుఁడు; లక్షణోన్నతుఁడు. 3 డలివేణి!

నరలోకసుతుఁ డైననలచక్రవర్తి
యరయ నీవలన నా కల్లుఁడై యొప్పె
పెక్కుకాలము నాకు బిడ్డలులేక
[1]మక్కువ నిను గాంచి మాన్యుండ నైతి
సురనాయకుల [2]నేఁడు చూడంగఁ గలిగెఁ
గర మొప్పఁ జికిర్తి గలుగంగఁ జేసి
ఇందీవరాక్షి! నీ విందును నందుఁ
బొందుగా వచ్చుచుఁ బోవుచు నుండు
మమ్మరో? నీయన్న నంపుదు వెంట
సమ్మదంబునఁ బోయి [3]చనుదెమ్ము నీవు
మనమున దుఃఖంబు మాను మోయమ్మ!
నినుఁ జూడ కెన్నాళ్లు నిర్వహించుదునె
పెనుపొంద వెంటనే బిలువనంపింతు"
నని బుజ్జగించుచు [4]నాదరబుద్ధిఁ
దనపుత్త్రి నలునకుఁ దగనొప్పగించి

---

1 తక్కక నినుగంటి తనయ నీవలన 2 నెల్లఁజూడంగఁ గలిగె. 3 చయ్యన రమ్ము. 4 నాదరంబునను.

తనయకు నరణంబు తనియంగ నిచ్చి
పోయి రమ్మని పల్కఁ బొలఁతి శోకమును
బాయక తమతల్లి పదముల వ్రాల
గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి కోర్కి దీవించి

తల్లి కుమారితకు బుద్ధులు గఱపుట

చెచ్చెర బుద్ధులు చెప్పంగఁ దొడఁగె.— 770
"మతితోడ గురుభ క్తి [1]మాన కెల్లపుడు
సతతపతివ్ర తాచర్య ల విడకు
[2]పతిమాట నడుచుచుఁ బరిచర్య చేసి
పతిని శ్రీపతిఁగాఁగ భావింపు మమ్మ!
వసుమతి మనసరివారలలోనఁ
బొసఁగ సత్కీ ర్తులఁ బుట్టింపు మమ్మ!
మదిరాక్షీ! చెలువంద మనవంశమునకు
వదలక మఱియొకవన్నె దేవమ్మ!
కుసుమకోమలి! బంధుకోటి కీ ర్తింప
వసుమతీశుఁడు మెచ్చ వ ర్తింపు మమ్మ! 780

---

1 మఱిక కెల్లపుడు 2 పతిమాట కలనైనఁ బాయక వినుము.

సరసత నాథుండు చనవిచ్చినపుడు
నరిమురిఁ బలుమాట లాడకు మమ్మ!"
యని ముద్దుఁ బెట్టి చయ్యన బుద్ధి చెప్పి
మునుకొని మోమున మోమునుజేర్చి
"నాయమ్మ! నాకూన! నాముద్దుచిలుక!
పోయి ర"మ్మనవుడు పోయి తండ్రికిని
మ్రొక్కినదీవించి మొగి బుద్ధి చెప్పి
గ్రక్కున నవరత్నఖచితమాశిబిక
లోలోన నీరేజలోచన నునుప

— ఆ నలుఁడు నిషధకు భార్యతోఁగూడ నేగుట —

నాలోన నలుఁ డొక్కయరదంబు నెక్కి 790
మామను వీడొక్కని మగువయుఁ దాను
బ్రేమతో దమనుండు వెంబడి రాఁగ
కరిరథ్యభటఘోటకంబులు గొలువ
వరుస ముప్పదిరెండు వాద్యముల్ మ్రోయ
వారక భటులు కైవారంబు సేయ
వారకామిను లిరువంకల నాడఁ

జేరి పుణ్యాంగనల్ సేసలు చల్ల
ధారుణీసురులు బాంధవులు కీర్తింప
దివినుండి దేవతల్ దీవించుచుండ
నవనిఁ బువ్వులవాన లంతటఁ గురియ 800
మనుజేంద్రుఁ డిటువంటి [1]మహిమ శోభిల్లఁ
జనుదేర నప్పుడు సంభ్రమం బెసఁగఁ
బురమువా రెల్ల దుప్పొంగుచుఁ గూడి
[2]వరుసతో నెదురుగా వచ్చి నీటింప
పరివారజనములు భక్తి సేనింప
నరపతి తనపట్టణముఁ బ్రవేశింపఁ
బౌరకాంతలు దమయంతిని జూచి పర్ణించుట లు
బురసతీజనము లప్పుడు వేడ్క లలర
గురుతర ప్రీతిచే గుంపులు గూడి

---

1 మహిత సంపదలఁ.

2 వరుసతో నెదురేగి వడి సంతసమున
కరములు ముకుళించి కడుభక్తిమీర
కరమొప్పఁ గొంపోవఁగా రాజవీథిఁ
బురసతీజనము లప్పుడు వేడ్కలలర.

దమయంతిఁ గనుఁగొని తమలోనె తామ
ప్రమద మెలర్పఁగా బలికి రి ట్లనుచు— 810
"నీమానినీమణి నిదె చూడరమ!
రామాభిరామ నిర్భరపుణ్యసీమ
సీమ కా దిది మంచి చెలు వైన లేమ
లేమ కా దిది మంచి లేమావికొమ్మ
కొమ్మ గా దిది మంచి కులుకు కెంజిమ్మి
తిమ్మిగా దిది మంచి తావిపూలతిక
లతిక గా దిది మంచి లావణ్యప్రతిమ
ప్రతిమ గా దిది పుష్పబాణునిదంతి
దంతి గా దిది రతి తగ మెచ్చుకాంత
కాంత గా దిది నీటు గలభోగికన్నె 820
కన్నె గా దిది మెచ్చు కనకంపుఁ దిన్నె
తిన్నె గా దిది తావి తేటపన్నీరు
నీరు గా దిది చిన్ని నెలఁతాజుతీరు
తీరు గా దమ్మ యీ దేవిలావణ్య
మంతయు వర్ణింప నలవియే మనకు

వింతగా" నని యిట్లు వేవిధంబులను
వినుతింప నలమహీవిభుఁ డివ్విధమునఁ
దనరారు శుభముహూర్తంబున నతఁడు
నగరుఁ బ్రవేశించె నాతియుఁ దాను
జగతీశులును మహాజనులు బాంధవులు
హితులు మంత్రులు పురోహితులును దదను
మతి నేఁగి రట తమమందిరంబులకు

ఆ దమనుఁ డూరి కేఁగుట

అంతట దమనాఖ్యుఁ డామహీశునకు
సంతసంబున మ్రొక్కి "జననాథ! యేను
పొలుపొంద నూరికిఁ బోయి వచ్చెదను
కలకంఠి దమయంతి కన్యకామణికి
వయసు మిక్కిలి లేదు వసుధాతలేశ!
దయ నేలకొమ్ము బిత్తరిని మమ్మెంచి"
యని విన్నపము సేసి యా దమయంతి
గనుఁగొని "మది బుద్ధి గలిగి భూవిభుని
మర్మంబు లెఱిఁగి సమ్మతి భక్తి వెలయ

నర్మిలి నడుపుము నయముతో నీవు
అరయంగ నూరికి నరిగెద" ననినఁ
దరళాక్షి తనయన్నఁ దప్పక చూచి
[1]కన్నుల గురుబాష్పకణములు దొరుఁగ
"నిన్నాళ్లివలె నుండ కిఁక బుద్ధి గలిగి
మన్ననఁ బ్రజలెల్ల మహి మెచ్చి పొగడ
నన్ని కార్యంబుల నరసి సద్భక్తిఁ
గల్లిదండ్రులమాట దాఁటక రాజ్య
మిల్ల నేలుము ప్రజ లెద సంతసిల్ల
చ్చుకీర్తులచేత మెలఁగు మోయన్న!
విచ్చేయు" మనుడు వేవేగంబె యతఁడు
తనబలంబులు గొల్వఁ దనపురి కరిగి

నలదమయంతుల విహారము

అంతట నిషధేశుఁ డా దమయంతి

---

1 కన్నులఁ గడుబాష్పకణములు దొరుఁగ.

2 మనుజేశుఁ డంత యామఘవను గూడి
జననుతం బగునట్టి సరసులయందుఁ

తనతండ్రిఁ గూడి భూతల మేలుచుండె.
సంతసంబునఁ గూడి సరసులయందుఁ
గేళీవనములందుఁ గృతకాద్రులందు
మేలిమిపొదలందుఁ మేడలయందు

నిరుపమానవిభూతి నితరంబు నిట్లు
సురతభాసురకేళి సొక్కి సోలుచును

శ్రీరామచంద్రునిరీతి సంప్రీతి
ధారుణీచక్రంబు దగ నేలుచుండె.

అని యిట్లు బృహదశ్వాఁ డాధర్మజునకుఁ
బెనుపొంద మున్ను [1]తా విన్నమార్గమున

వరుసతో నలచక్రవర్తిచరిత్ర
సరసులు మెచ్చ విస్తారంబు గాఁగ

వినుతవాక్యంబుల వెలయంగఁ జెప్పె
ననుచు వాధూలగో త్రాబ్ధిచంద్రుఁడు
చిరకీర్తివంతుఁ డాశ్రితకల్పతరువు
కరుణాపయోనిధి కందాళదొడ్డ 87

---

1 చెప్పిన మార్గమునను.

యాచార్యునకు శిష్యఁ డైనట్టివైష
వాచారతత్పరుఁ డతిదయాపరుఁడు
శాలుపుమూఁకీన చక్రపురివిహారుండు
వలనొప్ప నతనికి వరకుమారుండు
అకలంకమానసుం డమితపుణ్యుండు
సకలవైష్ణవపాదసంసేవకుండు
రంగనామాత్యుండు రాజపూజితుఁడు
సంగీతసాహిత్యసత్కళావిదుఁడు
సరససత్కవివరసద్భూషణుండు
అరయంగ నాతని కనుఁగుసోదరుఁడు 880
తనరిన యంత్రవిద్యాప్రవీణుండు
జనలోకవిదితుండు సజ్జనహితుఁడు
తిరువేంగళార్యుండు ధీరాగ్రగణ్యుఁ
డరయ నాతనిపుత్రుఁ డబ్ధిగంభీరుఁ
డమలమానసుఁడ విద్యావిశారదుఁడ
రమణ నే వరకవి రాఘవాహ్వాయుఁడ
నరహరి ఘటికాద్రినాథునిపేరఁ

బరువడి నే నాంధ్ర భాషలఁ [1]దెలియ
నవని శ్రీహరిదాసు లైనట్టి సరస
కవులసత్కృప నాకుఁ గలుగుటఁ జేసి 890
యీ నలకథయందు నిది పూర్వభాగ
మేను రచించితి నీచరితంబు
నెవ్వారు చదివిన నెవ్వారు వినిన
నెవ్వారు వ్రాసిన నీశుని కరుణ
నాయురారోగ్యంబు లైశ్వర్యములను
బాయకుండఁగఁ బుత్రపౌత్రసంపదల
నాచంద్రతారార్కు లై యుందు రెలమి
భూచక్రమున మఱి పూజితు లగుచు. 898

ఇది ద్వితీయాశ్వాసము.

నలచరిత్రము పూర్వభాగము సంపూర్ణము.

---

1 వెలయ.

పలగఁబొఁటెను గండపాలికాయుగళ
మలివేణి ముఖచంద్రుఁడమృతంపురసము
చిలుకుచందంబునఁ జిట్టము లెసఁగ
గగనభాగంబు సాకారమై యొప్పు
పగిదిఁ గౌఁదీఁగె చూపట్టె నానాఁటఁ
[1]బొలుపొంద నవమాసములు పూర్ణ మైన
వలర సమస్తగ్రహంబులు వరుసఁ
దప్పక తమతమతావుల నుండ
నప్పుణ్యలగ్నంబునందు నయ్యింతి
[2]మరునిభుం డైనకుమారునిఁ గనియెఁ
బురుహూత[3]సమునిఁ దత్పుత్రునిఁ జూచి
పరుతరమతి తనకులగురు వైన
గురువు వసిష్ఠుని గోరి రప్పించి
ధారుణీసురుల బాంధవుల నాగరులఁ
గూరిమి నందఱఁ గూడ రప్పించి

---

1 బొలతికి నవమాసములు. 2 మారునివంటి కుమారునిఁ. 3 సముఁడైన భూవల్లభుండు.

యంతట గురునాథుననుమతంబునను
సంతోషచిత్తుఁ డై జాతకర్మంబు
నలరంగఁ జేయించె నపుడు పుత్త్రునకుఁ
జెలువు మీఱఁగ నింద్ర సేనాహ్వాయంబు
నొనరంగఁ బెట్టి పుత్రోత్సవం బెల్ల
ననురక్తిఁ జేయించె నపుడు భూసురుల
కాదిభూదానకన్యాదానములను
గోదానములఁ జేసి కుతుకం బెలర్పఁ
దక్కినవారి కందఱ కభీష్టముల
మక్కువ నొసఁగి యిమ్మహి నేలు చుండె. 50

కలి చింతించుట

అది యెల్లఁ గనుఁగొని యాకలిపురుషుఁ
డెదలోనఁ జింతాసమేతుఁ డై యపుడు
"దమయంతితోఁ గూడ ధారుణీశ్వరుఁడు
కొమరుని బడసి యీకుంభిని నెల్ల
నేలుచున్నాఁడు నే నిట వచ్చి యెంత
కాల మాయెనొ ఇంత ఘనుఁ డౌట యెఱుఁగ

నెఱిఁగిన నే నేల యిందు వచ్చెదను
హరిహర బ్రహ్మాదు లంతటివారి
నామాయఁ బడవైతు నరులు నా కెంత
యేమిసేయుదు నింక నేవిచారంబు
కొమరువల్లను జెడ్డకోమటివలెను
దెమలక [1]వెనువెంటఁ దిరుగఁ బోయెదను
ధనజాక్షికిని స్వయంవర మన్నమాట
విని దాని వరియింతు వేవేగ ననుచు
పురుహూతుకడ కేల పోయి చెప్పితిని ?
సురనాయకుఁడు మున్ను సుదతిని గోరి
పోతిమి నీవేల పోయెద వనుచు
నాతోడ నతఁ డేల నవ్వుచుఁ జెప్పెఁ
గోపించి యప్పుడా కుధరారితోడ
నేపునఁ జలపట్టి యేగతి నైనఁ
గలఁచి కాఁజేంచెదఁ గాక నే ననుచుఁ
లుదెఱింగుల నేల పంత మూడితిని

---

1 నే వెంటఁ.

పురుహూతుఁ డప్పుడే పోవ ద్రటించు
సరసతఁ బలుమాఱు చాటించి చెప్పె
వీఁకతో నామాట వినక వచ్చితిని
నాకేశుఁ డేమని నవ్వునో ? యెఱుఁగ
నితఁ డనాచారంబు లెన్నండు చేయు
నతివేగ నే నెప్పు డంటఁ బోయెదను
తనవల్లఁ బొసఁగని తప్పులు గలవె"
యని యని తలపోసి యంతలో రోసి 80
"యింత కాలము గాచి యిఁక నేను బోవఁ
బంతంబు గా ది దేపట్టున నైనఁ
జేరి యీ ప్రతిన నేఁ జెల్లింప కున్న
నారయ నన్నుఁ గా దండ్రు లోకములఁ"
నని యిట్లు మదిలోన నందంద తలఁచు
చును గాచి యుండె నశుద్ధిఁ గోరుచును.

ఆ దమయంతికి పుత్రీజననము

అంతటఁ గొన్నాళ్ల కాదమయంతి
కాంతాలలామంబు గర్భంబుఁ దాల్చి

సానఁ బట్టినమరుశరమో యనంగ
మానుగా నొక్క [1]కుమారితఁ గనియె. 90
ధరణీశుఁ డప్పుడు తనతనూభవకు
నరుదార జాతకకర్మాదుల నెల్ల
నేత్రోత్సవంబుగా నిఖిలంబు [2]దీర్చి
పుత్త్రికోత్సవ మిట్లు బుధు లెన్న నడపి
చెన్నుమీఱఁగ నింద్ర సేనాహ్వాయంబు
[illegible]న్నియ కిడె ధరాకాంతుఁడు వేడ్క
నటి నశ్వమేధాదియజ్ఞముల్ సేసి
కుటిలుల నడఁచి సద్గుణుల రక్షించి
యాచారవంతుఁ డై [3]యతిథర్మబుద్ధి
రూచక్ర మెల్ల నేర్పున నేలుచుండె 100

కలిమాయ

1 కుమారిని. 2 దీర్చె. 3 యఘుము ల డంచె.

దడియక పడి యున్న ధర్మేతరుండు
ముదమున నది దెల్లముగ నిరీక్షించి
యదయుఁ డై "తనకార్య మంత యీడేఱె"
నని [1]పొంగి తనదు మే నంతయుఁ దాఁచి
పనివడి సూక్ష్మరూపమ్ము ధరించి
యొడలున భార మై యుండక యెప్పు
డుడుగక యచ్చోట నూతఁగా నిలిచె. 110
అది [2]గానలేఁ డయ్యె నవనీశ్వరుండు
విదితసత్కర్మముల్ వేగ తీర్చుచును
నిర్మలచిత్తుఁ డై నెలఁతయుఁ దాను
ధర్మంబు దప్పక ధర నేలుచుండి
యొకనాఁడు నలవిభుం డుత్సాహి యగుచు
నకలంకరత్న [3]సింహాసనసీమ
నిరుగడ హితపురోహితమంత్రి వంశ
గురులు గొల్వఁగ నిండుకొలు వున్న వేళ

---

1 మెచ్చి. 2 గానలేక యా యవనీశ్వరుండు.
3 సింహాసనంబునను.

{ కలి మాయాకిరాతవేషంబున నలునిదగ్గఱకు
వచ్చి వేటకువచ్చుటకు బుద్ధిబుట్టించుట. }

కలి తనరూపంబు కఠినరూపంబు
గలయొకబోయయై కనుపట్టి నపుడు
కుఱుచవెండ్రుకలపైఁ గుళ్లాయిఁ బెట్టి
గుఱుతుగాఁ జిగురుటాకులుగొన్ని పట్టి
పాఱెకు ముదురుమీసముల నుల్లుచును
శరనఁ జనుదెంచి భూనాథుఁ గాంచి
ము వంద మింటికిఁ జే యెత్తి మ్రొక్కి
ములకలఁ దనజాతిమాటల ననియె—

'వినుఁ సామి నా చిన్నవిన్నపం బొకటి
ఘన మైన దేవర ఘన మైనదొరవు
ం మున్నపుఁబమున మృగములు పెక్కు
సామి కైన గణింప శక్యంబు కాదు
న్ను బోతులు మఱి పుపపుటేనుఁగులు
లు సింగముల్ తోలఁగక యుండు

మేమున్న యడవిలో.

లేడిపిల్లలు దుప్పు లేనూఁకోట్లు
కూడి మిన్నులఁ దాకుఁ గుప్పించి దాఁటి
పందులు నదులవెంబడి ద్రవ్వుచుండుఁ
గుందేటిఁ గుంపులు కుప్పించి దాఁటు
నెలుఁగులు చీమల నెగఁ బీల్పుఁ బుట్ట
బిలములఁ గుహాలందు బెబ్బులుల్ చిఱుత
పులులు గోండ్రిలుచుండు భూరుహాగ్రములఁ
బెళగువ్వలును గండభేరుండములును 110
లావుకల్ చిలుకలు లకుముకుల్ జిలుఁగు
పావురంబులు సాళువపుడేగగుములు
పొలుపొందు బహుమృగంబులు ఖగంబులును
గల విట్లు మే మున్న కాంతారభూమి
నా వింత లన్ని యే మని విన్నవింతు
భావించి కన్నులపండువుగా గ
మేటిఘోటక మెక్కి మృగయులతోడ
వేఁట లాడఁగ మీరు వేంచేయవలయు"

ననవుడు మోదించి [1]యాత్మ నూహించి
యొనరంగ వానికి నుడుగర లిచ్చి
"యరుగును రేపటి కాలాగె మేము
నరుదెంచెదము వేఁట లాడంగ" ననిన
విని బోయవాఁ డంత వేవేగఁ గదలి
చని పురి వెడలి యిచ్చ నదృశ్యఁ డయ్యె
ననుజేంద్రుఁ డంతట మంత్రినిఁ జూచి
"యనుక్తితో వేఁట లాడంగ వలయు
మనము రేపటికి సమ్మవము దైవా"
నని పల్కు చుండఁగా నంతలోపలను
ఁపుల తేజము మాని వెసఁ గప్పు మూఅ
యపరభాగంబున నర్కుండు గ్రుంక
జగతీశ్వరుఁడు కొల్వు చాలించి లేచి
నగరిలోపలి కేఁగె నయమార్గమునను
వలిరేఁగి యంతలో నాల్గు దిక్కులను
లు వైనచీఁకటుల్ పర్వె నందంద

---

1 యమ్మహీనాథుఁ, డొనరంగ.

కలువలు వికసించెఁ గమలముల్ మొగిచెఁ
దళతళ వినువీథిఁ దారలు పొడమె
నంతఁ జంద్రోదయం బైన నిద్ధాత్రి
నెంతయు వెన్నెల లెసఁగె నా పిదపఁ
గమలబాంధవుఁడు నిక్కముగ నీ దిశకు
నమరంగ నిదె వచ్చు నని పల్క వచ్చు 170
వేగువాఁడును బోలె వెలి వేగుచుక్క
బొగుగాఁ బూర్వదిగ్భాగంబునందుఁ
జూపట్టె నంతలోఁ జుక్కలు మాసె
నేపు మీఱఁగ పక్షు లెలుఁగిచ్చి కూసెఁ
దరిగెఁ గేళీగృహాంతరదీపరుచులు
పొరిఁ బొరిఁ గుక్కుటంబులు కూయఁ దొణఁగె
ముద మంది తామరల్ ముఖములు విచ్చెఁ
బొదలక కల్వగుంపులు చింత నొందెఁ
పొరిఁబొరి పాములు పుట్టలఁ జేరెఁ
దటు చైనభూతముల్ తల సూప వెఱచెఁ 180
దనరినయింద్రనందనవనంబునను

ఘనతఁ బూసిన కింశుకంబో యనంగ
నరుణోదయం బయ్యె నంతలోపలను
ధరణీసురులచేతఁ దాఁ బూజఁ గొనుచుఁ
దపముల మెచ్చు నెత్తంబుల నేహ్వాచ్చు
తపనుండు పూర్వాభూధర మెక్కెనంత

నలుఁడు వేఁటకుఁ బోవుట

లరాజు మేల్కాని నగరు వెల్వోడలి
వెలయంగ సంధ్యాదివిధు లొప్పఁ దీర్చి
కుంకుమఁ బన్నీరుఁ గూర్చినగంధ
పంకంబుఁ దనమేన బాగుగా నలఁది 190
లువుగాఁ గస్తూరినామంబుఁ దీర్చి
లఁగుచు విరిసరుల్ సిగ నిండఁ దుఱిమి
యసవన్నెరుమాలుఁ బొందుగాఁ జుట్టి
సరిలేనిరత్న భూషణములు పెట్టి
రుస బంగరువ్రాఁత వ్రాసినజిలుఁగు
రిగెదుప్పటి మొల సరగునఁ దాల్చి
ాటించి కస్నులపండువుగాఁగ

వేఁటశ్వంగారంబు వెలయంగ మించి
యపరిమితోత్సాహుఁ డగుచు నలుండు
*సపరివారుండయి చనుదెంచి యపుడు
[1]విపినయాత్రాభేరి వేయించె నంత
అపుడె యీ బ్రహ్మాండ [2]మగలిన ట్లయ్యె
భూతల మదరె నభోవీథి బెదరె
భీతిల్లె గ్రహములు బెగడె భూతములు
జలధులు గలఁగె నక్షత్రముల్ రాలెఁ
గులగిరుల్ గదలె దిక్కుంభీలు వ్రీలె నపుడు
శత్రురాజన్యులు సకలంబు డించి
మిత్రుల డించి నమ్మినవారి డించి
హయముల డించి భటావళి డించి
రయమున వారణరథముల డించి
కొందలు కొండల గురుతరాటవులఁ
గొందలు పట్టిరి గుండెలు చెదరి
చపలతఁ బ్రజలు మూర్ఛలనొంది రంత

1 విపరీతముగ భేరి. 2 మదరిన.

నపరిమితోత్సాహు లై వేటకాండ్రు
కుటుచమిాసమ్ములు గుజ్జురూపములు
బిరుసైనమేనులు పెద్దపిక్కలును
చిటుతవీనులు నెఱ్ఱిజీర్ణకన్నులును
గురువిందపూసలఁ గొమరొప్పు పేర్లు
నెఱిమించఁ దిలకించు నీలిదట్టులును
ఎఱుచ కాసెలచెంగుకొసలు బిగించి
పట్టుచుంగులు మిాఁదఁ బ్రబలి తనర్పఁ
జుట్టుకాసెలు నిండ సురియలు చెక్కఁ
సడెములు మొలఁ జెక్కఁ బిరుదుమాట్లు
నెడగొందువీనుల బిల్లులు కట్టి
కడిఁదిమెకంబులు గఱివకయుండఁ
దడబడఁ బౌములు తరుమక యుండ
వల నైనబదనికల్ వాకట్టువేళ్లు
తలముళ్లఁ దిరముగాఁ దాల్చి మేనులకుఁ
జుఱుచుగా [1]మించుదంతపుబిల్ల నమరు

---

1 మంచి.

చిఱుత కాసెలు వలచెంపల [1]నమర
వలలబండ్లును పోగువారుమోకులును
బలువాఁడి మీఱినపండిబలెములు
జిగురుకోలలు మేటిచిక్కములు లురులు
తెగ నీలిమబ్బులఁ ద్రిప్పుడు త్రాళ్లు
పిగిలిచెం డ్లమరినపెద్దయీ టెలును
జిగివెండికట్లచేఁ జెలఁగుసింగిణులు
మెలపుసింగంబులమీఁదను గదియఁ
గలిగినవేఁటకుక్కలను బంగారు
గొలుసులఁ బట్టించి ఘోరాననములు
గలిగి భయంకరాకారు లై వెడలి
రంతట నలవసుధాధీశుఁ డధిక
సంతోషమున మణిస్యందనంబందుఁ
దనయుండు మంత్రియుఁ దనకూర్మసతియుఁ
దనుఁ గొల్వఁగా బ్రమోదంబున నెక్కి
భేరి వేయించెను పృథివి కంపింప

---

1 చెరివి.

వారక దొర లిరువంకలఁ గొలువ
జనవల్లభుఁడు వేఁటఁ జను దెం చెనపుడు

వేఁటకాండ్రయుత్సాహములు

గొనకొని నల్లనికొండలో యనఁగ
కరమొప్ప నవ్వేఁటకాండ్రు వేవేగ
అరదంబుముందఱ నందంద రాగఁ
"బలుసింగములనైనఁ బొఱకీ పోనీక
చలమున గుండియల్ జాఱఁ గుమెవము
పులి నైన గవి జొచ్చి పొట్టేలివలెను
యిలమీఁదఁ బడి కుప్ప లియ్యాడ్చి తెచ్చెదము
మదగజంబుల నైన మదము లడంచి
పదపడి విడువక పట్టి తెచ్చెదము
దొరసి మిన్నుల బొఱు దుప్పుల నైన
బిరబిర ఖండించి పెఱకి తెచ్చెదము
[1]హరివరాహంబుల నందంద తఱిమి

---

1 అట్టిట్టు పోనీక యడవిపందులను
పట్టి బల్లెంబుల పాలుచేసెదము"

జిరజిరఁ గండలు చెండి తెచ్చెదము
పులులఁ గాననములఁ బోనీక చేతి
బలిమి బలెంబులపాలు చేసెదము
ధరణీశ!" యనుచుఁ బంతము లాడుకొనుచు

నలుఁడు వేఁటాడుట

నరుగుచో నెదుట నింపయి మాతులుంగ
భల్లాతకీ పారిభద్ర మధూక
సల్లక కురవక సాల హింతాల
బదరి తింత్రిణి బిల్వపాటలీ క్రముక
కదళీ వ టాశ్వత్థ ఖర్జూర లుంగ
పనస పిప్పల నింబ బంధూక సరళ
ఘనసార తాళ మాకందాదితరులు 270
ఘనపదం బంటి చుక్కల రాయు చుండ
గొనకొని ముప్పిరిఁ గొనుచు నేలాది

అనియని పంతంబు లాడుచువారు
చనుదేర ముందర చందనకుటజ
భల్లాతకీ పారిభద్ర మధూక

మల్లికాదికలతల్ మహిజకుంజముల
నల్లన రవికశ్మి యడరనియిరుల
నడవిఁ బ్రవేశించి యారాజవిభుఁడు
కడువడి మేఘముల్ గర్జించినట్లు
ముదమొప్ప శింజిని మ్రోయించె నపుడు
బెదరె మృగావళి భీతిల్లి కలఁగి
పిలపిల చెవు లెల్ల బిక్కరించుకొని
సొలసి నల్దిక్కులు చూచుచు నుండ
పిడుగులకంటెను బెడిద మైనట్టి
కడువాఁడితూపు లొక్కట నలుం డేయఁ
దనువుల నాఁతినఁ దత్తరించుచును
గొనప్రాణములఁ దన్ను కొనెడియేనుఁగులు
విలవిలఁ బ్రాణముల్ విడుచుసింగములు
బలునెత్తురులఁ దోఁగి పడెడుబెబ్బులులు
వడి మెడల్ దెగి నేల వాలుదుప్పులును
భడిభడి షోలేక పడుగండకములు

యుఁడములు దెగి [1]నేల నొరగుదున్నలును
శిరములు దెగి పడుసింగిలీకములు
పలుమాఱు గూయుచుఁ బడెడుజింకలును
దెలియక భయమునఁ ద్రెళ్ళునక్కలును
యవనిపైఁ బడి పొరలాడుపందులును
తవిలిన పొదలలోఁ దాగుకుండేళ్ళు
నీరీతి మృగముల నేపడగించి
ధారుణీశ్వరుఁ డంత దయఁ దాల్చి [2]నిల్చి
వేట చాలించిన వేటకాం డడవి
దాఁటించి మదిఁ దప్పి దారినయట్టి
ఘనమృగంబులమీఁదఁ గదియుచు భీతిఁ
గొనఁగ నేపుల నుసికొలిపి బాణములఁ
బదమును ఖండించి పార్శ్వముల్ నఱికి
రదములు గెడపి కరంబులు ద్రుంచి
నఖములు దునిమి [3]ఖడ్గములు ఛేదించి
ముఖములు చెక్కి కొమ్ములు నుగ్గు చేసి

---

1 పదునురుఖడ్గములును. 2 యపుడు. 3 కర్ణములు భేదించి.

నడుములు నఱికి చూర్ణంబు గావించి
తొడలు చెండాడి కుత్తుక లుత్తరించి
ముక్కులు చెక్కులు మూఁపులు తలలు
ప్రక్కలు పిక్కలు బరులును దరలు
కరములు నురములుఁ గాళ్లును వ్రేళ్లు
శిరములు పిఱుఁదులుఁ జెవులు ఫాలస్థు
లత్తఱి యిది నిది యని చెప్పరాక
కత్తులపచ్చడిగాఁ గోసి రట్లు
తుత్తుమురై రూపు దోఁపక కలిసి
నెత్తురుమడుఁగుల నెఱఁ దేలి యాడ
వలలొడ్డి యురులొడ్డి వాఁగులు గట్టి
కలయ మచ్చులు చల్లి కనుమలు గట్టి
యేజాతి విహగంబు లేరీతిఁ బలుకు
నాజాడపలుకుల నపుడు పిల్చుచును
దిరుగుడు త్రాళ్లను దెఱఁగొప్పఁ గట్టి
యురులొడ్డి జిగురుల [3]నుసురుగాలములు

---

1 వాలంబు. 2 పట్టు లేయేరీతిఁ. 3 నుదుటుగాలములు.

సాళువంబుల మేటి జక్కవంబులను
లాలన నాడెడు లావుకంబులను
కమఁజుల జిలుకల గ్రొంచపక్షులను
భ్రమయించుపూ రేండ్లఁ బొవురంబులను
బెళగువ్వాలను గొంగపిండులు నిట్లు
పులుఁగుల నన్నిటి బోరన: బట్టి
వేట చాలించి యాపృథివీశుకడకు
మేటిదంతంబులు మేటి[1]జల్లులును
కరిశిరంబులలోని ఘనమౌక్తికములు
వరుసతోఁ బునుఁగు జవ్వాది కస్తూరిఁ 330
గడువేడ్కఁ గొని తెచ్చి కానుక లియ్యఁ
దడయక యవియెల్ల దమయంతి కిచ్చి
పఁగంగ వారికి [2]బహుమాన మిచ్చి
మురువునఁ దనమంత్రి మోము వీక్షించి
"తలఁపున నీ వేఁటతమకంబు కతనఁ
దలకొని మన మెంత దవ్వు వచ్చితిమి."

---

1 పిల్లులును. 2 బసదనం బిచ్చి.

నలుఁడు పుణ్యమునఁ గొలనుఁ జూచుట

యనుచును దనపురి కరుదెంచునెడను
దనరినవనదేవతలు వేడ్కఁ జూచు
[1]బా హ్యమైన నిర్దింపుస్ఫటికదర్పణము
లాగున నీలోత్పలంబులచేతఁ
దటు మైన కమ్మగొందమ్ములచేత
మెఱుఁగు నీలపుగుండ్లమెచ్చనితీరు
మెఱయించు మేటితుమ్మెదగుంపుచేత
కరమొప్పు మంచి చెంగల్వలచేతఁ
బైఁడిఱెక్కలు గలపక్షులచేత
వాఁడిగోరుల గోరువంకలచేత
బలువుగా నున్నట్టిబకములచేత
సలలితం బగుక్రౌంచసంఘంబుచేతఁ
గ్రమ మొప్పఁ జక్రవాకంబులచేత
రమణీయమై తదారావనీరంధ్ర
కలకలశబ్దసంగత మైనయొక్క

---

1 బాహ్యమైన వస్త్రపుస్ఫటికదర్పణము.

కొలను గనుంగొని కువలయేశ్వరుఁడు
తరుణియుఁ దాను నత్తరిఁ దేరు డిగ్గి
కరతలంబున మంతి కర [1]మూఁతఁగొనుచుఁ
జలజాకరము సొచ్చి జలములఁ గ్రోలి
యలరంగ నచ్చోట నతిచిత్రముగను
[2]జెలువు మీఱఁగ జగజెంపుగాఁ బ్రబలి
విలసిల్లుసహకారవృక్షంబునీడ
సరసిజపత్త్రముల్ చాలంగ నెఱపి
యొరపుగాఁ దలిరాకు లొనరంగఁ జేర్చి 360
పఱచిన మృదుచారుపానుపుమీఁద
ధరణీశుఁ డతులమోదంబుతోఁ దనుతను
దలఁపున దనయింతి దమయంతితొడలు
తలగడగాఁ జేసి తగ విశ్రమించి
గురుతుగా మరువంపుఁగొనలను వచ్చు
సురటి వట్రువగాలి సుడియంగఁ ద్రిప్ప
నలతతోఁ గనుమోడ్చునంతలోపలను

---

1 మూఁదికొనుచుఁ. 2 జలువమీఱఁగ జగజంపుగాఁ బ్రబలి

నలుఁడు కలఁ గనుట

గలఁగి యొప్పనికలఁ గని మేలుకాంచి
దిగ్గున లేచి నల్దిక్కులు సూచి
యగ్గలంబుగ భీతి నందంద [1]పడెడు
నమ్మానవాధీశు నప్పుడు చూచి
యమ్మానినీమణి [2]యతిభ్రాంతితోడ
నరు డైనకెందమ్మి నలరించు ముద్దు
కరమునఁ జెలు వందఁగా వీఁపుఁ జఱచి
రమణీయ మగుతనరత్నకంకణము
రమణున కప్పుడు రక్షగాఁ గట్టి
"యిది యేమి వెఱచితి యినకులాధీశ!
మదిలోన నీవు సామాన్యనివ లెను
వక్రంబు నీ భూమి వసియింపనీక
చక్రంబు పనిసేయ జగము [3]నేలుదువు
ఘనుఁడవు సకలలక్షణగుణోన్నతుఁడ
వనుపమజయశాలి వరకులవంశజుఁడ"

---

1 నడుఁక. 2 యతివిభ్రమమున. 3 పాలింపు.

వని తన్నుఁ దెలిపిన యాపువ్వుబోణిఁ
గనుఁగొని నలమహీకాంతుఁ డి ట్లనియె.—
"ఎలనాఁగ! యే మని యెఱుఁగంగరాదు
కలఁగకు కొఱగానికలఁ గంటి నిపుడు
తెలియఁ జెప్పెద దానితెఱఁగెల్ల వినవె.
యలివేణి! యీరాజ్య మంతయు మనము
[1]విడిచి వేదనఁ బొంది విపినంబులోన
నుడుగక నిదఱు మొక చీర గట్టి 310
ది టి
పగువడి బాధలఁ బడి కొంతకాల
మరిగినపిదప శ్రీహరికటాక్షమున
మనము రాజ్యసుఖాప్తి మనఁ గంటి నిప్పు"
డని యిట్లు దుస్స్వప్న మీధిపతి చెప్ప
వెఱచి తా వెఱవనివిధమునఁ బలికె
"నరయుఁగ దీనికి నడల నేమిటికి
అందుల కేమి శ్రీహయారిజ్ఞ మీఁటి

---

1 విడిచినగతిఁ బొంది.

[1]పొందునే చుఃఖంబు భూతలాధీశ !
సత్యమే జయ మని సకలశాస్త్రములు
నిత్యంబుగాఁ బల్కు నిఖిలంబులోన 400
నటుగాన సత్యమే యధికధర్మంబు
పటుగతి భోగ్యసంపద గల్గు మనకు"
నని యిట్లు పలుకంగ నట వివేకించి
తనబల మంతయుఁ దద్దయుఁ గొలువ
భేరీరవంబులు పెల్లుగా మ్రోయ
ధారుణీనాథుండు తనపురి కరిగి
వెలయుచుఁ గలిమాయ వే ఱొక్కవేళఁ
దెలిసియుఁ దెలియని తెఱఁగున నుండ

---

1 పొందునే దుఃఖంబు పుడమి నెందైన
సుఖదుఃఖములు రెండు సొరిది బాయకను
నిఖిలజీవులయందు నిర్మించె బ్రహ్మ
వసుమతియం దట్టివారలకైన
పొసఁగ నెప్పుడు సుఖంబులు పొందఁదరమె
సత్యమే జయ మని సకలవేదములు
నిత్యంబుగాఁ జెప్పు నిఖిలంబు లోన

భీమునివరపుత్రి బిసరుహానేత్రి
భామాలలామ నిర్భరగుణోద్ధామ
పరమపతివ్రత బహుధర్మనిరత
వరరూపవిభవలావణ్యవిహార
దమయంతి సత్కంబు దరలంగనీక
నమరిన వేడ్కతో నప్పటప్పటికిఁ
దన ప్రాణవిభునకు ధర్మశాస్త్రముల
ననురక్తిఁ జెప్పుఁగా నతఁడు సత్యమునఁ
జెలువంద రాజ్యంబు సేయుచు నుండె

కలి పృథ్వివిప్రుఁడై పుష్కరునిదగ్గఱి కేఁగుట

కలిరాజు మఱి కొంతకాలంబువెనుక
మనమునఁ దలఁచి "యమ్మనుజనాయకుని
ఘనముగా నేఁ బన్ని కపటజూదమునఁ
గలరాజ్యమెల్ల నొక్కటన యోడించి
తొలఁగి పోఁ జేసెదఁ దొలుతఁ గానలకు
నలనాఁడు ధరణీధరారాతితోడఁ
బలికినపంతంబు ప్రబలఁ జెల్లింతు"

ననియొక్కచెనఁటిబ్రాహ్మణరూపు దాల్చి
తనుఁ జూచువార లందఱు నవ్వుచుండఁ
గఱుకునల్లనిమేను కఠినస్వరంబు
కుఱుచపాదంబులు క్రూరదంష్ట్ర లును
విల్లువంకలకాళ్లు విఱిసినబొమలు
[1]పల్లమీసంబు లొప్పనిగుంటకనులు
నరసినగడ్డంబు నడినాసికయుఁ
బరపుగాఁ బెట్టినపట్టివర్ధనము
కడిఁదిబింబోష్ఠంబు కడుబొక్కినోరు
నిడు పైనమెడయును నిక్కినయొమ్ము
బలువుగా మూసిన ప్రాఁతదోవతియు
వెలయఁగఁ జేనొక్క వేణుదండంబు
వలనుగాఁ జిగిముడి వైచుజందెంబు
కలిగి భయంకరాకారుఁడై నలుని
డాయ పుష్కరుఁ డనుధారుణీనాథుఁ
డాయెడఁ దనవార లందఱు గొలువఁ

---

1 పల్లమీసంబులు పఱిపైనకండ్లు. 2 జిడిముడి.

బొలుపొందఁ దనపురంబునఁ జిత్రములరఁ
గొలువున్న.య త్తటి గొబ్బునఁ బోయి
భుజగంబుకైవడిఁ బొడఁగాంచి యతని
1"విజయో" స్తటంచు దీవించి యిట్లనియె.—
"నన్నెవ్వఁడో యని నరనాథ! బుద్ధి
నెన్నకు కలి యని యెఱుఁగుము నన్ను
దురితకర్మములకు దొర నగునాకు
సరి యైనవాఁడు ముజ్జగముల లేఁడు
హరిహర బ్రహ్మేంద్రాదుల నైనఁ
దరలక పెక్కు-బాధలఁ బెట్టువాఁడ. 450
మనుజేశ! నన్ను సామాన్యుఁడ నంచు
నొనర నీమదిలోన నుంచకు మెపుడు.
విరసత నితఁ డేమి వెతఁబెట్టఁ దలఁచి
యరుదెంచెనో యని యడలకు మీవు
పన్నుగా నీ కొక్క-పనిఁ జెప్పఁ దలఁచి
చ్రన్నన నేను నీకడకు వచ్చితిని

---

1 "విజయోస్తు" అనుచు దీవించి యిట్లనియె.—

అతీముటి వేవేగ నాపనిసేయ
మటి నీవు వినకున్న మాచి త్త మెడలు.
కలి నలునిమోఁదిక్రోధముఁ బుష్కరునితోఁ జెప్పుట
అవనీశ ! యాకార్య మంతయు నిపుడు
వివరంబుగాఁ నీకు వివరింతు 1నింక 460
అలివేణి దమయంతి యనియెొడి 2కాంత
కల దొక్కయువతి చక్కనిముద్దుగుమ్మ
నలినాక్షి పుట్టిననాఁటనుండియును
నలరుచు నేఁ బెండ్లి యాడెద ననుచుఁ
గాచియుండఁగ నన్ను గాదని మిగుల
నాచంద్రముఖిఁ బెండ్లయాడి మాణిక్య
ములవంటియిద్దటు ముద్దుబిడ్డలను
అలకంగఁ గాంచి యీయవనిరాజ్యంబు
నేలుచున్నాఁడు న న్నెంచక నలుఁడు
తాలిమిఁ గొనదు చి త్తం బిట్టిపనులు 470
సరిపోయి యుండునే జగతి నేరికిని

---

1 వినుము. 2 యింతి

అరుదెంచి నేఁ బెండ్లియాడెదుదాని
నెలమిఁ దాను వరించె నెంతటివాఁడు
బలభేదికన్న దిక్పాలురకన్న
నరనాథ ! ధారుణీనాథులకన్న
సరసత నాకన్నఁ జక్కనివాఁడొ
నలుఁ డంచు వాని నానాతి వరించె
నిలతలాధీశ ! నీకిది సమ్మతంబె
[1]ఎం తైన నలుఁడు నాయిష్ట మారయక
నింత కార్య్యము చేసె నిఁక జూడు మైన
నే మాయె వేవేగ నేఁగి జూదంబు
నామహీశునితోడ నాడుము నీవు
చెలువంద వానిపాచికలలో నుండి
నిలిచి యోడింతు నే నిఖిలరాజ్యంబు
నేకచక్రంబుగా సీయిల నెలఁ
[2]జేకొని వేడ్క–నీచేత నేలింతు

---

1 యింతైన నామార్గ మెఱుఁగక నలుఁడు.
2 జేకొని నేను నీచేత నేలింతు.

నన్ని కార్యంబుల కలరుచు నేనె
యున్నాఁడ నీకేల యుర్వీశ! భీతి"
అనవుడు సంతోష మంది పుష్కరుఁడు
వినయంబుచేఁ గలివేల్పున కనియె— 490
"పొసఁగంగ నేను నీ బుద్ధులు దాఁట
వసుమతి నే నెంతవాఁడ నో దేవ!
ఆరూఢి జూదంబు లాడెద ననుచు
నారాజుకడకు నే నరిగితి నేని
సరసత ననుఁ దనసమునఁడ నటించు
నెఱిఁగి నాతోఁ బంతమిడి భ్రష్టునట్లు
గాడునే జూదంబు నతఁడు వలనక
వేడుకతోడుత విను మేను చనిన"
అనవుడు "నే వానియాత్మలోనుండి
యనుర క్తితో జూద మాడెడుబుద్ధిఁ 500
బుట్టింతు వేవేగఁ బొమ్ము నీ శీల
ట్టి విచారంబు లేగతి నైన
వానితోఁ జలపోరి వానిరాజ్యంబు

V.R. MORIAL LIBRARY V.R.NARLA D.P.R.I. Acc. No.

పూని నీ కీయకపోను నీ యాన
చెలువంద రాజ్యంబు సేయు"మటంచు
పలికి యదృశ్యుఁ డై పాపవల్లభుఁడు
నలునిదగ్గఱకుఁ బుష్కరుఁడు వచ్చుట యు
చనియె నా నలమహీశ్వరుఁ డొకనాఁడు
మన మెలర్పఁగ సభామంటపంబునకుఁ
జనుదెంచి సకలరాజన్యులు భటులు
ఘన మైనమంత్రిపుంగవులు బాంధవులు 51
హితులు గాయకపురోహితులు నాశ్రితులు
నతివేడ్కఁ గొలువ సింహాసనమందు
నమరంగఁ గూర్చుండి యతివేడ్కతోడ
రమణులు వింజామరంబులు వీవ
వారక భటులు కైవారముల్ సేయ
సారెకు సజ్జనుల్ సన్నుతి సేయఁ
గవివందిమాగధుల్ గడఁగి కీర్తింపఁ
బ్రవిమలసకలసంపదలచే నిట్లు
దివిజులతో నున్న దేవేంద్రుపగిది

కువలయేశుఁడు నిండుకొలువున్న వేళ
జననాథుకడకుఁ బుష్కరభూవిభుండు
తనవారలెల్ల మోదంబునఁ గొలువఁ
జనుదెంచి యతనికి సద్భక్తి మ్రొక్కి
వినుతులు చేయ నవ్విభుఁడు పుష్కరుని
ననుపమగతి నొక్కయర్ధాసనమున
ననిచిన మోదించి యుచితవాక్యములఁ
"బరిణామమే" యని పార్థివు నడుగ
"హరికటాక్షంబున నందంద మాకు
ఘనతరసౌఖ్యంబు గలుగు నెల్లపుడు
ననుజాధినాయక! మఱి నీకు శుభమె"
యనవుడు "నీదయ నవనీతలేశ!
యనుపమసుఖముగా కసుఖంబు గలదె"
యనవుడు నిషధధరాధిపుఁ డనియె
నెనయ నాపుష్కరాధీశునిఁ జూచి
'ధరణీశ! నీవేమి తలఁపునఁ దలఁచి
కరమొప్ప నేఁడు మాకడకు వచ్చితివి

యెన్నఁడు రావు నీ వేతెంచుటరిది
క్రన్నన వచ్చినకార్యంబు చెప్పు"
మనవుడుఁ బుష్కరుం డవనీశుఁ జూచి
"గొనకొని నినుఁ జూడఁ గోరి వచ్చితిని 54
ఇది యింతె కాని యొండేమియు లేదు
ముద [1]మంద షఁదిలోన ముచ్చట దీర
మన మిద్దఱముఁ గూడి మఱి వేడ్క జూద
మనుచ క్తి మీఱింగ నాడుద" మనిన
ధరణీతలేశుండు తలయూఁచి పలికె
"ధరలోన మాకు జూదం బొడఁ దగదు
ప్రవిమల సత్యసంపద వాసి పోవు
నవివేక మొలయు దురాగ్రహం బొదవు
నటుగాన జూదంబు నాడంగఁ దగదు
అటువంటిపని సేయ నర్హమే మనకు" 55(
కలి నలునకుఁ జూదమాడ బుద్ధి పుట్టించుట
నని పల్కు చుండఁగా నప్పుడు కలియు

---

1 మొందఁ.

మనమునఁ బ్రేరేప మది జూడ మూడఁ
గోరిన వొడమి యక్కఁవలయాధిపుని
గారవించి నలుండు కడక ని టనియె.—

"పగడసా లాడంగఁ బ్రమదంబు నొంది
జగదీశ ! యిచటికిఁ జనుదెంచినపుడు
నినుఁ జిన్నపుచ్చుట నీతి గా దింక
ననుర క్తి నొకయాట యాడుద" మనుచు

నలుఁడు జూదమాడి ఓడుట

[1]మేలిమిపైఁడి నిర్మించినపగడ
సాలఁ దెప్పించి యచ్చటఁ జక్కఁబఱచి 560
ర మొప్పఁగా నాల్గువిక్కఁలయందు
రగువ సారెలు చక్కఁగా నిలిపి
[2]యొనరంగ "పందె మే" మని నలుం డిట్లు

---

1 పసఁదైనబంగారు పగడసాలయును
పొసఁగఁ దెప్పించి యప్పుడు చక్కఁబఱచి.
యొనయంగఁ "బందె మే మిడె" దని యాతఁ, డన విని;
యొసరంగ "మఱిపంద్య మేమి యాడుటకు", నన విని.

లన విని పుష్కరుం డనియె నవ్వుచును
"ఇనకులాధీశ్వర ! యే నోడితేని
పనిబూని యేను మీబంట నయ్యెదను
నేరుపు నెఱుఁగక నీ వోడితేని
నీరాజ్య మంతయు నెమ్మి నా కొసఁగు"
మనె నిట్టియొడబాటు కాత్మలో మెచ్చి
వెనుకొన్న వేడ్కతో వెలయఁ బుష్కరుని 570
దొడరె జూదం బాడఁ దొడఁగి నలుండు
తడయక మేటిదంతపు బొచికలను
అమరించి "యొకబార" యనుచు దొర్లించి
సమముగా "దుగ దచ్చి చౌవంచ పగడ
యిత్తుగ" యని వార లిరువురు నాడ
నత్తఱి పాచికలందుండి మఱియు
కలి నలధారుణీకాంతునిచేతఁ
బలుమాఱు పందెంబు పడకుండఁ జేయ
[1]నలుఁ డది చూచి "వింత గదా" యటంచుఁ

---

1 నిలతలాధీశ్వరుం "డిది చిత్ర" మనుచుఁ.

జలము కోపంబు రోషంబు నీమూఁడు
ముప్పిరిగొనఁగ నామురువున నాడ
నప్పుడు [1]కలిమాయ యని కానలేక
సరిలేని మత్తగజంబుల నోడెఁ
గరకరి గజతురంగంబుల నోడెఁ
దడబడ కరుగురథంబుల నోడెఁ
డఁగి నిండినధాన్యకణజంబు లోడెఁ
బస గలుబంగారుపలకీ లోడె
మసలక ఛత్రచామరముల నోడె
ట్టగైన దివ్యాంబరంబుల నోడె
గీతములు పాడుసకియల నోడెఁ
గామధారుముత్యాలగొడుగుల నోడె
మణీయ మగుధనరాసుల నోడె
రక భటజనవర్గంబు నోడెఁ
రుల నోడె మేదిని నోడుతఱిని
దివుండు మదిలోన సంతాపమంది

---

1 తా నుపాయము గానలేక.

[1]యుచితవాక్యంబుల నుర్వీశుతోడ
ననియె "నీథారుణియందు నోదేవ!
యనఘుల కిట్టిదుర్వ్యసనంబు గలదె
యిది యేమి పని యని యిప్పుడు తోఁచె
మదిలోన ని ట్లూడ మఱచికే నీతి
యీ జూద మాడుట యేమి పౌరుషము
రాజేంద్ర! నగరికి రండు పోవలయు
నదె నిన్ను చెలులు రమ్మని పిలిచెదరు
ఇది వేళ కాదు నీ వింతట నిలుపు
ధరణీశ! యూఁకలిదప్పులు మఱచి
తలరక యూడంగ ధర్మంబు కాదు
లే లెమ్ము కాట చాలింపుము వెనుక

---

1 యుచితవాక్యంఖుల నుర్వీశు ననియె.—

వసుధేశ! యిట్టి దుర్వ్యసనంబు కలదె
వసుమతిలో నెట్టివారలకైన
నిది యేమి కార్యంబు లెఱుఁగక నీవు
మదిలోన నిట్లూడ మఱచితే నీతి

నాలాగె వేంచేసి యాడెదు కాక"
యని పల్కి చెయి పట్టి యవలికిఁ బెనఁగఁ
గనుల నెట్టుఁగఁ జేసి కరిఁ గాంచి సింహ
ముఁకఁ జూచినరీతి నూరక చూచి
పరువడి గర్జించి పలికె భూవిభుఁడు
'నీ కేల యిటువంటినీతులు చెప్పఁ
కొని యెవ్వరు చెప్పి రమ్మనిరి
ఁడు విడు" మని చెయ్యి విడిపించుకొనుచు
మడుగక కలిమాయ నొగి యాడఁదొడఁగె.

{ నలునిమంత్రి దమయంతికి నలుఁడు జూద
మాడి యోడినవిధం బెఱిఁగించుట }

ప్పుడు చింతించి యామంత్రివరుఁడు
ప్పక నలుఁడు జూదం బాడు లెఱుఁగు
రి వద్దని బుద్ధి చెప్పిన1 వితము
ారుణి నొక్కటి దక్క నంతయును
ంవడి తోడుత నోడిన తెఱఁగు

---

1 తెఱఁగు.

కెరలి యాతఁడు కోపగించిన తెఱఁగు
దమయంతి కప్పుడు తగఁ జెప్పి పనిచె.

దమయంతి చింతించుట

దమయంతి యప్పుడు సంతాపంబు నొంది
"యిది యేమి పని వచ్చె నిఁక నేమి సేతు
వదలకతనమంత్రి వాక్యంబు [1]వినక
యదయుఁ డై యీరీతి నాడినయప్పుడె
యిది దైవమాయ యొండేమియు లేదు
మదిలోన నిఁక ననుమానంబు వలవ
దిది యాదిగా నింక నెట్టిదుఃఖంబు
షాదలి యేగతి మమ్ముఁ బొంద నున్నదియొ
పదపడి దుస్స్వప్న ఫల మెల్లనిప్పు
డది యేలఁ బోనిచ్చు ననుభనింపకయ
నుడుట నేమని వ్రాసెనో మున్ను బ్రహ్మ
తనచేయుపూర్వకృత్యంబుల దాఁట
వనజాసనాదిదేవతలకుఁ [2]దర మె

---

1 మాటి. 2 వశమె.

ఇటువంటిజూదంబు లెవ్వరైన మున్ను
తటుకున నాడిరే ధరణిలో" ననుచు

{ దమయంతి వార్ష్ణేయుని వెంట బిడ్డలం
బుట్టినింటి కనుపుట }

నప్పుడు వార్ష్ణేయుఁ డనెడుసారథిని

కప్పుక రప్పించి తగ నంత చెప్పి 640
కొడుకును గూఁతును గొని వేగ నీవు
తడయక మాతల్లిదండ్రులయొద్ద
విడిచి యిక్కడ నున్న వృత్తాంత మెల్లఁ
దనవేగ నెఱిఁగించి కదలి ర"మ్మనిన
రుదైన యొకమేటియరదంబుమీఁద
రువురుబిడ్డల నెలమి [2]నెక్కించి
రువునఁ దోడ్కొని వార్ష్ణేయుఁ డపుడు
ణ
ఁగంగ నా విదర్భపురంబుఁ జేరె.

---

1 కొడుకుఁ గూఁతును దోడుకొనిపోయి నీవు.
2 ఁ జెట్టుకొని.

పౌరులు వగచుట

అప్పుడు పురమువా రందఱుఁ గూడి
తప్పక తమలోనఁ దాము చింతించి 65
తలపోయఁ దొడఁగిరి "థారుణీశ్వరుఁడు
చెలువంద రాజ్యంబు చేయుచుండఁగను
సకలజనావళి సంప్రీతిఁ బొందె
నిఁక నెట్లొకో యిది యెఱుఁగంగరాదు
పోడిమి మన మిన్నఁ బోయి జూదంబు
నాడంగ వల దని యరసి చెప్పుదము
మనమునఁ దనమంత్రిమాటలు వినని
మనుజనాథుఁడు మనమాటలు వినునె
పూని శుభాశుభంబులు రెండు తనవి
యైనవి తెలియక యాడుచున్నాఁడు 66
జూదంబు నాడెడుచోరపుష్కరుని
వాదించి పోఁ దోలు[2]వారె లేరైరొ
యలరి భూపతి జూద మాడంగఁ బోవ

---

1 సుఖాసుఖంబులు. 2 వారలు లేరొ.

వలదంచుఁ బెద్ద లెవ్వరుఁ జెప్పరైరొ
[1]యవనీశ ! యీజూద మాడరా దనుచు
నెవరైన భూజను లెఱిఁగింప రైరొ
ఘన మైనకర్మముల్ గదిసినవెనుక
వినవచ్చునే యది విఘ్నమ కైన
నైనను మన మిప్పు డందఱు మేఁగి
రూను మీజూదంబు మనుజేశ ! యనుచుఁ 670

బలుదెఱంగులఁ జేరి పలుకుద మొగిని
చెలరేగి మన మేమి చేయఁ బోయెదము
ఖాదమాడుట [2]వసిష్ఠుం డెన్ని యున్న
' దని మాన్పఁడే కష్టజూదంబు
ళిఁకనైన నమ్మాని యిట కేఁగుడెంచి
యకలంకమతితోడ నా రాజుఁ గాంచి
యాఁడఁ గూడదు జూద మాడకు మంచు

---

1 ఖలతలాధీశ ! నీ కిది వద్దటంచు
చెలరేగి భూసురుల్ చెప్పకుండుదురె.

2 వసిష్ఠుఁ డెఱింగియున్న

నేఁడు చెప్పినఁ గాని నిలుపునే రాజు
మనమాట నిపుడు సమ్మదమున వినునె"
అని పౌరజను లెల నమమానమునను
➖ఆ పౌరులు రాజుతో జూద మాడవలదని చెప్పుట ➖
జని చని నలరాజచంద్రునిఁ గాంచి
మునుకొని భయమున మ్రొక్కి యిట్లనిరి.—
"మానవాధీశ్వర ! మమ్ముఁ గావలసి
మాను మీ జూదంబు మది నమ్మరాదు
కపట మై యున్నది కాన నీజూద
మిపుడు చాలింపుమా యిందఱితోడు
పయి వచ్చుపని సేయఁ బంతంబు గాదు
పయి రానిపని సేయ వలయు నేరికిని
అవనీశ ! గెల్పు లే దయ్యె నిం తైనఁ
దవిలి మోటమి మించెఁ దగ దింక విడువు" 690
మనవుడు వారల నపు డాగ్రహించి
కనుఁగొని చెయ్యెత్తి గర్జించి పలికెఁ

"జేరి నాకును బుద్ధి [1]చెప్పఁ డటన్న
వా రెవ్వ" రనుచు దురాత్మారోగ్రఁ డిగుచు
కలియు క్తుఁ డగుచు నాఁకలిఁ గొన్నయట్టి
పులివోలె గర్జించి పోఁ దోలెఁ బ్రజల
నీరీతిఁ బ్రజ లంద జేఁగినవెనుక

{ పౌరులమాట వినక జూదమాడి రాజ్య
మంతయు నోడుట }

నారాజు మఱి జూద మాడుచు వరుసఁ
దన దైనరాజ్య మంతయు నొడ్డు వెట్టి
వేసుకొన్న కలిమాయవెతచేత నోడె 700
ప్పన్న దేశరాజన్యులు మున్ను
ప్పంబు దెచ్చినకానిక లోడె
నవఖండభూమిమండలముల నోడె
నవలక్షపర్వతనందుల నోడె
వలువంద నోడెను నాల్గుదిక్కులను
ల నేడుదీవుల నెల్లను నోఁడె

---

1 చెప్పు మటన్న.

గట్టుచీరలతోడఁ గర మర్థి నిలిచి
యట్టిట్టు తొలఁగక యన్నలుఁ డున్న
నతనిఁ గన్గొని పుష్పరాఖ్యుఁ డానలుని
సతికి నవ్వార్త నిచ్చలు చెప్పి పనుప 710
దమయంతి యది విని తనమనంబునను
గ్రమ మొప్పఁ జింతతోఁ గడువెఱఁగంది
యంతఃపురంబున నప్పుడు వెడలి
కాంతలు పురజనుల్ కడు వెఱఁగంది
చూచుచుండంగ నాసుందరి సభకు
రాచధర్మము మాని రయమున వచ్చి
"యిది యేమి భూనాథ! మీచోద్య" మనిన
నదయుఁ డై యేమన కతఁ డూరకుండె
నప్పుడు పుష్కరుం డది చూచి నలుని
"దప్పక యిప్పుడే తరుణితోఁ గూడి 720
యీరాజ్యమున నుండ కేకాన నైనఁ
జేరఁ బొమ్మనిన నాక్షీపతిఁ జూచి
నలుఁ డిట్టు లనియె "నో నరనాథచంద్ర!

సలలితంబుగ మేము చనియెద మింక
కలిరాజు మ మ్మింత గాసి పెట్టఁగను
నెలమితో నడవికి నేము పోయెదము
నీ వింక నిద్దారుణిని నేలు మకట!
యీవిధి చేసె నేమం దింక" ననుచుఁ
"బ్రవిమలంబుగ మంత్రి పాటించి తెలియ
వివరింప నే నేల వినకపోయితిని? 730
కర్మ మేమిట నైనఁ గావించుఁ గాని
కర్మము మేలును కర్మమే కీడు
కర్మమే సుఖదుఃఖకారణం బగును
కర్మంబు వచ్చినఁ గైకొన కిపుడు
పొమ్మన్నఁ బోవునా పూర్వకృతంబు
తమ్మిచూలికి నైన ధరవైరి కైన
హరి కైన సతిమనోహరునకు నైన
సురల కైనను మనుష్యు లనంగ నెంత
యనుభవింపక తీర దదియెల్ల నిక్క"
అ నలుఁడు భార్యతో నరణ్యమున కేఁగుట
మని యిట్లు తలపోసి యపు డాత్మపత్నిఁ 740

గనుఁగొని పలికెను గ్రమముతోడుతను
"మనము కానలకు సమ్మతిఁ బోవవలయు
మనమున నీకఁ జింత మాని ర" మ్మనిన
విని యాసతీమణి విభునివాక్యంబు
జవ దాఁటు కప్పుడే సమ్మతి వెడలె
నవనీశుఁ డింతితో నడవికిఁ జనుట
పురజను లాలించి పురపురఁ బొక్కి
వెఱచుచుఁ దమతమవీథుల నిలిచి
గుంపులు గూడుక గుజగుజ రాజ
దంపతులను జూచి తహతహాఁ బలికి
"రక్కటా ! యిట్టిమహాపుణ్యమతుల
కిక్కష్టమును బొందు టేటికిఁ గలిగె
నిటువంటియాపద లేటికి వచ్చె
నెటువలెఁ బోవునో యేమి సేయుదము
వీరుపుణ్యాత్ములు వీరు సజ్జనులు
వీరికి నాపద విడుచు నెద్దాన"
నని యిట్లు పురజను లలమటపడుచు

తనుఁ జూడ వారలఁ దాను జూడకయు
తలవంచుకొనుచును దగుసిగ్గుతోడ
కలివేధఁ దగిలినకతమున నిట్లు
పురవీథు లప్పుడు పొందుగా వెడలి
పురపురఁ బొక్కుచుఁ బురి గీర్ణమించి
కరముఁ జింతించుచుఁ గాంతతోఁ గూడ
దొరకొని దైవంబు దూఱుచుఁ జనియె.
అక్కట పురజనుఁ లందఱు నపుడు
"రక్కడ పుక్కర రా" జని వెఱచి
దమయంతితో నలధరణీశ్వరుండు
తముఁ బాసి చనుట కాత్మనె కుంది రంద
అప్పుడు నిషధేశుఁ డాపురి వెడలి
తప్పక దమయంతిఁ దగఁ జూచి యనియె—
"ఏమి సేయుదు కార్య మిఁకఁ దప్పి వచ్చెఁ
గామిని! మన మింకఁ గానలయందు
దైవతంత్రమున నిత్తఱి నుండవలసె
దైవంబు ననలేఁ దమకర్మ మిట్లు

బొదించుచుండంగఁ బగఁ బట్టినట్లు
వేధించి పుష్కరవిభుఁడు జూదంబు
నాడించి సంపద లన్నిఁటిఁ గొనియె
పోడిమి 'చెడి యిట్లు పొగలంగవలసె
ధర్మమార్గంబునఁ దనరుట మనకు
నిర్మలమగుబుద్ధి నెక్కొఁను చుండు" 780
ననియిట్లు దమయంతి [1]న ట్లూరడించి
పనివడి పుత్రసమీపంబునఁ దనరు

[illegible] వసిష్ఠునిఁ గాంచుట [illegible]

యావనభూమిలో నప్పు డిద్దఱును
బోవంగఁ బోవంగఁ బొదరిండ్లనడుమ
బ్రహ్మసమానుండు బ్రహ్మర్షివరుఁడు
బ్రహ్మ

---

1 నతఁ డూరడించి.

బ్రహ్మలోకమునుండి వచ్చిన ట్లున్న 790
యావసిష్ఠుని గాంచి యంత మోదమున
సావధానము గాఁగ సారెకు మ్రొక్కి
నలరాజచంద్రుండు నయము మీఱంగఁ
గులకాంతతోఁ గూడి గురుభక్తియుక్తి
మ్రొక్కినఁ గనుఁగొని మునినాయకుండు
నక్కజంబుగఁ జూచి యప్పు డిట్లనియెఁ—
"ఇదియేమి జననాథ! యిందు వచ్చితివి
ముదితతోఁ గూడ నీముద మెల్లఁ దొలఁగి

... ...

యీవిధిఁ జనుదేర నేమిటఁ గల్గె" 800
నని ముని పలుకంగ నవనీవిభుండు
కనుఁగొని సంతోషకలితుఁ డై పలికె—
"నోవసిష్ఠమునీంద్ర! మోదయాసాంద్ర!
నావిన్నపం బెల్ల నయముగా వినుము
గతజన్మకర్మసంస్కారఫలంబు
కతన నీదురవస్థ కలిగె మా కిప్పు

డెఱఁగి యెఱఁగి యి ట్లేల నన్నడుగ
నరుదంద నేల నేనై విన్నవింతుఁ
దొడర పుష్కరరాజుతోఁ జూదమాడి
పుడమిని సంపత్తిఁ బొరిఁబొరి నోడి
మానినితోడ సమ్మదమున నిపుడు
కాననభూమికిఁ గదలి పోయెదను
పరమయోగీంద్ర ! నీపాదపద్మములు
కర మొప్ప సేవింపఁ గలిగె భాగ్యములు"
అనవుడు 'హా!' యని యమ్మునీశ్వరుఁడు
తనవఁనోదృష్టిచేఁ దప్పక చూచి
వెఱఁగంది యమ్మహావిభున కిట్లనియె—
"ధరణీశ ! మున్ను నీదమయంతిఁ బెండ్లి
యాడిన నీమీఁద నది నెప మెన్ని
పోడిమి చెడఁ గలిపురుషుఁ డి ట్లేచె
మంచి దందుల కేమి మహిమశోభిల్ల
మించినసత్కీర్తి మెఱసెద వీవు
కర్మవశంబునఁ గలుగు బాధలకు

[1]ధర్మంబు వదలక తలఁపకు సుఖము
మదిలోన సత్యంబు మఱవకు మెపుడు
పొదలినసౌఖ్యంబుఁ బొందెద వీవు
[2]ఖగపతిపై నెక్కి కమలావిభుండు
వగ పెల్ల మాన్చి ప్రోవఁగఁ జూచు నిన్ను
వెఱవకు" మని పల్కి విభుని వీడ్కొలిపి
సరగున ముని నిజాశ్రమమున కరిగె. 830
వంతలఁ గుందుచు వాసరత్రయము
నుపవాసముల నుండె [3]నువిదయుఁ దాను
[4]జపలపుష్కరభీతి జన రెవ్వ రటకు

నలుఁడు దమయంతి నూరార్చుట

భూకాంతుఁ డప్పు డా పొలఁతుకఁ జూచి
యాఁకటిపెలున నందంద బలికె

---

1 ధైర్యంబు. 2 నాగారిపై నెక్కి నారాయణుండు, వేగ విచ్చేసి నీవెరవెల్లఁ దీర్చు. 3 నువిదతోఁ గూడి. 4 నపు డెవ్వరును బోవరైరి యచ్చటకు.

"నలినాక్షి ! పూర్వజన్మంబున మనము
తెలియక మఱి మూఁడుదినముల నెవరి
నుపవాసముల గుంద నుండఁ జేసితిమొ
చపలాక్షి ! మనకు నీజన్మంబునందు
నూరిముందటికాన నుపవాసగతుల
నూరక మూఁడునా ళ్లుండంగఁ గలిగె
పెట్టినవారికిఁ బెట్టు దైవంబు
పెట్టనివానికిఁ బెట్టదు సుమ్ము
జలజాక్షి ! కలిమియే చక్కఁదనంబు
కలిమి కల్గిననాఁడు కలరు బంధువులు
కలిమియే సౌఖ్యంబు గలిమియే సుఖము
కలిమియే చుట్టాలు గలిమియే సఖులు
కలిమియే పతులును గలిమియే సుతులు
కలిమియే సకలంబు గలిమాయపలనఁ
గలిమి పోయినవెన్కఁ గడఁగి చుట్టంబు
లెలనాఁగ యొకరైన నిందు రా రైరి.
పుడమి సౌఖ్యంబులఁ బొందినవారు

చెడిన యప్పుడు చెంతఁ జేరంగ నీయ
రలరుచుఁ బుప్కరుఁ డాడుజూదంబు
చెలియరో! యని చూడఁ జిత్ర మయ్యెడిని.
ఇది దైవమాయ యొం డేమియు లేదు
మదిలోన నొకచింత మఱి పోల దింక
విపినభూములలోన విహరింపవలయు
ఇపుడు నీకొకబుద్ధి నెఱిఁగింతు వినుము
శృంగారవనములోఁ గ్రీడింపలేని
యంగన! వని నెట్లు లటఁ జరించెదవు ?
ముసు సౌధసోపానముల నెక్కలేని
వనిత! యె ట్లొక్కుదు వసుధాధరముల?
స్ఫటికంపు మేల్కట్ల పై నెక్కలేని
కుటిలకుంతల! యెట్లు గుట్టి లెక్కెదవో?
యరు దైన రత్న దేహాళి దాఁటలేని
గరిత! యేగతి దాఁటఁ గలవు ఘుట్టముల?
నావెంట నదిగాక నడువంగ లేవు
వావిరి బిడ్డలవద్దికిఁ బోయి

నీతల్లిదండ్రులనిలయమం దుండు
నాతి! నీ వేడఁ గాననభూము లేడ
నేతెఱఁగున నిర్వహింతు వట్లౌట

... ...

నీమహాటవులకు నేల వచ్చెదవు
కోమలి నామేలుఁ గోరుచు నిపుడు
కలఁగక పుట్టింటికడ కేఁగు" మనిన
నెలుఁగెత్తి బెట్టుగా నేడ్చి "భూనాథ!
యిటువంటిమాటల నిపు డాడఁ దగునె
కటకటా! నే నెంత కడుపాపమతినొ
అరిమురి నడవి మీ రడలుచు నుండ
నరనాథ! పురమున నా కుండఁ దగునె?
కలఁగి మీ రడవులఁ గాయలు నమలఁ
జెలఁగి నే నన్నంబు చెయి ముట్టదగునె?
పర్ణశాలల మీరు పవళించి యుండ
స్వర్ణగేహాంబుల శయనింపఁ దగునె?
నదములపై మీరు నవసి వర్తింపఁ

దగినమేడల నుండఁ [1]దగ వౌనె నాకు?
మృగములలో మీరు మెఱసి వర్తింప
మగువలలో నాకు మఱి యుండఁ దగునె. 890
గిరిగృహంబుల మీరు క్రీడించు చుండఁ
విరులపాన్పున నాకు విహరింపఁ దగునె.
నినుఁ బాసి నిముసంబు నిలువంగఁ జాల
ననుఁబాసి పొమ్మన నాయమా నీకు
ఎఱిఁగి [2]యెఱిఁగి న న్నిటు పల్కఁదగునె
నరనాథ! ని న్నరణ్యంబున కనిచి
తగిలి బిడ్డలఁ జేరఁ దగునయ్య నాకు?
జగతీశ! నీపరిచర్యఁ జాలించి
భయదాటవుల నిన్నుఁ బాసినవెనుక
ప్రియమెప్ప నాకును బిడ్డ లేమిటికిఁ 900
దరమిడి మాతల్లిదండ్రు లేమిటికిఁ
సురుచిరం బైనట్టిశుభము లేమిటికిఁ
బరఁగంగఁ దనువునఁ బ్రాణ మేమిటికి

---

1 దగునయ్య నాకు. 2 యెఱ్ఱనిగతి నిటు.

నరనాథ" యనుచు మానక యేడ్చుచుండె.
కన్నుల నిండారఁ గాఁబెడునీరు
మన్ననఁ జుడిచి యామహిపతి తనదు
కన్నులఁ గడుబాష్పకణములు దొఱఁగ
నన్నీలవేణితో నప్పు డి ట్లనియే.—
"ఏణాక్షి నిన్ను నే నెడఁబాసినపుడె
ప్రాణముల్ మేనిలోపల నుండఁగలవె
యెడమీనియడవిలో నిడుముల నీవు
పడఁ జాల వని యిట్లు పలికితిఁ గాని
యెలనాఁగ! యిపుడు నీ వేల యేడ్చెదవు
కలఁగకు నినుఁ బాయఁ గలనటే నేను"
అని యూరడించి తొయ్యలిఁ దోడుకొనుచుఁ

కలికష్టంబులఁ బెట్టుట

జనుచున్న మిక్కిలి సాధింపఁ దలఁచి
యప్పుడు కలి వార లరిగెడిత్రోవఁ
దప్పించి ఘనపర్వతంబుల శిలల
గట్టుల గుట్టుల ఘనమైనపొదల

ఘట్టంబులను మహాకంటకచయము
నంతంతఁ గల్పించి యత్యాశ్ష మగుచు
సంతోష మొనరింపఁ జాలినయొండ
నంతటఁ గల్పించి యలసటఁ గొలిపి
యంత కంతకు నీట లగపడనీక
మడుఁగుల సున్న నిర్మలసలిలంబు
లెడపక యన్నియు నింకిపోఁ జేసి
యాకటి పెల్లున నలసి యేమైనఁ
జేకొని తిన నది చేదుగావించి
తెరువులఁ దప్పించి తెలివిఁ దూలించి
పరువుల నలయించి భయముఁ [1]బుట్టించి
నడపుల సొలయించి నయముఁ దూలించి
తడఁబాటుఁ దెప్పించి దప్పిఁ బుట్టించి
యీరీతిఁ గావింప నినకులాధిపుడు
బోరన నది దాఁటిపోవ నయ్యోడను
గువ క్రొమ్ముడి క్రోవ మలయుకంపలను

---

1 బట్టించి

దగిలినదనచేతఁ దప్పించుకొనుచు
మురువు దూలిన వాఁడిముండ్లఁ జేఁ దీయ
వెఱచి మెల్లనె తీసి వెలవెలఁబాఱి
పఱతెంచి కంపలఁ బయ్యెదకొంగు
నరమురిఁ దగిలిన నవి తీయలేక 940
తనువాఁడి గలఱాలు దాకి పాదముల
కనుమల నెత్తురు గాఱ నందందఁ
గన్నుల ముత్యాలకైవడి నీరు
చన్నుకట్టులమీఁద జలజల రాల
జాఱినవెండ్రుకల్ సరిపడఁ గేల
సారెకు సారెకుఁ జక్కఁజేయుచును
గదలిపోవ్రచు వట్టు గట్టినతనదు
పెదవులఁ దడపుచు బెగ్గడుచు నవని
[1]నడు గిడ లేక హా! యనుచు శోకింప
పుడమిఱేఁ డాత్మలోఁ బురపురఁ బొక్కి 950
"పరిపూర్ణకళసోము బడలించుమోము

---

1 నడుగిడలేక హా! యనియేడ్వఁ జూచి.

చరణముల్ ధూళిధూసరములై యున్న
వీపాతకంబున కేమి సేయుదును
పాపపుదైవ మీపగిదిఁ గావించెఁ
గటకటా! నేఁ బాపకర్మవర్తనుఁడ
నటుగాన నీదుఃఖమందె నీయింతి
మటుమాయ [1]కలి పట్టి మగువను నన్నుఁ
బటుగతి నీరీతి బాధించుచున్న"
దని తలపోయుచు హస్తంబుచేత 160
నెలమిమైఁ నూఁతఁగా నిచ్చి తోడొకనుచు
లలనయుఁ దాను మెల్లనె కొంతదూర

పటులు వ్రాలుట

మరుగుచు నున్న విహంగముల్ రెండు
మఱివఁగూడనికలిమాయచే నెలమి
నవరత్నఖచిత మౌ నవ్యపక్షములు
పవడంపుఁజాయచేఁ బరఁగు నాసికయుఁ
బసిమిమించులఁ జోలి ప్రబలుచూపులును

---

1 విధి పట్టి.

నసమానరుచిఁ దేట నలరురూపములుఁ
గలిగి ముద్దులుమూటఁ గట్టినయట్లు
కలిమాయచే నొప్పి గగనమం దుండి
కపటంపుఁబక్షులు కవకవ యనుచు
విపులేశుముందఱ వెఱవక వ్రాలె
వ్రాలిన గనుఁగొని వసుమతీనాథుఁ
డాలోలనేత్రితో ననియె ని ట్లనుచు—

"ఈ నలుఁ డాఁకలిచే పక్షులఁ బట్టఁ నెంచుట
"అలివేణి ! మన కిప్పు డాఁకటిచేత
బలహీన మగుటకుఁ బరమేశ్వరుండు
మనమీఁద దయ గల్గి మఱి వీనిఁ బనిచెఁ
బనిఁ బూని యీ రెండుపక్షులఁ బట్టి
యనుర క్తి భక్తింత మతివ ! యిద్దఱము"
అని పల్కి పక్షుల నపుడు పోనీక
కదియఁ బోయినఁ జూచి కపటంపుఁబక్షు
లదరినగతి వేగ నవ్వలి కెగయ
మెల్లనె చనిచని మేదినీనాథుఁ

డుల్లనల్లన నప్పు డటు పొంచిపొంచి
పట్టఁ జేతులు రెండు పాఱఁ జూచుటయు
నట్టె చివ్వున లేచి యావల నిలువ
మఱిమఱి వానివెంబడిఁ బడి తఱిమి
తఱిమి డగ్గరి పోయి దక్కొన ట్లుండి
యవ్వలి కెగరిన నా రాజవిభుఁడు
"క్రొవ్వుడంచెదఁ గాక గొబ్బున వీని
నేనేర్పుచే నైన నిటు వెంటఁ దగిలి
పోనీక పట్టెదఁ బొడివి యే నిప్ప"
డనియిట్లు మతి నిశ్చయం బొనరించి
ననబోణి నంచుంచి నలమహీవిభుఁడు
పట్టఁ బోయిన మిట్టి పడి వెక్కి నిలుచుఁ
బట్టకుండిన నేలఁ బాతరలాడుఁ
దగిలినగతి నుండుఁ దగులక పోవు
దిగులొందిన ట్లుండు దిక్కులఁ జూచు
వేసారి మరలిన వెస నొద్ద వ్రాలు
గాసిల్లి పట్టి డగ్గరినను దోలఁగు

దవ్వుల కేగును దగ్గఱ వచ్చు.
ఇవ్విధంబునఁ బఱుఁ లెంతయు నలుని
నలయించి యలయించి యధికదూరమునఁ
జలమునఁ గొని పోవ జనలోకనాథుఁ
డలసి చింతించియు నటుఁ బోక నిలిచె
వలనొప్పఁ బులుఁగులు వచ్చి భూవిభుని

పత్రులు నలునివస్త్రంబు నెత్తికొనిపోవుట

దగ్గఱ వ్రాలినఁ దనమొలవల్లె
దిగ్గున పైఁబడఁ దిగిచి వైచినను
బంచఁ దా మెత్తుక పత్రులు దివికి
నంచలంబున నేఁగి యుండుండి పలికె 1010
"[1]ధర నీవు నాఁడు జూదం బాడువేళ
గరిమఁ బుష్కరపాచికలలోన నుండి
నీరాజ్యమంతయు నెఱి నాఁచుకొన్న
వారము మేము గువ్వలము గామయ్య

---

1 ధరణీశ ! నీవు జూదంబాడు నాఁడు.

[1]యెలమి రాజేంద్ర ! మే మెవరయో యనుచుఁ
దలఁపకు మదిలోన దరమిడి మమ్ము

---

1 యిలతలాధీశ ! మే మెవ్వరోయనుచుఁ
దలఁపకు మదిలోన దరమిడి మమ్ము
పక్షులు మేము చయ్యన మమ్ముఁ బిలిచి
పక్షిరూపంబున బఱతెంచి నలఁని
పచ్చడం బెత్తుక పాఱి రమ్మనుచు
అచ్చుగా మముఁ బంపె నాశనైశ్చరుఁడు
పరువున కలిరాజుపనుపున మేము
ఇరువుర వచ్చితి మిదె నిన్నుఁగోరి
వచ్చినప్పుడె మాకు వసుమతీనాథ !
పచ్చడం బొసఁగితి బళిబళీ నిన్ను
మెచ్చవచ్చును మేము మెల్లనే పోయి
వచ్చెద మిఁక నంచు వలనొప్ప మమ్ము
నెనసినయాకోప మింతటఁ బోదు
ఒనరంగ నిఁకమీఁద నున్నది చూడు"
మని యుగ్గడింపుచు నాకలిదూత
లనురక్తితో మాయమై పోయె నంత.

బంచఁ గైకొని వేగ పాఱి రమ్మనుచుఁ
బంచినఁ గలిమాటఁ బొంచి యిటకుఁ
బరువున నరుదెంచి పరికించి నిన్ను
నిరువుర మిట్టట్టు లెగిరి దూలించి
నిలుచుచు నమ్మించి నీమొల నున్న
వలువఁ గైకొంటిమి బళిబళీ నిన్ను
మెచ్చవచ్చును మేము మెల్లనే పోయి
వచ్చెద మిఁక" నంచుఁ బలికి "మాయాత్త
నెనసి యుండినకోప మింతటఁ బోదు
పనవి నీ విఁక బడుపాటులు చూడు"
మని యుగ్గడించుచు నాకలిదూత
లనుర క్తితో మాయ మైపోయె నంత
నాపత్తు లరిగిన నాశ్చర్య మంది
భూపాలతిలకుండు పొగిలి చిత్తమున
ఘన మైనశోకసాగరమున నుండి
తనదేవిఁ గని సిగ్గు తడఁబడఁ బలికెఁ.—
"పక్షులు పలికినపలుకులు వింటె

సాక్షిగాఁ దామరసాక్షీ! నీ విపుడు
కల్లజూదం బాయెఁ గటకటా! నేఁటి
కెల్లెడ నిం తైన నెఱుఁగ లేనైతి
నింతటఁ బోవదే యెలనాఁగ మనకు
ంతేసియిడుమల కిరవు కాఁగలమొ
ఁటకటా! మనమీఁదఁ గరుణయు లేక
నిటు చేయఁగాఁ గలి కేమి చేసితిమొ 1040
తొలఁగునే నేఁ గన్నదుస్స్వప్న ఫలము
పలుమరు ననుభవింపక కాని విడదు

కట్టిడిదైవంబు కలరాజ్య మెల్ల
నట్టె కైకొని యరణ్యమునందుఁ ద్రోచెఁ
దుదను గట్టినబట్ట దోఁచుకపోయె
నిది యేమి మాయయో యెఱుఁగఁగ రాదు
ఏమి చేయుదు నింక నేమంచు విధిని
నీమహాటవిలోన నిద్దఱి మింక
నలివేణి! యేదుఃఖ మనుభవించెద మొ
తెలియంగఁజాల మే తెఱఁ గింక మనకు" 1050

నని యని పలుమాఱు నడలుచుఁ బలుకఁ
దనప్రాణవిభుతోడ దమయంతి పలికె—
"ఏల నీతలపోఁత యినకులాధీశ !
పోలించి చూడుమా బుద్ధి కార్య్యంబు
కాలకర్మంబులు గడపినచోట
ఫాలలోచనుఁ డైన బాపుకోఁ గలఁడె
జలధి మేరకు మీఱి చనుదెంచెనేని
కలదె యుపాయంబు కట్టించి నిలుప
వసుధ నీఁతకు మించి వచ్చునే లోఁతు
విస మెక్కునే తల వెండ్రుకల్ గడచి 1060
మిన్ను వేగమె వచ్చి మీఁద వ్రాలినను
మన్ననఁ జేయూని మఱి నిల్పఁ [1]దరమె ?
దుంతేసికార్య్యంబు లేఁగుదెంచినను
వంత నొందుచు ధృతి వదలంగఁ దగదు
తటుకున దైవంబు దయ లేక మనల
నిటుచేసితే ఇంక నే మనవచ్చు ?

---

[1] దగునె ?

నింతకు మిక్కిలి యేమి వచ్చినను
నంతయు దుస్స్వప్నమని యాత్మ నెఱుఁగు
తలఁపకు రాజ్యంబుఁ దలఁపకు సుఖముఁ
దలఁపకు బిడ్డలఁ దలఁపకు పురము
వదలకు ధైర్యంబు వదలకు బుద్ధి
వదలకు హరిచింత వదలకు నీతిఁ
బుట్టుభోగము లెల్లఁ బోయినవెనుక
బట్టకు వెఱుతురే భానుకులేశ!"
యనుచు నూరార్చి నెయ్యంబున నపుడు
నల దమయంతు లేక వస్త్రము ధరించుట
తనకొంగుసగము నాతనిమీఁదఁ గప్పె
నుడుగక యిద్దఱు నొకచీరఁ గట్టి
యడలుచు నడవిలో నధికదూరంబు
నడచి పోవఁగఁ జూచి నగి వారు మఱియు

{ కలి మాయావేషంబున నగపడి
మార్గములు చెప్పుట }

నడలంగఁ గలి ధరామరరూపుఁ దాల్చి

---

1 లన్నిఁ

కడువేడ్క నచట మార్గంబులు నాల్గు
తడయక కల్పించి తా నొక్కత్రోవ
తెరువరి విధమునఁ [1]ద్రిమ్మరు చుండె
ధరణీతలేశుండు దమయంతి యటకుఁ
జనుదేరఁ గపటవేషధరుండు పలికె.—
"నొనరంగ నిద్దఱు నొకచీరఁ గట్టి
యెందుఁ బోయెదరు మీ రీకాననలోన
నెందుండి వచ్చితి రిట్టిదుర్గఖంబు
లెందుకు వచ్చె మీవృత్తాంతమెల్లఁ
గొందల మందక గునుకక నిల్చి
యెఱుఁగంగఁ జెప్పు మీ రెవ్వ"రటన్న
ధరణీతలేశుఁ డాతని కిట్టు లనియె:—
"వినుము విప్రవరేణ్య ! విశ్వంబులోనఁ
గొనియాడఁ దగుభానుకులజుఁ డౌవీర
సేనసుతుండ నీక్షితితలేశ్వరుఁడ
మానితసకలసామ్రాజ్యసంపదల

---

1 దెలియక యుండెఁ.

గపటజూదమునఁ బుష్కరునకు నోడి
విపినంబులోపల [1]విహరించుచుండి
చపలాక్షితోఁగూడి సరసత రాఁగ
కపటమార్గంబున ఖగములు రెండు 1100
వచ్చి పట్టుట కేను వైచినవల్లె
నిచ్చఁగా మింటికి నెత్తుకపోవఁ
బొలఁతి కట్టినయట్టి పుట్టంబుకొంగు
నెలమిమై గట్టుక యిట వచ్చినాఁడ
ననఘాత్మ ! నే నలుం డనుపేరివాఁడ"
ననవుడు కపటబ్రాహ్మణుఁ డిట్టు లనియె.—
"ఇంతిని నీవెంట నిడికొని నీవు
వంతఁ గుందుచు ఘోరవనములోపలను
ఱీతిఁ దిరుగాడ నిది కార్యమగునె

---

1 విహరింత మనుచు.

2 ప్రాకటంబున వచ్చి వైనున్నకోక
గైకొని పోయె నాకాశమార్గమునఁ
బొలఁతి కట్టినయట్టి పుట్టంబుకొంగు.

ఈ రామనీవెంట నిడుములఁ బొందఁ
జాలదు మాకిది సంతాప మయ్యె
నీలోలలోచన నీకఁ జూచె నేని
ఘోరమృగంబులు గూల్చి భక్షించు
నో రాజ! యడవికి నొకఁడవే రాక
యెలనాఁగ నిచ్చటి కేల తెచ్చితివి?
వలవదు పాపంబు వచ్చు భూనాథ!
పదపడి కలిరాజు పన్నినమాయ
యిది మాకుఁ జూడంగ నింతటఁ దొలఁగ
దెంతేసికష్టంబు లింక రాఁగలవో
యింతిని నీకఁ బుట్టినింటికి ననుపు
మిట కేల తెచ్చితి విది బుద్ధి యగునె
కటకటా! యిఁక నైనఁ గాంత నంపింపు
మినకులంబున జనియించిననృపులు
ఘను లంద ఱీపుడు నీఘున కెందుఁ బోయె
నొకబుద్ధిఁ జెప్పెద నుర్వీత లేశ!
యిఁక నైన వినుము నీ విందుండఁ గూడ

దిదిగొ నాలుగుత్రోవ లేర్పడి యున్న
వది విదర్భపురికి నరుగుచు నుండు
నది యయోధ్యాపురి కరుగుచు నుండు
నది సుబాహునిపురి కరుగుచు నుండు 1130
నది ఋతుపర్ణపురాధ్వంబు గాన

... ...

నిమ్మార్గమునను మీాయిద్దఱీమతికి
సమ్మతం బగుత్రోవఁ జనుఁడు వేవేగ
భూప ! యీనాలుగుపురములలోన
దాపు విదర్భాఖ్యఁ దనరిననగర"
మని చెప్పుచు నదృశ్యఁ డై పోయె నతఁడు.

నలదమయంతుల చింతలు

ఘనుజేశుఁ డంతట మగువ నీక్షించి
తొయ్యలి ! యీనాల్గుత్రోవలలోనఁ
జయ్యన నేత్రోవఁ జనుదెంత" మనినఁ 1140
గరివృకవ్యాఘ్రసూకరసింహసర్ప
రభాదిబహుసత్త్వసంచారవనులఁ

దిరుగంగ నేటికి దేవుఁడే మనకు
తెరువు విదర్భకుఁ దెలియంగఁ జెప్పె
మనుజేశ ! యట కేఁగి మనవారియొద్ద
ననుపమగతి నుంద" మనిభక్తి మ్రొక్కి-

రమ్మని పిలిచిన రమణీలలామ
కమ్మాన వేశ్వరుం 1డనియెఁ గ్రమ్మఱిన-
"వనజాక్షి మును నిన్ను వరియించునాఁడు
ఘను లగుమంత్రాంగకర్తలువోరలు 115

కరులు తేరులు తురంగంబులు భటులు
బిరుదువాద్యంబులు భేరులు వన్నె
పల్లకీ లమితసువాసినీవిప్ర
పల్లవాధరలు పార్శ్వమ్ముల నెదుట
నేతేర మీతండ్రి యేలువిదర్భ
కేతెంచినాఁడ బర్హిర్ముఖుల్ మెచ్చ
చపలాక్షి ! కలి నన్నుఁ జలమునఁ బట్టి
కపటజూదమునఁ బుష్కరునకు నన్ను

---

1 డఁరుచుఁ బలికె.—

నోడించి యిద్దఱి కొకచేలఁ జేసె
నేఁడు లజ్జదొఱంగి నే నీ విధమున
భామ! నీతోఁ విదర్భకు నెట్లు వత్తు?
మామ నేగతిఁ గాంతు మది సిగ్గులేక
భూమీశసభలోన బుధు లెల్ల వినఁగ
నేమని నాభంగ మెఱిఁగింతు నచటఁ
జెడి చుట్టములచెంతఁ జేర నే జాలఁ
గడపట నతిహీనుగాఁ జూతు రబల!
నీ వచటికిఁ బొమ్ము నీబిడ్డ లచట
నేవిధి నున్నారొ యెఱుఁగంగఁ జాల
నావెంట నదిగాక నడువంగ లేవు
పో విదర్భ"కటన్నఁ బొలఁతి యిట్లనియె.— 1170
"భూమీశ! నినుఁ బాసి పో పొమ్మటంచు
వేమరు పలుకుట విహితమా నీకు?
జలములలో నున్న జలచరజంతు
విలమీఁదఁ ద్రోచిన నెబ్భంగి బ్రతుకు

నరుదార తరువుతో నల్లనతీఁగ
తరువుఁ బాసిన నది తానిల్వఁ గలదె !
నినుఁబొసి పోఁజాల నీపాద మాన
ననుఁ బాసి పోవుట న్యాయమా నీకు
పనవెడు నాతోడఁ బలుక కీమాట"
యనినఁ గామినిఁ జూచి యవనీశుఁ డనియె. 1180
"అలివేణి ! మన మిప్పు డఖిలదీనతను
నులుకుచు నిద్దఱు మొకచీరఁ గట్టి
పోడిమి నేరీతిఁ బోవంగ నగును
నేఁడు రాజ్యము పోయె నిర్మిత్తమునఁ
బైచీరయును బోయెఁ బటులచేత
నీచీరకొంగును నేఁ గట్టినాఁడ
ఆవిదర్భాపురి కట నీవు నేనుఁ
బోవంగ నప్పుడు పురజనుల్ చూచి
యిల నేడుదీవుల నేలెడువాని
చెలువెల్ల వదలి పైచీరయుఁ బోయె 1190

సురలను నొల్లక సొక్కి యీరాజు
వరియించిన ఫలంబు వనితకుఁ గలిగె
నని తూలనాడెద రది గాన నటకుఁ
జనకు నే నీవైనఁ జను"మన్న బెదరి
చెదరినమనమున చెలియ యిట్లనియె.—
"హృదయేశ ! నన్ను నీ విట్లాడఁ దగునె
యడవులలో నీవు నడలుచు నుండు

---

1 సురలను నొల్లక సొక్కి యీరాజు
పరఁగ వరించిన ఫలమెల్లఁ గలిగె
నని తూలనాడరే యటుగాన నింక
వినుము నామాట లెవ్విధమున నైన
నడవులలోపల నబల ! నాతోడ
బడలి యీయిడుమలఁ బడఁజాల వీవు
తరలాక్షి ! నీతల్లిదండ్రులకడను
నురుతైభవంబున నుండు నీ " వనిన
చెదరిన మనమున చెలియ యిట్లనియె.—

[1]కడువడి మావారికడ కెట్లు పోదు ?
నిను బాసి ప్రాణంబు నిమిషమాత్రంబు
తనువున నిల్వఁగ దగునె ప్రాణేశ ! 1200
తొల్లి చేసినయట్టిదుష్కృతఫలము
నెల్లఁ బొందక యది యెలఁ బోనిచ్చు
హరునకు మొదలుగా హత్య సిద్ధించు
హరియంతవానికి నడలంగ వలసె
దినకరచంద్రులు దిరుగంగవలసె
నొనర నొక్కెడను గా లూఁదంగ లేక
యాయువు విద్యలు నఖిలసంపదలు
వ్రాయఁ బుట్టినవాఁడు వనజజుం డతఁడు
నుదుట వ్రాసినవ్రాత నులిమితె చెడునె
మదిలోన నీ వింక మఱుఁగంగ నేల" 1210

---

1 కడువడి మావారికడ కెట్లు పోదు ?
దీనుఁడై యాకులు దినుచు నీవుండ
ఏను దివ్యాన్నంబు నెట్లు భుజియింతు ?
నినుఁ బాసి ప్రాణముల్ నిమిషమాత్రంబు

నని పల్కె నిద్దఱు నపుడు సమ్మతిని
జనుచున్న ముందట సహకారసాల
మాలూరకరకతమాలమధూక
తాలఖర్జూరహింతాలామ్లపనస
సరళకింశుకలుంగజంబూవటాది
తరులమధ్యంబునఁ దగునొక్కకొలనుఁ
గనుఁగొని సోపానగతి డిగ్గి నీరుఁ
దనియంగఁ ద్రావి గతశ్రమ మలగుచుఁ
గొలను వెల్వోడలి దిక్కులు చూచి విజన
నిలయ మొక్కటిఁ గాంచి నెఱిదాని డాయ 1220
నరిగి కూర్చుండిరి యటఁ గలిమాయ
నెఱియంగ నొకమాయనిద్దుర గప్ప
వఱిపున వాడినవల్లి చందమునఁ
బరుసనితిన్నెపైఁ బడి నిద్ర వోయెఁ

{ దమయం తి నిద్రింప నలుఁడు చింతించి
చీరను సగంబు చించుకొని వెళ్లుట }

దనకు నిద్దుర రాక దరిదాపు లేక

వనితయుఁ దా నొక్కవస్త్రంబు గట్టు
కతమున నెడబాయఁగాఁ గూడకపుడు
మతి గణించుచుఁ గలిమాయచేఁ దనకుఁ
గలరాజ్య మెల్లఁ బుష్కరరాజు కోడి
కలఁగుచు శపథంబు గడువంగ లేక 1230
తనదేవియును తాను తనపురి వెడలి
చనుదెంచి మూఁడువాసరము లచోటఁ
నాఁకట నలసి ఘోరాటవులందుఁ
బైకోక కపటంబుబత్తుల కిచ్చి
తగిలి యనేకబాధలఁ గుంది కుంది
వగచుచు నచటికి వచ్చి చేరుటయు
నటమట చుఃఖంబు లన్నియుఁ దలఁచి
చటులమధ్యాహ్న భాస్కరకిరణముల
స్ఫుటముల కందిన పూఁదీఁగెవోలె
నటవులఁ ద్రిమ్మరి యూఁకట సొలసి 1240
మదిరాక్షి తనదేవి మహిమీఁదఁ బండి
నిదురఁ బోవఁగఁజూచి నృపకుంజరుండు

"సన్నుతసకలరాజన్యకామినులు
కన్నుసంజ్ఞల నూడిగంబులు సేయ
హంసతూలికలశయ్యను నిద్రఁబోవు
హంసయానకు పాను పయ్యఁ బోనేల
ననుఁ గూడి వచ్చి కానలఁ బొందినట్టి
తనదుఃఖ మింతయుఁ దగఁ జెప్పుకొనదు
దీనిఘోరమునఁ జూడఁ దీరదు నాకుఁ
బూని యిచ్చట డించి పోయెద నింక
వనిత నఁ గానక వనవాస ముడిగి
తనపుట్టినింటికిఁ దగఁ బోయి చేరు
నిటువలె దీనికే నెంత చెప్పినను
దిటమరి కలఁగి వాదించుఁ బో" ననుచు
ననిపల్కి కలిదైవ మపుడు ప్రేరేపఁ
దనప్రాణనాయకి తగఁ గట్టినట్టి
చీర సగంబుగాఁ జేతులఁ బట్టి
నారి మేల్కొనకుండ నడిమికి నలుఁడు
తునియించి మనమున దుఃఖంబుఁ జెంది

వినకుండ మెల్లనే విలపించి తొలఁగి
పోయెద నని లేచి పోయి రాజేంద్రుఁ
డాయెడ మఱి నాలు గడుగులు పోయి
పోలేక మదిలోనఁ బొగిలి మూర్ఛిల్లి
యా లేమదగ్గఱ కరుదెంచి మగుడఁ
దనువు పాదంబులు తప్పక చూచి
తనలోన ని ట్లని తలఁచి శోకించెఁ
"గటకటా! నేఁ బాపకర్ముండ ననుచు
నెటు లెఱుంగక యయ్యో యీతరలాక్షి
కోరి వచ్చిన దేవకులజుల నెల్ల
వారించి నన్నేల వరియించె నొక్కొ
పడఁతి నోచిననోముఫల మిట్టు లుండె
నిడుములఁ బొందెడినీయరణ్యమునఁ
గట్టిడివిధియాజ్ఞఁ గడవంగ వశమె
యిట్టికాఱడవిలో నెలనాఁగ! నిన్ను
నొంటిగా విడిచి నే నొగిఁ బోవఁజాల
వెంటఁ దోడ్కొనుచును విహరింపలేను

కామిని ! నీకు నాకతనమునఁ జేసి
యీమహాటవిలోన ని ట్లుండఁ గలిగె
నెనయంగ నీభాగ్య మి ట్లుండె" ననుచుఁ
దనమది నొక్కింత ధైర్యంబుఁదెచ్చి
వనిత పయ్యెదకొంగు వలనొప్పఁ గప్పి
యనుమాన మేటికి నరిగెవ" ననుచు
నడలుచు మఱి నాలుగడుగులు పోయి
తడఁబడి పోలేక ధరణిపై వ్రాలి
దిగ్గన లేచి యాదేవినిఁ జూచి
దగ్గఱ కేతెంచి తనలోనఁ దాను
బెగ్గలం బందుచు భీతి నిట్లనియె.—

... ...

"[1]బడలి నీ వడవులఁ బడఁజాల వనుచుఁ
దడయక నీతల్లి దండ్రులకడకుఁ
బొమ్మని చెప్పినఁ బోఁ జాల వెట్లు
నమ్మ నా వెంటనే నవయంగ వత్తు

---

1 ఘడఁతి.

వటువంటిదాని ని న్నక్కటా! నేఁడు
నిటువంటియడవిలో నెటు డించి పోదు"
నని యమ్మహీపతి హా యని వగచి
బోయినవెనుక నీ పూఁబోణి లేచి
పాయక యెబ్భంగిఁ బలవించు నొక్కొ
పలవించి యడవిలోపల నన్ను వెదకి
బలువైనమృగముల పా ల్పడునొక్కొ 1300
పతిచేత నొల్లని పడఁతి నే ననుచు
మతి దప్పిప్రాణముల్ మఱి వీడు నొక్కొ"
యని యని పలుమాఱు నందంద దలఁచి
తనుఁ బాయఁ జాలని తలఁపు వర్ణించి
మానినిగుణములు మానుగాఁ బొగడి
మానినీమణిమోము మఱిమఱి చూచుఁ
జనుఁగవ వర్ణించు సన్నంపునడుము
వినుతించుఁ గన్నులవెడలుపు నెంచుఁ
దేనియరుచులనొందినపల్కు లెంచు
దా నిచ్ఛచనవులఁ దప్పక యెంచి 1310

మునుపటిరతిసుఖంబులఁ దలంచుచును
దనలోనఁ దాను సంతాపంబు నొంద
మతియును దెగువతో మానిని డించి
సరగునఁ జనుదేవ సతిమీఁద మోహా
మనుతీఁగ కాళ్లకు నప్పుడు చుట్టి
పెనఁగొనఁ బోలేక పృథివిపై వ్రాలి
పుడమిజేఁ డట మూర్ఛ వోయి యొక్కింత
తడవులఁ దెలిసి యాతరలాక్షిఁ జూచి
తిరిగి యచ్చటికి నేతెంచి దుఃఖమున
నరుణకాంతులజేవు రగులోచనముల 1320
జలములు దొరఁగ నాజననాథుఁ డనియె.—
"ఎలనాఁగ! నిను బాసి యే నెట్లు పోదు?
వనజాక్షి! నినుఁ గూడి వర్తించుఘోర
వనములు శృంగారవనము లై యుండు
ఓలేమ! నీ వున్న నొగిఁ బూరిశయ్యా
లీలతో హంసతూలికపాను పగును
ఓరామ! నీవున్న నురుదుర్గములును

మాఱిన బంగారుమేడలై యుండు
బాలిక ! నిను గూడి [1]వసియించుపర్ణ
శాలలు మఱి చిత్రశాలలై యుండు
మెలఁత ! నీ సన్నిధి మృగగర్జనములు
వలనొప్ప సంగీతవాద్య మై యుండు
మదిరాక్షి ! నీవు సమ్మతి నిచ్చుఫలము
మదికి దివాశ్యన్న సమ్మదము ఘటించు
నీయట్టికులసతి నీయట్టిసాధ్వి
నీయట్టి పియురాలు నీయట్టిముగ
ట్టి థి
నీయట్టికులశీల నీయట్టియబల
నీయట్టిలావణ్యనిధి యెందుఁ గలదు ?
తలఁచేఁగా దైవంబు దయ యింత లేక
యెలనాఁగ ! నే నింక నేమి సేయుదును”
అని యని పలవించి యామహీశ్వరుఁడు
తనమది నొక్కింత ధైర్యంబుఁ దెచ్చి
“యంతగాఁ జింతింప నేటికి” ననుచుఁ

---

1 పవళించుపర్ణ.

"గాంతారభూములఁ గలిగినయట్టి
కరిసింహశార్దూలగండభేరుండ
శరభపన్నగశశచమరీలులాయ
కాకాదిపక్షిమృగంబులచేత
నేకీడుఁ బొందక యీయిందువదన
తమతల్లిదండ్రులదగ్గఱఁ జేరు
నమరంగ హరికృప" ననుచు దీవించి 1350
పోయెద ననిలేచుఁ బోలేక మగిడి
పోయి మిక్కిలి వగఁ బొంది మూర్ఛిల్లు
హా యని యెలుఁ గెత్తి యందంద నేడ్చుఁ
బోయెద ననిపోయి పొక్కుచుఁ దిరిగి
చయ్యన దమయంతి సరసకుఁ జేరి
[1]యయ్యెడ నలుఁడు మహర్షి నిట్లనియె.—
"ఇటు డించి పోయిన నీయిందువదన
యటు నిటు పడి పోయి యమ్మయిల్ చేరి
యడవిలో శూన్యగృహంబునఁ దన్ను

---

1 అయ్యెడ నతిశోకమందుచుఁ బలికె.—

విడిచిపోయెను గూర్మ్మవేళ నిజేశుఁ”
డని తెల్ప దనవార లడి విని నన్ను
మనమున నెటువంటి మాటలాడుదురో
యదిగాక పురజను లందఱు నన్నుఁ
బదపడి నలుఁ డిట్టిపాతకంబునకు
నడలక యొడిఁగట్టి ననుచుఁ దిట్టుదురె
పడఁతి యిట్టిడుములు పాలైనఁ జూడఁ
జాలక విడిచెద సత్య మీమాట
పోలించి విను మమ్మ! భూదేవి! నీవు
ఆకాశవాణి! నీవరయంగ వినుము
ఏకతంబున మీర లిద్దఱు సాక్షి
మెలఁత నేగతి నైన మీరు రక్షించి
తలిదండ్రిదగ్గఱఁ దగఁ జేర్పవలయు”
నని యొప్పగించి చయ్యనఁ బోదు ననుచు
జనిచని మఱి పోవఁ జాలక తిరిగి
వచ్చి యాదమయంతివదనంబుఁ జూచి

---

1 జేర్చ రమ్మ” యని యొప్పగించి.

యచ్చోట నెఱఁ గెత్తి హా యని యేడ్చి
పోలేక పోలేక పొగలుచు నుండ
నాలోనఁ గలిదేవుఁ డతివపైఁ గలుగు
మోహపాశంబుల మొదలంటఁ బట్టి
సాహసంబునఁ ద్రుంపఁ జయ్యన నలుఁడు 1380
మనమున నివి యేమి మమత లటంచుఁ
జన నిశ్చయించి యచ్చట నిల్వలేక
నదులు శైలంబులు నగరముల్ గడచి
పొదలుచు వేవేగఁ బోయె భూవిభుఁడు.

కలిప్రేరణ నగ్ని విజృంభించుట

పోవంగఁ గలి తనబుద్ధిఁ జింతించి
"వాపిరి వీనిలావణ్యంబుఁ జెఱుతు"
నని యగ్ని దేవుని నర్చించి పిలిచి
కని "మాఱురూపునిఁగాఁ జేయు మితని
ననిలుని నీకు సాహాయ్యంబు గాఁగఁ
బనుపుదుఁ జను" మన్నఁ బనిఁబూని పేర్చి 1390
యురువడి విసరు మహోగ్రవాయువులఁ

దరుశాఖ లన్నియుఁ దఱిచుగా నొరసె.
నాకాకచే నిప్పు లందందఁ బొడమి
యేక మై యాకాన నేర్చుచు వచ్చెఁ
దగిలి పెన్మంటలు ధగధగ మండ
భుగభుగ పొగలగుంపులు మింటి కెగయఁ
దఱిచుగా మండుచుఁ దరువుల కెగసి
దరికొని పొదరిండ్లు దళముగా మండ
వ్రాఁకులు ఫెళఫెళ మహిమీఁద వ్రాల
వీఁక మృగంబులు వెలవెలఁ బాఱి 1400
ఖగములు తొక్కలు గాలిన కవిలి
యొగసి పోవఁగ లేక యిలవ్రాలి [1]పొరల
నక్కడక్కడ దాగినట్టిసర్పములు
నక్కజంబుగ నన్ని యడలుచు [2]మడియ
ఘనమైనస ప్తసాగరము లింకించి
కనలుచు సకలలోకములు దహింప
వచ్చినబడ బాగ్ని వడిపున వచ్చి

---

1 మడియ. 2 మండ.

చిచ్చుఁ గనుంగొని క్షితితలేశ్వరుఁడు
బోరన నది దాఁటి పోయెద ననుచు
దీనుఁ డై రాఁగ నాదిక్కున నొక్క
వెదురుబ్రాఁకులచేత వెలసినయొక్క
పాదరిల్లు తగిలి యద్భుతముగా మండఁ
గరోకటకుం డను ఘనపన్నగంబు
కక్కసపడుచు నాఘనవహ్ని నడుమ
వేణుశాఖాగ్రంబు వేవేగఁ బ్రాఁకి
[1]ప్రాణభీతిని మహీపతి కిట్టు లనియె.—

—ఆ సర్పము నలునిసాయముఁ గోరుట—

"ఓరాజదేవేంద్ర! యోదయాసాంద్ర!
యోరాజితాకార! యోదీనరక్ష!
[2]యీవహ్ని వెడలించె నిపుడు ప్రాణముల

---

1 ప్రాణభీతిని జూచి పార్థివు కనియె.—

2 యీవహ్నిగోపల నిటు చిక్కి నాఁడ
కావవే ప్రాణంబు కడువేగ వచ్చి"
అని దీనతను బల్క నప్పు డా పాముఁ

నీవహ్నాలోపల నిటు చిక్కినాఁడ
కావవే రాజేంద్ర! కరుణతో నన్ను"

... ...

అని దీనతను బల్క నప్పు డాపాముఁ
గనుఁగొని నలమహీకాంతుఁడు నవ్వి
"ధరణిఁ బాముల నమ్మఁ దగ రందు రుర్వి
వెఱుతు ని న్నంటఁగా విషధర!" యనిన
భూవరుఁ జూచి యా భుజగ మి ట్లనియె.—
"దావాగ్ని నిప్పుడు డాఁటించి నీవు
నా కుపకారంబు నయ మొప్పఁ జేయ
నీకుఁ బ్రత్యుపకృతి నేఁ డెఱిఁగింతు"
ననవుడు వేవేగ నగ్నిలోఁ జొచ్చి
జననాయకుఁడు కృపాసాగరుం డగుచు
నా పాముఁ గొనివచ్చి యావల విడువ
భూపతిఁ గనుఁగొని భుజగ మి ట్లనియె.—
"మనుజేశ! యిటువంటిమంటలోఁ జొచ్చి
నను నీవు రక్షించినావు నీమేలు

మఱవ నే నీ కొక్కమాటఁ జెప్పెదను
సరణి ముందఱి నొక్క సరసకాసార
మున్నది యట సన్న నొనరఁ గొంపోయి
మన్నించి విడువుము మఱి నీకు నొక్క
మేలుఁ జేసెద" నన్న మేదినీనాథుఁ
డాలించి యాపాము నతఁడు గొంపోయి
సరసున నపుడు కాసారంబులోనఁ
గరుణతో విడిచె 1నాఘునపన్నగంబు
విడిచినయప్పుడు వివర మెప్పుడు
సర్పము నలునిఁ గఱచి వికృతరూపుం జేయుట
గడువడి నలరాజు కాళ్లను గఱచెఁ
గఱచినఁ దఱచు వంకలు వోయె మేను
కుఱుచచేతులు మఱి గుజ్జుపాదములు
బిఱుసువెండ్రుకలును బెడిగడ్డంబు
నయనంగుళంబులు నంటుచెక్కిళ్లు
పఱుసనిమీసంబు బలుగుంటకనులు

---

1 నా కరోకటకుండు.

కఱకునల్లనిమేను ఘనమైనకడుపు
గలిగినఁ జూచి భూకాంతుఁడు నవ్వి
కలఁగుచుఁ బలికె నక్కలిమాయఁ దలఁచి
"యప్పుడే యిట్టికార్యముఁ జేతు వనుచుఁ
[1]జెప్పితి నాలాగె చేసితి వహహా!
కత్తిచే నఱికిన గాయంబుమీఁదఁ
దత్తరపడ దెబ్బతగిలినరీతి
నైనది యైన నే" మనుచు ధైర్యమున
ధ్యానించునలునితో నాసర్ప మనియె.— 1460
నలునకు సర్పము శాపమోక్షణంబుఁ దెలుపుట
"జననాథ! నీ కింత సంతాపమేల

---

1 జెప్పితి నాలాగె చేసితి వీవు
కపటంబు లేక నేగావించినట్టి
యుపకారమునకుఁ బ్రత్యుపకార మిపుడు
చెలరేగి మఱిలెస్స చేసితి వీవు
సొలయక బలుగోరచుట్టుమీఁదటను
ఘనమైన రోఁకలి గదియించినట్టు
లసవుడు భుజగేంద్రుఁ డారాజు కనియె.—

కనలక వినుము నే గఱచినవిధము
మునుకొని తొలిజన్మమున బ్రహ్మఋషికి
ఘనమైనదోషంబుఁ గావించినాఁడ
నామాని కోపించి యడవిలో నిట్లు
బాముగా నుండుము పాపాత్ర! యనుచు
బలు వైనఘోరశాపం బిచ్చె నాకు
నలయుచు నే నపు డాత్మఁ జింతించి
మునినాథ! యీశాపమోక్షంబు నాకు
ఘనతతో నెప్పుడు గలుగు నటన్నఁ 1470
గలిరాజుమాయచేఁ గల రాజ్య మెల్ల
నలరాజు పుష్కరనరనాథు కోడి
పై నున్నవస్త్రంబు పఱుల కిచ్చి
కాసలలోఁ దన కాంతను విడిచి
నీ వున్నయెడకు నాన్యపుఁ డేఁగుదెంచి
భావించి యగ్నిలోఁ బడకుండ నిన్నుఁ
గాచి రక్షించినఘునునిపాదంబు
చూచి ముట్టిననాఁడు శుభమూర్తి వగుదు

వని చెప్పి యతఁడేఁగె నంతటనుండి
యినకులాధీశ! నేనిచ్చట నుండి
గొనకొని నీరాకఁ గోరు చుండుదును
వనమునఁ గాలాహివలె వచ్చి నిన్ను
గఱచితి నని యాత్మఁ గలఁగకు నరుల
తెఱఁగెల్లఁ జెప్పెదఁ దెలియంగ వినుము
కాంతి కోర్వఁగ లేరు ఖలు లర్థి భూమి
కాంతులు నీచసంగతి కోర్వఁ గలరు
అటుగాన నీఘోరమైనరూపమునఁ
బటుగతి విహరింపఁ బాటి ధరిత్రి
విపులేశ! నీ వింక విపినభూములను
విపరీతబుద్ధిని విహరింపఁ గూడ
దరయుచు నీ వయోధ్యాపురి కేఁగి
యరుదార బుత్తుపరుఁ డనురాజు [1]చెంతఁ
జేరి సారథ్యంబుఁ జేయుచుఁ బొక
మారూఢిఁ జేయుచు నతని మెప్పించి

---

1 నొద్దఁ.

బాహాకుం డనుపేరుఁ బడసి యత్యంత
[1]సాహసం బలర నచ్చట నుండు మంతఁ
గొంత కాలమునకుఁ గోమలిఁ గలసి
సంతోషమతిని రాజ్యముఁ జేయఁగలవు.
నిషధేశ ! విను మింక నీశరీరమున
విష మెంతకాలంబు వెస నుండు నప్పు 1500
డురగ రాక్షసపిశాచోరుభూతముల
దురితంబు లేవియు దొరయవు నిన్ను"
అని కరాటములోన నమరినయొక్క
కనకవస్త్రము ధరాకాంతున కిచ్చి
"కరమర్థి నీరూపు గావలె ననుచు
ధరణీశ ! నను నీవు తలఁచి యీకోక
ధరియించినప్పు డందము మీఱి నీకు
వసుస నీరూపలావణ్యముల్ గల్గు

---

1 సాహసం బమర నచ్చటఁ గొల్చియుండు
మంతట నీదాయ నవలీల గెలిచి
సాహసం బలర రాజ్యము సేయఁగలవు.

నేపార నే నింక నేఁగెద" ననుచు
వాపాము మాయ మై యరిగె నంతటను
జననాథుఁ డత్యంతసంతోష మడర
ఘనతర వేగుఁ డై కదలి యయోధ్య
కరిగి యాఋతుపర్ణు నందందఁ గాంచి
కరములు ముకుళించి ఘనభ క్తిఁ బలికె.—
"నవనీశ! బాహుకుఁ డనుపేరివాఁడ
తవిలి సారథ్యంబుఁ దగఁ జేయనేర్తు
విశ్వంబులోపల వెలుఁగొంది యున్న
యశ్వలక్షణముల నరయంగ నేర్తు
వారక రుచులుగా వండఁగ నేర్తు
నీరీతి విద్యల నెఱుఁగంగ నేర్తు
వలనొప్ప మిముఁ గొల్వ వచ్చితి నన్ను
దలఁచి నీబంటుగాఁ దగ నేలు" మనిన
ఋతుపర్ణుఁ డాతనిరూపంబుఁ జూచి
"ప్రతిఁ గాన మీరూపభావంబులకును

ఇట్టివాఁ డొకఁ డున్న నెప్పుడు మనకుఁ
బుట్టు ముచ్చటలును బ్రొద్దుఁ బోయెడిని"
యని పల్కి నలుని నత్యాదరంబునను
[1]మనుజేశుఁ డపుడు సమ్మతిఁ గొల్వ నిచ్చె. 1528

ఇది తృతీయాశ్వాసము.

---

1 మనుజేశుఁ డేలె సమ్మదమున నచట.

శ్రీ రస్తు.

నలచరిత్రము

ఉత్తరభాగము - చతుర్థాశ్వాసము

అట మున్ను నలరాజు ననుఁగుబిడ్డలను
దటుకున దమయంతి తలిదండ్రు లింట
విడిచి వార్ష్ణేయుండు "విపినభూములకు
వెడలె నలక్షితివిభుఁ డింతిఁ గూడి"
యనుమాట విని మున్నె యాబుతుపర్ణ
నొనరంగ మఱి కొల్చి యుండె నానలుఁడు
నరసి వార్ష్ణేయుని యందఁదఁ జూచి
సరసతఁ దనరథసారథి గాఁగ
నెఱిఁగి యాతనితోడ నేమాటఁ దెలుప
కెఱుఁగనిగతి నుండె నేమియు ననక. 1

దమయంతి మేల్కాంచి చింతించుట

అక్కడ దమయంతి [1]యదరి మేల్కాంచి
పొక్కుచుఁ దనపతిఁ బొడఁగాన కులికి
నలుదిక్కులును జూచి నలినాక్షి గుంది
కలియించి చించినచీరయుఁ గాంచి
దిగ్గున లేచి పూఁదీఁగెకైవడిని
నగ్గలంబుగ మూర్ఛ నవనిపై వ్రాలి
యూనినయామామూర్ఛ యొక్కింత తెలిసి
మేనెల్ల నులిచుచు మెల్లన లేచి
నేలలఁ బుణుకుచు నిగిడినవగల
వాలుఁగన్నుల నీరు వరదలై పాఱఁ 20
లు తెఱుంగులఁ దలప్రాణేశుఁ దలఁచి
వెలవెలపాటున విలపింపఁ దొడఁగె.—
'హారాజదేవేంద్ర! హృదయాసాంద్ర!
హారాజమందార! హృదయాకార!
శ్రీకరఘునమూర్తి! రిపుసమవర్తి

---

1 రా నిద్ర తెలిసి.

నాకేశసుతకీ ర్తి! నలచక్రవ ర్తి!
అక్కటా! యిట్టిఘోరాటవిలోనఁ
దక్కక ననుఁ డించి తలఁగి పోఁ దగునె?
ననుఁ బాసి పో నని నాతోడఁ జెప్పి
పెనునిద్రపోయినప్రియ నన్ను డించి
కటకటా! నామీఁదఁ గరుణఁ జాలించి
యిటు డించి పోవ నీకేమి చేసితిని?
నినుఁ బాయఁగా లేను నిమిషమాత్రంబు
ననుఁ బాసి పోవుట న్యాయమా నీకు?
ఒక్కఁటే ప్రాణంబు నొనర నిద్దఱికి
మక్కువ లొక్కఁటే మనకు నిద్దఱికి
నోడకు మనుచు న న్నూరడఁ బలికి
పాడియే యడవిలోపల డించి పోవ?
నిట్టికాఅడవిలో నిటు నన్ను డించి
యెట్టులు పోవఁ గా ల్గెట్లాడె నీకుఁ
గైకొన కెడఁబాయఁగా నెన్నఁడైన
నీకు నే జేసిననేరంబు లేమి?

ట్టిడిదైవ మీకానలో నన్ను
ట్టు లొంటిగ నుండ నేలఁ జేసె నొకొ ?
యిన్నఁడు రాదుగా యిటువంటినిదుర
న్ను ననున్ను బాప నేఁడు వచ్చినది.
నువునఁ బ్రాణముల్ దలఁగ కున్నంత
నుఁ బాసి యో ర్తునే నిమిషార్ధమైన ?
ట్టికాఅడవి నన్నేకత డించి
ట్టు పోలే వని యొంచితి మదిని. 50
ట
నుఁ బాయవచ్చునా నా ప్రాణవిభుఁడ
ని నిన్ను నమ్మితి నవనీశచంద్ర !
ఎచ్చట ననుఁ డించి యేఁల పోయితివి ?
చ్చిన నొకచోటఁ జావమే మనము
లపాటి దొకభంగిఁ గాలంబు నడపి
ులఁగమే యడవుల మేదినీనాథ !
్రహవేధ లవి యెట్టిగతుల వచ్చినను
ృహిణి వీడుట నీకుఁ గృత్యమే నాథ !
ఁకినఁ ద్రొక్కిన నలియఁ గొట్టినను

జెఱుకు తియ్యనగాని చే దౌనె నాథ ! 60
కరుణను నీదువాక్యముల వీనులను
వెఱవక యెన్నఁడు విందునో నాథ !
కామించి కన్నులకఱ వెల్లఁ దీర
నీమూర్తి నెన్నఁడు నేఁ జూతు నాథ !
యే తెరువునఁ బోతి వేను వచ్చెదను
నాతోడఁ జెప్పవే నా ప్రాణనాథ !
యీవిధి మనల నేఁ డిద్దఱఁ బాప
దైవంబు నాల్గుపద్ధతులఁ గల్పించెఁ
బ్రాణేశ ! కాసలోపల నిన్నుఁ బాసి
ప్రాణంబు లెబ్బంగిఁ బట్టుదు నింక ? 7
భూమీశ ! ననుఁ బాసి పోయెదువేళ
నే మని పలవించి తేమంటి నన్ను ?
ఏదేశమునకుఁ బోయితివో యెచోచ్చట
నేదుగఖ మందితో యేమి సేయుదును?
జగతీశ ! నేఁ బాపజాతిని గాన
నిగిడి యీయాపద నిను బొంద నయ్యె

నే సర్వలక్షణాన్విత నౌదు నేని
వాసవనుత ! యింత వచ్చునే నీకు ?
వరలోకనాయక ! నసుఁ జెట్టఁబట్టి
రఁగ రాజ్యముఁ బాసి భటులను బాసి
హయరథావళిఁ బాసి 1యఖిలంబుఁ బాసి
భయదకాంతారంబుపా లైతి వకట !
విద్రింప కార్తిచే నీవు గూర్చున్న
ద్రపోవుట నాకు నీతియే తలఁప ?
నేరము నామీఁద నిజముగాఁ గలుగ
ోరువ కెటు పోతి వుర్వీశతిలక !
తితలఁ పెఱుఁగనిపడఁతి యే లనుచు
తివేగమున డించి యరిగితి వేమొ !
న్నమచంద్రునిఁ బోలునీమోము
న్నఁడుఁ గందునో యినకులాధీశ ! 90
క్కడ నను డించి 2యెచటికి నీవు
క్కడి కేఁగితి విటు చెప్పుమయ్య !

---

1 యాప్తులఁ బాసి. 2 యెప్పాటనీవు.

ఇది నాకు నొంటిగా నిప్పుడు తోఁచె
నిది నాకు నడవిగా నిప్పుడు తోఁచె
నేమి నేయుదు నింక నేమందు విధిని
[1]నీమహాటవిలోన నెబ్బంగిఁ గాంతు
నరనాథ! [2]యిట వచ్చి ననుఁ గావ కున్నఁ
బరఁగ నా ప్రాణముల్ పట్టంగఁ జాల
మరుగున నేటికి మఱి డాగి యుండఁ
బరుగున వచ్చి నా ప్రాణముల్ గావు
కవఁ బాసి పోయి భూకాంత! నీ విపుడు
భువి నెన్ని బాధలఁ బొందుచున్నావొ!
కల నైన నీమాటఁ గా దనఁ జాల
నలరాజచంద్ర! కానల నేల డించి
తెవరికిఁ దొలినే నేమి చేసితినొ
భువి నిట్టిపా కెల్లఁ బొందితి నడవి
నెక్కడి కేగుదు నేమి సేయుదును?
దిక్కెవ్వ రిటమీఁదఁ దెఱఁ గేది నాకు?

---

1 ఈమహాటవి నిన్ను నెబ్బంగిఁ గాంతు. 2 యిఁక.

నీదుగిఖవార్థి నే నేరీతిఁ గడతు ?
నేడెస వెదకుదు నీకానలోన ?
[1]వెదకుచుఁ గలి యిట్లు వేధించుచుండ
హృదయేశ ! నీవిపు డేమి గావింతు
వలసితి నీయరణ్యములలో నున్న
బలుమృగంబుల కగపడుదుగా" కనుచు
నలినాక్షి తన ప్రాణనాథుని దలఁచి
పలుతెఱంగుల నిటు పలవించు చుండ
మలమల మాఁడెఁ గోమలలతాతరులు
శిలలెల్లఁ గఱఁగె రాజీవాప్తుఁ డదరె
గలి వీవక మానెఁ గన్నుల నీరు
రాల నేడ్చుచు నున్నరమణినిఁ జూచి
మృగములు నిలుచుండె మేఁతలు మఱచి
ఖగము లాధ్వని విని కలఁగుచు నుండె.
అప్పుడు దమయంతి యచ్చోటు వాసి

---

1 కలిరాజు మాయ నీగతిఁ జేయుఁచుండ
నిలతలాధీశ ! నీవేమి చేయందువు ?

ముప్పిరిఁ గొనుశోకమునఁ బ్రాణవిభుని
నడవిలోపల బాలహరిణియుఁ బోలె
దమయంతి నలుని వెదకుట
వెడవెడ నందంద వెదకంగఁ దొడఁగె—
"తరులార ! నాసహోదరులార ! మీరు
ధరణీశ్వరుని జాడఁ దగఁ జూపరయ్య !
సురలార ! మీ రైన సురరాజవిభుఁడు
తరలి పోయినజాడఁ దగఁ [1]జెప్పరయ్య ! 130
భూదేవి ! నీవైన భూలోకనాథుఁ
డేదెసఁ బోయెనో యెఱిఁగింపు మమ్మ !
ననుఁ గావరయ్య ! కిన్నరులార ! పుణ్య
ధనులార ! ఘనులార ! తాపసులార !
కరులార ! హరులార ! గవయంబులార !
శరభసాళ్వములార ! సర్పంబులార !
మనుజేశుఁ డరిగినమార్గంబు నాకు
నెనసిన గరుణతో నెఱిఁగింపరయ్య !

---

1 జూపరయ్య !.

అనియని యడుగుచు నటునటు పోయి
ఘన మైనపొద లెల్లఁ గదలించి చూచి
వీరు వా రనక యవ్విధమునఁ దిరుగ
నోరెండె ధృతి దూలె నొచ్చెఁ బ్రాణములు
ముడివీడి క్రొమ్ముడి మూఁపుపై జాఱి
నడుగులు తొట్రిల నందంద బడలి
పగడంపువా తెర పదనింకి [1]వాడ
జిగిదక్కి పాపట చీకాకుపడఁగఁ
గన్నుల జలజలఁ గారెడునీరు
చన్నుమిట్టులమీఁద జలజల దొరఁగ
నన్నునెన్నడు మసియాడి వడంకఁ
దన్ను దూరుచును గద్గదకంఠి యగుచు
[2]హా యని యెలుఁగెత్తి యఱచి "హా నాథ!
మాయజూదం బింతమట్టుకుఁ దెచ్చి
మాయత్రోవలఁ జూపె మాయురే! నాథ!

---

1 పగుల. 2 హా యని యెలుఁగెత్తి యందంద యేడ్చి, మాయజూదం బిట్లు మనలను దెచ్చి.

పోయితే యెచటికిఁ బోయితే" యనుచు
నెడపక యిబ్భంగి నేడ్చుచు విభుని
విడువక వెదకుచు విపినంబులోనఁ
గుందుచు దమయంతి కొంతదూరంబు
సంచుగొందులజాడఁ జనుచున్న నపుడు

దమయంతిని పాము మ్రింగుట

పదపడి యాసమీపంబున నొక్క
పొదరింటిలో నున్న పుట్టలోనుండి
తనతల యెత్తి యాతన్వి నీక్షించి
పెనుబాము చెలఁగుచు బిరబిర వచ్చి
రోఁజుచుఁ గన్నుల రోషాగ్ను లడర
రాజిల్లువిషములు రాజి మండుచును
గలిదేవు పనుపునఁ గామిని గదియ
విలవిలఁ బ్రాణముల్ విడిచినభంగి
"హానాథ!" యని మూర్ఛ నవనిపై నొఱఁగె.
పూని యప్పుడు పాము భూమీశుదేవి
పవములఁ బట్టి తప్పక మ్రింగు చుండె.

[1]మదిరాక్షీ యప్పుడు మది మూర్ఛఁ దెలిసి
తను బ్రింగు నాఘోరదందశూకంబుఁ
గనుఁగొని శోకాగ్నిఁ గ్రాగుచుఁ బలికె—
"నక్కటా! యీ ఘణి కాహార మైతి
నిక్కడ నా కింక నెవ్వగు దిక్కు?
పామును విడిపించు బలవంతు లెవరు?
నామేను బ్రింగుచున్నది యంతకంత
కలరాజ్య మెల్లఁ బుష్కలున కర్పించి
కలిరాజుమాయచేఁ గానలఁ జొచ్చి
యిడుములఁ బడి జీవితేశునిఁ బాసి
కడపట వచ్చి యీ కాలాహిచేతఁ
బడుటకు నాభ్రాతృల మిట్టు లుండె
నడరంగ నిపుడు నా యాపద మాన్ప
వడి నిట కెవ్వారు వత్తురో యింక
పుడమిఁజేఁ డెచటికిఁ బోయెనో యెఱుఁగ
నీ వేళ నిందున్న నీపాముచేతఁ

---

1 మదిరాక్షి యపుడు క్రమ్మఱి మూర్ఛఁ దెలిసి.

జావనిచ్చునె దీని సాధించుఁ గాక
నైవమా! యిట్టిబాధలకు లోఁజేయ
నీవేళ నీకు నే నేమి చేసితిని?"
అని యేడ్చు చుండంగ నాయా ర్తరవము

{ కలిమాయచే బోయయొకఁడు వచ్చి
సర్పంబును జంపుట }

విని కలిమాయచే వేవేగ నొక్క 190
బోయవాఁ డరుదెంచి బోరన నపుడు
పాయక తనచేతఁ బట్టిన పెద్ద
కత్తిచే నాపాముకంఠంబుఁ ద్రుంచి
యెత్తి యావల వైచి యెలనాఁగఁ జూచి
"వెఱవకు లేలెమ్ము విపినంబులోనఁ
దిరుగాడ నేల నిత్తెఱఁగున [1]నింతి
యెవ్వారివనితవో యెందుండి వచ్చి
తెవ్వని వెదకెదో యీపాముచేత
నేగతిఁ జిక్కితి విది యెల్లనాకు

---

i నీవు.

వేగంబ తెలుపుము వెఱపెల్ల మాన్పు”
దనవుడు లేచి యయ్యలినీలవేణి!

దమయంతి తనవృత్తాంతంబు చెప్పుట

తనదువృత్తాంత మంతయుఁ జెప్పఁ దొడఁగె—
“నోయన్న వినుర! యీయుర్వీయంతయును
బాయక చక్రంబు పను లొనరింప
నేలిననలునకు నిల్లాల ధరణిఁ
బాలించు భీమభూపతిపుత్రి నేను
దమయంతి యనుపేరఁ దనరినదాన
రమణతో నిషధపురంబున నుండు
నరిమురి పగదాయ యైనపుష్కరుఁడు
ధర యెల్లఁ గపటజూదంబునఁ గొనియె.
నది యాది గాఁగ మహారణ్యమునకు
బెదరుచు రాఁగ నాప్రియునిచేలంబుఁ
గపటంపుఁబత్తులు గైకొని చనియె
నపుడ శోకంబున నడలుచు మేము
ఱనరంగ నిద్దఱు మొకచీరఁ గట్టి

చసు దెంచి యొక శూన్యసదనంబుఁ గాంచి
యఁరిగి కూర్చుంటిమి యంతలో నేను
మఱచి నిద్ధుర వోవ మదిలోన నలిగి
నాపతి భూపతి నాపాటుఁ జూడ
నోపక నాచీర నొకసాహ చించి 220
యది కట్టి నను విడనాడి పోయినను
గుదుఁలుచు నే మేలుకొని లేచి విభునిఁ
గానక యేడ్చుచు కడుఘోరమైన
కానలో వెదకి యొక్కఁడఁ గానలేక
యిక్కడి కరుదేర నీపాము నన్ను.
దక్కక మ్రింగ నిత్తఱి నీవు వచ్చి
యీపాము జంపి నన్నేలమిఁ బ్రోచితివి
యీపార్థివేంద్రుఁ డెం దరిగెనో యెఱుఁగ"
ననవుడు విని మనం బపుడు ఘటిల్ల

{ బోయ దమయంతినిఁ దనవెంట రమ్మని
బలవంతపఱచుట }

వనజాక్షీ కాబోయవాఁ డిట్లు లనియె.— 230

"నీరజానన ! నీవు నిదుర వోఁ జూచి
కోరి నీకట్టినకోకఁ జించుకొని
యడలంగ నిట్టిఘూోరాటవిలోను
విడచి పోయినవాఁడు విభుఁడటే నీకు ?
పడఁతి నిఁక గానలపాలుగాఁ జేసి
యెడపక పోవువాఁ డెంతైనఁ గలఁడె ?
మగువ ని న్నిట డించి మఱి పోవువాఁడు
పగవాఁడు గాక నీపాలింటిమగఁడె ?
అడవిలో నీరీతి నలజడిఁ బడుచు
విడువక నీ వేల వెడకెదు వాని ? 240
నలివేణి ! యీపాపమునకన్ను మంచి
బలువైనఘూోరసర్పంబులు గలవు
అడవిలోపల నొంటి నరుగంగ నేల
నిడుములఁ బడుచు నీ విందీవరాక్షి !
వలవదు నావెంట వలనొప్ప రమ్ము.
నలునికన్నను మంచినాథుండ నేను
నీ కేల జింతింప నీకోర్కు లెల్లఁ

జేకొని కొనసాగఁ జేయుదు నన్ను
నమ్మి నాయింటికి నలినాక్షీ ! రమ్ము
సమ్మతి• నాయింట సకలసంపదలు
గల వన్నిటికి నీవు [1]కర్తవు గమ్ము
పలు తెఱంగుల నన్ను బంటుగా నేలు
కొని యుండు నీకేమి [2]కొదువలు లేవు
ఒనరంగ నావెంట నూరక రమ్ము
పట్టణంబును బోలుఁ బరఁగ నాపల్లె
నెట్టనఁ గనుఁగొని నీవె మెచ్చెదవు
మానిని ! నేను సామాన్యుండఁ గాను
తేనియల్ వడియంగ దెఱవాట్లు గొట్టఁ
గడఁగి కన్నముఁ బెట్టి గడియలఁ దీయఁ
బుడమి ద్రవ్యము లెత్త మూలల డాగ
ముడుపులు కతిరింప మొగిసొక్కుఁజల్ల
నడుగు దాఁచుకపోయి యావల నడవ
వల లొడ్డ నురు లొడ్డ వాగులు గట్టి

---

1 కర్తృవై యుండు. 2 కొఱఁతలు.

బులుఁగుల వాకట్టి బోరన దొట్టి
గుమ్మృగంబులతోడఁ గూడంగఁ బాఱి
శరములుఁ బడనేయ సరి నడుగెత్త
నాయంతపొలపరి నలినాయతాక్షి !
బోయరాజులలోనఁ బొడఁగాన మెంపు
నేవేళఁ జూచిన నెట్టిమాంసంబు
గావలె నన్నను గలదు లే దనక 270

... ...

కావున నావెంటఁ గదలి ర” మ్మనిన
విని చాలఁ గోపించి వెలవెలఁ బాఱి
తనకోప [1]మంతలోఁ దనలోన నడఁచి
యాపాపకర్మునిఁ నందందఁ జూచి

దమయంతి బోయకు ధర్మంబు చెప్పుట

యాపుణ్యసాధ్వి నెయ్యము మీఱఁ బలికే.—
“ఓయన్న ! యిది నీకు నుచితంబు గాదు
పాయక వినరాని పల్కు పల్కెదవు

---

1 మంతయుఁ.

ధరణీశుసతియును దనదుతల్లియును
సరి యండ్రు పెద్దలు జగతిలో నెల్ల
... ...
ననుమాట వినవుగా యన్న ! నీ కిదియు
వినిపింతు నిది బుద్ధి వెలయంగ వినుము.
తనరిన యేగురుతల్లులలోనఁ
దనగురుసతి యొక్కతల్లి యైయుండుఁ
దన రాజుసతి యొక్కతల్లి యై యుండుఁ
దనయన్న సతి యొక్కతల్లిగా నుండుఁ
దనసతితల్లియుఁ దల్లిగా నుండుఁ
దనుఁ గని చన్నిచ్చుతల్లియుఁ గాక
తనతల్లిసము లైనతల్లులు వీరు
ఇలలోన వీరియం దెవ్వరి నైన
సొలయక కామించి చూచినంతటనె
యాయువు చెడి పోవు నపకీర్తి చెందు
మాయును ముఖలక్ష్మి మానంబు దూలుఁ
బాపంబు వర్ధిల్లు బల మెల్ల నడఁగు
రూపంబు చెడిపోవు రోగంబు వచ్చు

నేపు రా దెన్నఁడు నెఁడయుఁ బుణ్యంబు
తాపంబు పొడము సంతాపంబు వచ్చు
నాపద లరుదెంచు నపజయం బొదవు
చూపులు పొలియును సుఖమెల్లఁ దొలఁగు
సంపద లెడఁబాయు సత్యంబు పోవుఁ
బెంపెల్ల వెసఁ జనుఁ బెనుభీతి చెలఁగుఁ
దేకువ దప్పును దీనత వచ్చు
దాకొను ధైర్యంబు తలఁగును మతియు
నంతటఁ బోవక యమకింకరాళి
కుంతముద్గరశూల ఘోరగదాది
సాధనంబుల మఱి శస్త్రాస్త్రములను
బాధింతు రదిగాక బహుపురీషాది
పూతి గంధంబులఁ బొరలింతు రుగ్ర
వైతరణీనది [1]వడిఁ బట్టి త్రోతు
రుడుగక పెక్కుడ లుంతురు మఱియుఁ
బడిపడి నరకకూపములఁ బాతకుల

---

1 వడి నెట్టి

నని వేదశాస్త్రంబు లనిశంబు దెలుపు
మనమున నిట్టిదుర్మదములు విడువు
మటు గాన నీతల్లి నగుదు నిచ్చటికిఁ
బటుగతి వచ్చి యీపాపమును జంపి
నన్ను రక్షించితి నాతండ్రి వైతి
వన్న నీవిటువంటి యల్పకార్యంబు
ననుఁ బల్కఁ దగదన్న నాతిమాటలను
విని వాఁడిసూదులు వీనులలోన 320
గ్రుచ్చినగతి నొచ్చి కోపించి [1]బోయ

బోయ కోపమున బలవంత పెట్టుట

యచ్చపలాక్షితో నప్పు డి ట్లనియె.—
"తరళాక్షి! యిటువంటి ధర్మశాస్త్రములు
సొరవు వీనులకు నీసుద్దులు విడువు
మును నీవు యమలోకమున బాధలెల్ల
ననుభవించిన [2]రీతి నరసి చెప్పెదవు
పాపపుణ్యంబులఁ బరికింప మెప్పు

---

1 వాఁడు. 2 యట్ల యరసి

డేపార శాస్త్రంబు లెఱుఁగము మఱీయుఁ
గలకంఠి ! యముఁడు మాకడకు రా వెఱచు
గిలిగింతలను బెట్టుఁ గెరలునే శిలలు
మాకుఁ బాపము లేదు మదిరాక్షి ! నిన్నుఁ
గైకొని పొందక కాని నేఁ బోవ"
నన విని యపుడు రౌద్రాకార యగుచుఁ
దనలోన మండుచుఁ దళ్ళాయతాక్షి
వెలయ [1]నావృత్తంబు వీఁ డేమి యెఱుఁగుఁ
గలుషాత్ముఁ డని వానిఁ గనుఁగొని పలికె.—
"నోరి పాపాత్మ ! ఈయురగంబుఁ జంపి
కారుణ్యమున ననున్నుఁ గాచితి గాన
రయమున నినుఁ జంపరా దని యున్న
భయ మింత లేక దుర్భాష లాడెదవు
నీ వేడ నే నేడ నీమాట లేడ
నీ విందు నుండక యిపుడు పో" మ్మనిన
నప్పుడు వాఁడు రౌద్రాకారుఁ డగుచు

---

1 నావర్తన.

నిప్పులు గన్నుల నిండార దొఱఁగ
నప్పద్మలోచన నల్లనఁ జూచి
[1]కప్పిన కామాంధకారంబుచేతఁ
దనమేను దెలియక దగ్గఱ రాఁగ
వెనుకకుఁ బోయి యావెలఁది యిట్లనియె—

దమయంతిశాపమున బోయ చచ్చుట

"ఇం దెందు వచ్చెద వికఁ జూడ రోరి!
పొందిననీగర్వము నడంతు" ననిన
"బలవంతమున నిన్నుఁ బట్టి పైఁ బడినఁ
జెలి! యేమి చేసెదు చెప్పుమా యిప్పు"
డని పట్టుఁ గమకించు నంతలోపలనె
యొనరంగ నీక నూరకుండ రా దనుచుఁ
దనలోనఁ దలఁచి యాతామరసాక్షి
"మనమున వాకున మఱి చేతలందు
వరునిఁ గొల్చినపతివ్రత నౌదు నేని
నరలోక [2]విభుఁ డైననాకూర్మివిభుఁడు

---

1 కప్పిన కామవికారంబుచేతఁ. 2 నుతుఁ డైన.

వరుస సత్యంబుఁ దప్పక మను నేని
హరికృపఁ బొందినయంగన నేని 360
బోయవాఁ డిప్పుడే పొలసి దుర్గతినిఁ
బాయక పడు" నని పడఁతి శపించె
సడలనియాఘూోరశాపాగ్ని దగిలి
యుడుగక యాబోయ యుబ్బెల్లఁ బొలిసి
పిడుగులు పడి కొండ పృథివిపైఁగూలు
వడువునఁ దెప్పున వసుధపైఁ గూలి
కలఁగుచుఁ బలుమాఱుఁ గాళ్లు సేతులును
విలవిలఁ దన్నుక విడిచెఁ బ్రాణముల.

దమయంతి నలునివెదకుచుఁ బోవుట

అంతలో దమయంతి యచ్చోటుఁ బాసి
వంతఁ గుందుచు శోకవార్ధి నీదుచును 370
"భూపాలుఁ డిటు వాసిపోవుటఁ జేసి
యీపాతకుండు న న్నిట్లూాడెఁ గాక
నావిభుఁ డిం దున్న నన్ను బాధింప
భావించునే వీఁడు పలుగాకి గాన

మగదిక్కు లేకున్న మగువప్రాణంబు
దగదు పెట్టుక యుండ థారుణిమోఁద
నిట్టిపాతకు లెంద ఱిచ్చోటఁ దెరువు
గ ట్టిక నన్నెంత గాసిఁ బెట్టుదురొ
పతి డించి పోయినపడఁతిని బుద్ధి
మతులు సందేహించుమాటలు నిజము
మాటికి మగవాఁడు మహిమోఁద నరుగ
నాఁటది యొంటిగా నరుగంగఁ బోల
దాఁడుపుట్టుకఁ బుట్టినట్టిదోషంబు
వాఁడిమి భువిఁ బగవారికి వలవ
దక్కటా ! యబల నీయడవిలోపలను
దిక్కుమాలినయట్లు తిరుగంగ వలసెఁ
గొండల నడవులఁ గ్రుమ్మరఁ జాల
నొండేల నీకఁ బ్రాణ మునుపంగఁ దగదు
పెనిమిటి కెక్కక ప్రియు నెడఁ బాసి
చను మని యెవ్వరు శపియించి రొక్కో"
యని తీఁగెయెలుఁగున నాకోమలాంగి

దననాథుఁ బేరొక్కని తాఁ నేడ్చుకొనుచు
నరుదార నెదురుగా ననలుండు పబలి
పరువడిఁ బొద లెల్ల భస్మీకరింపఁ
దరళాత్మి గని వేడ్క దావాగ్ని నడుమ
లరుదారఁ జొచ్చిన నది చల్లనయ్యె
కరితొండములు దనకరములఁ బట్టి
కరకరిఁ బెనఁగినఁ గరు లూరకుండె
నెలుఁగుపిల్లలఁ బట్టి యిట్టట్టు సేయ
వలఁగొని యెలుఁగు లవ్వలకుఁ దొలంగెఁ
బులు లున్నకడకు గొబ్బునఁ బోయి కదిసి
పొలియుట కెదిరినఁ [1]బొరిగొన కఱచె
కంఠీరవంబులఁ గదిసి యాకంబు
కంఠి చీరిన నవి గదియక పోయె
నడవిపందులఁ జేరి యందంద బ్రాళ
నడరుచు రువ్విన నవి పాఱిపోయెఁ
బాముపుట్టలలోన బాహువుల్ సాచి

---

1 బొరిగొన వెఱచె.

ప్రామినఁ గఱవక ఫణులు దొలంగెఁ
దొణికెడుకొలఁకులఁ దుమికిన జలము
ఫణివేణి కూరులబంటి యై యుండె.
అది చూచి హా! యని యందంద యేడ్చి
"యిది యేమి మాయయో యెఱుఁగంగ రాదు
పరువడి నే మహాపాపిని గాన
సరగున నిపు డేల చావు సిద్ధించు"
నని యని వగచుచు నాదమయంతి
చని చని మఱియును జఱియలఁ దుమికె
నీరీతిఁ బ్రాణమ్ము లేమిటఁ బోక
యీరామ యడవిలో నలమటఁబడుచు
జను లేమి తిందురో చావున కనుచు
మునుకొని విషపత్రముల్ గోసి తినిన
నావిషపత్రంబు లాఁకలిఁ దీర్పఁ
జావు రాదని యేడ్చి చనుచుఁ గట్టెదుటఁ

దమయంతి మునియాశ్రమంబుఁ జూచుట

భనస పిప్పల నింబ పాటల వకుళ

ఘనసార సౌవర్ణ ఖర్జూరములును
పొన్నలు పొగడలు పోక వ్రాఁకులును
గన్నేరులును మల్లికలుఁ జూతతరులు
కదళికుందకదంబ కాంచనకుటజ
బదరతింత్రిణిబిల్వపారిభద్రములు
తెలియంగఁ గమ్మపూఁదీఁగెలు ప్రబలి
బలువైనచలువచప్పరముల నలరుఁ 430
జల్లనినీడల జాతివైరంబు
లెల్లను విడిచి ప్రియంబునఁ బొదలి
సింగపుఁగొదమలు చేరి యేనుఁగులఁ
జెంగలించుచు ముద్దు చేయుచు నుండు.
పెనుజూడఁ దప్పినపెయ్యల వెదకి
కొనిపోయి మొదవుల గూర్చుండి పులులు
లేడిపిల్లలను బాలించుచుఁ గూడి
యాడుచు నుండి పెంపలరుజేఁచులును
సరసంబుగా ముంగిసలమోఁద నెక్కి
వరుసతోఁ బ్రాకెడివరపన్నగములు 440

ఎలుకలపిల్లల నెలమితోఁ గూడి
కులుకుచు ముద్దాడుకొనెడుపిల్లులును
పలుచని [1]నీళ్లలోఁ బడి యున్న మీనుఁ
గులుకులుహారితోఁ గూర్చుకొక్కెరలు
కోకిలార్భకులను గూడి యందంద
చేకొని మేత భక్షించుకాకులును
పొలుపొంద నివ్విధంబున వినోదంబు
గలిగియుండినయొక్కఘనతపోవనము
దమయంతి కనుఁగొని తనలోనె మెచ్చి
యమరినయిట్టిపుణ్యాశ్రమభూమి
నేమాని యుండునో యిది చూత మనుచు
నామానినీమణి యచటి కేతెంచి
పురుషప్రమాణంబు భూమిపై కెగసి
పరమాత్ము నాత్మలో భావించువారి
నొక్కపాదాంగుష్ఠ ముర్విపై నిలిపి
నిక్కి భానునిఁ జూచి నిలిచినవారిఁ

---

1 రొంపిలోఁ,

దరుశాఖలందుఁ బాదములు దగిల్చి
కరమర్థి దలక్రిందుగా వ్రేలువారిఁ
బద్మాసనంబునఁ బరఁగఁ గూర్చుండి
పద్మాక్షునుతులు దప్పక చేయువారి
హోమమంత్రంబుల నుచ్చరింపుచును
హోమంబు లతిభక్తి నొగిఁబ్రేల్చువారిఁ
గరములు ముకుళించి కన్నులు మూసి
చిరభక్తి జపములఁ జేసెడివారిఁ
గనుఁగొని మదిలోనఁ గడు సంతసిల్లి
చనిచని యప్పుడు సన్తునీశ్వరులు
కొందఱు [1]ముందఱఁ గూర్చుండి యచటఁ
బొందుగా వేదార్థముల వేడుకలర
నొక్కరి కొక్కరు నొగిఁ జెప్పుచుండ
నక్కామినీమణి యమ్మహాత్ములకుఁ
దప్పక సాష్టాంగదండంబుఁ బెట్టి
యప్పుడు దమయంతి హా యఁని యేడ్వఁ

---

1 గుంపుగాఁ.

గనుఁగొని [1]చాల యోగథ్యానమహిమ
మనమున నది కలి మాయఁగా నెఱిఁగి
యొండొరుల్ సందడి నొనర వారించి
నిండిన కృపతోడ నెలఁత కి ట్లనిరి.—

{ మునులు దమయంతి నూరార్చి భావిగతిఁ దెలుపుట }

"ఎలనాఁగ! నీ విపు డేల యేడ్చెదవు?
వలవదు కర్మంబు వచ్చినవేళ
మూఁడుకన్నులు గలమూ ర్తికి నైన
వాఁడిమి దప్పింప వశముగా దిలను. 480
మదిరాక్షి! చూచితే మాయోగదృష్టి
నది నీకుఁ జెప్పెద మంతయు వినుము
కలిరాజు పన్నినకపటజూదమున
కలరి నీవిభుఁడు రాజ్యం బెల్లఁ [2]బాసి
కలకంఠి! నిను గూడి కాననకు వచ్చి
పులుఁగులచే జేలమును గోలుపోయి

---

1 వారు. 2 నోడి.

చెచ్చెర నీపైట చెఱఁగుఁ గట్టికొని
వచ్చి కొలంకున వడి నీరుఁ ద్రావి
య తీరవిజనగేహముఁ బ వేశించి
నెత్తినేలకుఁ ద్రాల్చి నీవందు నిదురఁ 490
బోవుచు నుండంగఁ బురపురఁ బొక్కి
భావించి నినుఁ జూచి పాసి పోలేక
శోకించి శోకించి సుందరి! నీదు
కోకకొం గొకయింత గొబ్బునఁ జించి
యది కట్టుకొని నిన్ను నచ్చట డించి
పదపడి పోవ భూపతి నొక్కపాము
గఱచిన నాతనికాంతియుఁ బాసి
పరువడి విక్రృతిరూపమున నయోధ్య
కరిగి యా[1]ఋుతుపర్ణు నందందఁ గాంచి
గురుతరభక్తితోఁ గొల్చి వసించె 500
నలివేణి! నీ వప్పు డానిద్రఁ దెలిసి
వెలవెలపాటున విభుఁ గానలేక

---

1 ఋుతుపర్ణుఁ డనురాజునొద్ద.

విపినంబులోపల విహరించు చుండ
నపు డొకపాము చయ్యన నిన్ను మ్రింగ
నొకబోయమూగుఁ డాయురగంబుఁ జంపి
శుకవాణి ! నిను బట్టుఁ జూచిన నీవు
కోపించి యాపాతకున కంతలోన
శాపంబు నొసఁగి యాఁజముపురి కనిపి
పతి లేనికతన నీపాపాత్ముఁ డకట !
మతి దప్పి యిటువంటిమాటాడె ననుచుఁ
జావఁ దలంచి యచ్చటిమృగావళిని
వేవేగఁ గదిసిన వెఱచె నన్నియును
ఎలనాఁగ ! నీ వంత నిటకు వచ్చితివి.
కలిరాజు మిముఁ బట్టి కలఁచి యీరీతి
వెఱపించుచున్నాఁడు వెఱపకు మింక.
తరుణి ! నీవిభుఁడు మోదమున నున్నాఁడు
లోలాక్షి ! యీ రేపులోకంబులందు
నేలీల నైన నీ కెవ్వరు సములు
సరసపతివ్రతాజనము వీక్షింప

నరుదార సౌఖ్యంబు లనుభవించెదవు. 520
మఱువకు నీ కొకమాట జెప్పెదము
ఉరుతరాటవిలోన నుండకు మింక
పుడమి సుబాహునిపురమున కరిగి
తడయక నారాజు తరుణిదగ్గఱను
సైరంధ్రి వై కొల్చి సరసతనుండు
వారక యిఁక మూఁడువత్సరంబులకు
నీ నాథుఁడును నీవు నెమ్మదిఁ గూడి
మానితసకలసామ్రాజ్య [j]సౌభాగ్య
మనుభవించెదవు నీ వడలకు మమ్మ!
పెనుపొంద మేము చెప్పినమాట వినుము 530
నీవు వచ్చినదాఁక నిలిచితి మిచట
సావధానత సమస్తము నీకుఁ దెలిసె
తరలాయతాక్షీ! మాతపము లీడేరె
బరువడి నిఁక మేము బ్రహ్మలోకమున
కరిగెద మిపు డన్న యామాట లెల్ల

---

1 వైభవము, లనుభవించెదవు.

వెర వొప్ప విని చాల విస్మయం బంది
కలఁగినచి త్త మొక్కటిగాఁగఁ జేర్చి
యలినీలవేణి యి ట్లని విన్నవించె —
"పరమపావనులార ! ప్రణుతాత్ములార !
నరలోకనుతులార ! నాతండ్రులార ! 540
ఘన మగుమీపాదకమలంబు [1]లేను
కనుఁగొని సేవింపఁ గలిగె నాభాగ్య
వశమున నేఁ బుణ్యవ ర్తన నైతి
విశదంబుగా నేను విపినంబులోన
నడలినవిధ మెల్ల నానతిచ్చితిరి.
కడు వేడ్క పుట్టె నాకలుషంబు లడఁగె
వేడుక మూఁడేండ్ల వెనుక నావిభుని
గూడియుండుదు నంచుఁ గోరి చెప్పితిరి
యిది నమఁజాల నా కిది నిజం బనుచు
సదయత నాశిరస్సన్నలి నంటుఁ" డనిన 550
"నెలనాఁగ ! యింక మూఁడేండ్లకు వెనుక

---

1 లిపుడు.

బలవంతుఁ డైననీప్రాణనాయకుని
గలసి నెమ్మదిని సౌఖ్యము నొందఁగలవు.
సలలితంబుగ నిది సత్య మటంచు"
కరములఁ జాచిరి కమలాయతాక్షి
శిరమువిూఁదికి మునిసింహులు పిదప
నొనరంగ నా సుబాహునిపట్టణమున
కనుపమగతి మార్గ మప్పుడు చూపి
కడువేగ బ్రహ్మలోకమునకుఁ జనిరి.
తడయక దమయంతి తనచింతఁ గొంత. 560

{ దమయంతి సుబాహుపురంబునకేఁగుచు
నొకగుంపునఁ జేరుట }

మిటిలోన నడఁచి యామార్గంబునందు
బెదరక చను చున్న పెరికెలవారు
దమయంతిచంద మంతయుఁ జూచి వగచి
క్రమ మైన [1]రూపరేఖల మూసి చాల
నుడుగనివగపున నొంటిగా నీవు

---

1 రూపురేఖలఁ గాంచి చాల.

నడచె దెచ్చటికి తిన్నఁగఁ జెప్ప వమ్మ !
నాతి నీ పేరేమి? నాథుఁ డెవ్వాఁడు?
మాతోడఁ జెప్పవే మాతల్లి ! నీవు
వనజాక్షి !" యన విని వారలఁ జూచి
తనదువృత్తాంత మంతయుఁ జెప్పఁదొడఁగె— 570
"వినరయ్య చెప్పెద విశ్వాంబులోన
వినుతి కెక్కిన నలోర్వీపతిసతిని
ధరణిలో నాపేరు దమయింతి యండ్రు
నరలోకనుతుఁ డైననాప్రాణనాథుఁ
డెసఁగంగ జూదంబు నెలమితో నాడి
వసుమతి దాయాదివారల కోడి
యడవులఁ జరియింత మని వచ్చి మేము
పడరానియిడుమలఁ బడి యొక్కచోట
నిలిచి యక్కట ! మేము నిదుర వోవంగ
కలిమాయచేఁ నన్నుఁ గానలో డించి 580
భూనాథుఁ డెక్కడఁ బోయెనో యొఱుఁగఁ
గానరే నలమహీకాంతుని మీర

లిల నేడుదీవుల నేలెడువాని
నలరి కృష్ణప్రీతికై బ్రాహ్మణులకు
భయభక్తి మీఱంగ బహుళసంపదలఁ
బ్రియమొప్పఁగా సమర్పించినవాని
నిత్యసతీకర్తుల నెగడెడివాని
నత్యంతహరిభక్తి నమరినవాని
జగతి నిక్ష్వాకువంశజుల కందఱికిఁ
బొగడొందు [1]కీర్తులఁ బుట్టించువాని
నోతండ్రులార ! మీ రుర్వి నెండైన
[2]బ్రీతిఁ జూడరుగదా పృథివీతలేశు”
ననవుడు విని వార లాత్మలో వగచి
ననివడి మాతఁగా భావించుకొనుచుఁ
‘దోయజహితదీప్తి దూఱనియట్టి
యీయరణ్యంబుల నేల వేగింపఁ
బురములలోఁగాని భూలోకనాథుఁ
డురుతరాటవిలోన నుండంగఁ బోఁడు

---

1 సతీకర్తిఁ. 2 భూతలేశుని గానఁ బోలకే మీరు.”

సతి నీవు మావెంటఁ జనుదెమ్ము భూమి
[1]పతి యాసుబాహునిపట్టణంబునకుఁ
బోవు చున్నారమో పూఁబోఁడి!" యనుచు
వావిరిఁ దోడ్కొని వడి వడి నరుగఁ
జెదరక దామము చేసినపుణ్యమహిమ
నెదుట నొక్కతటాక మిం పొప్పియున్న
నది గని చనుపవా రంద ఱాకొలనుఁ
గదిసి గోనెల నొక్కఁడఁ బడఁద్రోచి
తనర నెద్దుల నీరు ద్రావించి మఱియు
తనివి నింపార నందఱు నీరు ద్రావి
వేడుక నాచెంత వెలసిన మ్రాఁకు
నీడల నందఱు నిలిచి కూర్చుండి
తమతమబడలికల్ తారె చెప్పుచును
దమయంతిఁ జూచి "యో తల్లి! నీవిపుడు
కొదుగక యుదకంబు గ్రోలు" మటన్న
మదిరాక్షి పోయి యామంచిజలంబు

---

1 పతి సుబాహుని నిజపట్టణంబునకుఁ.

లొకకొన్నిటినిఁ గ్రోలి యొగి మూర్ఛవోయి
వికలత్వమున లేచి విభునిఁ దలంచి
"యెటు పోయితివి నాథ! యిడుమల నొంద
నిటు ననుఁ డించి నీ వెం దున్న వాఁడ"
వనుచు హా యని శోక మందుచు నుండె
జనుపవా రప్పు డాజలజాయతాక్షి
శోకంబు మాన్ప నచ్చో నొక్క చల్ల
వ్రాఁకునీడను జేరి మగువ కూర్చుండెఁ
దనవంశభవుఁడు భూధవుఁ డైననలుని
వనితకష్టముఁ జూడ వశముగా కస్త
గిరిఁ జేరె నన్నభంగిని బ్రొద్దు గగన
సరణిని బశ్చిమాచలమున కరిగె.
తడఁబడ మింట సంధ్యారాగ మొప్పెఁ
గడువడిఁ జుక్కలు గనుపట్టె మింట.
అది నభం బిది భూమి యని యెన్న కుండఁ
గదిసి యంతంతఁ జీఁకటి నిండఁ బర్వె.
మెండుగా ఘూకముల్ మెలఁగంగఁ జొచ్చె

దండిభూతంబు లుద్దండతఁ దిరిగె
బేతాళుఁ డుర్వి కంపింపఁగాఁ గొలిచి
భూతంబు లందంద పొడసూపఁ దొడఁగె
సరగున నప్పు డాచనుపవా రెల్ల
చనుపవారి నడవియేనుఁగులు చీకాకుపఱచుట
మఱచి నిద్దురవోవ మత్తసామజము
లరుదెంచి యెద్దుల నటఁ గొన్ని జంపి
పెఱికలవారల పీచ మడంచి
కొందల మందింపఁ గూయుచు లేచి
కొందఱు సందుల గొందులఁ జొచ్చి 640
తమతమప్రాణముల్ దప్పించుకొనిరి.
అమరంగ మఱి కొంద ఱటుపోవ లేక
చరణముల్ తడబడి చన లేక యచటఁ
గరులచే.మడిసి రా కల్లోల మైన
రవళి దిగ్గన లేచి రాజేంద్రు దేవి
వివశ యై యిది యేమివిధ మొకో యనుచుఁ
గరులఁ గన్గొని చావు గల్గె నటంచు

వరియుఁ బోయిన నవి తలఁగిన మరలి
వసుధపైఁ జచ్చినవారలఁ జూచి
విసువక యేడ్చుచు వెలఁది యిట్లనియె.— 650
"నక్కటా! యీపాప మంతయు నాకుఁ
గక్కసంబుగఁ జూడఁ గలిగె నే దోష
కారిణిఁ గాన నీకర్మంబు మీకుఁ
జేరెఁగా యిఁక నేమి సేయుదు వకట!
నేను మీఁ దెంబడి నెఱి వచ్చుకతన
నేనుఁగుల్ వచ్చి మిమ్ముటఁ జంపి పోయె.
నాకేల సిద్ధించు నలి నిట్టిచావు?
చేకొని యిఁక నేమిసేయ నున్నదియొ!
కలిరాజు చేసెడికపటవర్తనము
నలరంగఁ దెలియరా" దని యేడ్చుచుండె. 660
చావక తప్పినజనుపవా రప్పు
డావెలందుకదుఃఖ మంతయు మాన్పి
"నీవేమి సేతువు నీరజవదన!

[1]యావిధ మట్లుండె నడలంగ నేల?
మన్నన నినుఁ జూచి మమ్ము కొందఱిని
మన్నించి పోయె నా మదసామజమ్ము"
లని పల్కుచుండఁగా నంతలో భానుఁ
డనుర క్తిఁ బూర్వాద్రి కరుదెంచె నంత
నామ త్తగజయాన యచోచ్చటుఁ బాసి
యామామార్గమునఁ బోవ నటఁ గొంతదూర 670
మునఁ గనుపించె గోపురకాంతిరుచులు
ఘన మైనమేడలు కనకహర్మ్యములు
కోట లుప్పరిగ లాకోమలి చూచి

{ దమయంతి సైరంధ్రి వేషంబున
సుబాహుపురిం జొచ్చుట }

పాటించి సైరంధ్రి భామవేషమునఁ
బురములోఁ జొచ్చి యప్పుడు మేను కుంచి
వెరవొప్ప నారాజవీథి నీరీతిఁ
గువలయేశ్వరుఁ బాసి కుందుచు వచ్చి

---

1 మావిధి యిట్లుండె మఱుఁగంగ నేల?

కువలయాతీని గుంపుగూడి చూచుచును
గువలయహితబింబకోమలాననలు
తవిలి యి టని రంత దమలోనె తా ము— 680
"చూడరోయమ్మ ! యీసుదతిరూపంబు
వేడుక లూరెడు వెసఁ జూడఁ జూడ
నీవనితామణి యెవ్వరోకాని
భావింపఁ బతికిఁ దప్పనియరుంధతియె !
యనిశంబుఁ గొనియాడ నగుచంద మతిక్రొ
మనసిజాతునివధూమణియె రోహిణిగొ
యమరేంద్రమణి యెప్పు ననఁ దగుకొప్పు
కమలారిబింబంబు గదురు నెన్నుదురు
నరవిందపత్రములట్ల నేత్రములు
మెఱుఁగుటద్దముజోడు మించుచెక్కిళ్లు 700
కంతుశంఖంబు పొంకంబు కంఠంబు
వింతపువ్వుల చెండ్లు వెలఁదిపాలిండ్లు
చిగురుటాకులబాగు చేతులలాగు
బిగియింప సాధ్యంబు పేదమధ్యంబు

స్ఫుటసైకతనిభంబు శ్రోణీతలంబు
పటుతరకదళికా ప్రభ నొప్పుతొడలు
తలిరులచొప్పు పాదంబులయొప్పు
కలహంసినడలు చక్కనినాతినడలు
నింగిఁ దళుక్కున నెగయు మెఱుంగో!
బంగారుబొమ్మయో పగడంపు లతికో! 700
కలికిరాచిలుకయో కాయజుశర మొ!
యలరులబంతియో యాణిము త్తియ మొ!
యని యిట్లు వినుతింప నాదమయంతి
గని పురసతులు డగ్గఱి మఱిమఱియుఁ
జూచుచుండంగ నాసుందరి యపుడు
సైఁచనివెత రాజసరణిఁ బోవంగ

రాజమాత దమయంతిం బిలిపించుట

నల్లనఁ బురనాథుఁ డైనసుబాహు
తల్లి శిరోగృహాస్థలినుండి చూచి
తనచెంత నుండినతరుణి కి ట్లనియె.—
"వనజాక్షి! చూచితే వచ్చెడుదాని 710

నలినారిఁ బోలునాననకాంతి మించి
వల నొప్ప శ్రీలక్ష్మివఱువున నున్న
దీయింతి యెవ్వరో యెఱుఁగంగరాదు
పోయి నీ వచటికిఁ బొలఁతిని దోడు
కొని ర" మ్మటన్న నాకోమలి పోయి
మనుజేశుసతిఁ [1]జూచి "మాయమ్మ నిన్ను
అతివేగఁ దోడితె మ్మని నన్నుఁ బంచె
నతివ! నావెంట ర"మ్మని తోడికొనుచుఁ
జనుదేర నమ్మహీశ్వరుదేవిఁ జూచి
మనమూర నారాజమాత యి ట్లనియె— 720
"నిందీవరాక్షి! నీ విటువంటివగల
నెందుఁ బోయెదవు నీ వెవ్వరిదాన?
విలలోన నీకుఁ బ్రాణేశుఁ డెవ్వాఁడు!
కలకంఠి! నీమేనఁ గలలక్షణము
[2]లరసి చూచినఁ జోద్య మగుచున్న దిప్పు
డెఱిఁగింపు నీవిధం బెల్ల నా" కనిన

---

1 జేరి. 2 లరసి చూచిన వేడుకై యున్నదిప్పు.

"జలజాక్షి! సైరంధ్రిజాతికోమలిని
నలుఁ డనుపేరిగంధర్వుఁడు విభుఁడు
నభమునఁ జరియించు నన్ను నేమఱఁడు
ప్రభురాణి యనుపేరఁ [1]బరఁగితి ధాత్రిఁ
గలిగినసైరంధ్రికాంతలలోనఁ
గలపంబుఁ గడు లెస్సఁగా గూర్పఁగలను
గోకలు గట్టను కుంకుమ పెట్టుఁ
బోకలు వర్ణింప పువ్వులు గట్టుఁ
గాటుకఁ బెట్టను గంధంబుఁ బూయఁ
బాటించి సూటిగాఁ బొపటఁ దీయఁ
గురులెల్ల సవరించి కొప్పు గీలించి
తెఱఁ గొప్పఁ గస్తూరితిలకంబుఁ దీర్చ
నవరత్నములు దెచ్చి నవ్యసూత్రములఁ
దవిలించి గళమునఁ దగిలింప నేర్తు.
పనిఁబూని యిటువంటిపను లొనరింప
ననువుగా నాచేత నౌను గా దనకు.

---

1 బరఁగిన ధానఁ.

మఱవక నే నొకమాటఁ జెప్పెదను
పొరుగిండ్లపనులకుఁ బోవ నెన్నఁడును
జెలరేఁగి మగవారి చెంతకుఁ బోవ.
పలు విచ్చి నగనోపఁ బలుమాటలాడ.
కొఱఁత నేఁ గట్టనకోకయే కాని
మఱి యేమి యొల్ల సమ్మదము వైవాఱఁ
దలఁపున నన్ను నీ దాసిఁ గా నేలి
నిలుపుము నిలిచెద నీవద్ద" ననిన

ఆ రాజమాత దమయంతిని దనయొద్ద నుంచుకొనుట

నారాజమాత యయ్యవనీశుసతిని
గారుణ్యరస మొల్కఁగాఁ జూచి మెచ్చి
"యాదిలక్ష్మీదేవి యమరినయట్లు
ప్రోదిగా మాకెల్ల బుద్ధిఁ జెప్పుచును
నొనరంగ నావద్ద నుండవే యమ్మ
యనుర క్తి నీ కిష్ట మైనచందమున"
ననుచుఁ గూఁతు సునంద యసుకన్యఁ బిలచి

యనిశంబు సతిఁ బ్రోవు మని యొప్పగించె.
దమయంతి యచ్చటఁ దా నేర్పుపసులఁ
గ్రమమొప్పఁ జేయుచుఁ [1]గలఁగుచు నుండె. 760

ఇది చతుర్థాశ్వాసము.

---

1 గడుభక్తి నుండె.

శ్రీ రస్తు

నలచరిత్రము

ఉత్తరభాగము - పంచమాశ్వాసము

{ వలుఁదుబుతుపర్ణపురంబున దమయంతినిఁ
దలంచి విలపించుట }

అక్కడ నలుఁ డయోధ్యాపురంబునను
మక్కువ మీఱ నమ్మనుజేశుఁ గొల్చి
పలికి సమ్మద మైనపనులఁ జేయుచును
మెలఁగుచు నానలమేదినీనాథుఁ
డొకనాఁడు వెన్నెల యొగిఁ గాయుచుండ
నకలంకమతితోడ నటఁ బవ్వళించి
తనప్రాణనాయికఁ దలఁచి చిత్తమునఁ
దనలోనఁ దా నిట్లు తలపోయఁ దొడఁగె.—
"అక్కటా ! నిన్ను ఘోరాటవి డించి
పొక్కుచు వచ్చి యీపురిఁ జేరినాఁడ. 10

నను నీవు వెదకి కానలలోనఁ దిరిగి
కనలేక యొట్టిదుఃఖముఁ బొందినావో !
గిరిగృహంబుల నన్నుఁ గెరలుచు వెదకి
గురుమృగంబులచేతఁ [1]గూలితివేమొ !
పన్నుగాఁ బొదలలోపల నన్ను వెదకి
పన్నగంబుల కగపడితివో [2]లేమ !
ఆయెడ ననుఁ గాన కడలుచునుండ
బోయలమాయలఁ బోయితో భామ !
వెలవెలపాటున వెదకుచు నన్నుఁ
బలుమాఱు నీ వెంత బడలితో చెలియ ! 20
విడువక నను నీవు వెదకంగ వచ్చి
యిడుములఁబడుచు నె ల్లోఁగితో తరుణి !
కలనైన ననుఁ బాయఁగాఁ జాలనంచుఁ
బలికితి విపు డెట్లు బాసితో లలన !
నిదుర మేలొక్కొని నన్ను నెమ్మితోఁ గాన
కదరి యొంటిగ మూర్ఛ నందితో తరుణి !

---

1 గూలితో నెలఁత ! 2 యే మొ !

యే దేశములఁ గేగి తెందున్న దాన
వీ దెస పాటిల్లె నిద్ధఱు" కనుచుఁ
దనుఁ గొల్చురాజులఁ దాను సేవింపఁ
బనిచిన తనవ్రాఁతఫలము నెన్నుచును
దనలోన నీరీతిఁ దలపోయుచుండ
విని ఋతుపర్ణుండు విస్మయంబంది
"యిది యేమి బాహుక ! యెన్నఁడు నీవు
[1]మదిరాక్షి కల దని మదిలోనఁ దలఁప
విప్పుడు తలఁచి నీవేల [2]శోకించె
దప్పు డాయింతిని నడవిలో విడచి
వచ్చితి వెంతలావణ్యంబు గలదో
యచ్చపలాక్షి నీకన్నను మఱియు
నెట్టిరూపము గలయింతియో దాని
నెట్టన నడవిలో నిల్పి రాఁ దగునె?
కంతుఁడు నీమీఁదఁ గదిసెఁ గాఁబోలు
నింతినిఁ దలఁచి నీ వి ట్లేఁడ్చుచున్న

---

1 మదిరాయతాక్షి నీ మదిలోనఁ దలఁప. 2 యేడ్చెదవు.

నది నిన్నుఁ దలఁచి పుష్పాస్త్రునిబాధ
మదిలోన నే మని మఱుఁగు చున్నదియొ!
హరిహర బ్రహ్మాదులంతటివారు
మరునకు వెఱచి భామల నురంబునను
శిరమున వాక్కునఁ జేర్చికొన్నారు
సరసత నీయంత చక్కనివాఁడు
పుక్కిట నిల్లాలిఁ బూనంగ లేక
యొక్కఁడ విట్లుండ నుచితమే?" యనిన. 50
విని వెలవెలబోఁయి వెఱచి నలుండు
"జననాథ! నాకేల సతి నన్నుఁ జూచి
రోయక సతులు గోరుదురె నాపొందు?
కాయజుఁ డిపుడు నాకడ కేల వచ్చు?
[1]నావగఁ జూచిన నగుదురు జనులు.
భూవర! నేఁ బ్రొద్దు పుచ్చెడికొఱకు
సొలవక నొకరాజుసుద్దులు మదిని

---

1 నారూపుఁ జూచిన నాకు సిగ్గయ్యె.

[1]దలఁపింప నుడివితిఁ దప్పది నాకు
నను గేలిసేయకు నరనాథ !" యనినఁ
దనలోన నవ్వుచు ధరణీశుఁ డరుగఁ
జచ్చినచావుగా జనలోకనాథుఁ
డచ్చోట నాత్మలో నడలుచునుండె.

{ భీమరా జల్లునిఁ గూఁతురుని వెదకుటకై
వసుదేవు నంపుట }

అక్కడ నంత భీమావనీనాథు
"డెక్కడఁ బోయిరో యింతియు నలుఁడు
పొక్కుచు నేదేశమున నున్న వారొ
అక్కటా !" అని యాత్మ నందంద పొగిలి
తనమంత్రివరుల బాంధవుల భూసురుల
[2]యనుమతి వసుదేవుఁ డనుపురోహితునిఁ
బిలిపించి యతనికిఁ బ్రియము సంధిల్లఁ

---

1 దలపోయుచుంటి నిత్తఱి తప్పుగాదు.
2 యనుమతి వసుదేవుఁ డనువిప్రవరుని
బిలిపించి యతనికిఁ బ్రియములు సెప్పి
యలరంగ కనకాంబరాదు లిప్పించి.

బలికె హేమపటాదిబహుమాన మిచ్చి
"అనఘాత్మ ! నాకూఁతు రల్లుఁ డేదేశ
మున నున్న వారొకో భూదేవ ! నీవు
వేవేగఁ జని వారివిధమెల్ల [1]నరసి
రావలె" నని తన్నుఁ బ్రార్థించుకతనఁ
బనిఁ బూని యప్పు డా బ్రాహ్మణోత్తముఁడు
తనవారితోఁ గూడఁ దడయక యరిగె
గౌళదేశంబు బంగాళదేశంబు
మాళవదేశంబు మత్స్యదేశంబు
సౌరాష్ట్ర మగధఘూర్జరమహారాష్ట్ర
శూరసేనపులింద చోళలాటాది

... ...

దేశంబులం దెల్లఁ ద్రిమ్మరి కాశి
కాంచీప్రయాగాదిఘనపట్టణముల
సంచరించి యనేకశైలంబులందుఁ
బుణ్యాశ్రమంబులఁ బుణ్యఘట్టములఁ

---

1 డెలిసి.

బుణ్యతీర్థంబులఁ బుణ్యభూములను
గ్రమ మొప్ప వెదకి యొక్కఁడఁ గానలేక
తమలోనఁ దాము సంతాపంబు నొంది
వసుదేవుఁడు దమయంతిని కనుంగొనుట
యురవడి నాసుబాహునిపట్టణమున
నరయుద మని యప్పు డాపురిఁ జేరి. 90
యరయుచు నుండిరి యటఁ గొన్ని నాళ్లఁ
కురుభక్తి నాసుబాహుం డొక్కనాఁడు
దానముల్ సేయంగఁ దలఁచిన ద్విజులు
భూనాథుఁ గనుఁగొనఁ బోవంగఁ జూచి
వసుదేవముఖ్యులు వారితోఁ [1]గూడఁ
బొసఁగ దానముఁ బట్టఁ బోవుచందమునఁ
జని రాజభవనంబుఁ జయ్యనఁ జొచ్చి
యొనరు వింతలఁ జూచుచుండఁగా నచట
నెరయఁ జి క్కొదవిన నెఱివేణితోడఁ
బరికించి నడచెడిపదములతోడ. 100

---

1 గూడిఁ.

నుడుగక వెడలునిట్టూర్పులతోడ
గుడుగుడుక్కున మ్రింగు గ్రుక్కిళ్లతోడ
వన్నె జాఱినయట్టి [1]వాతెఱతోడఁ
జెన్ను దొలంగి డస్సినమోముతోడ
లలి దప్పి మొలకుఁ జాలని [2]చీరతోడ
నులుకుచు నొకచోట నుండఁగాఁ జూచి

యవనీశుసతి యైనయాదమయంతి
యవునొకో కాదొకో యని సంశయమున
వసుదేవుఁ డప్పు డావనితదగ్గఱకు
వెసఁ జేర రాఁ జూచి వెలవెలఁ బోయి. 110

తనతండ్రిసన్నిధిఁ దగువిప్రుఁ డనుచుఁ
దనలోనఁ దెలిసి యత్తఱిఁ జూడ వెఱచి
యెనసినవగలతో నిలఁ జూచుచుండఁ
గనుఁగొని దమయంతిగా మనంబునను
దలఁచి యావిప్రుండు తరలాక్షిఁ గదిసి
"కలఁగిననీళ్లలోఁ గమలినిఁ బోలి

---

1 వదనంబుతోడఁ. 2 కోకతోడ.

జలధరంబులలోని శశిరేఖఁ బోలి
మలినాంబరములోని మణియును బోలి
... ...
చలితధూమావృతజ్వాలికఁ బోలి 120
యోచంద్రవదన! యిందున్నావె నీవు!
రాచపుట్టుకఁ బుట్టి రాయిడిఁ బడితె
దమయంతి! వినుము నీధవుఁ డెందుఁ బోయె
మముఁ బంచె మీతండ్రి మహి యెల్ల వెదక"
[1]అనుడుఁ బేరెలుఁ గెత్తి యాదమయంతి
తనమొగంబునఁ జీరఁ దగఁ జేర్చి యేడ్వ
విని కలంగి సునంద వేవేగఁ గదలి
జననిదగ్గఱ కేఁగి చయ్యనఁ బలికె.—
"మనప్రభురాణి యేమొకో కాని తెలియ
దెన లేని [2]దీనత నేడ్చుచు నున్న 130
దొకభూసురునిఁ జూచి యుడుగక" యనిన
నకలంకగతితోడ నారాజమాత

---

1 అనవుడు నెలుఁగెత్తి. 2 వగపున నేడ్చుచు.

గ్రక్కున వచ్చి యాకాంతాలలామ
నక్కునఁ జేర్చి యూరార్చి వార్చ్రుచ్చి
యచ్చట నున్న బ్రాహ్మణు విలోకించి
"యిచ్చపలాక్షి యిట్లేల శోకింప ?
నిటకుఁ బంచినవార లెవ్వారు మిమ్మూఁ
దటుకున నిప్పు డంతయుఁ జెప్పుఁ" డనిన
విని వసుదేవుఁ డావెలఁది నీక్షించి
మనమున నలరి యామగువ కిట్లనియె.— 140
"వినుము విదర్భభూవిభుపురోహితుఁడ
ననుర క్తి వసుదేవుఁ డనుపేరివాఁడ
నీరజవదన యాన్నృపశేఖరునకుఁ
గూరిమిపుత్రి మక్కువ దమయంతి
యనుపేరు గలిగిన యలినీలవేణి
గనకశోభనగాత్రి కంజాతనేత్రి
నలునిపట్టపురాణి నయకీరవాణి
విలసితకల్యాణి విమలాబ్జపాణి
పూర్వకర్మంబునఁ బుష్క రేంద్రునకు

సర్వమహీరాజ్యసంపద లెల్ల
జూదంబులో నోడి సుదతితో నలుఁడు
మోదంబుఁ దప్పి యిమ్ములఁ గాన కరిగె
ననువార్త విని మమ్ము నరసి రమ్మనుచు
ననిచె భీముఁడు మేము నందంద వెదకి
యెచ్చటఁ గానక యేము చింతించి
యిచ్చటఁ గనుఁగొంటి మీదమయంతి"
నని చెప్ప విని వారి నగ్గించి కరుణఁ
గనుఁగొని దమయంతిఁ గౌఁగిటఁ జేర్చి
రాజమాత దమయంతిని గనుఁగొని దుఃఖించుట
యారాజమాత యి ట్లని యేడ్వఁ దొడఁగె.—
"ధారుణీశునిఁ బాసి తల్లడించుచును
బడఁతి! నీ వెట్టిబాధలఁ బొందినావో?
పుడమిఁజేఁ డెక్కడఁ బోయినాఁడమ్మ!
యెలనాఁగ! యెంటిగా నెట్లు వచ్చితివి?
యిల నేడుదీవుల నేలుభూపతికిఁ
దరుణి వై యిటువంటితగని వేషంబు

ధరియింపవలసెనా తల్లిరో ! నీకు
నవనిలోఁ బాపాత్మురాలను గానఁ
గవఁబాసినట్టి దుఃఖముఁ జూడవలసె
నాతల్లి ! నాయమ్మ ! నాముద్దుచిల్క !
యీ తెఱుం గెల్లనా కెఱిఁగింప కప్పు
డేల దాఁచితివి న న్నెఱుఁగవే తల్లి !
పోలింప నీవు నాపుత్రివ నీదు
తల్లియు నే నొక్కతల్లిబిడ్డలము
తల్లి నీకేఁ బినతల్లినిఁ జూమ్ము
చెప్పవే యిటకు వచ్చిన తెఱుం" గనిన
నప్పుడు దమయంతి యతివ కిట్లనియె.—

{ దమయంతి రాజమాతకుఁ దన
వృత్తాంతముఁ జెప్పుట }

"ధర యెల్ల నోడి నాథవుఁడును నేను
నురుతరాటవులకు నొగిఁ బోవుచుండఁ
బతి కట్టుపుట్టంబుఁ బఱకు లేతెంచి
యతివేగఁ గైకొని యరిగె నంతటను.

నాకోకకొంగు భూనాథుఁడు గట్టి
శోకంబుతో నొక్కశూన్యగేహంబుఁ
జేరితి మట నిద్రఁ జెందిననన్నుఁ
దేరిపాఱఁగఁ జూచి ధృతిఁ దిగనాడి
నాపతి భూపతి నాపాటుఁ జూడ
నోపక నాచీర నొకకొంత చించి
తా నది కట్టుక [1]తలఁగిన లేచి
నానాథు నెచటఁ గానక యరణ్యములఁ
బడరానిబాధలఁ బడి సిగ్గు [2]కొంత
విడువక సైరంధ్రివేషంబుఁ దాల్చి 1ఏ0
నీతోడఁ జెప్పక నేఁ గొల్చి యుంటి
భూతలాధిపుఁ డెందుఁబోయెనో యెఱుఁగ.
కనకాంగి! మమ్మిట్లు కలి యేచఁ దొడఁగె"
ననవుడు వగచి "ము న్నక్కటా! యెవరుఁ
బొందని బాధలఁ బొంది తే" యనుచు
మందయానకు వేగ మణిభూషణములు

---

1 తలఁగి తాఁ బోయె. 2 చేత.

కనకవస్త్రము లొసంగఁ దలంచి "నీదు
పెనిమిటి నే నింక వెదుకఁ బంచెదను
జేకొని యిప్పు డీచీర ధరింపు
శోకంబు వల"దన్న సుందరిఁ జూచి
చిఱునవ్వు నవ్వి యూచిగుఱొకుఁబోఁడి
యరుదారఁ దనశోక మడఁచి యి ట్లనియె.—
"నాసరివారిలో నగుబొటు గాఁగ
నీసొమ్ము ధరియింప [1]నే నొప్పు ఱెట్లు ?
పతి నరణ్యంబునఁ బాసి యేతెంచి
యతివేడ్క సౌఖ్యంబు లందె నటంచు
నవని జనావళి యూడదె నన్ను ?
ఇవి యేల నా జీవితేశుండు లేని
వెనుక సౌఖ్యము లేల వేడుక లేల ?
ఇనవంశతిలకుండు హృదయేశ్వరుండు.
నాపాలిదైవంబు నా ప్రాణపదము
నాపెంపు నాసొంపు నాపట్టుఁగొమ్మ

---

1 నె ట్లొప్పువాన ; నే నెట్లు లోర్తు.

నామేలిచెలికాఁడు నానోముఫలము
నామెచ్చువలరాజు న న్నేలురాజు
ననుఁ గూడియుండిననాఁటికి సౌఖ్య
మనుభవించెదఁ గాక యమ్మ నేఁ డేల"
అనవుడు దమయంతి న ట్టూరడించి
తనయున కెఱిఁగించి తద్దయు భ క్తి
వసుదేవముఖ్యుల వరుసఁ బూజించి
దమయంతిని రాజసూత తండ్రియింటికిఁ బంపుట

పసగలబంగారుపల్లకి నుంచి 225
తామరసాక్షికిఁ దగువారిఁ గూర్చి
భీమునిపురికి నంపినఁ బోయి చేరి
నలినాక్షి యప్పు డా నగరిలోపలను
బలవరింపుచు వేగ పల్లకి డిగ్గి
తన తండ్రిపదములఁ దప్పక వ్రాలి
ఘన మైనశోకాగ్నిఁ గ్రాఁగుచు నుండఁ
దల్లి వేగమ వచ్చి తనయతో వగపు
వెల్లువ మునిఁగి యూఁపెలఁది యి ట్లనియె.—

తల్లిదండ్రులు దమయంతినిఁ జూచి వగచుట

"పట్టభద్రుని జెట్టఁబట్టి యీరీతి
[1]కట్ట బటయు లేక కలఁగితే తలి ! 230
నీతోటివా రెల్ల నెమ్మది బ్రతుక
నాతి ! నీ కిటు వ్రాసె నాపద్మభవుఁడు.
ఒద్ద బిడ్డలు లేక యుండెడి నీకుఁ
దద్దయుఁ గష్టంబు దారొక్కనఁ జేసెఁ
దల్లి ! నేఁ డిటువంటి తగని వేషంబు
లెల్ల ధరించి నీ వెట్లోర్చి తమ్మ !
సరసిజానన ! భద్రశాలల డించి
యురుశైలముల నెట్టు లుంటివో యమ్మ !
చపలాక్షి ! సౌధసంచారంబు విడిచి
విపినభూముల నెట్లు విహరించితమ్మ ! 240
నెలఁత ! నీబంగారునిలయముల్ డించి
యిలఁ బర్ణశాలల నెట్లుంటివమ్మ !
చెలియ ! నీమృదు వైనశయ్యలు డించి

---

1 కట్టుబట్టయు.

శిలలపై నెట్లు వసించితి వమ్మ
నలినాక్షి! నీప్రాణనాథునిఁ బాసి
యెలనాఁగ! యడవుల నె ట్లుంటివమ్మ
మగువ! నీ కెన యైన మగువల డించి
మృగసంఘముల నెట్లు మెలఁగితివమ్మ!
నీరూపు నీచూపు నీసొంపు పెంపు
నీరాజ్యవిభవంబు [1]నేఁ డెట్లు పోయె! 250
నెలమి నీబిడ్డల నిద్దఱఁ జూచి
విలపించుచుంద మో వెలఁది! యేవేళ.
నలమహీశుఁడు తననగరంబుఁ బాసి
పొలఁతితోఁ గాననభూమికిఁ బోయె
ననువార్తఁ దెలిసి మాయయ్య యింతింత
యనరానిఘోరశోకాబ్ధిలో మునిఁగి
యున్నాఁడు కొలువున కొక్కనాఁ డరుగఁ
డన్నదమనుఁడు మి మ్మందంద తలఁచి
తనలోనఁ దాను సంతాపంబు నొందు"

---

1 నేఁ డెందుఁ బోయె?

దమయంతి తనబిడ్డలఁ జూచుట

నని యేడ్చి బిడ్డల నపుడు తెప్పించి
తనయ కొప్పించిన దమయంతిచనులు
పెనుపొందఁ జేపియు బిడ్డలమీఁద
గరగలలోఁ బాలకైవడిఁ గురిసె
ధరణీశుసతి యంతఁ దనలోనె తాను
దనబిడ్డలను జూచి తనయన్నఁ జూచి
పెనఁగొన్న వగలతో వీఁపింపఁ దొడఁగె.
భూకాంతుఁ డప్పుడు పుత్రుండుఁ దాను
శోకంబు వారించి సుత నాదరించి
"యేల యేడ్చెదవమ్మ ! యినకులాధిపుని
నేలీల నైనను నిటకు రప్పింతు"
నని పుత్రి వృత్తాంత మంతయు నడిగి
విని "యిట్టి వగలచే వేగితె తల్లి!"
యని చాల విలపించి యారాజమాత
పనిచిన పల్లకిభటులను మగుడ
ననిచి యావసుదేవు నర్చించి మ్రొక్కి

కనకవస్త్రము లిచ్చి కడుభక్తిఁ బలికె.—

భీమరాజు వసుదేవుని నలుని వెదుక నంపుట

"ధరణీసురేంద్ర ! మీదయచేతఁ బుత్రి
నరయంగఁ గంటిమి యవనిలో నింక
నలుఁ డెందు నిలిచి యున్నాఁడొకో కాని
తెలియరా దింత నేతెఱఁగున నైనఁ 280
గొనకొని వెదకి తోడ్కొ-ని ర"మ్మటంచు
నన విని దమయంతి యతని కిటనియె.—

"ధరణినిర్జర ! యయోధ్యాపట్టణమున
నరయంగ బుతుపర్ణుఁ డనురాజు చెంత
నావిభుం డార్తి నున్నాఁడుమహోత్సు
భావించి గుర్తింప వశముగా దెవరి
[1]కందుకు నొకయుపాయముఁ దెల్పుదాన
పొందుగా మీర లాపురమున కరిగి
యాబుతుపర్ణునియాస్థానమునకుఁ

---

1 కందుల కొకయుపాయముఁ.

జేరి యిట్లని దూఱి చెప్పుఁ 'డానలుఁడు
సవ్యవ్రతుండు భూచక్రేశ్వరుండు
నత్యంతధార్మికుఁ డైనభూవిభుఁడు
నిత్యదానవినోది నిఖిలార్థవేది
యత్యుత్తమముండు దయాపరమూర్తి
యట్టిమహామహాత్ముం డడవిలోఁ దరుణి
కట్టినవస్త్రంబుఁ గడు వేగ చించి
కొని నిద్ర వోవఁగా ఘోరదుర్గముల
నునిచి పోఁ దగునె యీయువిద' నటించుఁ
బలుకుఁ డామాటకుఁ బ్రతిమాట మీకుఁ
బలికిన నాతనిభావంబుఁ జూచి
చనుదెండు నే నొక్కచందంబు మీకు
వెనుకఁ జెప్పెదఁ గాక వేంచేయుఁ" డనుచుఁ
బలికిన నప్పుడా బ్రాహ్మణుం డాత్మఁ
దలఁచినగతి నయోధ్యాపురి కరిగి
సరగున ఋతుపర్ణసభఁగాంచి యొక్క-

{ ఋతుపర్ణసభలో వసుదేవుఁడు దమయంతి
బోధించినమాటల నాడుటఁ }

లెఱిఁగిన నావసుదేవుఁ డి ట్లనియె.—
"క్షితినాథ! నలరాజు చేసినచేఁత
వితతంబుగా నొప్పువిభవంబుచేతఁ
దనమేను దెలియక దాయతో జూద
మనురక్తితో నాడి యన్నియు నోడి
యడవికిఁ జన చని యట నొక్కచోట
పడఁతి నిద్రింపఁగఁ బై నున్నకోక
సగము చించికొని యొచ్చటి కేఁగినాఁడొ
పగవానిగతి నెడఁబాయ రాదనక
ఘోరకాననమునఁ గులకాంత విడిచి
పాఱిపోవుట యేమి పౌరుషం బిలను?
తరలాక్షి తన కేమి తప్పు గావించె
నురుదుర్గభూముల నునిచి పోవుటకు?
నలుఁ డిట్టిపాపంబునకుఁ బూను ననుచుఁ
దొలుత నెఱింగినఁ దొయ్యలి నియ్యఁ

దలఁచునే మాభీమధరణీశ్వరుండు
వలనొప్పఁ దనవంటివాఁ డీవిధంబు
చేసిన నిఁక నేమి సేయంగవచ్చు?
వాసవాదులనెల్ల వలదంచుఁ దన్ను
గోరి పెండ్లాడిన కువలయగంధి
నీరీతిఁ జేయంగ నిది కార్య మగునె?
విడిచి పోఁదలఁచిన వెలఁదిఁ దోడ్కొనుచుఁ
దడయక నాలేమఁ దల్లియిల్ చేర్చి
పోవలెఁ గాక నీపోల్కిఁ గావించి
పోవచ్చునే యల్పబుద్ధిఁ జింతించి 330
పెనిమిటి కుమియించుఁ బ్రియురాలితప్పు
లనపరాధిని వీడ నగునె రాసుతను?
జైవయత్నంబున దమయంతిదేవి
వావిరిఁ దనతల్లివారియిల్ చేరె.
వెలఁది నీయడవిలో విడిచితి ననుచుఁ
దలఁపక యున్నాఁడు తపసిచందమున.
కటకటా! మది యొగాఁ జేసికొనుచు

నెట నున్న వాఁ డొకో యెఱుఁగంగ నేర
మవనిలోఁ గలిగినయట్టి దేశంబు
లవలీలగాఁగ మే మరసి వచ్చితిమి. 340
ఖలుఁ డైనఁ గామినిఁ గానలో బిడచి
తలఁగునే [1]కూర్కి-నతరుణినిఁ బాసి
తెలియక యున్నాఁడు ధీకత్వమునను.
ఎలనాఁగ లేన మొక్క యేమఁగాఁ దన్ను
దలఁచి వ ర్తించుచుఁ దలఁకుచున్నదియు,
తలిదండ్రు లాయింతితాపంబుఁ జూచి
ఘోరదుఃఖంబునఁ గుందుచున్నారు.
కారుణ్యజలనిధి గాంభీర్యకలితుఁ
డేరీతి నున్నాఁడొ యెట్టియాపదల
బోరన నెచ్చోట బొందుచున్నాఁడొ !" 350
యని యని తమలోన నడలుచు నుండ
విని ఋతుపర్ణుండు వీక్షించి పలికే.—
'ధారుణీసురులార ఱడయక యిట్లు

---

1 కూర్చిన.

దూఅంగఁ దగదు నిర్దోషుఁ డానలుఁడు
క్షితిలోనఁ దాము చేసినపాతకంబు
వెతలఁబెట్టక పోదు విష్ణువు నైన
నూరక మీ రేల యూరూరుఁ దిరిగి
యీరీతి వెదుకంగ నేల మీ కనుచు
కరమొప్ప నలునిభాగ్యంబునఁ జేసి
తరళాక్షి తమతల్లి దండ్రులఁ జేరె. 360
నది యొక్కటే చాలు 1నాతని కేమి
విదితుఁ డై యెంతైన విహరించి యటకుఁ
జనుదెంచుఁగాక యేచందాన నైనఁ
జనుఁడు మీ' రనిన నాచంద మంతయును

బాహుకుని ప్రత్యుత్తరము

విని బాహుకుఁడు నవ్వి విప్రుల కపుడు
పనివడి తన కింత పని లేనియట్లు
తను మోవ నీయక తా నొక్కమాట
ననుమానబుద్ధితో నప్పు డి ట్లనియె—

---

1 నారాజు కేమి.

"నలునిగుణంబు నానలినాయతాక్షి
తెలిసియుఁ దెలియని తెఱఁగున నిట్లు
జననాథచంద్రులసభలకు మిమ్ముఁ
బనిచి యూఱడించెను బాటియే తనకు?
పతివల్ల నేరమి ప్రాపించి యున్న
సతి తనయాత్మలో సైరించెనేని
ఇహపరసౌఖ్యంబు లింతికిఁ గల్గు
మహిమీఱ నన మహామానసీందు లేల
నిట్టిధర్మము డించి యింతి యాత్మేశు
రట్టు సేయింతురా రాజులయొద్ద?"
నని యప్పు డామాట లాడినవానిఁ
గనుఁగొని నవ్వుచుఁ గడు వేగ మరలి
రమణ విదర్భపురంబున కరిగి

{ దమయంతితో వసుదేవుఁడు నలుని
ప్రత్యుత్తరంబుఁ దెలుపుట }

దమయంతిఁ గనుఁగొని తగ నిట్లు లనిరి—
"వినుమమ్మ! ధర యెల్ల వెదకుచు మరలి

చను దెంచి ఋతుపర్ణసభఁ గాంచి యపుడు
దొరసి నీనాథుని దూఱి నచ్చటను
కఱకునల్లనిరూపు ఘన మైనవాఁడు
కడుభయంకర మైనకన్నులవాఁడు
తడయక గొప్పదంతంబులవాఁడు
సరసత ముదురుమీసంబులవాఁడు
చిఱుతవస్త్రముచేతఁ జెలు వైనవాఁడు 390
వెడఁద యౌశిరమున వెలుఁగొందువాఁడు
బడలుచు మెత్తని పలుకులవాఁడు
మముఁ జూచి చూచి 'యామానవేశ్వరుని
క్రమ మెఱుంగక ధరాకాంతులసభఁ
నీరీతి దూఱంగ నిది [1]యుక్త మగునే?
ఆరాజవదన ఘోరాటవిలోన
[2]నడలు చుండంగ వాఁడది చూఁ లేక
విడచి పోయిన మీరు వెట్టి యేయదురె?
పతివల్ల నేరమి ప్రాప్తించినపుడు

---

1 మేర గాదు. 2 నడలుచుండఁగ నాతఁడది చూడలేక.

సతి తనయాత్మలో సైరించెనేని
ఇహపరసౌఖ్యంబు లింతికిఁ గల్గు
మహిమీఁద నన మహామౌనీంద్రులెల్ల
నిట్టిధర్మము డించి యింతి యాత్మేశు
రట్టు సేయింతురే రాజులయొద్ద'
నని పల్క మఱి మాట లాడక యుండె.
విని వచ్చితి మది యెవ్విధమొకో" యనిన
నతఁడె నలోర్వీశుఁ డని యింతి యెఱిఁగి

{ దనుయంతి తండ్రితో నటఁని రప్పించు
నుపాయంబుఁ దెలుపుట }

హితబుద్ధిఁ దనతండ్రి కిట్లని పలికె.—
"అతఁడె నాప్రాణేశుఁ డందు కెంతైన
మతిలోన నా కనుమానంబు లేదు.
రమణతో నాతని రప్పింప నొక్క
క్రమ మెఱింగించెద గెలిసేయకుఁడి.
విరసరూపంబున విభుఁ డిందు రాఁడు
సరసత నలుని భూచక్రమంతయును

నరసి యొక్కఁడఁ గాన కాత్మజ కిపుడు
వరుస రెండవస్వాయంవర మని నీవు
ధారుణిలో నయోధ్యాపురీశునకు
నారూఢిగాఁ జెప్ప నతనితోఁ గూడఁ
జనుదెంచు నాథుఁ డేచందాన నైన"
ననవుడు నిది కార్య మా నని మెచ్చి 420
వరుసతోఁ దనమంత్రివరులకుఁ జెప్పి
యరుదుగా వారలయనుమతి వడసి
వసుదేవు రప్పించి వసుధేశుఁ డనియె:—
"విసువ కయోధ్యకు వేంచేసి మీరు
పలుదెఱంగులఁ గాంచి పరికించి చూచి
నలమహీపాలుని నయముగా వెదుకఁ
బుత్తెంచి యొక్కఁడఁ బొడఁగాన లేక
తత్తనూభవ యైన దమయంతి కిపుడు
[1]వరుస రెండవస్వాయంవర మని భీమ

---

1 వరుస రెండవస్వాయంవరము గావించె
వెఱవక భీమభూవిభుఁ డంచుఁ జెప్పి.

నరపతి చాటించినాఁ డని చెప్పి
చను దెండు కదలుఁ డీక్షణమున" ననిన
విని బ్రాహ్మణోత్తముల్ వేవేగఁ బోయి
పరఁగంగ నాబుతుపర్ణునిఁ గాంచి

{ భీమమంత్రులు బుతుపర్ణునితో దమయంతికి
ద్వితీయస్వయంవరంబని చెప్పుట }

సరగ ని ట్లనిరి.—"యో జగదీశ ! వినుము
నలమహీశ్వరుని నానాదేశములను
దెలియుంగ వెదకి యేదెసఁ గానలేక
గురువులయనుమతిఁ గూర్శినంపనకు
వరుస రెండవస్వయంవరముఁ గావించె
భూమీశ ! మాభీమభూపాలకుండు
ధీమంతు లగుసర్వదేశాధిపతుల
సారిదిఁ బిల్వంగ భూసురులను బంపె
మెఱసి యీకార్యంబు మీ కెఱిఁగింప
వచ్చితి మీస్వయంవరమున కిప్పు
డచ్చుగా వేంచేయు:" డని చెప్పి వారు

తరలి వేవేగ విదర్భపురంబు
పఱతెంచి రంత నాబాహుపలమాట
విని వేగ బుతుపర్ణ విభుఁడు బాహుకునిఁ
గని ప్రీతిఁ జూచి "యీకార్య మంతయును
దెలియంగ వింటివె తెఱఁ గొప్ప నిదియుఁ
దెలియంగ వలయు నాదెస కేఁగి మనము. 450
అరదంబునకు మంచియశ్వరత్నములఁ
దెఱఁ గొప్ప సవరించి తెమ్ము పో" మ్మనిన
సరగ బాహుకుఁ డశ్వశాలకు నరిగి
సరిలేని మేటియశ్వంబుల నయ
నరిమురి వారేయుఁ డయ్యెడ నుండి
ష్ణి
యురుతరయు క్తి బాహుకున కి ట్లనియె.—
"ఇది యేమి బాహుక! యీవు మున్న శ్వ
హృదయ మెఱింగి నీకేల యేర్పఱుప"
ననవుడు బాహుకుఁ డతని కిట్లనియె—
"వినవుగా యొకవింత విశ్వంబులోన 460
నలరాజుపై భీమనరనాయకుండు

కలవి లేనివి కొన్ని కారులు వలికి
విపినభూములఁ బుత్రి విడువంగఁ దగునె
·కుపితాత్ముఁ డని తిట్టి కోపించి వాని
నిలలోన వెదుకంగ నేల యటంచుఁ
దలఁచి యాత్మజ యైనదమయంతి కిపుడు
వరుస రెండవస్వయంవరముఁ గావించె.
[1]పొరిఁబొరి రాజులు పోవుచున్నారు
మనరాజు పోవంగ మదిలోనఁ దలఁచి
ఘనరథంబునఁ దురంగముల నేర్పఱిచి
సవరింపు మన్నను సవరింతు" ననుడు
వివశుఁడై యాతఁడు వెడఁదకన్నీరు

వార్ష్ణేయుఁడు విలపించుట

దొఱఁగ నాబాహుకుతో నిటులనియె:—
"నరలోకనుతుఁ డైననలమహీశ్వరున
కక్కటా! యిట్టిమహాపవాదంబు
తక్కక వచ్చె నిద్ధరణిలో నిందు

---

1 పొసఁగంగ రాజులు.

కేమి సేయఁగవచ్చు నెవ్వారి కైన
నామహోన్నపతి యెం దరిగెనో కాక
యతని నమ్మినవారి కక్కటా! యిట్టి
వెతల నొందఁగఁ జేసె [1]విధి మాయ కాదు
వినుము చెప్పెద నాదువృత్తాంతమెల్ల
నెనయంగ నలుఁడు న న్నేలిన[2]సామి
ఖిలితలాధిపు లెల్ల సేవింపఁ దనరు
నతనికి సారథి నై యున్నవాఁడ
నతఁడు జూదం బాడునట్టికాలమున
నతనిబిడ్డలను భీమావనీశ్వరుని
కడ నిల్పి భూపతిఁ గానంగ లేక
కడు దుఃఖపడుచు నిక్కడ నున్నవాఁడ"
ననవుడు నామాట కాత్మలో వగచి
"వెనుకొని కలి యిట్లు వేధింప నతఁడు
మనము సేసెడిదేమి మాట లేమిటికి?"
ననుచు వా ర్ణేయుని నప్పు డూరార్చి

---

1 విధిమాయకాఁడు. 2 వాఁడు.

యనిలవేగము గల్గినట్టిగుఱ్ఱములఁ
గొని వచ్చి [1]యాదిత్యకోటితేజంబు
గలయరదంబున గ్రక్కునఁ గట్టి
పొలుపు మీఱినకెక్కేములు సవరించి
సకలాయుధంబుల సరసత నిల్పి
యకలంకమహిమ ని ట్లాయ త్తపఱిచి
ధనదేశునకుఁ దెల్పఁ దద్దయు మెచ్చి
యరుదెంచి యప్పు డాయరదంబుఁ జూచి
చతురంగబలము లసంఖ్యముల్ గొలువ
[2]నతివేగ రథ మెక్కి యాబాహుకుండు
నరదంబు నడిపింప నరుగుచు నడుమ
నరద మొక్కింతయు నటఁ బోక నిలిచె
నది చూచి బాహుకు నదలించి నృపతి
"యిది యేమి బాహుక ! యీవశ్వహృదయ
మడరంగ నెఱుఁగుదు ననిచెప్పి యిట్టి
బడుగుగుఱ్ఱముల నేర్పఱిచి కట్టితివి ?

---

1 మఱిభానుకోటితేజంబు. 2 నతివేడ్క.

నడుచునే శతయోజనంబుల దేశ
మెడము భీమునిపురి కీపురంబునకు" 510
ననవుడు "భూనాథ యశ్వరత్నంబు
లనిలవేగంబున నరిగెడుఁ జూడు
మినుఁ డస్తశిఖరికి నేగక మున్నె
మనము విదర్భకు మఱి పోద" మనుచుఁ
[1]దటుమ నారథము భూతల మెల్ల వడక
నరిగె ఘోరాటవి నధికదూరంబు.
ఈభంగి నారథం బేఁగెడిచోట
నాభూమిపాలకుఁ డాత్తోత్తరీయ
మిలమీఁదఁ బడుటయు నిట్లనె విభుఁడు.—
"నిలుపు బాహుక! తేరు నిమిషమాత్రంబు 520
అవనిపై నుత్తరీయము జాఱి పడియె.
తివిరి నీ వది యెత్తి తెచ్చి యి" మ్మన్న
నవ్వి బాహుకుఁడు భూనాథునిఁ జూచి
"యెవ్విధిఁ జేల మే నెక్కెత్తి యిత్తు?

---

1 దటిమె.

నురువేగమున నొకయోజనదూర
మరిగితి ముత్తరీయము చిక్కు కెట్టు"
లని పల్కుచును రథ మనిలవేగమునఁ
ఋబుతుపర్ణ బాహుకులు పరస్పరము విద్యలఁ గొనుట
దనుఁ దానె మెచ్చుచుఁ దనుముచు నుండె.
అరసి భూపతి వాని నాత్మలో మెచ్చి
"యరిది బాహుక! విను" మనుచు నిట్లనియె.—
"విశ్వంబులోపల వెలుఁగొందునట్టి
యశ్వలక్షణముల కధిపతి నీవు.
నిక్కము నామాట నీవంటి వాని
నెక్కడఁ గని విని యెఱుఁగ మెన్నఁడును
గరమర్థితోఁ దురంగంబులవిధము
నెఱిఁగి యీమర్మంబు నెఱుఁగలే నైతి.
నరు డైననాకు నీ యశ్వలక్షణము
నెఱిఁగింపు నీ కొక యెఱిఁగింతుఁ జూడు
మల్లడె ముందఱి నతిరమ్య మైన

---

1 యిది" యనుచు.

పల్లవంబులచేతఁ బ్రబలినయొక్క
తాఁడిమ్రా నున్నది దానిలో రెండు
గూడి యున్నవి పెద్దకొమ్మలం దొక్క
కొమ్మకు నూఁతేసి కొమ్మలు గలవు.
కొమ్మకొమ్మకుఁ బువ్వుగుత్తులు రెండు
వెలుఁగుచున్నవి దాని ప్రేళ్ళె దునూఁఱు
లలరుచున్నవి దాని యమలపత్రములు
వెలుపు లై సోగలై వెలుఁగు చున్నయవి
ఫలములు గొమ్మకుఁ బదివేలు గలుగు
నది చూచి రమ్ము నే నవనీరుహాముల
హృదయం బెఱుంగుదు నీవిద్య నీకు
వినిపింతు నాకు నీవిద్య యొసంగు"
మనవుడు వెఱఁగంది యాబాహుకుండు
నరదంబు డిగ్గి చయ్యనఁ దాఁడిమ్రాఁకు
నరయంగ నలవిభుం డచటికిఁ జనియె
నరదంబు ఋతుపర్ణుఁ డటుఁ దోలికొనుచు
నరుగుచు నుండె నలావనీనాథుఁ

డాతాఁడిచెంతకు నతివేగ మరిగి
భూతలాధీశుఁ డప్పుడు చెప్పినట్లు
లుండంగ నంతయు నొనరంగఁ జూచి
నిండు వేడుకతోడ నిలిచి యున్నంత
ధరణీతలేశుని తలనాఁడు పాము
గఱచిన విసమెల్లఁ గలయంగఁ బర్వి
కడఁగి యంతంతకుఁ గమలింప నలుని
యొడలులోపల నుండ నోరువలేక
బొళుకు బొళ్కాన రక్తమును గ్రక్కొనుచు
కలి తప్పును నలునితోఁ జెప్పి ప్రసన్నఁ డగుట
నలరాజుముందఱ నయముగా నిలిచి
కరములు ముకుళించి కలి యిట్లు లనియె.—
"నరనాథచంద్ర ! యోనలమానవేంద్ర !
యలనాఁడు నన్నుఁ గాచని దమయంతి
వలనొప్ప వరియింప వచ్చునా యనుచు
నెఱుఁగక నినుఁ బట్టి యింతకాలంబు

మఱవక తలఁతు సమ్మదమున నొక్క-
వర మిమ్ము యిది నీకు వరుసఁ జెప్పెదను
వినుఁడు ధారుణి నలోర్వీవిభుం డంచు
[1]నను దలంచెద రట్టి నరులఁ జేరకుము
సరసత నెపుడు నాచరిత మెవ్వారు
వరుసఁ జెప్పుదు రట్టివారిఁ జేరకుము
పరభక్తిచే వినువారిఁ జేరకుము
పరమాస్థ వ్రాసినవారిఁ జేరకుము
మసల కెప్పుడు తొఁడివ్రానున నీవు
వసియించు చుండు మీవరము దక్కఁగను
వరుసతో నింకొక్క-వర మొల్ల నిపుడు
కరుణాత్త ! నీపాదకమలంబులాన"
యనవుడు "భూనాథ ! యీలాగె చేతు"
నని తొఁడివ్రానున నాకలి నిలిచె.
మనుజేశ ! యీతొఁడివ్రానున నెప్పు
డొనరంగ నాకలి యుండుట జేసి

1 నను చలంచెడునట్టి నరులఁ జేరకుమి.

ధరణీసురుల్ చూచి తలఁగి పోవుదురు.

నరనాథు డైనయానలునిమే నెల్ల
చులకనై యుంటకుఁ జోద్యంబు నొంది
కలికి మ్రొక్కి యనుజ్ఞ గైకొని మరలి
యాబుతుపర్ణునియరదంబు నెక్కి
యారసి వచ్చిన నాతాఁడి మ్రాను
చందంబుఁ జెప్పి యాజననాథుచేత
నందంద తరుహృదయంబు నెఱింగి
యరుదారఁ దనయశ్వహృదయంబు నతని
కెఱిఁగించి యరద మాయితముగా నడపి 630

{ దమయంతి రథధ్వని విని నలునిదిగాఁ
దలఁచి సంతసించుట }

పరువడి నావిదర్భపురంబుచెంత
కరుగంగ నంతంత నారథధ్వనిని
దమయంతి వినుచు మోదంబును జెంది
క్రమమున నవహేమఖచిత మైనట్టి

ఘన మైన [1]సౌధంబు గ్రక్కున నెక్కి
యనుపమగతి వచ్చునరదంబుఁ జూచి
"యిట్టివేగంబున నీతేరు నడప
గట్టిగా నలమహీకాంతుఁడు గాక
యితరులచేతఁ గా వీనేర్పు లనుచు
మతిలోనఁ దలఁచి ప్రేమంబున మున్ను
మును లానతిచ్చిన మూఁడువత్సరము
లనుపమగతి నేటి కవి పూర్ణమయ్యె"
నని తండ్రికడకుఁ జయ్యన నేఁగుదెంచి
"పనిఁ బూని యాబుత్తుపర్ణునితేరుఁ
గడపఁగా సూతుఁడై గాడ్పువేగమున
వడిగ నీయల్లుఁడు వచ్చుచున్నాఁడు
బోరన నెదురుగాఁ బోయి నీ విపుడు
వారక తోడ్కొనివచ్చి వారలకు
విడిదిఁ జూపు మటన్న" విని భీమనృపతి
తడయక యపు డమాత్యగణంబుతోడ

1 యొక మేడ.

నెదురేఁగి వారల నెలమిఁ దోడ్కొనుచు
విదిత మై యొప్పినవిడిదిఁ జూపుటయు
ఋతుపర్ణుఁ డప్పు డారూఢమోదమున
వితతసంపద నొప్పు విడిదిని డిగియె.
భీముఁ డంతట వచ్చి ప్రియతనుజాత
కామాట లెఱిఁగింప నతివ మోదించి

దమయంతి నలపరీక్షణమునకుఁ జేలుల నంపుట

తనచెలిక త్తెలఁ దప్పక చూచి
"చని మీరు ఋతుపర్ణసారథిఁ గాంచి
నలినాక్షులార ! నానాయకుం డతఁడు
నలుఁడు దుర్వ్యసంబు నయముగాఁ దాల్చి
చనుదెంచె నిటకు నెచ్చట నున్న వాఁడొ
పనిఁ బూని యతనిఁ దప్పక మీరు వెదకి
కని మాటలాడి వేగమె రం" డటంచు
ననిచిన జలజాక్షు లాఋతుపర్ణ
విడిదికి నరిగి యా వెడరూపధరుని
పొడగాన లేక యప్పుడె యిటివారిఁ

"గనుఁగొని యాధరాకాంతునియరద
మనుర క్తి నడు పెడు నతనిరూపంబుఁ
జూడ వచ్చితిమి యాశూరుఁ డెచ్చోట
వేడుక నున్నాఁడొ వినిపింపుఁ డనిన
"వాఁ డడె వంటలు వండుచున్నాఁడు
చూడఁ బొం" డనిన నాసుదతులు పోయి

దమయంతిచెలులు నలునితో మాట్లాడుట

వెడరూపధరుఁ గాంచి వికవిక నవ్వి
తడయక వాఁ డాతని కిటు లనిరి.—
"ఈయెడ కేతెంచి యెన్ని వత్సరము
లాయె ? నీనామ మే మందురు [1]మున్ను
నలుఁడవు గావె ? యీనరనాథునొద్ద
నలమహీనాథుఁ డున్నాఁ డఁచుఁ జెప్ప
విని భీమభూపాలవిభుఁడు పుత్రికకుఁ
బెనుపొంద రెండవపెండిఁ గావింతు
ననుచు నూరక యయోధ్యాపురీశునకు

1 నీవు.

వినిపించె నలమహీవిభుఁడు వచ్చుటకు
నింతియె కాని యేన్నృపునకు నైన
నింతయు వినిపింపఁ డీస్వయంవరము
నిట్టివేషమునఁ దాల్చి యీరాజమాళి
నెట్టనఁ గొలువఁగా నీ కేలనయ్య ?
ఇటువంటిరూపు నీకేలాగు కలిగెఁ
దటుకున నిన్ను మాదమయంతి వేగ
తోడుక రమ్మని తోఁ తెంచె రమ్ము.
వేడుక నిప్పుడు వేంచేయ రయ్య ! 690
విపినంబులో నీవు విడినది మొదలు
విపులదుఃఖంబున వేఁగుచున్నదియు
చెలువెల్ల దక్కి నీశిశువు లిద్దఱును
కలఁగుచున్నారు శోకంబున నిపుడు
దమయంతి పడుఘోరతాపమంతయును
గ్రమముతోఁ జెప్పెదఁ గరుణతో వినుము
కుడువక కట్టక ఘోరదుఃఖములఁ
బడుచు నేవేళ నీపాదపద్మములఁ

దలఁచుచుఁ దనలోనఁ దల్లడిల్లుచును
నెలమి నీరాకకు నెదురుచూచుచును
నున్నది మీమామ యొక్కనాఁడైన
నన్నంబు రుచిమీఱ నారగింపండు
కొలువున నుండక కుందుచున్నాఁడు
తలఁపులోపల నీవు దమయంతి నింత
దలఁపక బిడ్డలఁ దలఁపక యిట్టి
బలువైన విరసరూపమున నున్నావు
రయమున మది నీవు రాఁయిఁ జేసికొని
దయలేక యిట్లుండఁ దగునయ్య ! నీకుఁ
బడఁతికి రెండవ పరిణయం బనుచు
నడర భీముఁడు చెప్పె నని తలంపకుము.
నీవు రావలె నంచు నెమ్మి నీరాజు
ఈవిధిఁ జెప్పించె నింతయె కాని
కుతలేశ ! నీమీఁదఁ గోపంబు గాదు
హితమొంద మీవెంట నిపుడు ర" మ్మనిన
విని ధరాకాంతుండు వెలఁదుల నపుడు

కని నవ్వి తెలియ నీగతి నిట్లు పలికె—

{ నలుఁడు దమయంతిసఖులతో నలుఁడమ గానని చెప్పుట }

"పో పొండు మఱియేటి బుద్ధులు మీకుఁ
బ్రాపించె ననుఁ జూచి భ్రమ మొందినారొ
నలుఁడు నలుం డని నయముగా నన్నుఁ
బలికెద రిట్టిరూపంబున నలుఁడు 720
ఉండునే యిట్లాడ నుచితంబు గాదు.
పొండింక నిందుండఁ బోలదు మీకు.
నలుఁ డేడ నే నేడ నాతి నన్నేల
పిలువ నంపెను నాదుపేరు బాహుకుఁడు.
వాయొ త్త వెఱతు నే వంటలవాఁడ
నై యుందు ఋతుపర్ణ నడుగుఁడు మీరు.
నలుఁడు లే డంచు మీనళినాక్షి దొరల
నెలమితోఁ బిలిపించె నీకనేటి నలుఁడు ?
వానిఁ దలంపఁగా వల దింక నిపుడు
నాన లే కతఁ డేల నగరికి వచ్చు? 730

విపినంబులోపల విడిచినవిభుని
నిపు డేల తలఁచు మీాయిందీవరాక్షి ?
ఈరాజువర్తనం బెల్ల మీాయింతి
యాఁకసి రమ్మన్న నటఁ బోక మీారు
వలనొప్ప నిట కేల వచ్చితి రిపుడు ?
బలవంతుఁ డగుబుక్కుపర్ణ [1]వరించి
సంతోషమునను మీాచందనగంధి
యెంతయు మది సుఖియించునుగాక.
ఈరీతి నగడు సేయింపంగఁ దగునె ?
యీారాజముఖులార ! యీారక నేను 740
పలికితి నని తప్పుఁ బట్టకుఁ డింక
నలుఁడ నేఁ గాను మీానాతిదగ్గఱకు
నరుగుఁడు మీా" రన్న నతివ లి ట్లనిరి.—
మరుగుగా నిటువంటి మాటలు వల్కఁ
దలఁతురా యిటువంటి తెప్పలు మఱువ
సొలయక బిడ్డలఁ జూడంగ వలదె

---

1 ఁ బెండ్లాడి.

నలుఁడఁ గానంచు మానక మీఁద లిట్లు
పలుకంగఁ దగు నయ్య పార్థివనాథ!
ఋతుపర్ణకడ మాఱురూపంబుతోడ
నతివేడ్క సారథి వై నీవు గొల్చి
యున్నావటంచు మాయావిదతో ముసులు
పన్నుగా మున్నె యేర్పడఁ జెప్పి రంచుఁ
దొయ్యలి తనతండ్రితో జెప్పె నతఁడు
చయ్యన మీఁద లిచ్చటికి వచ్చుటకు
దమయంతి వల దన్నఁ దా నది వినక
ప్రముదితమతిని నెపమ్ము గల్పించి
యీఋతుపర్ణుని నిటకుఁ [1]దెప్పించె
ధారుణీశ్వర! నీకుఁ దప్పయ్యె నిదియు
నిరవంద దమయంతిహృదయంబు నీవు
నెఱిఁగియు నిటువంటి యొడమాటలాడ
వల"దంచు జెప్పి యవనీత లందఱును
చడ్డిడుదిఁగు రెక నిడ్డిడుదిఁగు దెంచి

చడ్డిడుదిఁగు రెట్టిడు.

యతఁడు చెప్పినయట్టియూచంద మెల్ల
నతివేడ్కతోఁ జెప్ప నాదమయంతి

{ దమయంతి బావకునివంటకములఁ
జేవసఖులఁ బంపుట }

యతఁడె నలుం డని యాత్మలో నెఱిఁగి
మతిలోన సంతోషమగ్న యై యప్పు
డతివలఁ జూచి "మీ రచ్చటి కేఁగి
యతఁడు వండినయట్టియన్నంబుఁ గూర
లొకయింతఁ గైకొని యొయ్యన రండు.
అకలంకమతితోడ" నని చెప్పి పంపె. 77(

వారలు చనుదెంచి వంటలవాని
బోరనఁ జూచి "యోపుణ్యాత్మ ! యిపుడు
వారక మఱి నీవు వండినయట్టి
కూర కొ డొకయింతఁ గొని రం" డటంచు

దమయంతి మముఁ బంపె దయసేయు మింత
విమలాత్మ ! నీమది వేసారఁ గూడ
దడరంగ నలుఁడఁ గా దన్నను నిను

విడువ మీ వేళ నేవెరవున నైనఁ
గట్టిగా నినుఁ బట్టి కడఁగి మాయింటి
కిట్టె కొంపోయెద మిది కల్ల గాదు.
పడఁతు లీగతి నన్నుఁ బల్కి రటంచు
బుడమినాయక ! చిత్తమున నుంచవలదు.
పరఁగ నీవును మాకు బావవు గాన
సరస మాడితిమి ముచ్చట దీక" ననుడుఁ
జిఱునవ్వు నవ్వి మచ్చికఁ బైఁడిగిన్నెఁ
బరమాన్న మిడి మంచి పస గలకూరఁ
బెట్టి వారల నెల్ల బెదరించి తఱుమ
నెట్టనఁ జనుదెంచి నీరజాననలు
[1]పరమాన్న శాకముల్ భైమి కొసంగ
నిరువురబిడ్డల కింత యొసంగి
పొరిఁబొరిఁ దా నింత భుజియించి మెచ్చి
తరుణుల కొకయింతఁ దగఁ బంచి పెట్టి
"పరఁగ నీగతి రుచిఁ బాకంబు సేయఁ

---

1 పరమాన్న మప్పుడా పద్మాక్షి కియ్య.

దరుణుల కైనను దరము గా దిట్టు
లెక్కఁడ నేర్చెనో యిటువంటివంట
లక్కఁజంబుగ వండె నవనీత లేశుఁ
డక్కటా ! యిట్లు సేయంగ నాకలికిఁ
దక్కక మే మేమి తప్పు చేసితిమొ"
అని పల్కి యింతుల నపుడు వీక్షించి

దమయంతి బిడ్డల బాహుకునిదగ్గఱకుఁ బంపుట

"పెను పొంద నీక మీరు బిడ్డల నతని. 800
కడకుఁ దోడుక పొండు గ్రక్కున" ననిన
పడఁతు లాసతితనూభవను దనూజు
నిరువుర నాతనియొడకుఁ గొంపోవఁ
బరువడి బిడ్డల భావించి చూచి
జననాథుఁ డాత్మలోఁ జాలఁ జింతించి
యొనయంగ బిడ్డల నెత్తి లాలించి
యక్కునఁ గదియించి యాదలల్ నిమిరి

చెక్కిలి నొక్కి మచ్చిక ముద్దు వెట్టి
తొడలపై నిడికొని దుగిఖించుచుండ

పడఁతు లిట్లనిరి—"యో పావనచరిత! 810
యేమిటి కేడ్చెద వింతలో నీవు
పేమాఱు [1]నలమహావిభుఁడను నేను
గా దంచు బిడ్డలఁ గనుఁగొని యిప్పు
డాదరంబున నెత్తి యందంద మదిని
శంకించు చున్నావు సముఖత మేము
ప్రాకటంబుగ మిముఁ బ్రార్థించి తెలియ
నడిగిన నలుఁడు నే నని చెప్పరా దె
తడయక యింతలో దాచితే నిన్ను
నలుఁ డని యెఱుఁగమే నరనాథచంద్ర!
బలు వైనవిరసరూపముఁ దాల్చి యుంటి" 820
వనవుడు వారితో నాతఁ డి ట్లనియె.—

నలుఁడు సఖులతోఁ దగినమాటలు చెప్పి పంపుట

"వనజాక్షులార! యీవడువున నాకుఁ
బెనుపొంద నిద్దఱు బిడ్డలు గలరు.

---

1 నలమహావిభు డవు నీవు

2 శోకించుచున్నావు సుముఖత మేము.

మునుకొని యిట వచ్చి మూఁడువత్సరము
లాయె నాబిడ్డల నతివను జూడఁ
బోయి వచ్చెద నన్నఁ బోఁగూడ దిప్పు
డెనయ నీబిడ్డల నిద్దఱఁ దెలియఁ
గనుఁగొన్నయంత దుఃఖము వచ్చె నాకు
నీముద్దుబిడ్డల నెత్తుక మీరు
తాఁకసింపక పొండు తల్లిదగ్గఱకు" 830
ననిన బిడ్డలఁ గొంచు నాయిందుముఖులు
చనిచని దమయంతి సంగడి నిల్పి
యతఁడు బిడ్డలఁ జూచి యాత్మలో నప్పు
డతిదుఃఖ మొందినయలమటఁ దెలుప
[1]విని తండ్రి నచటికి వేగ రప్పించి
యెనయంగ దమయంతి యిట్లని పలికె.—

{ దమయంతి తండ్రితో బాహుకునిం
బిలిపించు మని చెప్పుట }

"నావిభుచంద మంతయుఁ దలోదరులు

---

1 విని తండ్రికడకు వవేగ నేతెంచి

భావించి యిప్పుడు పఱతెంచినారు
ప్రియమొప్ప నాతనిఁ బిలిపింపు" మనిన
రయమున నాభీమరాజేంద్రుఁ డొక్క
ధరణీసురునిఁ బిల్చి తగ గారవించి
"పరఁవడి నాబుతుపర్ణునికడకుఁ
జని నీవు నీరథసారథిఁ జూడ
ననుర క్తిఁ బుట్టి భీమావనీశ్వరుఁడు
వెలయ నీ కెఱిఁగించి వెడరూపధరుని
నలరంగఁ దోడితె మ్మనె నని పలికి
యతనియనుజ్ఞ నీయంత నిచ్చటికి
నతివేగ తోడి తె" మ్మనిన నావిప్రుఁ
డరిగి యానరపతి కవ్విధం బెల్ల
వెరవొప్పఁ దెలిపిన విని బుతుపర్ణుఁ
"డిది యేమి చిత్రమో యెఱుఁగంగరాదు
పదపడి రెండపపరిణయం బనుచుఁ
బిలిపించె నన్ను నీభీమభూపాలుఁ
డెలమి భూపతు లెవ్వ రిందు రాకైరి"

అని పల్కి బాహుకు నపుడు రప్పించి
"పెనుపొంద భీముండు పిలిపించె నిన్ను
సరగునఁ బోయి యచ్చట కార్య మెల్ల
నెఱిఁగి ర" మ్మన భూసురేశునివెంటఁ
జనియెఁ భీమునిఁ జూడ సత్రపుఁ డగుచు
పనిఁబూని నిషధభూపాలశేఖరుఁడు
సరగున నాభీమజనవాయకుండు
పఱతెంచి యట నొక్కబంగారుపీఁటఁ
బెట్టించి యాతని బిగిఁ గౌఁగిలించి
పట్టి "కూర్చుండుము పార్థివ!"యనిన
విని నవ్వి భీమభూవిభుఁ జూచి నలుఁడు
"ఘన మైనదొరవు లోకమున నీ విప్పు
డొకదాజుఁ గొల్చిన యూడిగం బేను
[1]అకలంక మైనసింహాసనం బెక్కి
వసుధేశ! నీయంతవానికిఁ గాక
పాసఁగునే నావంటిపుణ్యహీనునకు

---

1 అకలంకమైన నీ యర్ధాసనంబు.

నింపుతో మీరు న నన్నిప్పుడు పిల్వ
నంపినపని నెల్ల నానతీవలయు"
నని పల్కు చుండఁగా నాదమయంతి
చనుదెంచి యాతని చందంబుఁ చూచి

నలుఁడు దమయంతితో నిష్ఠురంబుల నాడుట

యురుదంది కుంది హా యని యేడ్చుచుండ
ధరణీత లేశుఁ డాదమయంతిఁ జూచి
"యిందీవరాక్షి! నీ వేల యేడ్చెదవు?
పొందుగా నీభీమభూపతి నీకు
భావింప రెండవపరిణయం బిపుడు
గావించు నింతలోఁ గళవళపడుచుఁ 880
గలఁగంగ నేల భూకాంతు లందఱును
వల నొప్ప నిచటికి వచ్చుచున్నారు.
జలజాక్షి! నీమది సరిపోవు నతని
నలరంగ మఱిపెండ్లి యాడుదుఁ గాక
నాఁ డరణ్యంబుల నలుఁడు నిన్నొంటి
వీడిన నీకు నావిభునిపొం దేల"

భీముఁడు ప్రార్థించుట

యని నిష్ఠురోక్తుల నాడిన[1] మాట
విని భీముఁ డాతని వీక్షించి పలికెఁ.—
"భూమీశ ! నే నంత బుద్ధిహీనుఁడనె
యీమాట నుడువ ని న్నిటకు రప్పింప? 890
వలసి నే నిట్టిదుర్వా క్యం బల్కితిని.
నలమహీనాయక ! నను దయఁ జూడు"
మని వేఁడు చుండ నయ్యవనీశుఁ డనియె.—
"నను నలుం డని పల్క న్యాయమా నీకు?
నెఱుఁగవే నలుని నీ విప్పుడు భ్రమసి
మఱి పల్కుచున్నావు మానవాధీశ !
పోపొమ్ము పెద్దవై బుద్ధులు లేవె
నీపుత్రి యైనయీనీలాభ్రవేణి
ననుఁ బెండ్లి యాడెనే నలిరేఁగి ముస్సు
ఎనయ నీ వేగతి నిచ్చితి విట్లు 900
బలు వైన విక్రుతరూపము గలవాని

---

1 వాని.

కలరంగ నాకును నాదమయంతి"
నని పల్కి దమయంతి నప్పుడు చూచి
"వనజాక్షి! నను నీవు వరియించి నావె
తనపతి నెఱుఁగని తరుణియుఁ గలదె
నను నలుం డని పల్కి నగరె లోకములఁ
గనకాంగి! నలుఁడ నేఁ గా" దని పల్కి

దమయంతి నలుని పాదంబులఁబడి యేడ్చుట

విని దమయంతి యావిభుఁ జేర వచ్చి
యతఁడు గట్టినయట్టి యాకోక జూచి
మతి నీతఁడే తనమగఁ డని యెఱిఁగి 910
[1]పనవుచు నలమహీపాలునిపాద
వనరుహాంబులమీఁద వ్రాలి యేడ్చుచును
"రూపకందర్ప! ఈరూపంబు నీకు
పాపించెనే [2]నేటిపాప మెట్టిదియొ
నీరూపవిభవంబు నీవిలాసంబు

---

1 ఘనశోకమునకు భూకాంతునిపాద

2 నాదుపాప.

నీరాజతేజంబు నీప్రతాపంబు
నీరాజ్యభోగంబు నీమహత్త్వంబు
నీకసికత్వంబు నీరాజసంబు
ఎక్కడఁ బోయెనో యెక్కడ నణఁగె
నెక్కడఁ దాచితి వినకులాధీశ !"

అని యని శోకింప నమ్మహీవిభుఁడు
తనదేవి శోక మంతయుఁ జూడ లేక
యెలుఁ గెత్తి హా యని యేడ్చె నేడ్చుటయుఁ
దలకొని దమయంతి తల్లియుఁ దండ్రి
ధమనుండు దాదు లందఱు నొక్కరీతి
భ్రమసినగతి విలాపము నొంద నలుఁడు

నలుఁడు దమయంతినిఁ బరీక్షించుట

తనశోక మడఁచి యాదమయంతిఁ జూచి
"వినుకలిమాయ నీవిధ మయ్యె నన్ను
విపినభూములలోను విడిచి పోయినను
విపులాధిపతులకు వినరానిమాటఁ
బలుకవచ్చునె యెంతపని వచ్చియున్న

నిలలోన నీమాట హీనంబు గాదె ?"
నావుడు "భూనాథ ! నాచిత్తశుద్ధి
నీవెఱుంగవె నేను నిన్నుఁ గా దనుచుఁ
బలికితి నేని నాపంతంబు వినుము

ఎలమి భూనభములు నింద్రాదిసురలు
ననఘూత్మ లగుమునుల్ హరిహర బ్రహ్మ
లినచంద్ర లెఱుఁగంగ నీవు మెచ్చంగ
ననలంబుఁ జొచ్చెద" ననుడు [1]నలుండు

దమయంతి యగ్నిచొచ్చుట

విని "యట్లు గావింపు వెలఁది!" యటన్న 940
దమయంతి యాతల్లిదండ్రులఁ జూచి
"క్రమమున ననలంబుఁ గావింపుఁ" డనిన
విని భీమభూపతి వేవేగ మంత్రి
జనుల కాజ్ఞాపింపఁ జయ్యన వారు
కనుఁగొనువారలక్కజ మొంది పగవ
ననలకుండమును నెయ్యమునఁ గావింప

---

1 భూవిభుఁడు

భగభగ మండెడు పావకశిఖలు
జగ మెల్ల వెలుఁగ నాశ్చర్య మై యుండె
నప్పుడు దమయంతి యా త్తేశుకడకుఁ
దప్పక వచ్చి యాదహానునిఁ గాంచి
తనపతిపాదపద్మములకు మ్రొక్కి
ఘనభ క్తి మీఱఁగ గరములు మొగిచి
చేరి యగ్నికిఁ బ్రదక్షిణముగా వచ్చి
"నారుల కిది ప్రమాణం" బని పలికి
యోపావక! మహాత్మ! యోవయాంభోధి!
శ్రీపతి సాక్షిగా జీవితేశునకుఁ
దప్పి వాక్కానను జిత్తమునఁ గర్మమున
నొప్పని పనుల నే నూహించి తేని
ప్రాకటంబుగ నన్నుఁ బట్టి దహింపు
లేకున్న నన్నుఁ [1]బాలింపవే" యంచుఁ
జెలువై వికలహంస చెంగల్వకొలను
వలనొప్పఁ జొచ్చినవడువునఁ జిచ్చుఁ

---

1 భాలింపు" మటుంచుఁ.

{ దమయంతివృత్తికి మెచ్చి దేవతలు ప్రత్యక్ష మగుట }

జొచ్చిన దివి నున్న [1]సుర లెల్లఁ జూచి
యచ్చుగా మఱి యప్పు డలరులవాన
[2]లందంద గురియింప నప్పు డాయగ్ని
చంద మంతయు మాని చల్ల నై యుండె
నావేళ మోదించి యారవమావిభుఁడు
వేవేగ పులుఁగులవిభునిపై నెక్కి
కరముల శంఖచక్రంబులఁ దాల్చి
యురమున నింబిర నుంచి బంగారు 970

వన్నెదుప్పటి మీఁద వైచి నెన్నుదుటఁ
దిన్నగాఁ గస్తూరితిలకంబుఁ దీర్చి
మకరకుండలములు మహిమతోఁ దాల్చి
యలంకమణిమయం బగుకిరీటంబు
సవరించి వన్నెభూషణములు పెట్టి
యవిరళదివ్యమాల్యములు ధరించి

---

1 సురలది చూచి. 2 లందుల్ఁ.

యింద్రాదిదేవత లెల్ల మోదమున
సాంద్రసైన్యములఁ బార్శ్వములఁ నేతేర
వనజాసనుండు కే వారంబుసేయ
నినచంద్ర లక్షులైయిరుపార్శ్వములను
రయగతి నడరి బరాబరుల్ చేయ
నయముగాఁ దుంబురునారదాదులును,
పంతగించుచు మేటిపాటలు పాడ
వింతగాఁ బదివేలవెలఁదులు గొల్వ
సనకసనందనుల్ సన్నుతిసేయ
ననురక్తితో ధవళాతపత్రములు
పనిఁ బూని వెంట దిక్పతులు గ్రహించి
చనుదేరఁ గింకరజనులు సేవింపఁ
గారుణ్య మలర నీగతి వచ్చి నిషధ
ధారుణీపతికిఁ బ్రత్యక్ష మై నిలిచె.

నలుఁడు శ్రీవిష్ణువును స్తుతించుట

నిలిచినఁ గనుఁగొని నెమ్మది నలుఁడు
చెలఁగి చేతులు మోడ్చి శ్రీహరి కనియె—

"జయ పుండరీకాక్ష ! జయ రమావక్ష !
జయ దైత్యకులశిక్ష ! జయ భక్తరక్ష !
జయ కరుణాపాంగ ! జయ మునిసంగ !
జయ సువినుతాంగ ! జయ పాపభంగ !
జయ సకలాధార ! జయ కీర్తిహార !
జయ నిత్యశృంగార ! [1]జయ మహోదార !
మునులందు సురలందు ముక్కంటియందు
జనులందు నీరేడుజగములయందు 1000
నగములయందుఁ గాననములయందు
నిగమంబులందుఁ బానీయంబులందు
గమలజునందు సాగరములయందుఁ
గమలమిత్రునియందుఁ గమలారియందుఁ
సర్వశాస్త్రములందు సర్వంబునందు
సర్వమయుండవై సంచరింపుదువు
కావున నీపాదకమలముల్ నాకు
సేవింపఁగా దయఁ జేసితి విపుడు.

---

1 జయ గుణోదార !

కరుణాత్త ! నాదుభాగ్యంబున మీరు
చిరలీల నన్ను రక్షింపంగఁ దలఁచి
వేడుక లలరంగ వేంచేసినారు
పోడిమి నే మహాపుణ్యుండ నైతి.
కమలాక్ష ! నాభాగ్యగరిమ యెట్టిదియొ
విమలతపం బెల్ల వెలయ ఫలించె."

ఆ భగవంతుఁడు నలునకుఁ గర్తవ్యముఁ దెలుపుట

నని సన్నుతులు సేయ నావిష్ణుమూర్తి
విని సంతసించి యావిభున కిట్లనియె.—
"నలరాజ ! నీనెమ్మనముఁ గాన లేక
కలి [1]యటు మి ష్మింత కష్ట మొందించెఁ
గరకరిఁ జేసెను గర్వంబుచేత
నరనాథ ! ఘోరకాననభూమిలోనఁ
పడఁతియు నీవును బడలితి రకట !
యడవుల నైన గేహంబుల నైన
నెటోఁ జరించెడివేళ నీమీఁదిభక్తి

---

1 యంటి.

ముసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA104B140
పుస్తకం పేరు	వలచరిత్రము
తారీఖు	31 December 2025
ముందు లట్టు	no
వెనుక లట్టు	no
మొత్తం పేజీలు	397
పెద్ద సైజు పేజీలు	
ఖాళీ పేజీలు	
లేని పేజీలు	
తయారు చేసినది	anusha
పేజీలు విడదీసినది	
స్కానీ చేసినది	
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పంపినది	good